అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 19-10-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 289 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50



దొరల తెలంగాణ మనకొద్దు...

ప్రజల తెలంగాణ కావాలి... మోడీ చేతిలో 'బీఆర్ఎస్' రిమోట్ : విజయభేరి సభలో రాహుల్, ప్రియాంక గాంధీ



కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటుంది

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ ప్రజల కలలను ముఖ్యమంత్రి కేసీఆర్ విస్మరించారని, తెలంగాణ ప్రజల ఆకాంక్షను బీఆర్ఎస్ ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని, అందుకే ఇప్పుడు మన రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో.. దొరల తెలంగాణ కావాలో.. ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ పిలుపునిచ్చారు. ముందుగా డిల్లీ నుంచి హైదరాబాద్‌కు ప్రత్యేక విమానంలో బేగంపేట్ విమానాశ్రయానికి చేరుకున్న వారు.. అక్కడినుంచి హెలికాప్టర్‌లో రామప్ప దేవాలయానికి చేరుకున్నారు. అక్కడ పెద్దఎత్తున కార్యకర్తలు, నాయకులు స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రామప్ప నుంచి బస్సుయాత్ర ప్రారంభించారు. ముందుగా ములుగు జిల్లా రామానుజపురం గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు రాష్ట్ర కాంగ్రెస్ నేతలతో కలిసి బస్సులో వెళ్లారు. సభా వేదిక మీదికి చేరిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీకి ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రెస్ నేత కొండ సురేఖ బతుకమ్మలతో స్వాగతం పలికారు.

అనంతరం వారు మాట్లాడుతూ.. జీవితంలో రామప్ప వంటి అందమైన, అద్భుతమైన ఆలయం ఇప్పటికీ చూడలేదంటూ రామప్ప ఆలయ విశిష్టతను కొనియాడారు. అమరవీరులు శ్రీకాంతాచారి ఆశలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ...6లో

6లో..

ప్రజాధనాన్ని కొల్లగొట్టిన అదానీ గ్రూప్ : రాహుల్

విద్యుత్ చార్జీల రూపంలో రూ.12 వేల కోట్ల దోపిడీ

7లో..

బీఆర్ఎస్‌కు భారీ షాక్..

- హస్తం గూటికి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రా రెడ్డి
- కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి
- బయ్యారంలో బీఆర్ఎస్‌కు భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధుల రాజీనామా..పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

7లో..

నేడు కాంగ్రెస్‌లో చేరనున్న రేవూరి

- పరకాల నుంచి బరిలోకి..
- ఇప్పటికే టికెట్ ఆశిస్తున్న కొండా మురళి, ఇనుగాల వెంకట్‌రెడ్డి
- రసకందాయంలో వరంగల్ రాజకీయాలు

భయంకరమైన దాడి

గాజా ఆస్పత్రిపై బాంబుల వర్షం అమానుషం

- చనిపోయిన వారిలో చిన్నారులే అధికం : ఐక్యరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్



జెనీవా: గాజాలో ఆస్పత్రిపై జరిగిన దాడిలో అమాయక ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రాణాలు కోల్పోగా.. మృతి చెందగా..వారిలో చిన్నారులే అధికంగా ఉన్నారని వైద్య వర్గాలు తెలిపాయి. ప్రపంచ దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశాయి. ఈ దాడిని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తీవ్రంగా ఖండించారు. దీనిని భయంకరమైన దాడిగా వర్ణించారు. అంతర్జాతీయ మానవతావాద చట్టాల కింద ఆస్పత్రులు, వైద్య సిబ్బందికి రక్షణ ఉందని గుర్తు చేశారు. దాడిని ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ కూడా ఖండించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తీవ్రంగా నిరసించారు. ఆస్పత్రులు, పౌరులను లక్ష్యంగా చేసుకోవడం ఉచితం కాదని ఆయన అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ...6లో

దాడి జరిపింది శత్రువులే

గాజా ఘటనపై బైడెన్ • నెతన్యాహూతో భేటీ

- అమెరికాకు ధన్యవాదాలు తెలిపిన ఇజ్రాయిల్ నేత

వివరాలు 6లో



నెతన్యాహు.. మోడీ.. ఇద్దరూ ఇద్దరే

సామ్రాజ్య వాదులకు సన్నిహిత మిత్రులు

నయా ఫాసిజాన్ని ఎదిరిద్దాం

కమ్యూనిస్టు పార్టీ 103వ వ్యవస్థాపక దినోత్సవ సభలో ప్రకాశ్ కరత్

కొల్‌కతా : నయా ఫాసిజంపై పోరాటం కొనసాగించాలని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్ కరత్ పిలుపునిచ్చారు. ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా పోరాడడం, దేశంలో మోడీ పాలనకు వ్యతిరేకంగా పోరాటం వేర్వేరు కాదు. అక్కడ బెంజమిన్ నెతన్యాహు, ఇక్కడ మోడీ ఒకే విధమైన నయా ఫాసిస్ట్ పాలన సాగిస్తున్నాయి. ఈ రెండు ప్రభుత్వాలు అమెరికా సామ్రాజ్యవాదానికి సన్నిహిత మిత్రులు అని కరత్ విమర్శించారు. పాలస్తీనా విమోచనా పోరాటానికి ఎప్పటిలానే తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ 103వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నాడిక్కడ నిర్వహించిన సదస్సులో కరత్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నేత బిమన్‌బసు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో సీపీఐ(ఎం) బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం కూడా పాల్గొన్నారు. అక్కడ పాలస్తీనీయులను నెతన్యాహు ప్రభుత్వం ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణిస్తుంటే, ఇక్కడ మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఈ దేశంలోని ముస్లింలను ద్వితీయ శ్రేణి పౌరులుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందని కరత్ విమర్శించారు. ప్రజాస్వామ్యం, రాష్ట్ర హక్కులు, లౌకికవాదం, రాజ్యాంగం లేదా రాజ్యాంగ హక్కులు - అన్నీ నాశనం చేసేందుకు నిరంకుశ మోడీ ప్రభుత్వం తెగబడుతున్నట్టే, పాలస్తీనా ప్రజల హక్కులను కాలరాసేందుకు అక్కడ జాత్యహంకార నెతన్యాహు ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. అమెరికా ప్రత్యక్ష మద్దతుతో ఇజ్రాయిల్ తన ఆక్రమణ సాగిస్తుంటే, దానికి మోడీ వంతపాడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. న్యాయవ్యవస్థను నాశనం చేసేందుకు మోడీ ప్రభుత్వం ఇక్కడ పావులు ఉగ్రవాది అని ముద్ర వేసి జైలులో పెడుతున్నారు. కాశ్మీరీయులపైన జర్నలిస్టులపైన,, ప్రతిపక్ష నేతలపైన తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, ఇటువంటి నయా ఫాసిస్టు చర్యలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుగుణంగా 1948లో రెండు దేశాల ఏర్పాటుకు సీపీఐ(ఎం) మద్దతు ఇస్తుందని అన్నారు. "పాలస్తీనీయుల పోరాటాన్ని యూదులకు ముస్లింలకు మధ్య పోరాటంగా ఇక్కడి వారి అనుచరులు ...15లో

ఆకలి జిల్లాలో అభివృద్ధి పరుగులు

నీటి సామర్థ్యం లేని జూరాలతో సాగునీరు ఎలా సాధ్యం

- అభివద్ధికి సహకరించడమే కాదు బీఆర్ఎస్‌ను అధికారంలో నిలబెట్టండి : జడ్చర్ల, మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

ప్రతిపక్షాలవి అవగాహన లేని మాటలు

హైదరాబాద్‌లో మరో లక్ష 'డబుల్' ఇండ్లు



నవతెలంగాణ-మేడ్చల్/ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయం పాడుబడి తిండి గింజలు లేక ఆకలి చావులు జరిగే పాలమూరు.. అంబలి కేంద్రాలతో ఆకలి తీర్చుకునే స్థాయి నుంచి పాలు గూరే జిల్లాగా అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, హైదరాబాద్‌లో మరో లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) అన్నారు. బుధవారం జడ్చర్ల, మేడ్చల్ నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చర్లకోల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సీఎం మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడక ముందు పాలమూరు జిల్లాలో ఏ మూలకు వెళ్లినా పుట్టెడు దుఃఖంతో వలస బాట పట్టే వారే మనకు కనిపించేవారన్నారు. ఇప్పుడు దేశ నలుమూలల నుంచి పాలమూరు జిల్లాకు వలసలు వస్తున్న విషయం గుర్తించుకోవాలన్నారు. రాష్ట్ర ఏర్పాటులో ...6లో




స్వేచ్ఛ అంతరిస్తోంది

న్యూస్‌క్లిక్ ఉదంతంపై కేరళ సెమినార్‌లో వక్తలు

తిరువనంతపురం : రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కు అంతరించిపోతోందని పలువురు పాత్రికేయులు ఆందోళన వ్యక్తం చేశారు. 'భారత్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛ' అనే అంశంపై తిరువనంతపురంలో జరిగిన సెమినార్‌లో సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తూ మీడియా గొంతు నొక్కేందుకు ఉపా చట్టాన్ని, వలసవాదుల కాలం నాటి రాజద్రోహ చట్టాన్ని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. మీడియాలో భయాన్ని, అభద్రతాభావాన్ని వ్యాప్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తన అధీనంలోని దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తోందని వారు ఆరోపించారు.

'ది వైర్' వ్యవస్థాపక సంపాదకుడు సిద్ధార్థ వరదరాజన్ సెమినార్‌ను ప్రారంభిస్తూ న్యూస్‌క్లిక్ పోర్టల్‌పై ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులను ఖండించారు. అత్యవసర పరిస్థితి కాలంలో కంటే ఇప్పుడు ...15లో



జడ్జీల నియామకం, బదిలీలకు రాష్ట్రపతి ఆమోదం

తెలంగాణ హైకోర్టులో ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ వ్యాప్తంగా పలు హైకోర్టుల్లో 17 మంది న్యాయమూర్తులు, అదనపు న్యాయ మూర్తుల నియమాకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అలాగే పలు హైకోర్టుల్లో విధులు నిర్వహిస్తోన్న 16 మంది న్యాయమూర్తుల బదిలీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు...15లో

కేంద్ర ఉద్యోగులకు 4 శాతం డీఏ

రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్

- ఆరు పంటలకు ఎంఎస్పీ: కేంద్రమంత్రివర్గం నిర్ణయాలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు 4 శాతం డీఆర్, రైల్వే ఉద్యోగుల బోనస్ చెల్లింపులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధాని మోడీ నేతృత్వంలో కేంద్రమంత్రి వర్గ సమావేశం జరిగింది. సమావేశం అనంతరం నేషనల్ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించారు. "కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డియర్నెస్ అలవెన్సును (డీఏ), పెన్షనర్లకు 4 శాతం డియర్నెస్ రిలీఫ్ (డీఆర్) పెంచేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రస్తుతం ఇస్తున్న డీఏ 42 శాతం నుంచి 46 శాతానికి పెరగనుంది. జులై 1 నుంచి పెరిగిన డీఏ, డీఆర్ వర్తించనుంది. 7వ వేతన సంఘం సిఫారసుల మేరకు కేంద్ర మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుంది. డీఏ పెంపు నిర్ణయంతో 48.67 లక్షల మంది ఉద్యోగులకు, 67.95 ...15లో



ఇటు గులాబీ.. అటు హస్తం..

నడుమ సడేమియా పాత్రలో కమలం...

- కేసీఆర్ ఛరిష్మాపై విశ్వాసంతో బీఆర్ఎస్
- ఆరు గ్యారెంటీలపై కాంగ్రెస్ ధీమా
- 15 సీట్లు గెలిచి ప్రభుత్వాలను ఉల్టా పల్టా చేయొచ్చనే వ్యూహంతో బీజేపీ
- ఎన్నికల వేళ ఎన్నో జిమ్మిక్కులు.. మరెన్నో మ్యాజిక్కులు...

బి.వి.యన్.పద్మరాజు

ఎన్నికల రణరంగంలో గెలిచి తీరేందుకు.. తద్వారా అధికార పీఠాన్ని దక్కించుకునేందుకు రాష్ట్రంలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఉవ్విళ్లూరుతున్నాయి. ఇందుకోసం ఎన్నో జిమ్మిక్కులు.. మరెన్నో మ్యాజిక్కులకు అవి సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో లాజిక్కులకు అందనంత రీతిలో ఆ మూడు పార్టీల్లోకి వచ్చే వారు వస్తుండగా.. వాటి నుంచి బయటకు పోయేవారు పోతుండటం గమనార్హం. వీరిలో దశాబ్దాల తరబడి పార్టీని అంటిపెట్టుకుని ఉండి, పదవులన్నింటినీ అనుభవించిన వారి దగ్గర్నుంచి, జూనియర్లు, సబ్ జూనియర్లు కూడా ఉండటం గమనార్హం.

ఈసారి ఎలాగైనా గెలవటం ద్వారా ముచ్చటగా మూడోసారి అధికారాన్ని చేజిక్కించుకునేందుకు బీఆర్ఎస్ తహతహలాడుతున్నది. ఇందుకోసం సీఎం కేసీఆర్ అనేక రీతుల్లో 'పక్కా ప్రణాళికల'ను ఇప్పటికే సిద్ధం చేసినట్టు వినికిడి. కాంగ్రెస్‌ను వీడి ఇటీవల గులాబీ తీర్థం పుచ్చుకున్న మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తరహాలోనే మరికొంత మంది 'పెద్ద తలకాయల'ను ఆకర్షించేందుకు సీఎం మంతనాలు నిర్వహించారని సమాచారం. ప్రస్తుతం కాంగ్రెస్‌కు ఉన్న ఊపు, ఉత్సాహం రీత్యా ఇప్పటికిప్పుడు ఆ తలకాయలు పార్టీని వీడకపోయినా.. ఓట్ల సమాయానికి బీఆర్ఎస్‌కు అనుకూలంగా ...6లో

ఆ హెచ్‌ఎంలు, టీచర్ల వేతనాలు విడుదల చేయాలి

- ట్రెజరీ శాఖ డైరెక్టర్‌తో టీఎస్‌యూటీఎఫ్ చర్చ

నవతెలంగాణబ్యూరో -హైదరాబాద్

రాష్ట్రంలో గతనెలలో బదిలీ అయిన లేదా పదోన్నతి పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు (జీహెచ్‌ఎం), ఉపాధ్యాయుల వేతనాలను విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లో ట్రెజరీ శాఖ డైరెక్టర్‌ను టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి కలిసి బదిలీ అయిన ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయుల వేతనాల చెల్లింపుపై చర్చించారు. ఈనెలలో బదిలీ అయిన స్కూల్ అసిస్టెంట్లు పాత స్టేషన్‌లో గతనెల 30 వరకే ఎల్పీసీ తీసుకుని ఈనెల ఒకటి నుంచి రిలీవ్ అయిన వరకు నాన్ డ్రాయల్ సర్టిఫికెట్ తీసుకోవాలని తెలిపారు. కొత్తస్టేషన్‌లో ఈనెల ఒకటి నుంచి రెగ్యులర్ జీతాలను క్లెయిమ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆ విధం గా సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేస్తున్నా రని వివరించారు. ఎవరైనా ఈనెల రెండు, మూడు లేదా ఆ తర్వాత తేదీలతో ఎల్పీసీ తీసుకుని ఉంటే వెంటనే ఐఎఫ్‌ఎంఎస్‌లో సందేహం పెడితే ఎల్పీసీని రద్దు చేస్తారని తెలిపారు. గతనెల 30 వరకు ఎల్పీసీ తిరిగి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈనెలకు నాన్ డ్రాయల్ సర్టిఫికెట్ తీసుకుని కొత్త స్టేషన్‌లో జీతాన్ని క్లెయిమ్ చేసుకోవా లని సూచించారు. గతనెలలో బదిలీ అయిన, పదోన్నతి పొందిన జీహెచ్ ఎంల సప్లిమెంటరీ వేతనాలు రూ.25 కోట్లలోపే ఉంటాయనీ, వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. దీనిపై ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో మాట్లాడి త్వరలోనే ఆ సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు.

ఆకుల లలితతో వైఎస్‌ఆర్‌టీపీ నేత భేటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నిజామాబాద్ జిల్లా సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితతో వైఎస్‌ఆర్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం రమేష్ భేటీ అయ్యారు. తమను పార్టీలో చేరాలని ఆహ్వానించగా, అందుకు ఆమె సమ్మతించారు. వైఎస్ రాజశేఖరరెడ్డితో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా లలిత గుర్తు చేసుకున్నారు. పార్టీలో చేరే అంశంపై త్వరలో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని తెలిపారు.

త్వరలో వియత్నాంలో పర్యటించనున్న పుతిన్

మాస్కో: తమ దేశంలో పర్యటించాల్సిందిగా వియత్నాం అధ్యక్షుడు అందచేసిన ఆహ్వానాన్ని రష్యా అధ్యక్షుడ వ్లాదిమిర్ పుతిన్ ఆమోదించారు. బీజింగ్‌లో బెల్ట్ అండ్ రోడ్ ఫోరమ్ సమావేశాల సందర్భంగా మంగళవారం సమావేశమైనపుడు వియత్నాం అధ్యక్షుడు వో వాన్ థాంగ్ వియత్నాంలో పర్యటించాలంటూ పుతిన్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు వియత్నాం అధికార వార్తా సంస్థ తెలిపింది.

ఫామ్ నెం. యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద వాటాల ద్వారా పరిమితమైన వాటాలు కలిగిన **"ప్యాలెస్ హైట్స్ అవెన్యూ ఎల్‌ఎల్‌పి"** వారు వాటాల సమోదు కోసం రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఐఎంటి మానేసర్, గుర్గావ్, హర్యానా వారికి దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు.
2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:
ఎ) బిల్డర్స్ యొక్క వాణిజ్యాన్ని నిర్వహించడం, డెవలపర్స్, రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ మరియు నిర్మాణం కొరకు కాంట్రాక్టర్లు లేదా ఏ రకమైనా పదగొట్టే పనులు, మరియు అన్ని రకాల స్వార్జితమైన స్థలాల కొనుగోలు, నివాసాల, కార్యాలయాలు, వర్క్‌షాపులు, భవనాలు మరియు ప్రెమిసెస్, మరియు వాణిజ్య నిర్వహణ కోసం థర్డ్ పార్టీలకు మార్కెటింగ్ సేవలను కొనసాగించడం వంటివి నిర్వహించాల్సి ఉంటుంది.
బి) నిర్మించడం, పాతడం, ఎగ్జిక్యూట్ చేయడం, నిర్మించడం, కొనసాగించడం, ఎక్విప్ చేయడం, మార్చడం, మరమ్మతులు, రీమోడల్, డెకొరేట్, కూల్చడం, అభివృద్ధి చేయడం, అభివృద్ధి, మెయింటెన్, సమర్పించడం, గ్రేడ్, కర్బ్, పేవ్, మకడమైజ్, సిమెంట్ మరియు భవనాలను నిర్వహించడం, నిర్మాణాలు, నివాసాలు, అపార్ట్‌మెంట్స్, టౌన్‌షిప్స్, బహుళ అంతస్తుల నివాసాలు/కమర్షియల్ కాంప్లెక్స్‌లు, ల్యాండ్ స్కేప్‌లు, ఆస్పత్రులు, పాఠశాలలు, ప్రార్థనాలయాలు, జాతీయ రహదారి, రోడ్లు, మార్గాలు, వీధులు మరియు సైడ్‌వేస్.
సి) కొనుగోలు చేయడం, విక్రయించడం, అభివృద్ధి చేయడం,వినిమయం, లేదా లీజుకు ఇవ్వడం, అద్దెకు తీసుకోవడం లేదా ఇతర మార్గాల్లో సంపాదించడం, పెట్టుబడి పెట్టడం లేదా విక్రయించడం, లేదా అదే విధంగా పనిచేయడం, మరియు రియల్ లేదా వ్యక్తిగత ఎస్టేట్‌తో పాటుగా స్థలాలు, బొగ్గుగనులు, వ్యాపారం, భవనం, కర్మాగారాలు, మిల్, నివాసాలు, కాటేజీలు, షాపులు, డిపోట్స్, వేర్‌హౌజ్‌లు, యంత్రాలు, ప్లాంట్, ట్రేడ్‌లో స్టాక్, మినరల్ రైట్స్, తగ్గింపులు, ప్రివిలేజ్‌లు, లైసెన్స్‌లు, రుసుమెంట్ లేదా ఆస్తికి లేదా ఇతర ఆస్తికి సంబంధించినది లేదా ఏదైనా ఆస్తికి సంబంధించి కంపెనీ నిర్వహణ నిమిత్తం మొత్తం లేదా అద్దె లేదా ఒకే మార్గంలో మరియు ఇతరులు లేదా ఇతర పరిగణన మరియు ఫ్లాట్ల మరియు భవనాల యొక్క యజమానులుగా వాణిజ్యాన్ని కొనసాగించడం మరియు లీజుకు ఇవ్వడం లేదా ఇతర మార్గాల్లో అపార్ట్‌మెంట్స్‌కు కల్పించడం మరియు ఫ్లాట్లకు సంబంధించి రవాణా, సైట్స్ మరియు రెసిడెన్షియల్ మరియు వాణిజ్య క్వార్టర్స్.
డి) సివిల్ ఇంజనీర్స్ వాణిజ్యాన్ని కొనసాగించడం, ఆర్కిటెక్ట్స్, సర్వేయర్స్, ఆటో డ్యాడ్, డిజైనర్లు, టౌన్ ప్లానర్స్, ఎస్టిమేటర్లు, వ్యాల్యూయర్స్ ఇంటీరియర్ మరియు ఎక్స్‌టీరియర్ డెకరేటర్స్, జనరల్ మరియు స్థిరాస్తుల యొక్క గవర్నమెంట్ సివిల్ కాంట్రాక్టర్లు, భవనాలను కలుపుకొని, జాతీయ రహదారులు, రోడ్లు, ఎర్త్ వేస్, బ్రిడ్జిలు, మరియు అన్ని రకాల నిర్మాణాలు మరియు పిల్లింగ్ ఇంజనీరింగ్ వర్క్స్ ఇంటీరియర్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ గ్రాఫిక్స్.
ఇ) ఎస్టేట్ ఏజెంట్స్‌గా వాణిజ్యాన్ని కొనసాగించడం మరియు మరమ్మతుల నిర్వహణ నిమిత్తం ఎస్టేట్ మేనేజర్స్, ఎస్టేట్ కన్సల్టెంట్స్, స్థిరాస్తుల సంరక్షణ మరియు కొనసాగించడం, కొనసాగించడం, అండర్‌టేక్, లేదా ఏదైనా భవనాన్ని సూపర్‌వైజ్ చేయడం, ఆల్టరింగ్ నిర్మాణాలు, అభివృద్ధి చేయడం, డిమాలిషింగ్ మరియు రిపేరింగ్ ఆపరేషన్లు, మరియు స్థిర ఎస్టేట్లు మరియు ఆస్తులకు సంబంధించి అన్ని రకాల పనుల మరియు ఆపరేషన్లు.
3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. చిరునామా: ప్లాట్ నెం.41, వసంత వ్యాలీ, కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, కొండాపూర్, హైదరాబాద్, శేరిలింగంపల్లి-500084, తెలంగాణ, ఇండియా.
4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవై ఒక (21) రోజుల్లోపు రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6,7, 8, సెక్టార్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా(హర్యానా) ఇండియా-పిన్ కోడ్ 122050 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

ప్యాలెస్ హైట్స్ అవెన్యూస్ ఎల్‌ఎల్‌పి కొరకు
సం/-
పేరు : గుండమడుగు నర్సింహా శర్మ
డెసిగ్నేషన్ : డెసిగ్నేటెడ్ పార్ట్‌నర్

తేది:17-10-2023
ప్రదేశం: హైదరాబాద్

ఫామ్ నెం.యుఆర్‌సి-2

చట్టంలోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన
(కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (అథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి వాటాల ద్వారా పరిమితమైన కంపెనీగా కంపెనీల చట్టం, 2013లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద **సహకర్ సొల్యూషన్స్ అండ్ టెక్నోలజీస్ ఎల్‌ఎల్‌పి** వారు రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి) వారికి దరఖాస్తు చేయాలని భావిస్తున్నారు.
2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:
ఎ) డిజైనింగ్, ఇంజనీరింగ్, సప్లై, ఇన్‌స్టాలేషన్, ఎరెక్షన్, టెస్టింగ్, కమీషన్, కన్సల్టెన్సీ, రిపేర్, సర్వీసెస్, మెయింటెనెన్స్, ఎలక్ట్రానిక్, కంట్రోల్, ఆటోమేషన్ పరికరాలు మరియు సిస్టమ్‌ల వ్యాపారాన్ని కొనసాగించడం.
బి) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన కన్సల్టెన్సీ సేవలను భారతదేశంలో మరియు లేదా విదేశాలలో ఉన్న క్లయింట్‌లకు టర్న్-కీ ప్రాతిపదికన అందించడం, భారతదేశం మరియు లేదా విదేశాలలో ప్లేస్‌మెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) నిపుణులను చేయడానికి మరియు భారతీయ మరియు లేదా విదేశీ ప్రిన్సిపాల్స్ కంపెనీల కోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి సంబంధించిన అన్ని రకాల ఏజెన్సీ వ్యాపారాలను కొనసాగించడానికి మరియు లావాదేవీలు చేయడానికి.
3) ప్రతిపాదిత కంపెనీ యొక్క డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌కు సంబంధించి 12-13-800, కిమ్‌టీ గార్డెన్స్, తార్నాక, హైదరాబాద్-500017, తెలంగాణ, ఇండియా వద్దగల ఆఫీస్‌లో తనిఖీ చేసుకోవచ్చును.
4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవైఒకటి లరోజుల్లోపు రిజిస్ట్రార్, సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ), ప్లాట్ నెం.6, 7, 8, సెక్టార్ 5, ఐఎంటి మానేసర్, గుర్గావ్ జిల్లా హర్యానా, పిన్ కోడ్-122050 ఇండియా చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

సహకర్ సొల్యూషన్స్ అండ్ టెక్నోలజీస్ ఎల్‌ఎల్‌పి కొరకు

	సం/-	సం/-
తేది: 18-10-2023 ప్రదేశం :హైదరాబాద్	మద్దినేని లక్ష్మి నారాయణ (డెసిగ్నేటెడ్ పార్ట్‌నర్) DIN: 07305390	విజయ్ కుమార్ మద్దినేని (డెసిగ్నేటెడ్ పార్ట్‌నర్) DIN: 09519572

Piramal Capital & Housing Finance

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఇంతకుముందు దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీసు చిరునామా: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, పిరామల్ అమితి బిల్డింగ్, పిరామల్ అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి-400070.
CIN: L65910MH1984PLC032639 , Web Side:- www.piramalfinance.com
బ్రాంచ్ చిరునామా: ధీరజ్ బాగ్,బిల్డింగ్ "ఎ", గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్, యాక్సిస్ బ్యాంక్ పక్కన, మోనాలిసా బిల్డింగ్ ఎదురుగా, ఆగ్రా రోడ్డు, హరినివాస్ సర్కిల్, నౌపాడ, థానే(వెస్ట్)-400602, మహారాష్ట్ర

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని చదువదగిన సెక్షన్ 3(1) ప్రకారం జారీ చేసిన నోటీసు. ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా క్రింది సంతకందారులు **పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (PCHFL) (ఇంతకుముందు దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది (DHFL)** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 (సదరు చట్టం) ద్వారా సంక్రమించిన అధికారాల ద్వారా డిమాండ్ నోటీసును జారీ చేశారు. సదరు చట్టంలోని సెక్షన్13(12)తో పాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2001 ద్వారా అధీకృత అధికారి బకాయిలను చెల్లించాలని కోరుతూ సెక్షన్ 13(2) కింద రుణగ్రహీతలకు "సదరు రుణగ్రహీతలకు" సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయిల మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ డిమాండ్ నోటీసులు జారీ చేశారు. పై విషయానికి సంబంధించి రుణగ్రహీతలు బకాయిఉన్న మొత్తాన్ని నోటీసు ప్రకటించిన 60రోజుల్లో తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ మరోసారి డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. బకాయి ఉన్న మొత్తాన్ని వడ్డీతో సహా డిమాండ్ నోటీసులో పేర్కొన్న ప్రకారం దిగువ పేర్కొన్న తేదీల నుండి చెల్లించాల్సి ఉంటుంది. సదరు రుణగ్రహీతలచే నిర్వహించిన ఇతర పత్రాలు/రైటింగ్స్‌తో చదువగల రుణ ఒప్పందం క్రింద చెల్లించాల్సినకి సంబంధించి రుణాల చెల్లింపునకు సంబంధించి సెక్యూరిటీగా దిగువ పేర్కొన్న ఆస్తులను పిసిహెచ్‌ఎఫ్‌ఎల్ వద్ద సదరు రుణగ్రహీతలు తనఖా పెట్టడం జరిగింది.

రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	డిమాండ్ నోటీసు తేదీ మరియు ఎన్‌పిఎ తేదితో మొత్తం	సెక్యూర్డ్ అస్తి వివరణ (స్థిరాస్తి)
"(లోన్ కోడ్ నెం.00004736) (రంగారెడ్డి బ్రాంచ్) 1.మెసర్స్ మన్నె కన్‌స్ట్రక్షన్స్ (రుణగ్రహీత) 2.శ్రీ ఎం.టి.వి. రమణ (హామీదారుడు/వ్యాపార భాగస్వాములు) 3. శ్రీమతి మన్నె వరలక్ష్మి దేవి (హామీదారుడు/ వ్యాపార భాగస్వాములు) 4. శ్రీ జి.శ్రీనివాస రావు (హామీదారులు/ వ్యాపార భాగస్వాములు)"	03-10-2023 / రూ.1,17,00,802/- (రూపాయలు ఒక కోటి పదిహేడు లక్షల ఎనిమిది వందల రెండు మాత్రమే) ఎన్‌పిఎ (1/05/ 2013)	(తనఖాపెట్టిన అస్తి యొక్క వివరాలు) ఆస్తికి సంబంధించి వ్యవసాయ స్థలం యొక్క విస్తీర్ణం ఎకరాలు 4.00 గుంటలు లేదా 2.02 హెక్టార్లు, సర్వే నెం.794/ఎ, కొర్రెమల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: హారిణి యొక్క స్థలం, దక్షిణం: శ్రీ ఎం.నర్సింహా రెడ్డి యొక్క స్థలం & వరంగల్ హైవే., తూర్పు: శ్రీ ఎం.నర్సింహా రెడ్డి యొక్క స్థలం& 30 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ఎం.నర్సింహా రెడ్డి యొక్క స్థలం మరియు వ్యవసాయ స్థలం యొక్క విస్తీర్ణం ఎ.1.00 గుంటలు లేదా 0.505హెక్టార్లు, మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం ఎ.1.29గుంటలు, సర్వే నెం.794/1, కొర్రెమల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: సర్వే నెం.793 యొక్క భాగం, దక్షిణం: సర్వే నెం.794 యొక్క భాగం, తూర్పు: అన్నోజిగూడ గ్రామం సరిహద్దు, పడమర: సర్వే నెం.790&791 యొక్క భాగం, పైన పేర్కొన్న వ్యవసాయ స్థలం యొక్క విస్తీర్ణం ఎ.5.00 గుంటలు లేదా 2.525 హెక్టార్లు, సర్వే నెంబర్లు 794/ఎ మరియు 794/ఎ1, కొర్రెమల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఆంధ్రప్రదేశ్ మరియు దీని యొక్క హద్దులు: ఉత్తరం: సర్వే నెం.793 యొక్క భాగం, దక్షిణం: సర్వే నెం.794 యొక్క భాగం మరియు హైదరాబాద్ & వరంగల్ హైవే, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు& అన్నోజిగూడ గ్రామం యొక్క హద్దు, పడమర: సర్వే నెం.794 యొక్క భాగం.

పైన పేర్కొన్నట్లు PCHFLకు సదరు రుణగ్రహీతలు బకాయిలను చెల్లించుటలో విఫలం చెందితే, ఖర్చులు మరియు తదనంతరం ఏర్పడు పరిణామాలకు పూర్తి రిస్క్‌పైన చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ ప్రకారం పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులపై PCHFL అవసరమైన చర్యలు తీసుకోబడును. PCHFL వారి ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా రూపంలో బదిలీచేయుట నుండి చట్టం క్రింద సదరు రుణగ్రహీతలు నిషేధించబడినారు. సదరు చట్టంలోని నియమాలు లేదా అందులోని రూల్స్‌లోని ఏదేని ఉల్లంఘన లేదా ఉల్లంఘించే ఎవరైనా వ్యక్తి, చట్టం క్రింద పేర్కొన్నట్లుగా జైలు శిక్ష మరియు/ లేదా జరిమానాకు బాధ్యత వహించాల్సి ఉంటుంది.

తేది:19-10-2023
ప్రదేశం : రంగారెడ్డి

సం/- (అధీకృత అధికారి)
పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

केनरा बैंक Canara Bank Syndicate

యంజల్ హకీంపేట్ బ్రాంచ్, ఇంటి నెం.9-71, ప్లాట్ నెం.20, బర్మాన్ గూడ చౌరస్తా, బొల్లారం రైల్వే స్టేషన్, రిసాల బజార్, PIN 500010,9440905018, cb13022@canarabank.com

స్వాధీనతా ప్రకటన 13(4)) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే,దిగువ పేర్కొన్న కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇప్పటి నుండి దీన్ని "ద యాక్ట్"గా రిఫర్ చేయాలి)మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3కు అనుగుణంగా రుణగ్రహీతయిన 1.స్వర్గీయ శ్రీమతి పి.బాలామణి, భర్త: పి.సత్యనారాయణ, 2) శ్రీ పి.సత్యనారాయణ (స్వర్గీయ) చట్టబద్ధమైన వారసుల ద్వారా రిప్రెజెంట్ చేస్తున్న చట్టబద్ధమైనవారసులు 1) శ్రీ పి.రమాకాంత్ (హామీదారులు కూడా) ఇంటి నెం.3-21, ఇందిరా నగర్ కాలనీ, కెవి రంగారెడ్డి మేడ్చల్, తెలంగాణ. 2) శ్రీ పి.శ్రీకాంత్, ఇంటి నెం.3-21, ఇందిరా నగర్ కాలనీ, కెవి రంగారెడ్డి మేడ్చల్, తెలంగాణ. 3) శ్రీ పి.కృష్ణకాంత్ (హామీదారుడు కూడా) ఇంటి నెం.3-21, ఇందిరా నగర్ కాలనీ, కెవి రంగారెడ్డి మేడ్చల్, తెలంగాణ. 4) కుమారి పి.అఖిల, ఇంటి నెం.3-21, ఇందిరా నగర్ కాలనీ, కెవి రంగారెడ్డి మేడ్చల్, తెలంగాణ. 5) శ్రీ పి.వినయ్‌కాంత్, ఇంటి నెం.3-21, ఇందిరా నగర్ కాలనీ, కెవి రంగారెడ్డి మేడ్చల్, తెలంగాణ వారికి నోటీసులో పేర్కొన్న మరియు బకాయి ఉన్న మొత్తం **రూ.12,85,573.54 (రూపాయలు పన్నెండు లక్షల ఎనభై ఐదు వేల ఐదు వందల డెబ్బై మూడు మరియు యాభై నాలుగు పైసలు మాత్రమే)** నోటీసు ముట్టిన తేది నుండి 60రోజుల్లోపు బకాయిలు తిరిగి చెల్లించాలని కోరుతూ **19-06-2023 తేదీన డిమాండ్ నోటీసు** పంపడం జరిగింది.

రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దీనితో పాటు చదవదగిన **రూల్ 8 మరియు 9 ద్వారా** అతడు/ ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది. ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు. ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా కెనరా బ్యాంక్ యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుందని తేది:13-10-2023 నాటికి బకాయి ఉన్న మొత్తం **రూ.13,37,480.57 (రూపాయలు పదమూడు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల ఎనభై మరియు యాభై ఏడు పైసలు మాత్రమే)** వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలను కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర అంశాలను తెలుసుకోవచ్చును.

స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తికి సంబంధించి కూల్చబడిన ఇంటి నెం.3-21, విస్తీర్ణం 144చ.గ. లేదా 120.38చ.మీ. గ్రామకంఠం ఏరియా, ఇంద్రా నగర్ కాలనీ, మేడ్చల్ గ్రామం, మల్కాజ్‌గిరి జిల్లా,తెలంగాణ మరియు హద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇంటి నెం.3-26, తూర్పు: ఇంటి నెం.3-22, పడమర: ఇంటి నెం.3-20.

తేది:16-10-2023, ప్రదేశం: మేడ్చల్ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



Vijay TEXTILES LIMITED
www.vijaytextiles.in
FURNISHINGS | UPHOLSTERY | BED-LINEN
Registered Office: Surya Towers, Ground Floor, 104, Sardar Patel Road, Secunderabad-500 003.
Tel: 27848479/ 27844086 Facsimile: +91 40 2784 6849
E-Mail: info@vijaytextiles.in
CIN: L18100TG1990PLC010973

30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు మూడు సంవత్సరాల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన త్రైమాసికం 30.06.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1.	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	436.14	427.35	615.95	2626.53
2.	పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం)	(348.87)	(12.10)	(324.46)	(905.99)
3.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (అసాధారణ ఐటంల తరువాత)	(331.73)	44.51	(196.10)	(652.52)
4.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(331.73)	54.68	(196.10)	(642.52)
5.	ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/- చొప్పున)	1830.05	1830.05	1830.05	1830.05
6.	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-
7.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ. 10/- చొప్పున) బేసిక్:	(1.81)	0.24	(1.07)	(3.56)
	డైల్యూటెడ్:	(1.81)	0.24	(1.07)	(3.56)
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ. 10/- చొప్పున) బేసిక్:	(1.81)	0.24	(1.07)	(3.56)
	డైల్యూటెడ్:	(1.81)	0.24	(1.07)	(3.56)

గమనిక: 1) సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. 30 జూన్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com) పై అందుబాటులో ఉన్నాయి.
2) గత త్రైమాసికాలు/ సంవత్సరపు అంకెలు అనునవి ప్రస్తుత సంవత్సరాల వర్గీకరణను అనుగుణంగా అవసరమైనచోట రీ-గ్రూప్ మరియు రీక్లాసిఫైడ్ చేయబడినవి.

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 18-10-2023

సం/-
విజయ్ కుమార్ గుప్త
మేనేజింగ్ డైరెక్టర్

Piramal Capital & Housing Finance

పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో డిహెచ్‌ఎఫ్‌ఎల్)
CIN:L65910MH1984PLC032639N : L65910MH1984PLC032639
రిజిస్టర్డ్ ఆఫీసు: యూనిట్ నెం.601, 6వ అంతస్తు, అమిటి బిల్డింగ్, అగస్త్యా కార్పొరేట్ పార్క్, కమాని జంక్షన్, ఫైర్ స్టేషన్ ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (వెస్ట్) ముంబయి-400070, టి+91 22 3802 4000.

అనుబంధం 4 స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 లోని రూల్ 3 తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (డిహెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారిగా సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించమని దిగువ రుణగ్రహీత(లు)/ హామీదారులకు కంపెనీ యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందిన కారణాంగా, ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలకుప్రకటన ఇవ్వడమేమనగాసెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్8తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటు క్రింది సంతకందారులు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరుచు కోవడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుటకు అందుబాటులో ఉన్న సమయాన్ని బట్టి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలకు రుణగ్రహీత యొక్క దృష్టిని ఆహ్వానించబడుతుంది. ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరుపదలచినవారు **పిరామల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గతంలో డిహెచ్‌ఎఫ్‌ఎల్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటాయని తెలపడమైనది.

క్ర.సం	రుణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1.	**APP ID &UNI CODE:-01514162&00700010318** బ్రాంచ్ పేరు:-హైదరాబాద్ 1. మెసర్స్ ఎం.ఆర్.ఆర్. బార్ అండ్ రెస్టారెంట్, ప్రతినిధి దీని ప్రొప్రైటర్ రాంరెడ్డి మేకల తండ్రి లేట్ పెంటారెడ్డి, వృత్తి: వ్యాపారం, నివాసం: ప్లాట్ నెం 22బి, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట్, ఎల్‌బి నగర్, హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రం-500036. అలాగే ఇక్కడ: మెసర్స్ ఎం.ఆర్.ఆర్. బార్ అండ్ రెస్టారెంట్ ప్రతినిధి దీని ప్రొప్రైటర్, రాంరెడ్డి మేకల తండ్రి లేట్ పెంటా రెడ్డి, 16-11-477, దిల్‌సుఖ్ నగర్, హైదరాబాద్, తెలంగాణ 500060 2. శ్రీ.మేకల రామ్ రెడ్డి, తండ్రి లేట్ పెంట రెడ్డి, ప్లాట్ నెం: 22/బి, రోడ్ నెం: 02, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, ఎల్.బి. నగర్, హైదరాబాద్, తెలంగాణ 500036 అలాగే ఇక్కడ: శ్రీ. మేకల రామ్ రెడ్డి, ఇ.నెం.7-33 /604, మధురాపురి కాలనీ, వెంకటాద్రి థియేటర్, దిల్సుక్ నగర్, హైదరాబాద్, తెలంగాణ 500036. అలాగే ఇక్కడ: శ్రీ. మేకల రామ్ రెడ్డి, తండ్రి లేట్ పెంటారెడ్డి, ఇంటి నెం.8-114 (పాత): 7-1/ఇ (కొత్త), గడ్డిఅన్నారం గ్రామం హైదరాబాద్, తెలంగాణ 500060 అలాగే ఇక్కడ: శ్రీ మేకల రామ్ రెడ్డి, ఇ.నెం./డోర్ నెం.7-34, ప్లాట్ నెం.17/ఎ, గడ్డిఅన్నారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ 500060. 3. కె. మాధవి మేకల సుహాసిని యొక్క చట్టబద్ధమైన వారసులు, ప్లాట్ నెం: 22/బి, రోడ్ నెం: 02, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ 500036. కె.మాధవి, ఇ.నెం./డోర్‌నెం.7-34, ప్లాట్ నెం.17/ఎ, గడ్డిఅన్నారం గ్రామం మరియు గ్రామపంచాయతీ, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ 500060. అలాగే ఇక్కడ: కె.మాధవి ఇంటి సంఖ్య 8-114 (పాతది): 7-1/ఇ (కొత్త), గడ్డిఅన్నారం గ్రామం, హైదరాబాద్, తెలంగాణ-500060 4. కె.అర్చన మేకల సుహాసిని యొక్క చట్టబద్ధ వారసులు, ప్లాట్ నెం: 22/బి, రోడ్ నెం: 02, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, ఎల్‌బి నగర్, హైదరాబాద్, తెలంగాణ 500036. అలాగే ఇక్కడ: కె.అర్చన ఇ.నెం/డోర్ నెం.7-34, ప్లాట్ నెం.17/ఎ, గడ్డిఅన్నారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ 500060. అలాగే ఇక్కడ : కె. అర్చన ఇంటి నెం.8-114 (పాతది): 7-1/ఇ (కొత్త), గడ్డిఅన్నారం గ్రామం, హైదరాబాద్, తెలంగాణ 500060.	**ఆస్తి నెం.1:** ఆస్తికి సంబంధించి ఇంటి నెం.8-114 (పాత) : 7-1/ఇ (కొత్త), 230చ.గ. లేదా 192.30చ.మీ. గడ్డిఅన్నారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సర్వే నెం.4, చార్మినార్ రెవెన్యూ మండలం, హైదరాబాద్ అర్బన్ జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ హైదరాబాద్ ఈస్ట్, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: మల్లారెడ్డి యొక్క నివాసం, దక్షిణం: పొరుగువారి నివాసం, తూర్పు: పొరుగువారి నివాసం, పడమర: రోడ్డు. **ఆస్తి నెం.2:** ఆస్తికి సంబంధించి ప్రెమిసెస్ యొక్క ఇంటి నెం./డోర్ నెం.7-34, ప్లాట్ నెం.17/ఎ, విస్తీర్ణం 110చ.గ. మొత్తం విస్తీర్ణం 200చ.గ. గడ్డిఅన్నారం గ్రామం మరియు గ్రామ పంచాయతీ, సర్వే నెం.4, రెవెన్యూ మండలం, చార్మినార్, హైదరాబాద్ అర్బన్ జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్-డిస్ట్రిక్ట్ హైదరాబాద్ ఈస్ట్, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.17/బి పార్ట్, తూర్పు: ప్లాట్ నెం.16, పడమర: 25' వెడల్పు రోడ్డు. గమనిక: సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం గతంలో తేది:20,ఫిబ్రవరి,2022న నోటీసు జారీ చేయబడింది మరియు ఇది రీకాల్ చేయబడింది మరియు ప్రస్తుత నోటీసు జారీ చేయబడింది.	31-05-2023 రూ. 2,12,81,434/-	13 అక్టోబర్, 2023
2.	**APP ID &UNI CODE:-01346398 &08500004712** బ్రాంచ్ పేరు:-హైదరాబాద్ మెట్రో 1. శ్రీ. మేకల రామ్ రెడ్డి, తండ్రి లేట్ పెంటా రెడ్డి, ప్లాట్ నెం: 22/బి, రోడ్ నెం: 02, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, ఎల్.బి.నగర్, హైదరాబాద్, తెలంగాణ 500036 అలాగే ఇక్కడ: శ్రీ. మేకల రామ్ రెడ్డి, తండ్రి లేట్ పెంటా రెడ్డి, 16-11477, దిల్‌సుఖ్ నగర్, హైదరాబాద్, తెలంగాణ 500060. అలాగే ఇక్కడ: శ్రీ మేకల రామ్ రెడ్డి, ఇ.నెం.7-33/604, మధురాపురి కాలనీ, వెంకటాద్రి థియేటర్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ 500036. 2. కె. మాధవి మేకల సుహాసిని యొక్క చట్టబద్ధ వారసులు, ప్లాట్ నెం: 22/బి, రోడ్ నెం: 02, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, ఎల్.బి.నగర్, హైదరాబాద్, తెలంగాణ 500036 3.కె. అర్చన మేకల సుహాసిని యొక్క చట్టబద్ధ వారసులు, ప్లాట్ నెం: 22/బి, రోడ్ నెం: 02, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, ఎల్.బి.నగర్, హైదరాబాద్, తెలంగాణ 500036	ఆస్తికి సంబంధించి ప్లాట్ నెం.22బి యొక్క దక్షిణ భాగం, విస్తీర్ణం 483చ.గ. లేదా 403.83చ.మీ. సర్వే నెం.07, గ్రీన్‌హిల్స్ కాలనీ, సరూర్ నగర్ గ్రామం మరియు మండలం మరియు ఎంపిపి, ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ, రంగారెడ్డి జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: ఇదే ప్లాట్ యొక్క ఉత్తర భాగం, ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.24 భాగం, పడమర: ప్లాట్ నెం.22ఏ, గమనిక: సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం గతంలో తేది:21,ఫిబ్రవరి,2022న నోటీసు జారీ చేయబడింది మరియు ఇది రీకాల్ చేయబడింది మరియు ప్రస్తుత నోటీసు జారీ చేయబడింది.	31-05-2023 రూ. 1,73,24,221/-	13 అక్టోబర్, 2023
3.	**APP ID & Uni Code:-00770341&12600001162** బ్రాంచ్ పేరు:-హైదరాబాద్ హిమాయత్ నగర్ రహెమతుల్లా షేక్ ప్లాట్ నెం 126, 1వ అంతస్తు, బి బ్లాక్ సిల్వర్ స్ప్రింగ్, మోడీ బిల్డర్స్ కుత్బుల్లాపూర్ జిహెచ్‌ఎంసి హైదరాబాద్ రంగారెడ్డి తెలంగాణ:-500054 రహెమతుల్లా షేక్ నివాసిత చిరునామా: ప్లాట్ నెం 126 బి సిల్వర్ స్ప్రింగ్, మోడీ బిల్డర్స్ కుత్బుల్లాపూర్ హైదరాబాద్ రంగారెడ్డి తెలంగాణ:- 500054 రహెమతుల్లా షేక్ ఆఫీస్ చిరునామా : ఐశ్వర్య హౌస్ ప్లాట్ నెం 770/సి రోడ్ నెం.44 జూబ్లీ హిల్స్ హైదరాబాద్ తెలంగాణ:- 500034 ఫాతిమా షేక్ ప్లాట్ నెం.126 బి సిల్వర్ స్ప్రింగ్, మోడీ బిల్డర్స్ కుత్బుల్లాపూర్ హైదరాబాద్ రంగారెడ్డి తెలంగాణ-500054	ఫ్లాట్ నెం.126, మొదటి అంతస్తు, బి-బ్లాక్, సిల్వర్ స్ప్రింగ్, మోడీ బిల్డర్స్, కుతుబుల్లాపూర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500054, హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, ఉత్తరం: ఫ్లాట్ నెం.127, దక్షిణం: ఫ్లాట్ నెం.125.	26-06-2023 రూ. 4,67,582/-	16 అక్టోబర్, 2023
4	**APP ID & Uni Code:-01677302&00700010831** బ్రాంచ్ పేరు:-హైదరాబాద్ - హిమాయత్ నగర్ శశిధర్ కుమార్ జి, 305, 3వ అంతస్తు, శివాని హిల్ వ్యూ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.140,141,142,147,148,149 అంజలి గార్డెన్స్, పుప్పాలగూడ గ్రామం & జిపి, గండిపేట్ మండలం, రంగారెడ్డి-500089 శశిధర్ కుమార్ జి, ప్లాట్ నెం.142, ఫ్లాట్ నెం 305, హిల్ వ్యూ ప్లాట్, అంజలి గార్డెన్స్, పుప్పగూడ రాజేంద్ర నగర్, హైదరాబాద్ రంగారెడ్డి తెలంగాణ: 500089 శశిధర్ కుమార్ జి, ధార్డ్ బిల్డింగ్, 2వ ఫ్లోర్, కావేరి హిల్స్, మాదాపూర్, రంగారెడ్డి రంగారెడ్డి తెలంగాణ :- 500081 పుష్పా జి ప్లాట్ నెం.142, ఫ్లాట్ నెం.305, హిల్ వ్యూ అప్ట్, అంజలి గార్డెన్స్, పుప్పగూడ రాజేంద్ర నగర్, హైదరాబాద్ రంగారెడ్డి తెలంగాణ:-500089	305, 3వ అంతస్తు, శివాజీ హిల్ వ్యూ రెసిడెన్సీ, ప్లాట్ నెం.140, 141, 142, 147, 148, 149, అంజలి గార్డెన్స్, పుప్పాలగూడ గ్రామం& జిపి, గండిపేట్ మండలం, రంగారెడ్డి-500089. ఉత్తరం: ఓపెన్ టు స్కై& ఫ్లాట్ నెం.304, దక్షిణం: ఓపెన్ టు స్కై& ఫ్లాట్ నెం.306, తూర్పు : కారిడార్, ఓపెన్ టు స్కై& మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై	20-02-2023 రూ. 8,83,582/-	16 అక్టోబర్, 2023

ప్రదేశం: హైదరాబాద్
తేది: 19-10-2023

(అధీకృత అధికారి)
పిరామల్ క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది

LOTUS CHOCOLATE COMPANY LIMITED

Registered Office: 8-2-596, 1st Floor, 1B, Sumedha Estates, Avenue - 4, Puzzolana Towers, Street No.1, Road No.10, Banjara Hills, Hyderabad, Telengana-500 034,Tel No.: +91 40-2335 2607 / 08 / 09; Fax No.: +91 40 2335 2610
email: info@lotuschocolate.com, website: www.lotuschocolate.com
CIN: L15200TG1988PLC009111

30, సెప్టెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేయని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం
ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌కు అనుగుణంగా (ఐఎన్‌డి ఎఎస్) సమ్మతిగా సిద్ధం చేయబడింది (రూ.లక్షల్లో ఒకవేళ పేర్కొనబడకపోయినట్లయితే)

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 30-09-2023 (ఆడిట్ చేయని)	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 30-06-2023 (ఆడిట్ చేయని)	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం 30-09-2022 (ఆడిట్ చేయని)	స్టాండ్‌అలోన్: ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2023 (ఆడిట్ చేయని)	స్టాండ్‌అలోన్: ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2022 (ఆడిట్ చేయని)	స్టాండ్‌అలోన్: ముగిసిన వార్షికం 31-03-2023 (ఆడిట్ చేసిన)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30-09-2023 (ఆడిట్ చేయని)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30-06-2023 (ఆడిట్ చేయని)	కన్సాలిడేటెడ్: ముగిసిన అర్ధ సంవత్సరం 30-09-2023 (ఆడిట్ చేయని)
1 ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2,911.36	2,487.91	1,464.69	5,399.27	3,719.88	6,281.97	4,842.35	3,248.52	8,090.87
2 కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	(75.71)	(8.58)	(53.98)	(84.29)	(17.88)	(599.31)	5.17	41.97	47.14
3. పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	(75.71)	(48.22)	(49.04)	(123.93)	(42.22)	(693.17)	5.17	2.33	7.50
4 పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(73.82)	(18.14)	(49.04)	(91.96)	(42.22)	(695.66)	(14.28)	19.60	5.32
5 కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(79.15)	(97.20)	(49.04)	(176.35)	(42.22)	(695.66)	(18.91)	(59.73)	(78.64)
6 ఈక్విటీ వాటా మూలధనం	1,284.10	1,284.10	1,283.80	1,284.10	1,283.80	1,283.80	1,284.10	1,284.10	1,284.10
7 వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్: (రూ.)	(0.58)	(0.14)	(0.38)	(0.72)	(0.33)	(5.42)	(0.11)	0.15	0.04
2. డైల్యూటెడ్: (రూ.)	(0.58)	(0.14)	(0.38)	(0.72)	(0.33)	(5.42)	(0.11)	0.15	0.04

ముఖ్యాంశాలు:
1. 30, సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి సంబంధించి స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు పైన పేర్కొన్న విధంగా చూపబడినవి మరియు స్టాక్‌ఎక్స్ఛేంజ్‌తో దాఖలు చేయబడినవి, సెబి(లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద చూపబడినవి. సదరు ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.lotuschocolate.com) పై అందుబాటులో ఉంటాయి.
2. 30, సెప్టెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరం యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడివి మరియు 17, అక్టోబర్, 2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.చట్టబద్ధమైన ఆడిటర్లు సెబి(లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం ఈ ఫలితాలపై పరిమిత సమీక్ష నిర్వహించారు
3. 25,మే.2023 తేదీ నాటికి కంపెనీ వారు సౌభాగ్య కన్ఫెక్షనరీస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క 100శాతం వాటాలను రూ.1800 లక్షల కన్సిడరేషన్‌పై పొందారు మరియు దీన్ని కంపెనీ యొక్క పూర్తి స్థాయి స్వార్జితమైన సబ్సిడరీగా మార్చారు. సౌభాగ్య కన్ఫెక్షనరీ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు 1,జూన్,2023 నుంచి కన్సాలిడేటెడ్ ప్రభావాన్ని కనబరుస్తున్నాయి మరియు బిజినెస్ కంబినేషన్ 30,సెప్టెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ వార్షికానికి సంబంధించి కొనుగోలు ధర అలోకేషన్ ఎక్సర్‌సైజ్‌కు అనుగుణంగా ప్రొవిజనల్‌గా లెక్కించబడినవి. దీనికి అనుగుణంగా 30,సెప్టెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం మరియు 30,సెప్టెంబర్,2022తో ముగిసిన అర్ధవార్షికం యొక్క కన్సాలిడేటెడ్ ఫలితాలు ఇప్పటి వరకు సమర్పించబడలేదు.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరపున
Lotus Chocolate Company Ltd.
సం/-
జి.ఎస్.రామ్
పూర్తికాలపు డైరెక్టర్
DIN:02395478

ప్రదేశం: హైదరాబాద్
తేది:17-10-2023

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం: "చోళ క్రెస్ట్", సి54 &55, సూపర్ బి-4, తిరు.వి.కా.ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ కార్యాలయం: చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, చిరునామా: నెం.102, మొదటి అంతస్తు, మంధన టవర్స్, 7-1-59/2, 59/6, అమీర్‌పేట్, హైదరాబాద్-500016. సంప్రదించాల్సిన నెంబర్: శ్రీ దీకొండ సురేష్ కుమార్, మొబైల్: 98666 99104.

స్థిరాస్తుల అమ్మకాల కొరకు ఇ.-వేలం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1)తో చదవగల సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీతకు/సహ-రుణగ్రహీతకు/ తనఖాదారులకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన స్థిరాస్తులను చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అవి ఇకమీదట చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా పేర్కొనబడను. సదరు సెక్యూర్డ్ ఆస్తులను "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలాగే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే" ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా విక్రయించబడును.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా బహిరంగ ఇ-వేలాన్ని వెబ్‌సైట్: http://bankauctions.in ద్వారా నిర్వహించబడును.

క్ర.సం	అకౌంట్ నెంబరు మరియు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత,తనఖాదారుల యొక్క పేరు	సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	అస్తి వివరణ	రిజర్వు ధర / ధరావత్తు / వేలం పెంపుదల మొత్తం
1	రుణ ఖాతా నెం : X0HEHYD00000103497 1. కందుకూరి సుబ్బారావు, తండ్రి: కె.ఎల్.నర్సింహా రావు, ఇంటి నెం.పాత నెం.24-3/39, కొత్త నెం.24-3-39,ఫ్లాట్ నెం.12, వీధి నెం.10, విమలా దేవి నగర్, విష్ణుపురి ఎక్స్‌టెన్షన్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047. 2) కందుకూరి సూశ్రీ, భర్త: కందుకూరి సుబ్బారావు, ఇంటి నెం.పాత నెం.24-3/39, కొత్త నెం.24-3-39,ఫ్లాట్ నెం.12, వీధి నెం.10, విమలా దేవి నగర్, విష్ణుపురి ఎక్స్‌టెన్షన్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047.	08-06-2021 & Rs.1,20,49,129.77 as on 05-06-2021	ఆస్తికి సంబంధించి పాత నెం.24-3/13/2, కొత్త నెం.24-3-39, ఫ్లాట్ నెం.12 కవర్ చేయబడింది, సర్వే నెం.513/1, 514/1 మరియు 526/1, విస్తీర్ణం 240.00చ.గ. లేదా 200.64చ.మీ. మల్కాజ్‌గిరి గ్రామం, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ మరియు మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా, సబ్-రిజిస్ట్రార్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ మరియు హద్దులు: ఉత్తరం: పొరుగువారి ప్లాట్, తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.13, పడమర: ప్లాట్ నెం.11	Rs.81,00,000/- / Rs.8,10,000/- / Rs.1,00,000/-

ఇ-వేలం తేదీ మరియు సమయం: 07-11-2023న ఉ.11-00గం.ల నుండి మ.1-00గం.ల వరకు (5 నిమిషాల చొప్పున అపరిమిత పొడిగింపుతో)
ఇఎండి సమర్పణకు చివరి తేది: 06-11-2023 (సా.5.30గం.వరకు); తనిఖీ తేదీ: 02-11-2023 మరియు 03-11-2023 (ఉ.10.00గం.ల నుండి మ.1.00గం.ల వరకు)

1. ఔత్సాహిక పాల్గొనదారులు/బిడ్డరుదారులు వెబ్‌సైట్: https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction.notices ను సందర్శించాలి. ఇ-వేలానికి సంబంధించిన వివరాలు, సహాయం, విధానం మరియు ఆన్‌లైన్ ట్రైనింగ్‌కు ఔత్సాహిక బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: శ్రీ.ముహమ్మద్ రహీస్-8124000030, మెసర్స్4 క్లోజర్: సంప్రదించు వ్యక్తి: శ్రీ.జయ ప్రకాష్ రెడ్డి, ఫోన్ నెం.8142000064, ఇ-మెయిల్: info@bankauctions.in
2. ఇ-వేలంలో పాల్గొనే క్రమానికి నియమ నిబంధనల కోసం దయచేసి వెబ్‌సైట్‌ను దర్శించండి: https://bankauctions.in/ & https://cholamandalam.com/news/auction.notices

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్ 9(1) ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటనగా కూడా దీనిని పరిగణించబడును.

తేది: 19-10-2023, ప్రదేశం: రంగారెడ్డి జిల్లా | సం/- అధీకృత అధికారి, మెసర్స్ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



విజయ్ దేవరకొండ

ఫ్యామిలీ స్టార్..

విజయ్ దేవరకొండ నూతన చిత్రానికి 'ఫ్యామిలీ స్టార్' అనే టైటిల్ ఖరారు చేశారు. పరశురామ్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ సంస్థలో నిర్మితమవుతున్న 54వ సినిమా ఇది. ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. బుధవారం మేకర్స్ 'ఫ్యామిలీ స్టార్' టైటిల్ టీజర్‌ను రిలీజ్ చేశారు.

ఈ టీజర్‌లో ఇంట్లో పనులు చేసే ఫ్యామిలీ మ్యాన్‌గా..బయట రౌడీల బెండు తీసే పవర్ ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవరకొండ కనిపించారు. లైన్‌లో నిలబడి ఉల్లిపాయలు తేవడాలు, టైమ్‌కు లేచి పిల్లల్ని రెడీ చేసి స్కూల్‌కు పంపించడాలు అనుకున్నావా మగతనం అంటే అని విలన్ ఎగతాళిగా మాట్లాడగా...భలే మాట్లాడతారన్నా మీరంతా...ఉల్లిపాయలు కొంటే ఆడు మనిషి కాదా...పిల్లల్ని రెడీ చేస్తే ఆడు మగాడు కాదా...ఐరెన్ వంచాలా ఏంటి అంటూ పవర్ ఫుల్ డైలాగ్ చెప్పిన విజయ్...విలన్ గ్యాంగ్‌లోని ఒకడి తల పగలగొట్టి సారీ బాబాయ్...కంగారులో కొబ్బరికాయ తేవడం మర్చిపోయా..తలకాయ కొట్టేశా అని విలన్‌కు షాక్ ఇవ్వడం కూల్ హీరోయిజాన్ని చూపించింది. టీజర్ చివరలో బ్యూటిఫుల్ యంగ్ కపుల్‌గా విజయ్, మృణాల్ మధ్య ఎమోషనల్ బాండింగ్ రివీల్ చేశారు. టీజర్‌తో ఇదొక కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా వచ్చే సంక్రాంతి పండుగకు గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

నవచిత్రం

సామాన్యుడు కింగ్ అయితే..?



వి.కె.నరేష్

వైనాట్ స్టూడియోస్, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సమర్పిస్తున్న చిత్రం 'మార్టిన్ లూథర్ కింగ్'. మహాయాన మోషన్ పిక్చర్స్ నిర్మించిన ఈ చిత్రానికి పూజ కొల్లూరు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో సంపూర్ణేష్ బాబు, వి.కె.నరేష్, శరణ్య ప్రదీప్ నటించారు. దర్శకుడు వెంకటేష్ మహా ఈ చిత్రానికి స్క్రీన్ ప్లే, డైలాగ్స్ అందించడంతో పాటు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు. అంతేకాదు ఈ సినిమాలో ఆయన ఓ ముఖ్యపాత్రలోనూ నటించారు. వినోద ప్రధానంగా రూపొందిన ఈ రాజకీయ వ్యంగ్య చిత్రం ఈనెల 27న విడుదల కానుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని పలు నగరాల్లో ముందస్తు ప్రీమియర్ షోలను ప్రదర్శించగా, ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ నేపథ్యంలో బుధవారం నటుడు వి.కె. నరేష్ మీడియాతో మాట్లాడుతూ, 'వెంకటేష్ మహాతో నా ప్రయాణం 'ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' నుంచి మొదలైంది. వినోదం, సందేశం కలిసి రావడం చాలా అరుదు. ఇప్పటికే ఈ సినిమా ప్రీమియర్లు మొదలుపెట్టాం. సినిమా ప్రారంభం నుండి చివరి వరకు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తూనే ఉన్నారు. పైగా ఇప్పుడు పొలిటికల్ సీజన్. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు వేడిగా ఉన్నాయి. ఇది ఎవరినీ ఉద్దేశించి తీసిన సినిమా కాదు. రాజకీయాల వల్ల ప్రస్తుతం సామాన్యులు ఎదుర్కొంటున్న యదార్థ పరిస్థితులను సినిమాగా తీయడం జరిగింది. సంపూర్ణేష్‌కి ఇది సెకండ్ లైఫ్ అవుతుంది. నేను, మహా ముఖ్య పాత్రలు పోషించాం. దాదాపు 30 మంది నటీనటులు ఈ సినిమాతో పరిచయమవుతున్నారు. ఇందులో చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకునే తరహా పాత్ర నేను పోషిం చాను. గ్రామ సర్పంచ్ వారసత్వం కోసం పరితపించే పాత్ర. సామాన్యుడు కింగ్ అయినప్పుడే సమాజం బాగుపడుతుంది అనేది ఈ సినిమాలో చెప్పారు' అని అన్నారు.

భిన్న కాన్సెప్ట్‌తో తెలుసు కదా..



పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఇటీవలే సిద్ధు జొన్నలగడ్డ హీరోగా తమ ప్రొడక్షన్ నెంబర్ 30ని అనౌన్స్ చేసింది. 'తెలుసు కదా' అనే టైటిల్‌తో, సోల్‌ఫుల్ లవ్ స్టోరీగా రూపొందనున్న ఈ చిత్రంతో స్టైలిస్ట్, కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా పరిచయం అవుతున్నారు. బుధవారం హైదరాబాద్‌లో కోర్ టీమ్, పలువురు అతిథుల సమక్షంలో ఈ చిత్రం గ్రాండ్‌గా ప్రారంభమైంది.

ముఖ్య అతిథిగా విచ్చేసిన హీరో నాని ముహూర్తం షాట్‌కి క్లాప్ ఇవ్వగా, హీరోలు నితిన్, ఆది పినిశెట్టి స్క్రిప్ట్‌ని మేకర్స్‌కి అందజేశారు. దర్శకుడు బాబీ కెమెరా స్విచాన్ చేయగా, తొలి షాట్‌కు హరీష్ శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. భారీ బడ్జెట్‌తో టిజి విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి వివేక్ కూచిభొట్ల సహ నిర్మాత. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. త్వరలోనే రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభం కానున్న ఈ చిత్రానికి సంగీతం తమన్ అందిస్తున్నారు.

పవర్‌ఫుల్ కంటెంట్ ఉన్న కథ



అభిషేక్ అగర్వాల్

రవితేజ, దర్శకుడు వంశీ కృష్ణ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ అభిషేక్ అగర్వాల్ కాంబినేషన్‌లో రూపొందిన పాన్ ఇండియా ప్రాజెక్ట్ 'టైగర్ నాగేశ్వరరావు'.

ఈ సినిమా ఈనెల 20న విడుదల కానున్న నేపథ్యంలో నిర్మాత అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ, 'ఒక దొంగ బయోపిక్ ఎందుకు చేశామో సినిమా చూసినప్పుడు అర్థం అవుతుంది. ఇది చాలా పవర్ ఫుల్ కంటెంట్ ఉన్న సినిమా. రవితేజ అద్భుతంగా సపోర్ట్ చేశారు. ఈ సినిమా నా ఆల్ టైం ఫేవరేట్ మూవీగా నిలిచిపోతుంది. థియేటర్‌లో జీవీ ప్రకాష్ అందించిన నేపథ్య సంగీతాన్ని ప్రేక్షకులు చాలా ఎంజాయ్ చేస్తారు. టెక్నిషియన్స్ అందరూ చాలా కష్టపడ్డారు. అందుకే ఇంత అద్భుతమైన అవుట్ కమ్ వచ్చింది. ఒకేసారి మూడు పెద్ద సినిమాలు పండక్కి రావడం సహజమే. తప్పకుండా మా సినిమాని ప్రేక్షకులు గొప్పగా ఆదరిస్తారు. 'కశ్మీర్ ఫైల్స్' సినిమా కోసం జాతీయ అవార్డ్ అందుకున్నప్పుడు ఆనందంతో కన్నీళ్ళు వచ్చాయి. వచ్చిన మూడేళ్ళలోనే నిర్మాతగా జాతీయ అవార్డు అందుకోవడం మా సంస్థకు ఎంతో గౌరవాన్ని తెచ్చింది. త్వరలో సర్‌ప్రైజ్ చేసే మరో బయోపిక్ అనౌన్స్ చేస్తున్నాం' అని తెలిపారు.

విందు భోజనం లాంటి సినిమా



దినేష్ తేజ్, పాయల్ రాధాకృష్ణ

దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం 'అలా నిన్ను చేరి'. విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పణలో కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మిస్తున్న ఈ మూవీతో మారేష్ శివన్ దర్శకుడిగా పరిచయం కాబోతున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను యూనిట్ విడుదల చేసింది.

ఈ సందర్భంగా డైరెక్టర్ మారేష్ శివన్ మాట్లాడుతూ, సినిమా బాగా తీశాను. ప్రేక్షకులందరికీ నచ్చుతుంది. థియేటర్ నుంచి బయటకు వచ్చాక ఓ రెండు గంటల పాటు అదే ట్రాన్స్‌లో ఉంటారు' అని తెలిపారు. 'ఇది ఫుల్ మీల్స్ లాంటి సినిమా. అండర్ కరెంట్‌గా ఓ మెసెజ్ కూడా ఉంటుంది. ఇందులో ప్రతీ పాత్రకు ఇంపార్టెన్స్ ఉంటుంది' అని నిర్మాత చెప్పారు. హీరో దినేష్ తేజ్ మాట్లాడుతూ, 'ఆకలితో ఉన్న వారికి మంచి ఫుల్ మీల్స్ పెడితే ఎలా ఉంటుందో మా సినిమా కూడా అలానే ఉంటుంది. మా ఈ సినిమా అందరికీ ఓ మంచి జ్ఞాపకంగా ఉంటుంది' అని అన్నారు. నాయిక పాయల్ రాధాకృష్ణ మాట్లాడుతూ, "తరగతి గది దాటి..' అనే వెబ్ సిరీస్‌ను చేశాను. ఇదే నా ఫస్ట్ సినిమా. ఇందులో కాస్త బోల్డ్‌గా నటించాను. మంచి సినిమా చేసినందుకు గర్వంగా ఉంది' అని తెలిపారు.

ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొన్న నిర్మాత బెక్కెం వేణుగోపాల్, దర్శకుడు త్రినాథ్‌రావు నక్కిన తదితరులు చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు.

ఆటలు

ప్రపంచకప్ సంచలనాలకు చిరునామాగా మారింది. డిఫెండింగ్ చాంప్స్‌కు అఫ్గాన్, సఫారీలకు డచ్ షాక్ ఇవ్వగా.. ఆస్ట్రేలియా మునుపటిలా ఆడటం లేదు. పాకిస్థాన్ సైతం పసలేని ప్రదర్శన చేస్తోంది. అగ్ర జట్లలో, టైటిల్ ఫేవరేట్లలో టీమ్ ఇండియా మాత్రమే అంచనాలను అందుకుంటూ దూసుకెళ్తోంది. హ్యాట్రిక్ విజయాల జోరుమీదున్న రోహిత్‌సేన నేడు పుణెలో బంగ్లాదేశ్‌ను బాదేసి నాల్గో విజయం ఖాతాలో వేసుకోవాలని చూస్తుంది. అఫ్గాన్, నెదర్లాండ్స్ స్ఫూర్తితో మరో సంచలనంపై బంగ్లాదేశ్ సైతం ఆశలు పెట్టుకుంది. ప్రపంచకప్ గ్రూప్ దశలో భారత్, బంగ్లాదేశ్ పోరు నేడు.

జోరు సాగాలని..!

- బంగ్లాతో భారత్ ఢీ నేడు
- నాల్గో విజయంపై రోహిత్‌సేన గురి
- సంచలనంపై బంగ్లాదేశ్ ఆశలు

మ॥ 2 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

నవతెలంగాణ-పుణె

ఐసీసీ ప్రపంచకప్‌లో ఆతిథ్య టీమ్ ఇండియా మరో సవాల్‌కు సిద్ధమైంది. పుణె వేదికగా బంగ్లాదేశ్‌తో ఢీకొట్టేందుకు భారత్ రంగం సిద్ధం చేసుకుంది. హ్యాట్రిక్ విజయాల ఊపు మీదున్న టీమ్ ఇండియా నాల్గో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. 25 ఏండ్ల తర్వాత సొంతగడ్డపై బంగ్లాదేశ్‌తో వన్డే ఆడుతున్న టీమ్ ఇండియాకు.. బంగ్లా ఇటీవల రికార్డు కాస్త కలవరమే. గత 12 నెలల్లో జరిగిన నాలుగు వన్డేల్లో బంగ్లాదేశ్ 3-1తో ముందంజలో నిలిచింది. ఇటీవల ఆసియా కప్ సూపర్4లో సైతం భారత్‌పై బంగ్లాదేశ్ పైచేయి సాధించింది. ఆ ఉత్సాహంతోనే నేడు మెగా మ్యాచ్‌కు బంగ్లాదేశ్ సిద్ధమవుతోంది.



రోహిత్‌సేనకు ఎదురుందా?

ఆతిథ్య జట్టు పటిష్టంగా కనిపిస్తుంది. కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాట్‌తో ఫామ్‌లోకి రావటం భారత్‌కు అతిపెద్ద అనుకూలత. భారత బ్యాటర్లు మెరవటంతో గత మూడు మ్యాచుల్లో కలిపి 9 వికెట్లే భారత్ కోల్పోయింది. ఏ మ్యాచ్‌లోనూ నాలుగు వికెట్లకు మించి చేజార్చుకోలేదు. టాప్ ఆర్డర్‌లో నిలకడలేమి ప్రదర్శనలు ఉన్నప్పటికీ.. ఓవరాల్‌గా గొప్పగా కనిపిస్తుంది. బంగ్లాదేశ్‌పై తిరుగులేని రికార్డున్న విరాట్ కోహ్లి నేడు పుణెలోనూ మెగా ఇన్నింగ్స్‌పై కన్నేశాడు. శుభ్‌మన్ గిల్, రోహిత్, విరాట్‌లు మెరిస్తే బంగ్లా బౌలర్లకు తిప్పలు తప్పవు. చివరగా పుణెలో జరిగిన మ్యాచ్‌లో కెఎల్ రాహుల్ సెంచరీ సాధించాడు. ఇప్పుడు రాహుల్ జోరుమీద కనిపిస్తున్నాడు. అదే ప్రదర్శన పునరావృతం చేయాలనే ఆరాటం కనిపిస్తుంది. శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యలు భారత్‌కు కీలకం కానున్నారు. పరుగుల పిచ్‌పై అశ్విన్ మరోసారి బెంచ్‌కు పరిమితం కానుండగా.. శార్దుల్ ఠాకూర్ తుది జట్టులో నిలువనున్నాడు. కుల్దీప్ యాదవ్‌తో కలిసి రవీంద్ర జడేజా స్పిన్ బాధ్యతలు పంచుకోనున్నాడు. కుల్దీప్ యాదవ్ మూడు మ్యాచుల్లో ఐదు వికెట్లు పడగొట్టాడు. 30 ఓవర్లలో ఎకానమీ 3.9 మాత్రమే. మిడిల్ ఓవర్లలో కుల్దీప్‌ను కాచుకోవటం బంగ్లాదేశ్‌కు శక్తికి మించి పని కానుంది. జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌లు స్పెషలిస్ట్ పేసర్లు సత్తా చాటనున్నారు.

అద్భుతంపై ఆశతో..

ప్రపంచకప్‌లో వరుసగా సంచలనాలు నమోదవుతున్నాయి. దీంతో బంగ్లాదేశ్ సైతం ఓ అద్భుతంపై కన్నేసింది. ప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. కీలక ఆటగాళ్లు సైతం నిలకడగా ఆడటం లేదు. ముష్ఫీకర్ రెండు అర్థ సెంచరీలు సాధించినా.. ఇతర బ్యాటర్లు విఫలమవుతున్నారు. హృదయ్, మెహిది హసన్, ఓపెనర్ హసన్‌లు స్థాయికి తగ్గ ఆట ఆడటం లేదు. బంతితోనూ ముస్తాఫిజుర్ రెహమాన్ మినహా ఎవరూ ఆకట్టుకోవటం లేదు. దీంతో నేటి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై పెద్దగా అంచనాలు లేవు. బ్యాట్‌తో లిటన్ దాస్, ముష్ఫీకర్, నజ్ముల్, షకిబ్ మెరిస్తే భారత్‌కు గట్టి పోటీ ఇవ్వవచ్చు. ముస్తాఫిజుర్ రెహమాన్‌కు స్పిన్నర్లు మెహిది, షకిబ్ తోడైతే భారత బ్యాటర్ల దూకుడుకు అడ్డుకట్ట వేసేందుకు అవకాశం ఉంటుంది.

పిచ్, వాతావరణం

2017 నుంచి పుణెలో జరిగిన వన్డేల్లో భారీ స్కోర్లు నమోదయ్యాయి. తొలుత బ్యాటింగ్ చేసిన జట్టు ఐదింట మూడు సార్లు 300 పైచిలుకు పరుగులు సాధించాయి. గత తొమ్మిది నెలల్లో ఇక్కడ జరుగుతున్న తొలి వన్డే ఇదే. నేడు మ్యాచ్ ఆరంభానికి చిరు జల్లులతో కూడిన వర్షం కురిసేందుకు అవకాశం ఉంది. మ్యాచ్ సమయంలో ఎటువంటి వర్షం సూచనలు లేవని వాతావరణ శాఖ తెలిపింది. చిన్న బౌండరీల మైదానంలో నేడు పరుగుల వర్షం లాంఛనమే.

తుది జట్లు (అంచనా)

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శార్దుల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్.

బంగ్లాదేశ్ : హసన్, లిటన్ దాస్, నజ్ముల్ హొసేన్ శాంటో, షకిబ్ అల్ హసన్ (కెప్టెన్), తౌవిద్ హృదయ్, ముష్ఫీకర్ రహీమ్ (వికెట్ కీపర్), మెహిది హసన్ మిరాజ్, మహ్మదుల్లా, టస్కిన్ అహ్మద్, షోరిఫుల్ ఇస్లాం, ముస్తాఫిజుర్ రెహమాన్.

67.25 బంగ్లాదేశ్‌పై విరాట్ కోహ్లికి తిరుగులేని రికార్డుంది. బంగ్లాపై 15 వన్డేల్లో 101.25 స్ట్రయిక్‌రేట్‌తో 67.25 సగటు సాధించాడు. బంగ్లాదేశ్‌పై కోహ్లి నాలుగు శతకాలు బాదాడు.




25 భారత్, బంగ్లాదేశ్‌లు భారత్‌లో వన్డే మ్యాచ్ ఆడి 25 ఏండ్లు గడిచాయి. చివరగా ఈ రెండు జట్లు ముంబయి వాంఖడెలో 1998లో తలపడ్డాయి. ఆ తర్వాత భారత్ వేదికగా వన్డే ఫార్మాట్‌లో ఆడలేదు. ఇప్పుడు పుణెలో వరల్డ్‌కప్ మ్యాచ్ పాతికేండ్ల విరామానికి తెరదించనుంది.



అఫ్గాన్‌పై కివీస్ గెలుపు

న్యూజిలాండ్ ఖాతాలో 4వ విజయం

చెన్నై : ఐసీసీ ప్రపంచకప్‌లో 2015, 2019 రన్నరప్ న్యూజిలాండ్ జోరు కొనసాగుతుంది. ప్రపంచకప్ గ్రూప్ దశలో ఆ జట్టు వరుసగా నాల్గో విజయం నమోదు చేసింది. బుధవారం ధర్మశాలలో అఫ్గనిస్థాన్‌పై కివీస్ 149 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 50 ఓవర్లలో 6 వికెట్లకు 288 పరుగులు చేసింది. గ్లెన్ ఫిలిప్స్ (71, 80 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), టామ్ లేథమ్ (68, 74 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), విల్ యంగ్ (54, 64 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్థ సెంచరీలతో రాణించారు. ఛేదనలో అఫ్గనిస్థాన్ 34.4 ఓవర్లలో 139 పరుగులకే కుప్పకూలింది. కివీస్ బౌలర్లు లాకీ ఫెర్గుసన్ (3/19), మిచెల్ శాంట్నర్ (3/39), ట్రెంట్ బౌల్ట్ (2/18) అఫ్గాన్‌ను శాసించారు. అఫ్గాన్ బ్యాటర్లలో రెహమత్ షా (36), అజ్మతుల్లా (27) మాత్రమే చెప్పుకోదగిన పరుగులు చేశారు.



హెచ్‌సీఏ సామాగ్రి దుర్వినియోగం!

ఉప్పల్ పీఎస్‌లో సీఈవో ఫిర్యాదు

నవతెలంగాణ-హైదరాబాద్ : హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) మరోసారి వార్తల్లో నిలిచింది. హెచ్‌సీఏ నిధులు, సామాగ్రి దుర్వినియోగం పట్ల ఉప్పల్ పోలీసు స్టేషన్‌లో సీఈవో సునీల్ ఫిర్యాదు చేశారు. జిమ్ పరికరాలు, ఫైర్ ఫైటింగ్ సామాగ్రి, క్రికెట్ బాల్స్, బకెట్ చైర్స్ దుర్వినియోగంపై నాలుగు వేర్వేరు ఫిర్యాదులు చేయగా.. పోలీసులు దర్యాప్తు చేశారు. అయితే, సామాగ్రి దుర్వినియోగం, నిధుల అవకతకలు ఎప్పుడు చోటు చేసుకున్నాయనే అంశంలో స్పష్టత లేదు. నేడు హెచ్‌సీఏ ఉన్నతాధికారులు ఈ విషయంపై స్పందించే అవకాశం ఉంది.

హెచ్‌సీఏ తెలంగాణ సొత్తు

- గ్రామీణ ప్రాంతాలకు క్రికెట్ అభివృద్ధి ఫలాలు
- ఇద్దరు ముగ్గురే శాశ్వతంగా ఏలతామంటే కుదరదు
- హెచ్‌సీఏ ఎన్నికల అధ్యక్ష అభ్యర్థి జగన్‌మోహన్ రావు



నవతెలంగాణ-హైదరాబాద్

హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) తెలంగాణ ప్రజల సొత్తు. పదుల సంఖ్యలో క్లబ్‌లను ఆధీనంలో ఉంచుకుని శాశ్వతంగా పదవులు అనుభవించేందుకు, కుటుంబ సభ్యులను జట్టులో ఆడించేందుకు హెచ్‌సీఏను వాడుకుంటామంటే ఇక కుదరదు. హైదరాబాద్ క్రికెట్ సంఘంపై తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి హక్కు ఉంది. హెచ్‌సీఏ, క్రికెట్ అభివృద్ధి ఫలాలు గ్రామీణ ప్రాంతాలకు అందించి.. వర్థమాన, యువ క్రికెటర్లకు న్యాయం చేస్తామని అర్శినపల్లి జగన్‌మోహన్ రావు తెలిపారు. యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సీఏ పోల్ ప్యానల్ తరఫున జగన్‌మోహన్ రావు అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నారు. ఉపాధ్యక్షుడిగా శ్రీధర్, కార్యదర్శిగా హరి నారాయణరావు, సంయుక్త కార్యదర్శిగా నోయెల్ డెవిడ్, కౌన్సిలర్‌గా అన్సార్ అహ్మద్ ఖాన్ ఎన్నికల బరిలో నిలిచారు. 20న హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్‌కు ఎన్నికలు జరుగనుండగా..బుధవారం యునైటెడ్ మెంబర్స్ ఆఫ్ హెచ్‌సీఏ ప్యానల్ విలేకరుల సమావేశంలో మ్యానిఫెస్టో విడుదల చేసింది. ఈ సందర్భంగా పలు అంశాలపై జగన్‌మోహన్ రావు మట్లాడారు. ఆ విషయాలు..

అవుట్‌సైడర్‌ను ఎలా అవుతా?!

హెచ్‌సీఏ ఎన్నికల్లో ఓటు హక్కు లేని కొందరు నాపై విమర్శలు చేస్తున్నారు. అవుట్‌సైడర్‌గా ముద్ర వేస్తున్నారు. మూడేండ్లుగా శ్రీచక్ర క్లబ్ కోశాధికారిగా కొనసాగుతున్నాను. తెలంగాణ ప్రీమియర్ లీగ్‌లో మెదక్ మేవరిక్స్ జట్టుకు యాజమానిగా ఉన్నాను. ఆ జట్టు తరఫున ఎంతోమంది ప్రతిభావంతులైన క్రికెటర్లకు అవకాశాలను కల్పించాను. హైదరాబాద్ క్రికెట్ సంఘం ప్రయివేటు సంస్థ కాదు. తెలంగాణ ప్రజల సొత్తు. హెచ్‌సీఏపై ప్రతి తెలంగాణ పౌరుడికి హక్కు ఉంటుంది. రాజకీయాలు, అవినీతితో హెచ్‌సీఏలో క్రికెట్ కుంటు పడింది. హైదరాబాద్ క్రికెట్‌కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఓ తెలంగాణ బిడ్డగా, క్రికెట్ అభిమానిగా ముందుకొచ్చాను. దశాబ్దాలుగా హెచ్‌సీఏను ఏలుతున్న వారి ఆటలు ఇక చెల్లవు.

30 ఎకరాల్లో అద్భుత స్టేడియం

బీసీసీఐలో హెచ్‌సీఏ వ్యవస్థాపక సభ్య సంఘం. అయినా, ఇప్పటివరకు హెచ్‌సీఏకు సొంత స్టేడియం లేదు. ఉప్పల్ స్టేడియం ప్రభుత్వం నుంచి లీజుకు తీసుకున్నారు. ఆ గడువు త్వరలోనే ముగియనుంది. ఇక లీజు అవసరం లేకుండానే ప్రభుత్వ సహకారంతో ఆ గ్రౌండ్‌ను హెచ్‌సీఏ సొంత స్టేడియంగా మార్చేందుకు కృషి చేస్తాను. నిజామాబాద్‌లో 30 ఎకరాల సువిశాల స్థలంలో అంతర్జాతీయ స్టేడియం నిర్మాణానికి మా ప్యానల్ గెలిచిన రెండేండ్లలోనే శ్రీకారం చుడతాం. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా మౌళిక వసతులు కల్పిస్తాం.

ఏ రాజకీయ పార్టీ మద్దతు లేదు

బలమైన రాజకీయ పార్టీ మద్దతుతో ఎన్నికల బరిలో నిలిచానని అంటున్నారు. నాకు ఏ రాజకీయ పార్టీ మద్దతు లేదు. నేను తెలంగాణ ప్రభుత్వం మద్దతుతో ఎన్నికల్లో నిలబడ్డాను. హెచ్‌సీఏను బాగు చేసేందుకు గతంలో ప్రభుత్వంలో ఎన్నో ప్రయత్నాలు చేసింది. క్రికెట్ అభివృద్ధిపై దృష్టి నిలిపేలా హెచ్‌సీఏ పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తే.. అందులో నేను సైతం పాల్గొన్నాను. వ్యక్తిగత ప్రయోజనాలే తప్ప హెచ్‌సీఏ అభివృద్ధి పట్టని ఏండ్లుగా ఏలుతున్న పెద్దలు.. చివరకు పరిస్థితిని ఇక్కడిదాక తీసుకొచ్చారు. ప్రభుత్వ సహకారంతో తెలంగాణ వ్యాప్తంగా క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తాను. భారత హ్యాండ్‌బాల్ సంఘం (హెచ్ఏఐ)లో పలు హోదాల్లో పని చేశాను. హ్యాండ్‌బాల్‌లోనూ ఎన్నో గొడవలు, కోర్టు కేసులు. హ్యాండ్‌బాల్ కోసం అధ్యక్ష పదవిని త్యాగం చేసి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నాను. ఇప్పుడు హ్యాండ్‌బాల్‌కు ఐఓఏ నుంచి ఐఓసీ వరకు గుర్తింపులు లభించాయి. హైదరాబాద్ సైతం హ్యాండ్‌బాల్ హబ్‌గా మారింది. క్రికెట్‌కు సైతం హైదరాబాద్‌ను హబ్‌గా చేసేందుకు శాయశక్తులా పని చేస్తాను.

అవినీతిపై ఉక్కుపాదం

హెచ్‌సీఏలో అతిపెద్ద భూతం అవినీతి. మౌళిక వసతుల కల్పన నుంచి జట్ల ఎంపిక వరకు ఇది అధికారికంగానే కొనసాగుతుంది. నేను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అవినీతిపై ఉక్కుపాదం మోపుతాను. రాష్ట్ర జట్లకు ఎంపిక చేయాలని లంచం ఇచ్చేందుకు ముందుకొచ్చే తల్లిదండ్రులు, సెలక్షన్స్‌ను వాడుకుని క్రికెటర్ల పేరెంట్స్‌ను పీడించే అధికారుల వరకు ఎవరినీ వదలం. లంచం ఇచ్చే క్రికెటర్లను మూడేండ్ల పాటు నిషేధిస్తాం. లంచం తీసుకునే అధికారులను సైతం హెచ్‌సీఏకు దూరంగా ఉంచుతాం. ప్రతిభావంతుడైన ప్రతి తెలంగాణ క్రికెటర్ రాష్ట్ర జట్టులో చోటు సాధించగలిగే అద్భుత వాతావరణాన్ని సృష్టిస్తాం.

నువ్వు ధైర్యంగా ఒక అడుగు ముందుకు వేస్తే,
విజయం పది అడుగులు ముందుకు వస్తుంది. - రవీంద్రనాథ్ ఠాగూర్

సంపాదకీయం

హామీలకు సొమ్ములెట్లా...?

ఒక గీతను చిన్నదిగా మార్చాలంటే దాని పక్కన పెద్దగీత గీస్తే సరిపోతుందనేది తెలివిగల వారు చెప్పే సూత్రం. మన దేశంలో బూర్జువా రాజకీయ నాయకులకు మించిన తెలివిగల వారు లేరనేది మనం ఇష్టం ఉన్నా లేకపోయినా అంగీకరించాల్సిన విషయం. ఎందుకంటే వారు ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు చూపిస్తూ కనికట్టు చేయగల దిట్టలు కాబట్టి. ఇప్పుడు ఎన్నికల కాలం, అందువల్ల... ఆ దిట్టలు మరింత రసపట్టుగా 'చిన్న గీత'లను 'పెద్దగీతలు'గా మార్చేస్తున్నారు. గతంలో స్వయంగా వారే చెప్పిన ముఖ్యమైన అంశాలను జనం మరిచిపోవాలంటే అంతకు మించిన మరో విషయాన్ని తెరపైకి తీసుకురావాలి. ప్రధాన పార్టీలు సరిగ్గా ఇప్పుడు అదే తంత్రాన్ని ప్రయోగిస్తున్నాయి ఎన్నికల ప్రణాళికల రూపంలో.

> తెలంగాణ వచ్చిన కొత్తలో మనది ధనిక రాష్ట్రమంటూ గొప్పలకు పోయిన కేసీఆర్ సర్కారు... రాష్ట్ర విభజన అనంతరం మనకొచ్చిన రూ.60 వేల కోట్ల అప్పును, ఇప్పటికి రూ.3 లక్షల కోట్ల కుప్పగా మార్చింది. జీఎస్టీ, పెద్దనోట్ల రద్దు, కరోనా వెరసి... దెబ్బ మీద దెబ్బ పడటంతో 2020 నుంచి ఇప్పటి వరకూ రూ.లక్ష కోట్ల మేర నష్టపోయామంటూ సాక్షాత్తూ ముఖ్యమంత్రే సెలవిచ్చారు. అయినా మొన్నటి మేనిఫెస్టోలో మరోసారి వాగ్దానాల వర్షం కురిపించారు.

రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ 2014లో తెలంగాణ తెచ్చామంటూ చెప్పుకుని అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత 2018 ముందస్తు ఎన్నికల్లో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుపెట్టి ఎలక్షన్‌లలో గట్టెక్కింది. ఇప్పుడు మూడోసారి ఆ రెండు ఎన్నికల్లో చెప్పిన అంశాలను మరుగు పరిచే విధంగా మరికొన్ని హామీలను గుప్పించింది. అయితే గతంలో చెప్పిన వాగ్దానాలకే బడ్జెట్ తడిసి మోపెడవుతోంది. ఆ భారం భరించలేక అనేక ప్రతి ష్టాత్మక పథకాలు, కార్యక్రమాలు నత్తనడకన నడుస్తు న్నాయి. వీటిలో కొన్ని అటకెక్కాయి కూడా. పేదలకు వర మంటూ సర్కారు చెబుతున్న ఆరోగ్యశ్రీ పథకానికి దాదాపు రూ.20 వేల కోట్ల మేర బిల్లులు పేరుకుపోయాయంటూ ప్రయివేటు, కార్పొరేట్ యాజమాన్యాలు గగ్గోలు పెడుతు న్నాయి. దీంతో తమ వద్ద దాన్ని అమలు చేయలేమంటూ ఆయా ఆస్పత్రులు చేతులెత్తేశాయి. విద్యార్థులకు మెస్ బిల్లులు, స్కాలర్ షిప్పుల రూపంలో మరో రూ.ఐదు వేల కోట్లు సర్కారు బకాయి పడింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి నిధుల్లేక దాదాపు ఐదారేండ్ల యింది. అది రాకపోవటంతో బీటెక్ చేసిన పిల్లల ధృవపత్రాలను ఇచ్చేందుకు ఇంజినీరింగ్ కాలేజీలు ససేమిరా అంటున్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా స్థానిక సంస్థలను బలోపేతం చేశామంటూ చెబుతున్న సర్కారు... గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక చతికిలబడుతోంది. దీంతో అప్పుల పాలవుతున్న సర్పంచులు ఆత్మ హత్యలకు పూనుకుంటు న్నారు. దళితులకు మూడెక రాల భూ పంపిణీ అటకె క్కింది. డబ్బుల్లేక దీన్ని అమలు చేయలేకపోతున్నామంటే ఎక్కడ పరువు పోతుందేమోననే భయం తో... 'ఇది నిరంతర ప్రక్రియ...' అంటూ ప్రభుత్వం సాకులు చెబుతూ కాలం వెళ్లబుచ్చుతోంది. తెలంగాణ వచ్చిన కొత్తలో మనది ధనిక రాష్ట్రమంటూ గొప్పలకు పోయిన కేసీఆర్ సర్కారు... రాష్ట్ర విభజన అనంతరం మన కొచ్చిన రూ.60 వేల కోట్ల అప్పును, ఇప్పటికి రూ.3 లక్షల కోట్ల కుప్పగా మార్చింది. జీఎస్టీ, పెద్దనోట్ల రద్దు, కరోనా వెరసి... దెబ్బ మీద దెబ్బ పడటంతో 2020 నుంచి ఇప్పటి వరకూ రూ.లక్ష కోట్ల మేర నష్టపోయా మంటూ సాక్షాత్తూ ముఖ్యమంత్రే సెలవిచ్చారు. అయినా మొన్నటి మేనిఫెస్టోలో మరోసారి వాగ్దానాల వర్షం కురిపించారు. అయితే గత రెండు ధపాల అను భవం కావొచ్చేమో...'ఆర్థిక పరిస్థితిని బట్టి, సాధ్యా సాధ్యాలను పరిశీలించి...' వీటిని అమలు చేస్తామంటూ సెలవిచ్చారు. దీన్నిబట్టి... ఎన్నికల తర్వాత ఆర్థిక పరిస్థితి సహకరించటం లేదు కాబట్టి వీటిని అమలు చేయలేమనైనా అనొచ్చు.. లేదంటే అప్పులను మరింతగా పెంచి, వాటిని అమలు చేసేందుకు ధైర్యం చేయొచ్చున్నది నిపుణుల అంచనా.




ఇక ప్రతిపక్ష కాంగ్రెస్ సైతం ఆరు గ్యారెంటీలతో ప్రజలను ఆకట్టుకునేందుకు ప్రయత్నించింది. అందులో సఫలీకృతమైంది. అర్హులైన పేదలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, అర్హులైన మహిళలకు రూ.2,500 పింఛన్, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, రైతులకు ఎకరాకు రూ.15 వేల ఆర్థిక సాయం తదితరాంశాలను అది ఏకరువు పెట్టింది. అయితే ఈ హామీలను అమలు చేసేందుకు ఆర్థిక వనరులను ఎక్కడి నుంచి సమీకరించుకుంటారనేది కీలకం. ఆ విషయాన్ని కాంగ్రెస్ స్పష్టంగా చెప్పాల్సి ఉంటుంది. సరళీకరణ విధానాలకు ద్వారాలు తెరిచిన కాంగ్రెస్ వల్లే... పెట్రోల్, డీజిల్ ధరలు, ఇతర అన్ని వస్తువుల ధరలూ ఆకాశాన్నంటుతున్నాయనేది కూడా కాదనలేని వాస్తవం. బీజేపీ ఇప్పటి వరకూ ఎన్నికల ప్రణాళికను ప్రకటించనప్పటికీ దాని మేనిఫెస్టో సైతం బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు భిన్నంగా ఉండబోదు. హిమాచల్‌ప్రదేశ్, కర్నాటక ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రజలకు ఇచ్చిన హామీలను, ఉచిత పథకాలను గమనిస్తే ఇదే విదితమవుతున్నది.

అందువల్ల అది బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ.. ఇలా పార్టీ ఏదైనా... ఎలాంటి మేనిఫెస్టోలను ప్రకటిస్తున్నాయి..? వాటి అమలు సాధ్యాసాధ్యాలేంటి? ఆర్థిక వనరులు ఎక్కడనుంచి సమీకరించుకుంటారు? అనే కీలకాం శాలను పరిశీలించాల్సి ఉంటుంది. అలా పరిశీలించి ఒక సమగ్ర దృక్పథంతో, సామాజిక లక్ష్యంతో, సమానాభివృద్ధి, సంపద పెంపు కోసం ఆయా పార్టీలు ఎన్నికల ప్రణాళికలను రూపొందించాలి. అప్పుడే అది ప్రజామేనిఫెస్టో అవుతుంది. లేదంటే ఫక్తు రాజకీయ, ఓట్ల ప్రణాళికగా మారుతుంది.

భారత రాజ్యాంగం-వ్యవసాయ సంబంధాలు

రాజ్యాంగ విరుద్ధంగా మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా కేంద్రం అధీనంలోకి తీసుకొని రాష్ట్రాల హక్కులను కాజేస్తున్నది. రాష్ట్రాల హక్కులలో భూ సమస్య, విద్య, వైద్య, సాగునీరు, తదితర అంశాలు ఉన్నప్పటికీ వాటిని కేంద్రం ఆధీనంలోకి తీసుకోవడానికి పార్లమెంట్‌లో చట్టాలు చేశారు. లోక్‌సభ, రాజ్యసభ చట్టాలు ఆమో దించిన తీరు కూడా మూజు వాణి ఓటుతో ఆమోదింపజేసుకున్నవే. ఇలాంటి కీలక బిల్లుపై చర్చ జరగకుండానే ఆమోదించి చట్టాలు చేశారు. వీటికి వ్యతిరేకంగా సంవత్సరానికి పైగా లక్షల సంఖ్యలో రైతులు చేసిన పోరాటానికి 2021 నవంబర్ 19న పార్లమెంట్‌లో చేసిన చట్టాలను ఉపసంహరిస్తూ ప్రధాని ప్రకటించారు. పార్ల మెంట్‌లో నవంబర్ 29న మూడు చట్టాలను ఉప సంహరిస్తూ సవరణ ప్రతిపాదించారు. అయిన ప్పటికీ పరోక్షంగా నల్ల చట్టాల భావాలను అమలు జరిపే విధంగా కేంద్ర ప్రభుత్వం జీవోలు విడుదల చేసున్నది. నియంత్రణ తొలగించడంతో నిత్యా వసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం తాను కోరుకున్న విధంగా ఫెడరలిజానికి హాని కలిగిస్తున్నది.



సారంపల్లి మల్లారెడ్డి

భూ సంస్కరణలు-కేంద్రం అనుసరించిన విధానం

భూ సంస్కరణల చట్టాలు చేయడం రాష్ట్ర జాబితాలో ఉన్న ప్పటికీ కేంద్రం ఒత్తిడి మేరకు రాష్ట్రాలు చట్టాలు చేశాయి. సీలింగ్‌ను కుటుంబ అవసర ప్రాతిపదికకు మించి నిర్ణయిం చడం వలన పేదలకు భూములు దక్కలేదు. 1973లో చట్టాలు చేసి 1975లో అమలు చేశారు. 2005 నాటికి మొత్తం దేశంలో 73,35,937 ఎకరాలు మిగులు భూమిగా తేల్చి, 64,96,471 ఎకరాలు సేకరించారు. అందులో 54,02,101 ఎకరాలు మాత్రమే పంపిణీ చేశారు. నేటికీ లక్షల ఎకరాలు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. పట్టణ సీలింగ్ చట్టాన్ని సుస్తవస్థలో పెట్టారు. గ్రామీణ సీలింగ్ చట్టాలను అనేక రాష్ట్రాలు రద్దు చేయ డానికి కేంద్రం ఒత్తిడి తెస్తున్నది. ప్రభుత్వ అవసరాల పేరుతో రైల్వేలైన్లు, రవాణా హైవేలకు అనుకొని కిలోమీటర్ వరకు భూ సేకరణ చేయడానికి కేంద్రం చట్టం రూపొందించింది. ఈ విధంగా సేకరిస్తే మొత్తం భూమిలో 33శాతం భూమిని కేంద్రం సేకరించే హక్కు ఏర్పడుతుంది. రైతులకు తగిన పరిహారం ఇవ్వకుండా ఈ భూములను కార్పొరేట్‌లకు హస్తగతం చేస్తారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత వ్యవసాయ ఉత్పత్తులలో స్వయం సమృద్ధి సాధించడానికి రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి సరిగా లేకపోవడంతో కేంద్రం, పంచవర్ష ప్రణాళికలను రూపొందించి పథకాలు కొనసాగించింది. 3వ పంచవర్ష ప్రణాళిక (1961-66) రూ.11,600 కోట్లు, 4వ పంచవర్ష ప్రణాళిక రూ.24,880 కోట్లు వ్యయం చేసి అధికోత్పత్తి సాధించారు. బ్యాంకులు జాతీయం చేయడం, సంకరజాతి విత్తనాలు రూపొందించడం, మార్కెట్‌లలో గిట్టుబాటు ధర కల్పించడం, సాగునీటి వనరుల కల్పన, భూ సంస్కరణల అమలు తదితర చర్యలు చేపట్టడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల నుండి ఎగు మతుల స్థాయికి దేశం చేరుకుంది. అలాంటిది గత అనుభవాలను తమకు అనుకూలంగా మార్చుకొని బీజేపీ ప్రభుత్వం ఎగుమతుల స్థాయి నుండి దిగు మతుల స్థాయికి మార్చింది.

> సహకార వ్యవస్థను ఇప్పటికే కేంద్రం హస్తగతం చేసుకుంది. దేశంలోని 92 వేల సహకార సంఘాలను విస్తరించడానికి చట్టాలలో మార్పులు తెచ్చింది. మరో 2 లక్షల సంఘాలను ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. బహుళ రాష్ట్రాల సహకార సంఘాలను ఏర్పాటు చేయదానికి చట్టం చేసి, దాని నిర్వహణను కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షాను నియమించింది. గతంలో అమిత్ షా గుజరాత్ సహకార మంత్రిగా వున్నప్పుడు అక్కడి వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశాడు. ఎఫ్.పి.ఓ (ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్)ను 10 వేల సంఘాలను ఏర్పాటు చేసి, వాటి వ్యాపార లావాదేవీలు కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు.

రాజ్యాంగం-హక్కులు

రాజ్యాంగం ఆర్టికల్ 246 ప్రకారం కేంద్ర, రాష్ట్ర, ఉమ్మడి జాబితాలను ప్రకటించడం జరిగింది.దేశంలో వ్యవసాయ పరిశోధనలను సంస్కరణల పేరుతో ఉపసంహరించి విదేశీ టెక్నాలజీని దిగుమతి చేసుకుంటు న్నాము. బడా కార్పొరేట్ కంపెనీలైన మాన్‌షాంటో, డూ-పాయింట్, కార్గిల్, సింజెంటాలకు అవకాశం కల్పించారు. దేశంలో 80 శాతం విత్తనరంగం ఈ కంపెనీల చేతిలోనే ఉన్నది. మాన్‌షాంటో తన కంపెనీని బేయర్‌కు అమ్మడం ద్వారా, బేయర్ కంపెనీ వ్యవసాయరంగంపై తమ పట్టును కొనసాగిస్తున్నది. ప్రస్తుతం దేశంలో వ్యవసాయ పరిశోధనలు పూర్తిగా తగ్గిపో యాయి. ఇతర దేశాల ఉత్పత్తులు ఇక్కడ సక్రమమైన ఫలితా లివ్వడం లేదు.

కేంద్రం రాష్ట్రాల మార్కెట్లపై పట్టు సాధించడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నది. గతంలో 580 మార్కెట్లలో "ఈ-నామ్" మార్కెట్ పద్ధతిని తెచ్చింది. దేశంలో ఎక్కడినుండైనా వ్యాపారులు పాల్గొనవచ్చుని చేసిన ప్రయత్నం విఫలమైనదని ప్రధాన మోడీ అంగీ కరించాడు. తర్వాత మార్కెట్లలో కార్పొరేట్ సంస్థల పెత్త నాన్ని సుస్థిరపర్చడానికి ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. రాష్ట్ర జాబితాలో ఉన్న మార్కెట్లపై కేంద్రం చట్టాలు చేస్తున్నది. ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయ మార్కెట్ లావాదేవీలు సాగుతున్నవి. కనీస మద్దతు ధరల అమలు జరుగకపోవడం వల్ల ఏటా రైతులు రూ.4 లక్షల కోట్లు నష్టపోతున్నారని ఆర్థిక వేత్త అశోక్ గులాటి ప్రకటించారు.

సహకార వ్యవస్థను ఇప్పటికే కేంద్రం హస్తగతం చేసు కుంది. దేశంలోని 92 వేల సహకార సంఘాలను విస్తరిం చడానికి చట్టాలలో మార్పులు తెచ్చింది. మరో 2 లక్షల సంఘాలను ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. బహుళ రాష్ట్రాల సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి చట్టం చేసి, దాని నిర్వహణను కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షాను నియ మించింది. గతంలో అమిత్ షా గుజరాత్ సహకార మంత్రిగా వున్నప్పుడు అక్కడి వ్యవస్థను ఛిన్నాభిన్నం చేశాడు. ఎఫ్.పి.ఓ (ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్)ను 10 వేల సంఘాలను ఏర్పాటు చేసి, వాటి వ్యాపార లావాదేవీలు కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి సహకార రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు చెబుతూనే ప్రజల భాగస్వామ్యాన్ని రద్దు చేసి, కార్పొరేట్ల హక్కులను సుస్థిరం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం సహకార సంఘాల్లో గల 12 కోట్ల సభ్యుల వాటా ధనాన్ని కాజేయడానికి కేంద్రం పథకం రూపొందించి, అనుకూలంగా చట్టాలు చేస్తున్నది. ఇది సూటిగా రాష్ట్రాల హక్కులను కాజేయడమే.

ఉమ్మడి జాబితాలో ఉన్న అంశాలను కేంద్రం కార్పొరేట్‌లకు అనుకూలంగా పార్లమెంట్‌లో చట్టాలు చేస్తున్నది. ఈ మధ్య అడవుల్లో గనుల తవ్వకాలకు అనుకూలంగా చట్టం చేసింది. దీని వలన అడవుల్లో నివసిస్తున్న గిరిజనులకు ప్రమాదం ఏర్పడింది. వారు సాగుచేస్తున్న పోడు భూముల నుండి గెంటి వేస్తున్నారు. అడవులలోనే పుట్టి అక్కడే ఉంటున్న కోట్లాది మంది గిరిజనులకు ఈ చట్ట సవరణ ప్రమాదకరంగా మారింది. ఆహార పదార్థాల కల్తీ, జంతువులపై క్రూరత్వ నిషేదాలకు అనుగుణంగా చట్టా లను రూపొందించి గోవధ నిషేధం పేరుతో దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులు చేస్తున్నారు. ఆహారపు అలవాట్లను మార్చివేస్తున్నారు. స్వయంపోషకత్వం పెంపుదల చేయకుండా దిగుమతులపై ఆధారపడుతున్నారు. అధికోత్పత్తి జరిగినప్పటికీ వంటనూనెలు, పప్పులు, పత్తి, పంచదార, జూట్, మాంసం, పాలు, పాల ఉత్పత్తులు ఏటా 5 లక్షల కోట్ల రూపాయల విలువ కలవి దిగుమతి చేసుకుంటున్నాము. తద్వారా మన ఉత్పత్తులపై ప్రభావం పడి రైతులు దెబ్బతింటున్నారు. 41 కోట్ల ఎకరాల సాగు భూమితో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్న దేశంలో దిగుమతులు చేసుకోవడం వలన స్వదేశీ ఉత్పత్తులు దెబ్బ తింటున్నాయి. చివరికి హార్టికల్చర్ పంటలు, కూరగాయలు కూడా దిగుమతులు చేసుకుంటున్నాము.

రాష్ట్ర పట్టికను పరిశీలిస్తే భూమి హక్కులు రాష్ట్ర జాబితాలో ఉన్నాయి. కానీ కేంద్రం భూ సేకరణ చట్టానికి సవరణ తేవ డానికి ప్రయత్నించి విఫలమైంది. రాష్ట్రాలకే సవరణల బాధ్యతలను అప్పగించింది. ప్రణాళికా బోర్డులు రద్దుచేసి, నీటి ఆయోగ్‌ను ఏర్పాటు చేసి కౌలు చట్టాలను రూపొందించి అమలు చేయాలని రాష్ట్రాలను కోరింది. ఇప్పటికే అన్ని రాష్ట్రాలలో కౌలు చట్టాలు ఉన్నాయి. వ్యవసాయ రుణాలు ఇవ్వ డంపై రిజర్వుబ్యాంక్ రాష్ట్రాలకు సూచనలు చేసింది. ఆ సూచ నల ప్రకారం రాష్ట్రాలలోని బ్యాంకులు తమ వ్యాపార ధనంలో 40 శాతం వ్యవసాయ రుణాలివ్వాలి. కానీ కేంద్రం అడ్డుపడి, రుణాలివ్వకుండా విధానాలు రుపొందిస్తున్నది. రాష్ట్ర ప్రభు త్వాలు రైతుల రుణాలు మాఫీ ప్రకటించినప్పుడు బ్యాంకుల నుండి నిధులు విడుదల కాకుండా కేంద్రం అడ్డుపడుతున్నది. ఫలితంగా రాష్ట్రాలు రుణ మాఫీ ప్రకటించినప్పటికీ, రైతుల వడ్డీ భారం పెరుగుతున్నది. బ్యాంకులు రుణాలివ్వకపోవడంతో ప్రయివేటు రుణాలపై ఆధారపడి వ్యవసాయం సాగిస్తున్నారు. వ్యవసాయ భూములు అన్యాక్రాంతం చేయడం, భూముల కొలతలు, రిజిస్ట్రేషన్ తదితర అంశాలన్నీ రాష్ట్రాల హక్కుల కిందికే వస్తాయి. పంటల ధరలు నిర్ణయిం చడం, సేకరించడం రాష్ట్రాలే చేయాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఆశాస్త్రీయంగా వ్యవ సాయ ఉత్పత్తుల ధరలను నిర్ణయించి దేశ రైతులకు ఏటా రూ.4 లక్షల కోట్ల నష్టం కలిగిస్తూ, కార్పొరేట్‌లకు లాభాలు చేకూర్చి పెడుతున్నది. మార్కెట్‌లపై కార్పొరేట్‌ల అధికారాన్ని సుస్థిరం చేయడానికి జీవోలు విడుదల చేస్తున్నది. విత్తనాల పరిశోధన, విస్తరణ, బాధ్యతలు రాష్ట్రానికే ఉన్నప్పటికి రాష్ట్రాలు విత్తన చట్టం చేయకుండా కేంద్రం అడ్డుపడుతున్నది. 2004లో కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన విత్తన బిల్లు నేటికి పెండింగ్‌లోనే ఉంది. రాష్ట్రాలు చట్టం చేయకుండా కేంద్రం బెదిరింపులు సాగి స్తున్నది. ప్రోసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి రైతులకు అదనపు ఆదాయం రాబట్టడానికి జరుగుతున్న ప్రయత్నాలకు కేంద్రం విఘాతం కలిగిస్తున్నది. ముడి వ్యవసాయ ఉత్పత్తులను అమ్మడం వలన రైతులు నష్టపోతున్నారు.

> ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు-దిగుమతుల ద్వారా రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మిగులు పంటలు ఎగుమతులు చేసి అవసరమైన పంటల ఉత్పత్తులను దిగుమతులు చేయాలి. కానీ ప్రపంచంలోనే మొదటి స్థానంలోఉత్పత్తి అవుతున్న పాలు, పాల ఉత్పత్తులు, మాంసం, కోళ్ళు, పత్తి, పంచదార ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నాము. ఫలితంగా ఇక్కడి పంటలకు ఉత్పత్తి వ్యయం కన్నా తక్కువ లభిస్తున్నది. దివాళా తీసిన రైతులు ఏటా 12,600 మంది 13 రాష్ట్రాల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యల నివారణకు ఏ ప్రభుత్వం చర్యలు చేపట్టలేదు.



ప్రధానంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమ తులు- దిగుమతుల ద్వారా రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మిగులు పంటలు ఎగుమతులు చేసి అవసరమైన పంటల ఉత్పత్తులను దిగుమ తులు చేయాలి. కానీ ప్రపంచంలోనే మొదటి స్థానంలోఉత్పత్తి అవుతున్న పాలు, పాల ఉత్పత్తులు, మాంసం, కోళ్ళు, పత్తి, పంచదార ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నాము. ఫలితంగా ఇక్కడి పంటలకు ఉత్పత్తి వ్యయం కన్నా తక్కువ లభిస్తు న్నది. దివాళా తీసిన రైతులు ఏటా 12,600 మంది 13 రాష్ట్రాల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యల నివారణకు ఏ ప్రభుత్వం చర్యలు చేపట్టలేదు. ఈ మధ్య బియ్యం ఎగుమతులను నిషేధించడంతో ఇక్కడ ధరలు తగ్గడమే కాక విదేశాలలో ధరలు పెరిగి అక్కడ ఉన్న వ్యాపారులకు కోట్ల డాలర్ల లాభాలు వచ్చాయి. జి-7 దేశాల ఆదేశాలకు లొంగి మన వ్యవసాయ విధానాన్ని రూపొందిస్తున్నారు. గతంలో తెచ్చిన మూడ నల్ల వ్యవసాయ చట్టాలను డబ్ల్యూటిఓ డైరెక్టర్ జనరల్ ఒత్తిడి మేరకే తేవడం జరిగింది. ఉత్తరప్రదేశ్ ఎన్నికల దృష్ట్యా పార్లమెంట్‌లో ఆమోదించిన నల్ల చట్టాలను ఉపసంహరించుకోవడం చారిత్రా త్మకమే. సెజ్‌ల పేరుతో (పారిశ్రామిక) కేంద్రాలు ఏర్పాటు చేయాడానికి లక్షల ఎకరాల భూములను రాష్ట్రాలతో సంబంధం లేకుండా సేకరిస్తున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా దశాబ్దాల తరబడి బీళ్లుగా పెడుతున్నారు. 140 కోట్ల జనాభా కలిగి ప్రపంచంలో మొదటి స్థానంలో వున్న దేశం ఆహార ధాన్యాల దిగుమతులకు చేరడం ఆందోళనకరం. ఆహారకొరత వలన ఇప్పటికే 40 కోట్ల మంది ఇబ్బందులు పడుతున్నారు. 80 కోట్ల మంది పౌష్టికాహార లోపంతో రక్తహీనతకు గురయ్యారు. అందువలన రాజ్యాంగ సూత్రాలు ఆదేశించిన ప్రకారం రాష్ట్రాల జాబితాలో ఉన్న వ్యవసాయాన్ని కేంద్రం హస్తగతం చేసుకోరాదు. రాష్ట్రాల హక్కులను కాపాడాలి.

సెల్ : 990098060

క్రాంతి ఖడ్గం

నాన్నా..!
నాకు భయంగా ఉంది
ఏడుపొస్తుంది
అన్నం తినలేకపోతున్నా..
యుద్ధాలు - బాంబులు
ఎందుకు నాన్నా?

ఆ తమ్ముడు చూడు
అమ్మానాన్నలను పోగొట్టుకుని
ఎలా ఏడుస్తున్నాడో..
ఆ అక్క చూడు
కాలు తెగి రక్తంతో
కుంటుకుంటూ.. అబ్బా!
తట్టుకోలేకపోతున్నా

ఎందుకు నాన్నా మీ పెద్దలు
ఈ యుద్ధం ఆపలేరా?

బాంబులు యుద్ధ ట్యాంకులు
తయారు చేసేవారు
సైంటిస్టులు, ఇంజనీర్లయితే
నాకా చదువులు వద్దు నాన్నా

సైనికుడంటే
పూర్వం గర్వం
వరదల నుండి విపత్తుల నుండి
కాపాడతాడనీ...

ఒకరి కోసం మరొకరిని
చంపే సైనిక పని
నాకొద్దు నాన్నా..

నాకు
బతకాలని ఉంది నాన్నా
అందరూ బతకాలని
ఉంది నాన్నా..

ఆ పని మీ పెద్దలు చేయలేరా?

మనుషుల్ని చంపడం
పాపం కదా నాన్నా
మీకు దణ్ణం పెడతా
యుద్ధం ఆపండి నాన్నా
****

ఏడవకు కన్నా ఏడవకు
శాంతి భవిత పతాక
మీ చిట్టి చేతుల్లో ఉంది

మీ బాధను
అందరికీ పంచండి
శాంతి పతాకం
వాడవాడలా ఎగరేయండి
మా పెద్దలకు బుద్ధొచ్చేలా
గల్లా పట్టుకుని గద్దించండి
అసలు మీరు మనుషులేనా?
అని గొంతెత్తి ప్రశ్నించండి
కళ్ళు తుడుచుకుని
క్రాంతి ఖడ్గం పట్టండి

- కె. శాంతారావు, 9959745723

ఆర్థిక వృద్ధి అంకెలలో కాదు - ఆకలి తీర్చడంలో రావాలి

ప్రాంతీయం నుంచి అంతర్జాతీయం వరకు నిర్దిష్ట సంవత్సరకాలంలో పేదరిక స్థాయిని ట్రాక్ చేయడానికి, ఆకలి తీరు తెన్నులు కొలవడానికి ప్రపంచ ఆకలి సూచీ (జీహెచ్ఐ) అనేది ఒక ముఖ్యమైన సాధనంగా పరిగణిస్తారు. విలువ, నాణ్యత, వాస్తవికత, అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రామాణికత వంటి శాస్త్రీయ ప్రమాణాలతో నిర్ధారించబడిన "గ్లోబల్ హంగర్ ఇండెక్స్" నివేదిక ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రపంచవ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనేదే ఈ నివేదిక లక్ష్యం.

ఆహారం సరిపడినంతగా దొరకకపోవడం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతి పదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్‌మెంట్), ఐదేండ్ల పిల్లల్లో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం (చైల్డ్ స్టన్‌టింగ్), వారికి తీవ్ర మైన పోషకాహారలేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవడం (చైల్డ్ వాస్టింగ్), సరిపడా పోషకాహారలేమి వలన, అనారోగ్య మైన వాతావరణం వలన జరుగుతున్న శిశు మరణాలు (చైల్డ్ మోర్టాలిటి) వంటి నాలుగు కీలక సూచికలను కొలమానంగా పరిగణనలోకి తీసుకుని 'ప్రపంచ ఆకలి సూచీ' (జీహెచ్ఐ)ని లెక్కిస్తారు. వెయిటేజ్ పరంగా విశ్లేషించినపుడు, హంగర్ ఇండెక్స్‌లో పోషకాహారలోపానికి 1/3, చైల్డ్ స్టన్‌టింగ్‌కు 1/6, చైల్డ్ వాస్టింగ్‌కు 1/6, శిశు మరణాలకు 1/3 వంతుగా ఇమిడి ఉంటుంది.

ఆకలి సూచి తీవ్రతను 100పాయింట్ల స్కేలు ప్రాతిపదికన నిర్ధారిస్తారు. స్కేలులో స్కోరు '0' వుంటే ఆకలి లేని పరిస్థితులు, '100' వుంటే ఘోరమైన పరిస్థితులు నెలకొనివున్నట్లుగా భావిస్తారు. ఈ స్కోరు 9.9 లేదా అంత కంటే తక్కువ వుంటే 'తక్కువగా' ఉందని, 10-19.9 మధ్య ఉంటే 'మోస్తరుగా' వుందని, 20-34.9 మధ్య వుంటే 'తీవ్రంగా' ఉందని, 35-49.9 ఉంటే 'ఆందోళనకరమని' 50 లేదా అంతకంటే ఎక్కువ స్కోర్ నమోదైతే 'అత్యంత ఆందోళనకరమని' నిర్ధారిస్తారు.

ఐర్లాండ్‌కు చెందిన 'కన్‌సర్న్ వరల్డ్‌వైడ్', జర్మనీకు చెందిన 'వెల్త్ హంగర్ లైఫ్' సంయుక్తంగా వివిధ గణాంకాల సూక్ష్మ పరిశీలన అనంతరం, నిపుణుల సమూహంతో తయారుచేసి, 2006 నుంచి ప్రతియేటా ఈ నివేదికను విడుదల చేస్తున్నాయి. అక్టోబర్ 12, 2023న ఈ రెండు నాన్-గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్స్ 'గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2023'ను విడుదల చేశాయి. గణాంకాలకు సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ఆరోగ్య సంస్థ, యునిసెఫ్, ఎఫ్ఏఓ, డిహెచ్ఎస్, యూఎన్ఐజిహెచ్ఇ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్థలు ప్రచురించిన నివేదికల ఆధారంగా పరిగణనలో తీసుకోబడినాయి. 125 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 28.7 హంగర్ స్కోరుతో భారతదేశం 111వ స్థానంలో నిలిచింది. గతేడాదితో పోలిస్తే మరొక నాలుగు స్థానాలకు దిగజారింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకర స్థాయిలో ఉన్న 40 దేశాల జాబితాలో భారతదేశం చేరటం శోచనీయం.



జి.కిషోర్ కుమార్
9440905501

మొత్తం 125 దేశాల జాబితాలో ఐదేండ్లలోపు పిల్లల్లో పోషకాహార లేమితో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడమనే సూచిక (చైల్డ్ స్టన్‌టింగ్)లో 18.7శాతంగా నమోదై ప్రపంచంలోనే భారతదేశం అత్యధిక స్థాయిలో నిలవడం ఆందోళనకరం. పిల్లల పోషకాహారలేమికి సంబంధించిన అన్ని సూచికలలో చైల్డ్ వాస్టింగ్ అనేది తీవ్రమై నదిగా పరిగణించబడుతుంది. ఏదైనా దేశంలో ఇది 15శాతం కంటే ఎక్కువ వుంటే అత్యంత ఆందోళనకరమైన అంశంగా భావించబడుతుంది. చైల్డ్ వాస్టింగ్ సూచికలో 16.6శాతంగా నమోదై, పోషకాహారలోప తీవ్రతను ప్రతిబింబించింది. 35శాతం కంటే ఎక్కువ మంది పిల్లలు ఈ జాబితాలో ఉన్నారు. ఐదేండ్లలోపు శిశుమర ణాల రేటు 3.1శాతంగా నమోదయింది. 15-24 సంవత్సరాల యుక్త వయస్సు కలిగిన మహిళలలో రక్త హీనతకు సంబంధిం చిన సూచికలో ప్రపంచంలోనే అధికంగా భారతదేశంలో 58.1 శాతంగా ఉండడం ప్రమాద తీవ్రతకు సంకేతం.

ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వాత తైమూర్, ఆఫ్ఘనిస్తాన్, హైతి, గునియా, లిబియా, కాంగో, సూడాన్, బురుండి, సోమాలియా, ఎమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికా వంటి 16 దేశాలు మాత్రమే ఉండడం గమనార్హం. భారతదేశానికి పొరుగుదేశాలైన పాకిస్తాన్ (102), బంగ్లాదేశ్ (81), నేపాల్ (69), శ్రీలంక (60) ర్యాంకులతో మనకంటే ముందు నిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 9 దేశాలు అత్యంత ప్రమాదకర స్థాయిలోను, 34 దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి.

ఆకలిని తగ్గించే ప్రయత్నాలలో స్తబ్దత ఏర్పడిందని, 2015 నాటి స్కోర్ 19.1శాతంగా వుండగా మధ్యలో కొంత మెరుగుదల సాధించినప్పటికీ, ఆకలి సూచీ పోకడలలో తీవ్రత పునరావృతమై తిరిగి 18.3శాతానికి చేరిందని, 2017 నుంచి పౌష్టికాహార లోపం ఉన్న ప్రజల సంఖ్య 572 మిలియన్ల నుంచి క్రమేపి పెరిగి షుమారు 735 మిలియన్ల స్థాయికి చేరిందని నివేదిక ఉటంకించింది. కరోనా మహమ్మారి, అంతర్జాతీయ సంఘర్షణలు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, వాతావరణ మార్పులు వంటి సవాళ్లు ఈ స్తబ్దతకు కారణాలని అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదికను భారత ప్రభుత్వం తిరస్కరించింది. ఇది ఆకలి లెక్కలలో లోప భూయిష్టమైన పద్ధతులను అవలంభించిందని అభివర్ణించింది. కేవలం మూడు వేల మంది నమూనాగా నిర్వహించిన సర్వేతో పౌష్టికాహార లోపాన్ని నిర్ధారించడం అర్థరహితమని ఆరోపించింది. మహిళా-శిశు సంక్షేమ శాఖ, నివేదికలోని మూల్యాంకన పద్ధతిలో తీవ్ర లోపాలున్నాయని, మొత్తం నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవని, ఇది మొత్తం జనాభాకు



ప్రాతినిధ్యం కాదని పేర్కొంది. నివేదిక విశ్వసనీయత ప్రశ్నార్థకంగా ఉందని, ప్రభుత్వ పోషణ్ ట్రాకర్ ప్రకారం చైల్డ్ వాస్టింగ్‌కు సంబంధించి 7.2శాతంఉండగా జీహెచ్ఐ నివేదిక ఇచ్చిన గణాంకాలలో 18.7శాతంగా చూపారని విమర్శించింది.

ప్రభుత్వ విమర్శలను నిశితంగా విశ్లేషిస్తే వాటి వాదనలలో పసలేదనేది ప్రస్ఫుటమవుతోంది. ప్రభుత్వం తానిచ్చిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-2021కి సంబంధించి ఇచ్చిన గణాంకాలలో చైల్డ్ వాస్టింగ్ 19.3శాతంగా, చైల్డ్ స్టన్‌టింగ్ 35.5 శాతంగా ఉంది. SOFI-2023 నివేదిక ప్రకారం కూడా భారతదేశంలో 24 కోట్లమంది ప్రజలు పోషకాహారలేమితో ఉన్నారని తెల్పింది. ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ప్రపంచ నివేదిక-2023లో కూడా ఇది 16.6 శాతంగా ఉన్నది.

> సామాజిక- ఆర్థిక తారతమ్యాలు, ప్రబలి పోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేక పోవడం, పోషక విలువలున్న ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి, సార్వజనీయ ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి అమలుచేయాల్సిన తరుణమిది.

ప్రజలకు ఆహారాన్ని హక్కుగా అందించే కృషిలో భాగంగా 'ఈట్ రైట్', రక్తహీనత, పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు 'పోషణ్', ప్రసూతి సమయంలో ప్రయోజనాలను అందించేందుకు 'ప్రధాన మంత్రి మాతృ వందన యోజన', ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను లబ్దిదారులకు అందించేందుకు నిర్దేశించిన 'జాతీయ ఆహార భద్రతా చట్టం', రెండేండ్లలోపు శిశువుల పరిరక్షణకు 'ఇంద్రప్రస్థ', బడిపిల్లలకు 'మధ్యాహ్న భోజన పథకం', ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి 'ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన' వంటి వివిధ పథకాలు, కార్యక్ర మాలు, చర్యల ద్వారా ఆకలిని తగ్గించి, పోషకాహాన్ని పెంచే ప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రచారార్భటంలోని డొల్లతనాన్ని ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశ స్థానం బహిర్గతం చేసింది.

గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కించడానికి ప్రాతిపదికగా ఉన్న నాలుగు సూచికలు ఐక్యరాజ్య సమితి లక్ష్యాలుగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల(ఎస్‌డీజీ)లో భాగమనేది విస్మరించలేము. ప్రపంచ ఆకలి సూచీ లెక్కించే పద్ధతి కూడా ప్రపంచ దేశాలతో ఆమోదించబడి కాలపరీక్షకు నిలిచిందనేది గమనార్హం. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారతదేశంలో నెలకొనిన్న ఆకలి తీవ్రతను పోషకాహార లేమిని, పొంచిఉన్న సవాళ్ళను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహార లోపాన్ని సరిచేసు కోవాల్సిన ఆవశ్యకతను ఈ నివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. నివేదికలో వెలుగుచూసిన లోపాలను సరిచేసుకునే ప్రయత్నానికి బదులుగా నివేదికను తిరస్కరించటం ప్రభుత్వ అసహనానికి అద్దం పడుతోంది.

సామాజిక-ఆర్థిక తారతమ్యాలు, ప్రబలిపోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేకపోవడం, పోషక విలువలున్న ఆహారం అందుబాటులో లేకపోవడం, ఆరోగ్య పరిరక్షణా కొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలి సూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చడానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి, సార్వజనీయ ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి అమలుచేయాల్సిన తరుణమిది.

నిధులేవి సారూ...!?

- పట్టణ పేదల కోసం ఘనంగా గృహ పథకం ప్రకటన
- 60 వేల కోట్లకు అనుమతి మంజూరు
- కానీ బడ్జెటరీ కేటాయింపులు సున్నా
- ఎన్నికల ప్రయోజనం కోసమే హడావిడి ప్రకటన

న్యూఢిల్లీ : పట్టణ పేదల కోసం అందుబాటు ధరలో గృహ నిర్మాణ పథకాన్ని చేపడుతున్నామని నరేంద్ర మోడీ ప్రభుత్వం గొప్పగా ప్రకటించింది. ఈ పథకానికి వ్యయ ఫైనాన్స్ కమిటీ (ఈఎఫ్‌సీ) ఆమోదం తెలిపిందంటూ ఈ నెల 4న దినపత్రికలలో వార్తలు ప్రచురితమయ్యాయి కూడా. ఈ పథకం కింద గృహ నిర్మాణాన్ని చేపట్టే పట్టణ పేదలకు వడ్డీ సబ్సిడీ రూపంలో రూ.60 వేల కోట్లు అందజేస్తామని ప్రభుత్వం తెలియజేసింది. ఈ పథకం ఐదు సంవత్సరాల పాటు అందుబాటులో ఉంటుంది. యాభై లక్షల రూపాయల వరకూ గృహ రుణం తీసుకున్న వారికి ఏడాదికి 3-6% వడ్డీ రాయితీ లభిస్తుంది. ఇదంతా వినసొంపుగానే ఉంది. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి బడ్జెట్ కేటాయింపులేవీ జరపలేదు. కాబట్టి మధ్యంతర బడ్జెట్ ఆమోదం పొందిన తర్వాత అంటే వచ్చే సంవత్సరం మార్చిలోనే ఈ పథకం అమలులోకి వస్తుంది. దీనినిబట్టి చూస్తే ఎన్నికల్లో పేదలు, మధ్యతరగతి ప్రజల ఓట్లు దండుకునేందుకే ప్రభుత్వం హడావిడిగా ఈ పథకాన్ని ప్రకటించిందని అర్థమవుతోంది. అసలు మోడీ ప్రభుత్వం ఇప్పటి వరకూ ఎన్ని గృహ నిర్మాణ పథకాలు అమలు చేసింది? వాటి పనితీరు ఎలా ఉంది? అనే విషయాలను పరిశీలిస్తే వాస్తవాలు బోధపడతాయి.

2014 జూన్ 9న పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి చేసిన ప్రసంగాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుందాం. 'మన దేశం స్వాతంత్ర్యం సాధించి 75 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి ప్రతి కుటుంబానికీ పక్కా ఇల్లు ఉంటుంది. దానికి నీరు, మరుగుదొడ్డి, 24 గంటల విద్యుత్ సౌకర్యాలు కల్పిస్తాం'...ఇదీ రాష్ట్రపతి ప్రసంగం ద్వారా ప్రభుత్వం చెప్పిన మాటలు. ప్రజలకు అందుబాటు ధరలో గృహ వసతి కల్పించేందుకు మోడీ ప్రభుత్వం తొలిసారిగా 2015 జూన్‌లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకానికి అయ్యే మొత్తం వ్యయాన్ని కేంద్రమే భరిస్తుంది.

పీఎంఏవైకి కేటాయింపులే లేవు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి (పీఎంఏవై-యు) సంబంధించిన డాష్‌బోర్డులో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ప్రభుత్వం 118.90 లక్షల ఇళ్లు మంజూరు చేసింది. వీటిలో 113.34 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టారు. 77.16 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తయింది. వీటిలో 25.04 లక్షల ఇళ్లకు వడ్డీ సబ్సిడీ లభించింది. అందుకోసం ప్రభుత్వం రూ.58,868 కోట్లు చెల్లించింది. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే 2023-24 సంవత్సరం బడ్జెట్‌లో వడ్డీ సబ్సిడీ పద్దే కన్పించలేదు.

వడ్డీ సబ్సిడీని ఎందుకు పెంచారు?

నూతన పథకం కింద ప్రభుత్వం వడ్డీ సబ్సిడీని పెంచడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. గృహ నిర్మాణ సామగ్రికి అయ్యే వ్యయం ఇటీవలి కాలంలో బాగా పెరిగింది. దానికి అనుగుణంగానే తీసుకునే రుణం కూడా పెరుగుతోంది. రాబోయే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే ప్రభుత్వం వడ్డీ సబ్సిడీని కూడా పెంచిందని అర్థమవుతోంది. ప్రభుత్వం నుండి వడ్డీ సబ్సిడీ ఎంత ఎక్కువ వస్తే మధ్య తరగతి ప్రజలకు అంత ఊరట లభిస్తుంది.



పీఎం కిసాన్ పథకం తరహాలోనా?

2019లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం కిసాన్ పథకం గుర్తుందా? 2019-20 మధ్యంతర బడ్జెట్‌లో దీనికి నిధులు కేటాయించారు. విడతల వారీగా నగదు చెల్లింపులు జరిపారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఓటరు ఈవీఎంపై బటన్ నొక్కే సమయానికి అతని బ్యాంక్ ఖాతాలో నగదు జమ అయ్యేలా చూశారు. ఇప్పుడు ఈ కొత్త పథకం కింద ఎంపికయ్యే లబ్దిదారులకు కూడా అలాగే ఓటింగ్ సమయానికి బ్యాంక్ ఖాతాలలో సొమ్ము జమ అయ్యేలా చూస్తారేమోనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ఎన్నికలలోగా అనుమానమే

అయితే లోక్‌సభ ఎన్నికల నాటికి పథకం లబ్దిదారుల సంఖ్య తక్కువగానే ఉండవచ్చు. ఎందుకంటే లబ్దిదారులు ముందుగా ఇంటి నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేసుకోవాలి. లేదా తనకు నచ్చిన ప్రదేశంలో అపార్ట్‌మెంటును ఎంచుకొని ఓ ఫ్లాటును బుక్ చేసుకోవాలి. వడ్డీ సబ్సిడీ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలి. రుణం కోసం బ్యాంకును ఆశ్రయించి, అనుమతి పొందాలి. ఈ ప్రక్రియ అంతా ముగిసేసరికి కనీసం మూడు నెలలైనా పడుతుంది.అప్పటికి లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తాయి. కాబట్టి కేవలం కొద్ది మంది లబ్దిదారులు మాత్రమే ఈ నూతన పథకం కింద ఎంపికయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల లోగా ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశాలు దాదాపు లేవనే చెప్పాలి.

నూతన పథకంలో ఏముంది?

పీఎంఏవై-యు పథకం కింద రూ.58,868 కోట్ల వడ్డీ సబ్సిడీ అందించగా నూతన పథకంలో రూ.60 వేల కోట్లకు ఆమోదం లభించింది. వడ్డీ సబ్సిడీ పొందాలంటే కొన్ని నిబంధనలు విధించారు.

కార్పెట్ ఏరియాకు పరిమితి ఉంటుంది. కుటుంబ ఆదాయంపై కూడా పరిమితి విధించారు. గృహ రుణాలు పొందేందుకు కొన్ని అర్హతలు నిర్దేశించారు. కార్పెట్ ఏరియాకు సంబంధించి ఈడబ్ల్యూఎస్, ఎల్‌ఐజీ, ఎంఐజీ-1, ఎంఐజీ-2 గృహాలకు వరుసగా 30, 60, 160, 200 చదరపు మీటర్ల పరిమితిని అనుమతించారు. కుటుంబ ఆదాయ పరిమితిని ఈడబ్ల్యూఎస్‌కు రూ.3 లక్షలు, ఎల్‌ఐజీకి రూ.3-6 లక్షలు, ఎంఐజీ-1కు రూ.6-12 లక్షలు, ఎంఐజీ-2కు రూ.12-18 లక్షలుగా నిర్ణయించారు. వడ్డీ సబ్సిడీ పొందాలంటే గృహ రుణం ఈడబ్ల్యూఎస్, ఎల్‌ఐజీలకు రూ.6 లక్షలు, ఎంఐజీ-1కు రూ.9 లక్షలు, ఎంఐజీ-2కు రూ.12 లక్షలుగా పరిమితి విధించారు. అయితే లబ్ది దారులు బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుండి అధిక రుణాలు పొందవచ్చు. రుణ మొత్తం పెరిగితే దానికి అనుగుణంగా వడ్డీ సబ్సిడీ కూడా పెరుగుతుంది.

టీజీవో ఆధ్వర్యంలో ఘనంగా

బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



తెలంగాణ గెజిటెడ్ అధికారుల (టీజీవో) సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీవో అధ్యక్షురాలు వి మమత, ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ మాట్లాడుతూ బతుకమ్మ అంటేనే పచ్చని పాడిపంటలు, సుఖసంతోషాలు, కులమతాలకతీతంగా కుటుంబ వ్యవస్థలో అందరూ ఆప్యాయతతో కలిసిమెలిసి ఉండే పండగని చెప్పారు. బతుకును నేర్పేదే బతుకమ్మ అన్నారు. రాష్ట్రంలో బతుకమ్మ పండుగ పల్లెలు, పట్టణాలు అనే తేడాలేకుండా మహిళలు ఉత్సాహంతో, భక్తి శ్రద్ధలతో జరుపుతారని వివరించారు. వివిధ శాఖలకు చెందిన మహిళా అధికారులు రంగురంగుల అలంకార ప్రాయంగా తయారు చేసిన బతుకమ్మలతో కార్యక్రమానికి హాజరయ్యారు. పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు.

FORM NO. 14
[See Regulation 33(2)]

OFFICE OF RECOVERY OFFICER-I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-2)
1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001

DEMAND NOTICE

NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX Act 1961.

RC/400/2020 Date:11-10-2023

INDIAN BANK
Versus
THANDRA SHIVRAJ and Another

To
(CD I) **Thandra Shivraj** R/o H.No.21-110-2/C, Syndicate Bank Colony, Sarada Nagar, Gaddianaram, Hyderabad
(CD 2) **THANDRA VASANTHA** R/o H.No.21-110-2/C, Syndicate Bank Colony, Sarada Nagar, Gaddianaram, Hyderabad

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, **DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)** in **OA/812/2017** an amount of **Rs 1494392.72** (Rupees Fourteen Lakhs Ninety Four Thousands Three Hundred Ninety Two And Paise Seventy Two Only) along with pendentellite and future interest @,10.7% Simple Interest Yearly w.e.f. **12/08/2016** till realization and costs of **Rs 13000** (Rupees Thirteen Thousands Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions 1993 and Rules there under

3.You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4.You are hereby ordered to appear before the undersigned on **14/11/2023 at 10:30 a.m.** for further proceedings.

5.In addition to the sum aforesaid, you will also be liable to pay:

(A) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal ,on this date: **11/10/2023**

RECOVERY OFFICER
Debts Recovery Tribunal, Hyderabad (DRT-2)

ఆ ఐపీఎస్‌లకు పోస్టింగ్ ఎక్కడ?

- వేచి చూస్తున్న తప్పించబడిన అధికారులు
- సీఎస్ తర్జన, భర్జన

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో పోస్టుల నుంచి తప్పించబడిన సీనియర్ ఐపీఎస్ అధికారులకు కొత్త పోస్టింగ్‌లను ఇప్పటి వరకు ఇవ్వకపోవటంపై పోలీసు వర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తం అవుతున్నది. ఇటీవలన రాష్ట్రంలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులతో పాటు 23 జిల్లాల ఎస్పీలను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి బదిలీ చేసిన విషయం తెలిసిందే. అంతేగాక, వారి స్థానాల్లో ఇతర ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్ ఇచ్చిన విషయం విదితమే. అయితే ఎన్నికలు ముగిసేంత వరకు తప్పించబడ్డ అధికారులెవరికి కూడా ఎన్నికలతో సంబంధం ఉన్న పోస్టింగ్‌లు ఇవ్వరాదంటూ కూడా ఎన్నికల సంఘం నిర్దేశించింది. దీంతో సదరు అధికారులకు ఎక్కడ పోస్టింగ్‌లు ఇవ్వాలనే విషయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తర్జన, భర్జన పడుతున్నట్టు తెలిసింది.

అధికారులతో సీఎస్ మంతనాలు

ఈసీ ఆదేశాల మేరకు ప్రస్తుతం నిర్వహిస్తున్న పోస్టుల నుంచి తప్పించబడిన అధికారులలో నగర పోలీసు కమిషనర్ సి.వి ఆనంద్, వరంగల్ పోలీసు కమిషనర్ రంగనాథ్, నిజామాబాద్ పోలీసు కమిషనర్ సత్యనారాయణతో పాటు 23 జిల్లాల ఎస్పీలు ఉన్నారు. కాగా ఈ ఎస్పీ స్థాయి అధికారులలో చాలా వరకు నాన్‌కేడర్ ఎస్పీలే ఉన్నారు. అయితే, సి.వి ఆనంద్.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (డీజీపీ) హెూదా కలిగిన అధికారి కాగా.. రంగనాథ్, సత్యనారాయణలు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డీఐజీ) హెూదాలో ఉన్న అధికారులు. ఈ నేపథ్యంలో ఈ ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లకు ఎన్నికలతో సంబంధం లేని ఏ పోస్టులు ఇవ్వాలనే విషయంలో సీఎస్ తన సీనియర్ అధికారులతో మంతనాలు జరుపుతున్నట్టు తెలిసింది.

అప్పుడు డీజీపీగా ఎస్ఎస్‌పీ యాదవ్ బదిలీ

అయితే, గతంలో ఉమ్మడి ఏపీలో 2009లో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి రాష్ట్ర డీజీపీ ఎస్ఎస్‌పీ యాదవ్ ఎన్నికల కోడ్ సమయంలో ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడారనే ఆరోపణలపై కేంద్ర ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకొని ఆయనను వెంటనే బదిలీ చేసింది. ఆయన స్థానంలో డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఏ.కె మహంతిని నియమించింది. ఆ సమయంలో సైతం డీజీపీ పోస్టు నుంచి తప్పించబడ్డ ఎస్ఎస్‌పీ యాదవ్ సైతం ఎలాంటి పోస్టు లేకుండానే వెయిటింగ్‌లో ఉన్నారు.

విమానం టాయిలెట్స్‌లో 3.2 కిలోల బంగారం..

బెంగళూరు: మాల్దీవులు నుంచి బెంగళూరులోని కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చిన ఇండిగో విమానంలో భారీగా బంగారం పట్టుబడింది. విమానం టాయిలెట్స్‌లోని వాష్ బేసిన్‌లో 3.2 కిలోల బంగారాన్ని గుర్తించి అధికారులు సీజ్ చేశారు. అధికారులు సీజ్ చేసిన ఆ బంగారం విలువ సుమారుగా రూ.1.8 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. మాల్దీవులు నుంచి అక్రమంగా బంగారు బిస్కెట్లు తరలిస్తున్నట్టు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు విమానం ఎయిర్‌పోర్టులో దిగగానే కస్టమ్స్ అధికారులు తనిఖీ చేశారు. అది గుర్తించిన నిందితులు ఆ బంగారాన్ని టాయిలెట్స్‌లోని వాష్ బేసిన్‌లో పడేశారు. తనిఖీ చేస్తూ వచ్చిన అధికారులకు వాష్‌బేసిన్‌లో ఒక చిన్న సంచి కనిపించింది. దాన్ని తెరచి చూడగా అందులో బంగారం కనిపించింది. దొరికిన బంగారు బిస్కెట్లను సీజ్ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

త్రిపుర గవర్నర్‌గా

నల్లు ఇంద్రసేనారెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రానికి చెందిన బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఆయనతో పాటు ఒరిస్సా గవర్నర్‌గా రఘుబర్ దాస్‌ను నియమిస్తూ రాష్ట్రపతి కార్యాలయం బుధవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది. ఇంద్రసేనారెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. సూర్యాపేట జిల్లాకు చెందిన ఆయన హైదరాబాద్ లోని మలక్‌పేట నియోజకవర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.

మరో ఐదుగురికి బీఆర్ఎస్ బీఫాంలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల్లో పోటీ చేసే బీఆర్ఎస్ అభ్యర్థులకు విడతల వారీగా బీఫాంలు అందజేస్తున్న సీఎం కేసీఆర్ బుధవారం మరో ఐదుగురికి వాటిని అందజేశారు. మంత్రి గంగుల కమలాకర్ తో పాటు ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బి.లక్ష్మారెడ్డి, చల్మడ లక్ష్మీనర్సింహారావు, మర్రి రాజశేఖర్ రెడ్డిలు బీఫాంలను అందుకున్నారు. వీరిలో రాజశేఖర్ రెడ్డి మంత్రి మల్లారెడ్డి అల్లుడు కావడం గమనార్హం. మంగళవారం రాత్రి సుంకే రవిశంకర్ కూడా బీఫాం అందుకున్నారు.

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్(సిఏఏ) నెం.39/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు(సిఏఏ) నెం.14/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య
సింగ్లామెడికోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ CIN: U51909TG2019PTC168657 రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.7-2-1740, శ్రీ సుబ్బయ్య పిళ్లై గోడౌన్స్, మెయిన్ రోడ్, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500018
.........పిటీషనర్ కంపెనీ నెం.1/ట్రాన్స్‌ఫెరర్ కంపెనీ
కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్ [illegible] CIN: U72200TG2000PTC033837
రిజిస్టర్డు ఆఫీసు: 10-3-316/ఎ, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500028, తెలంగాణ, ఇండియా
[illegible]

[illegible] 2013 లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పై పిటిషనర్ కంపెనీల ద్వారా ఉమ్మడిగా కంపెనీ పిటిషన్ దాఖలు చేయబడినది మరియు 29 సెప్టెంబర్, 2023న గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ("ఎన్‌సిఎల్‌టి")చే అడ్మిట్ చేయబడినది మరియు సదరు కంపెనీ పిటిషన్‌ను 24 నవంబర్, 2023న విచారించుటకు నిర్ణయించారు.
సదరు కంపెనీ పిటిషన్‌కు మద్దతిస్తున్న లేదా వ్యతిరేకిస్తున్న లేదా రిప్రజెంటేషన్స్ చేస్తున్న ఎవరైనా వ్యక్తి, వారు లేదా వారి అడ్వకేట్ ద్వారా సంతకం చేయబడిన అతని ఉద్దేశ్యపు నోటీసును, పిటిషన్ విచారించుటకు నిర్ణయించిన తేదికి రెండు రోజుల (2) ముందుగా అలస్యం కాకుండా పిటీషనర్ కంపెనీకు వారి రిజిస్టర్డు చిరునామాకు పంపించాలి. అట్టి నోటీసుతో పిటిషన్‌ను వ్యతిరేకిస్తూ, అభ్యంతరాలకుగల కారణాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేయవలెను. అన్ని ఎగ్జిబిట్‌లతో పాటు కంపెనీ పిటిషన్ కాపీని పిటిషనర్ కంపెనీలు తమ రిజిస్టర్డ్ కార్యాలయంలో అందజేస్తాయి. దీని కోసం నిర్ణీత రుసుము చెల్లించిన తర్వాత ఎవరైనా వ్యక్తికి అందించబడుతుంది.

తేది : 18-అక్టోబర్-2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ సింగ్లామెడికోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్(సిఏఏ) నెం.58/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు(సిఏఏ) నెం.29/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య
శాన్‌బాలాజీ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ CIN: U51909TG2018PTC169180 రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.7-2-1740, శ్రీ సుబ్బయ్య పిళ్లై గోడౌన్స్, మెయిన్ రోడ్, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500018
[illegible]

తేది: 18-అక్టోబర్-2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ శాన్‌బాలాజీ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్(సిఏఏ) నెం.56/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు(సిఏఏ) నెం.23/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య
మెహెర్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U24239TS2001PTC175426 రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.7-2-1740, శ్రీ సుబ్బయ్య పిళ్లై గోడౌన్స్, మెయిన్ రోడ్, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500018
[illegible]

తేది: 18-అక్టోబర్-2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ మెహెర్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్(సిఏఏ) నెం.54/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు(సిఏఏ) నెం.31/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య
లైఫ్‌లైన్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ CIN: U51909TS2018PTC174776 రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.7-2-1740, శ్రీ సుబ్బయ్య పిళ్లై గోడౌన్స్, మెయిన్ రోడ్, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500018
[illegible]

తేది: 18-అక్టోబర్-2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ లైఫ్‌లైన్ ఫార్మాస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

ఫారం నెం.ఎన్‌సిఎల్‌టి 3A
గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, హైదరాబాద్ వారి సమక్షంలో
కంపెనీ పిటిషన్(సిఏఏ) నెం.57/230/హెచ్‌డిబి/2023
ఇన్
కంపెనీ దరఖాస్తు(సిఏఏ) నెం.33/230/హెచ్‌డిబి/2023

వీరి మధ్య
ప్రవీ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ CIN: U24231TS2001PTC171830 రిజిస్టర్డు ఆఫీసు: డోర్ నెం.7-2-1740, శ్రీ సుబ్బయ్య పిళ్లై గోడౌన్స్, మెయిన్ రోడ్, సనత్ నగర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500018
[illegible]

తేది: 18-అక్టోబర్-2023 సం/- సం/-
ప్రదేశం: హైదరాబాద్ ప్రవీ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ కీమెడ్ ప్రైవేట్ లిమిటెడ్

IDBI BANK CIN: L65190MH2004GOI148838
చిరునామా: ఎన్‌పిఏ మేనేజ్‌మెంట్ గ్రూప్, ఐడీబీఐ బ్యాంక్ లిమిటెడ్, నెం.5-9-89/1& 2, 2వ అంతస్తు, చాపెల్ రోడ్, హైదరాబాద్-500001.
అమ్మకపు ప్రకటన

స్థిరాస్తుల అమ్మకం కొరకు బహిరంగ ప్రకటన
అనుబంధం 4-ఏ (రూల్ 9(1) నియమం చూడండి)

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్9(1) నియమంతో చదవగల ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు, దానిని గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ (రుణగ్రహీత) మరియు భండార థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (తాకట్టుదారు మరియు హామీదారుల) నుండి ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డు క్రెడిటార్‌కు బకాయిఉన్న 31 మార్చ్, 2022 నాటికి నుండి దానిపై తదుపరి వడ్డీతోసహా **రూ.137,63,66,857/- (రూపాయలు ఒకవందముప్పైఏడు కోట్ల అరవైమూడు లక్షల అరవైఆరువేల ఎనిమిది వందల యాభైఏడు మాత్రమే)** ప్లస్ దానిపై వర్తించు వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులతో రికవరీ కొరకు **04 నవంబర్, 2023**న **"ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదికన"** విక్రయించబడును. రిజర్వు ధర మరి ధరావత్తు వివరాలు దిగువ విధంగా కలవు.

ఆస్తి యొక్క వివరణ

వివిధ గాట్ నెంబరు అనగా లోగల 601.81 ఎకరాల విస్తీర్ణపు **601.81 Acres** వ్యవసాయేతర భూమి మొత్తం భాగం **, 480, 493, 483, 235, 165, 262, 359, 330, 331, 338, 360, 357, 355, 358, 329, 356, 353, 174, 220, 201, 484, 485, 175, 489, 294, 261, 290, 179,284, 339/3A, 486, 496, 339/2, 295, 339/1, 349, 350, 367, 248,247, 246, 154, 196, 470, 176, 431, 159/1, 221, 177, 218, 472,159/2, 427, 166, 178, 286, 275, 250, 139, 466, 428, 68, 429, 192,79, 848, 217, 81, 212, 833, 254, 374, 141, 696, 471, 424, 444,441, 865, 289, 219, 151, 152, 324/2, 819, 67, 864/1, 343, 886,887, 169, 728, 807, 932, 820, 167, 168, 1140, 198, 223, 155,222, 938, 937/2, 888, 273, 336, 936, 769, 380, 474, 464, 463,499, 500, 509, 730, 835, 767, 314, 768, 834, 731, 158, 264, 265,150, 708, 710, 712, 278, 312, 711, 554, 488, 325, 274, 161, 447,231, 232, 318, 324/1, 162/2, 282, 200, 864/2, 467, 253, 348/2,293, 307, 771, 215, 869, 337, 224, 252, 157, 288, 912, 918, 194,354, 301, 937/1, 818, 917, 916, 369, 364, 524, 513, 889, 305,302, 363, 911, 523, 481, 923, 816, 817, 928, 147, 927, 148, 146,128, 884, 180, 796, 230, 860, 941, 446, 425/1, 370, 368, 439,440, 140, 442, 126, 285, 844, 837, 883, 946, 915, 906, 914, 921,945, 856, 236, 569, 403, 570, 233, 571, 770, 188, 545, 944, 772,487, 213, 266, 185, 202, 910, 920, 171, 187, 341, 186, 1135,328, 836, 208, 260, 237, 214, 342, 839, 1134, 528, 546, 855,909, 564, 561, 209, 204, 547, 206, 351, 203, 272, 473, 210, 476,240, 170, 1012, 296, 525, 520, 885/5, 234, 527, 521, 326 & 406,205, 805, 942, 806, 727, 386, 172, 531, 926, 939, 907, 935, 181,132, 1141, 283, 256, 241, 943, 239, 195, 207, 242, 244, 243,255, 163, 940, 809, 891, 877, 517, 392, 422 & 391, 934/1, 411,867, 866, 407, 426, 408, 737, 925, 924, 1143, 259, 258, 267,269, 433/2, 868, 713, 709/1, 271, 822, 824, 162, 304, 443, 211,238, 193, 268, 895, 913, 919, 908, 861, 794, 803, 804, 825, 815,797, 922/1, 270, 449, 451, 216, 738, 845, 700, 701, 812, 823,885/4, 404, 402, 879, 840, 882, 1138, 829, 857 and 881,** మహారాష్ట్ర రాష్ట్రంలోని జిల్లా భండార, తాలుకా మోహది, రోన్హ యొక్క గ్రామం లిమిట్స్‌లోపు కలదు, భూమికి జతచేసిన మరియు శాశ్వతంగా జతచేసిన అన్ని ప్లాంట్ మరియు మెషినరీ మరియు దానిపైగల అన్ని భవనాలు మరియు నిర్మాణాలతోకలిపి.

రిజర్వు ధర: (రూ.లక్షల్లో): 3792.00 ధరావత్తు: (రూ.లక్షల్లో): 279.20

అమ్మకపు వివరణాత్మక నియమ నిబంధనల కొరకు, దయచేసి https://www.bankauctions.com మరియు ఐడిబిఐ బ్యాంక్ యొక్క వెబ్‌సైట్ అనగా www.idbi.com/www.idbibank.comలో ఇచ్చిన లింక్‌ను పరిశీలించండి. ఏవేని స్పష్టీకరణలకు, ఆసక్తిగల పార్టీలు సంప్రదించండి: శ్రీ ఎన్.సుబ్రమణ్యం (సంప్రదించు నెం.040-67694152), (ఇమెయిల్: n.subrahmanyam@idbi.co.in) మరియు శ్రీ.సురేష్ కుమార్ కావడి (సంప్రదించు నెం.040-67694150), (ఇమెయిల్: kavadi.suresh@idbi.co.in) ఇ-వేలం సపోర్టు కొరకు, దయచేసి సంప్రదించండి: శ్రీ పి.ధరణి క్రిష్ణ (సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్), (సంప్రదించు నెం.9948182222) (ఇమెయిల్-Andhra@c1india.com)

ప్రదేశం: హైదరాబాద్, తేది: 19-10-2023 సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీసు : 1-7-96/2, మొదటి అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్టు, ఎస్ రావు నగర్, హైదరాబాద్-500062
ఇ-మెయిల్ : asraonagar@canfinhomes.com, ఫోన్ : 040-27148161, సెల్ : 7625079248
(CIN : L85110KA1987PLC008699)

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ చట్టం 13(2) క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్, మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్సు) ప్రకారం

సర్ఫేసి చట్టం మరియు అందలి సెక్షన్ 13(12) క్రింద రూల్ 3 తో కలిపి చదవబడే విధంగా తనకు సంక్రమించిన అధికారములతో "కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్" వారి అధీకృత అధికారిగా యున్న ఈ దిగువ సంతకందారుడు ఈ పై సదరు చట్టం నందలి సెక్షను 13(2) క్రింద ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు కు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. మరియు సదరు నోటీసు నందు చెప్పిన బకాయి మొత్తములను నోటీసు స్వీకరించిన 60 దినములలోగా తిరిగి చెల్లించవలసినదిగా కోరినారు.

సదరు నోటీసులు ఋణగ్రహీతలచే స్వీకరించబడక తపాల శాఖ అధికారులచే తిరిగి మాకు పంపబడినది. కావున కంపెనీ వారు సరియగు ముందస్తు జాగ్రత్తలతో ఈ డిమాండ్ నోటీసు ప్రచురించుచున్నారు. (రూల్ 3(1) నందలి ప్రొవిజన్స్ ప్రకారం) ఈ దిగువ సంతకందారుడు పైన చెప్పిన చట్టం ప్రకారం చెప్పబడిన ఋణగ్రహీతల చివరి తెలిసిన చిరునామా ఆవరణలకు ఈ నోటీసులు అతికించుటకు ఆదేశములు జారీచేసినారు.

ఋణము తిరిగి చెల్లించుట కొరకు ఈ దిగువ ఆస్తులు ఈ క్రింద వివరముగా చెప్పిన ప్రకారం సంబంధిత వ్యక్తులచే కంపెనీ వారికి హామీ మరియు తనఖా ఉంచబడినవి.

క్ర. నెం.	ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తుల వివరములు	ఎన్ పి ఎ తేది	డిమాండ్ నోటీసు ప్రకారం చెల్లించవలసిన బకాయి
1.	1.శ్రీమతి అమీనా సుల్తానా, తండ్రి : శ్రీ షేక్ మహమ్మద్ మహబూబ్ అలీ (ఋణగ్రహీత), ఇంటి నెం.1-10-27/34/ఎ/2, ప్లాటు నెం.34/ఎ/2 (భాగం), ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్-500016. 2.శ్రీ మహమ్మద్ షబ్బీర్ అహ్మద్, తండ్రి : మహమ్మద్ షాకీర్ అహ్మద్ (సహ-ఋణగ్రహీత), ప్లాటు నెం. 34/ఎ/2 (భాగం), ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్-500016. 3.శ్రీ మహమ్మద్ టౌసిఫ్ అహమ్మద్, తండ్రి : మహమ్మద్ షాకీర్ అహ్మద్ (హామీదారు), ఇంటి నెం.1-10-27/34/ఎ/2, ప్లాటు నెం. 34/ఎ/2 (భాగం), ప్రకాష్ నగర్, బేగంపేట, హైదరాబాద్-500016.	తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్ డివిజన్, హైదరాబాద్ మండలం, జిహెచ్ఎంసి పరిధిలో, బేగం పేట గ్రామం, ప్రకాష్ నగర్, సర్వే నెం.194/2 నుండి 194/5లో ప్లాటు నెం.34/ఎ/2 (భాగం) నందు, పాత డి.నెం.1-10-34/ఎ/2 (భాగం), కొత్త నెం.1-10-27/34/ఎ/2 వద్ద ఉన్న 100 చ.గజాలు లేదా దానికి సమానమైన 83.6 చ.మీటర్లు నందు ఇల్లు యావత్తు ఆస్తికను: హద్దులు : ఉత్తరం : ఇంటి నెం.1-10-27/34/ఎ/2 భాగం, దక్షిణం : ప్లాటు నెం. 34, తూర్పు: 40 అడుగుల వెడల్పు గల రోడ్, పడమర: ప్లాటు నెం.32లోని ఇల్లు.	28-09-2023	తేది.05.10.203 నాటికి రూ.20,01,236/- (అక్షరాలా ఇరవై లక్షల ఒక్క వేయి రెండు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)
2	1.శ్రీ గోపాల్ కృష్ణ గణేషన్, తండ్రి : సాదలై గణేషన్ (ఋణగ్రహీత), ప్లాటు నెం.131, ఇంటి నెం.5-1-15/2/7, శాంతి నగర్, మల్లాపూర్, హైదరాబాద్-500076. 2.శ్రీ జి.గౌతమ్, తండ్రి : గోపాల్ కృష్ణ గణేషన్ (సహ-ఋణగ్రహీత), ప్లాటు నెం.131, ఇంటి నెం.5-1-15/2/7, శాంతి నగర్, మల్లాపూర్, హైదరాబాద్-500076.	సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరువు మండలం, ముత్తంగి గ్రామం, సర్వే నెం.522లో, ప్లాటు నెం.87 నందు ఉన్న 250.00 చ.గజాలు లేదా 209.02 చ.మీటర్లు యావత్తు ఆస్తికను హద్దులు : భూమి హద్దులు ఉత్తరం : 30' వెడల్పు గల రోడ్, దక్షిణం : ఓపెన్ ప్లాటు, తూర్పు : ఓపెన్ ప్లాటు, పడమర: ప్లాటు నెం.86.	28-09-2023	తేది.04.09.2023 నాటికి రూ.20,01,236/- (అక్షరాలా ఇరవై లక్షల ఒక్క వేయి రెండు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)

*పైన చెప్పిన తేది నుండి అంగీకరించబడిన ఒప్పందరేట్ల ప్రకారం బకాయి సొమ్ము తిరిగి పూర్తిగా చెల్లించువరకు వర్తించు తదుపరి వడ్డీతో చెల్లించవలెను.

ఇందువలనముగా మీరందరూ పైన చెప్పిన మొత్తము మరియు ఒప్పంద వడ్డీలతో కలిపి ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరబడినది. అట్లు విఫలమైన ఎడల ఈ దిగువ సంతకందారునిచే సర్ఫేసి చట్టం క్రింద పైన చెప్పిన భద్రత ఆస్తులపై తగు చర్యలు తీసికొనుట అవశ్యకమగును. తదుపరి ఋణగ్రహీతలు / హామీదారులు తమ సెక్యూర్డు ఎస్సెట్లు తిరిగి పొందుటకు సదరు పై యాక్ట్ నందలి సెక్షను 13(8) లోని ప్రొవిజన్స్ క్రింద లభ్యమగు కాలపరిమితి గమనించవలసినదిగా కోరడమైనది.

తేది : 18.10.2023, ప్రదేశం : హైదరాబాద్ సం/-అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS

బ్రాంచ్ ఆఫీసు : 1-7-96/2, మొదటి అంతస్తు, మహేష్ నగర్, ఇసిఐఎల్ పోస్టు, ఎస్ రావు నగర్, హైదరాబాద్-500062 , ఫోన్ : 040-27148161, సెల్ : 7625079248
ఇ-మెయిల్ : asraonagar@canfinhomes.com, : L85110KA1987PLC008699)

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

క్రింది సంతకందారుడు కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ కు అధీకృత అధికారి. సదరు అధికారివారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 2002 యొక్క 54) మరియు 2002 నాటి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనల 2002 లోని నిబంధన 3తో చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని దిగువ పేర్కొన్న ఋణగ్రహీత /సహ-ఋణగ్రహీత / హామీదారులకు నోటీసులో తెలిపిన బకాయి నోటీసు అందిన 60రోజుల లోగా చెల్లించమని కోరుతూ ఈ దిగువ తెలిపిన తేదీన డిమాండ్ నోటీసు ఇవ్వడమైనది.

సదరు బకాయి మొత్తాన్ని ఋణగ్రహీతలు చెల్లించనందు వలన క్రింద వివరించిన ఆస్తిని సదరు నిబంధనలలోని నిబంధన 8 తో చదువుకొనే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద లభించిన అధికారాలను వినియోగించుకొని ఈ దిగువ తెలిపిన తేదీన క్రింది సంతకందారుడు స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

క్ర సం	ఋణగ్రహీతలు మరియు హామీదారుల పేర్లు	స్థిరాస్తుల వివరములు	డిమాండ్ నోటీసు తేది	బకాయి మొత్తం	స్వాధీనత తేది.
1)	1. శ్రీ కె.సత్యనారాయణ, (దరఖాస్తుదారు), తండ్రి : కుప్పాచి శేషయ్య, ఇ.నెం. 18-1/36, ఆదర్శ నగర్ కాలనీ, పీర్జాదిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500098. 2. శ్రీమతి కుప్పాచి శ్రీలక్ష్మి, (సహ-దరఖాస్తుదారు), తండ్రి : పి. ప్రవీణ్ కుమార్, ఇ.నెం. 18-1/36, ఆదర్శ నగర్ కాలనీ, పీర్జాదిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500098.	తెలంగాణ రాష్ట్రం, గతంలో రంగారెడ్డి జిల్లా, మెడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, (గతంలో పీర్జాదిగూడ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.133లో పాట్లు నెం.54 నందు, ఇంటి నెం. 18-1/36 వద్ద ఉన్న 180 చ॥గ॥లు లేదా 150.84 చ॥మీ॥ల నందు 750 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాతో నిర్మించిన ఆర్‌సిసి భవనమునకు హద్దులు : ఇంటి హద్దులు : ఉత్తరం : పొరుగువారి భూమి, దక్షిణం : 20' వెడల్పు గల రోడ్, తూర్పు : ప్లాటు నెం.55, పడమర : ప్లాటు నెం.53.	29.07.2023	రూ.19,09,441/- (అక్షరాలా పంతొమ్మిది లక్షల తొమ్మిది వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)	18.10.2023
2)	1. శ్రీ పి.స్వరూప (దరఖాస్తుదారు), తండ్రి : పేరోజి వెంకటేశం, ప్లాటు నెం.303, శ్రీ సాయి అపార్ట్‌మెంట్స్, స్నేహపురి కాలనీ, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణా-500035. 2. శ్రీమతి పి.తేజశ్విని (సహ - దరకాస్తుదారు), తండ్రి : పి.ప్రవీణ్‌కుమార్, ప్లాటు నెం. 303, శ్రీ సాయి అపార్ట్‌మెంట్స్, స్నేహపురి కాలనీ, కొత్తపేట, హైదరాబాద్, తెలంగాణా-500035.	తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తట్టిన్నారం గ్రామం, జి.వి.ఆర్.కాలనీ వద్ద, సర్వే నెం.లు 10 భాగం, 13 భాగం, 14 భాగం, 15 భాగం, 17 భాగం మరియు 26 భాగం లలోని & ప్లాటు నెం.133 భాగంలోని (దక్షిణం భాగం) మరియు సర్వే నెం.లు 65/ఎ, 66ఎ, 67/1/ఎ, 67/2/ఎఎ లలోని ప్లాటు నెం.20 భాగం (దక్షిణం భాగం), ప్లాటు నెం.20 భాగం (ఉత్తరం భాగం) లోని ఇల్లు యావత్తు. 121 చ.గ.లు భూమి నందు 60.50 చ.గ.లు లేదా 50.58 చ.మీ.లువిస్తీర్ణం అవిభాజ్యపు వాటా, క్రింది అంతస్తులోని 599.17 చ.అడుగులు	29.07.2023	రూ.35,74,701/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల డెబ్బై నాలుగు వేల ఏడు వందల ఒక్క రూపాయలు మాత్రమే)	18.10.2023
	ఫ్లింత్ ఏరియాలతో కలదు. **ఇంటి హద్దులు : ఉత్తరం :** ప్లాటు నెం.133 భాగం (దక్షిణం భాగం) & ప్లాటు నెం.20 భాగం (ఉత్తరం భాగం), **దక్షిణం :** ప్లాటు నెం.20 భాగం (దక్షిణం భాగం), **తూర్పు :** 30 అడుగులు వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాటు నెం.32. **భూమి హద్దులు : ఉత్తరం :** ప్లాటు నెం.133 భాగం (దక్షిణం భాగం) & ప్లాటు నెం.20 భాగం (ఉత్తరం భాగం), **దక్షిణం :** ప్లాటు నెం.20 భాగం (దక్షిణం భాగం), **తూర్పు :** 30 అడుగులు వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాటు నెం. 32.				
3)	1. శ్రీ పెద్దోజి శ్రీధర్ (దరఖాస్తుదారు), తండ్రి : పేరోజి వెంకటేశం, ప్లాటు నెం. 304, క్రిస్టల్ మిడోస్, నాచారం, హైదరాబాద్-500076. 2. శ్రీమతి పెద్దోజి విజయలక్ష్మి (సహ- దరకాస్తుదారు), తండ్రి : సత్యనారాయణ, ప్లాటు నెం.304, క్రిస్టల్ మిడోస్, నాచారం, హైదరాబాద్ - 500076.	తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని, రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తట్టిన్నారం గ్రామం, జి.వి.ఆర్.కాలనీ వద్ద, సర్వే నెం.లు 10 భాగం, 13 భాగం, 14 భాగం, 15 భాగం, 17 భాగం మరియు 26 భాగం లలోని & ప్లాటు నెం.133 భాగంలోని (దక్షిణం భాగం) మరియు సర్వే నెం.లు 65/ఎ, 66/ఎ, 67/1/ఎ, 67/2/ఎఎ లలోని ప్లాటు నెం.20 భాగం (దక్షిణం భాగం), ప్లాటు నెం.20 భాగం (ఉత్తరం భాగం) లోని ఇల్లు యావత్తు. 121 చ.గ.లు భూమి నందు 60.50	29.07.2023	రూ.35,44,797/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల నలభై నాలుగు వేల ఏడు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే)	18.10.2023
	చ.గ.లు లేదా 50.58 చ.మీ.లు విస్తీర్ణం అవిభాజ్యపు వాటా, క్రింది అంతస్తులోని 599.17 చ.అడుగులు ఫ్లింత్ ఏరియాలతో కలదు. **ఇంటి హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం :** ఓపెన్ టు స్కై, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** కారిడార్ & స్టైయిర్ కేస్. **భూమి హద్దులు : ఉత్తరం :** ప్లాటు నెం.133 భాగం (దక్షిణం భాగం) & ప్లాటు నెం.20 భాగం (ఉత్తరం భాగం), **దక్షిణం :** ప్లాటు నెం.20 భాగం (దక్షిణం భాగం), **తూర్పు :** 30' అడుగులు వెడల్పు రోడ్డు, **పడమర :** ప్లాటు నెం.32.				

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన బకాయి మరియు వడ్డీ కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

తేది : 18.10.2023, ప్రదేశం : హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	60,490	▲	540
22 క్యారెట్లు	55,450	▲	500
కిలో వెండి	78,000	▲	1000

చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 112
రిటైల్ (లైవ్)	రూ. 134
స్కిన్‌తో	రూ. 194
స్కిన్‌లెస్	రూ. 221

ప్రజాధనాన్ని కొల్లగొట్టిన అదానీ గ్రూప్ : రాహుల్

విద్యుత్ చార్జీల రూపంలో రూ.12 వేల కోట్ల దోపిడీ



న్యూఢిల్లీ : అదానీ గ్రూపుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు. విద్యుత్ చార్జీల రూపంలో ప్రజల నుంచి 12 వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టిందని ఆరోపించారు. ఏఐసీసీ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ అదానీ వ్యవహారంలో విచారణకు ఆదేశించి విశ్వసనీయతను నిరూపించుకోవాలని ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. 'ఈ విషయంలో మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారు? నేను కేవలం ఆయనకు సహాయపడుతున్నాను. అదానీపై విచారణను ప్రారంభించి విశ్వసనీయతను నిరూపించుకోండి. నిష్కళంకుడిగా బయటికి రండి' అని సూచించారు.

అదానీ గ్రూప్ మార్కెట్ విలువ కంటే అధిక ధర చెల్లించి కోట్లాది రూపాయల విలువ కలిగిన బొగ్గును దిగుమతి చేసుకున్నదని అంటూ ఫైనాన్షియల్ టైమ్స్ పత్రికలో వచ్చిన వార్తను రాహుల్ ఈ సందర్భంగా ప్రదర్శించారు. బొగ్గు దిగుమతుల కోసం అధిక ధర చెల్లించి, ప్రజల జేబుల నుండి 12 వేల కోట్ల రూపాయలు కొల్లగొట్టారని రాహుల్ ఆరోపించారు. ఇండోనేషియా నుంచి అదానీ బొగ్గును కొనుగోలు చేశారని, భారత్ చేరేటప్పటికి దాని విలువ రెట్టింపు అయిందని అన్నారు. దీని ప్రభావం దేశంలో విద్యుత్ ఛార్జీలపై పడిందని, వినియోగదారులు ఎక్కువ ధర చెల్లించాల్సి వచ్చిందని వివరించారు. పత్రికలో వచ్చిన ఈ కథనం ప్రపంచంలో ఏ ప్రభుత్వాన్నైనా పడగొడుతుందని, అయితే మన దేశంలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. అదానీకి ప్రభుత్వం రక్షణ కల్పిస్తోందని అంటూ ఆయన వెనుక ఏ శక్తి ఉన్నదో అందరికీ తెలుసని రాహుల్ తెలిపారు.

ఎన్నికల కోడ్ నేపథ్యంలో..

- పలు వాహనాల తనిఖీల్లో నగదు, మద్యం పట్టివేత
- హైదరాబాద్‌లో రూ. కోటి విలువైన చీరలు స్వాధీనం



నవతెలంగాణ-విలేకరులు

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ లింగాపూర్ గ్రామ గండి హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద కారులో రూ. 5.30 లక్షల నగదు, మల్లాపూర్ మండలం ఓబులపూర్ చెక్ పోస్ట్ వద్ద రూ.1.97లక్షలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సరైన ధ్రువపత్రాలు లేనందువలన మొత్తం రూ.7.27 లక్షల నగదును సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు పంపినట్టు మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం రోల్‌మామడ టోల్‌ప్లాజా వద్ద విత్తన వ్యాపారీ ఎలాంటి రశీదు లేకుండా తీసుకెళ్తున్న రూ.40 లక్షలను పోలీసులు పట్టుకున్నట్టు ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ వివరాలను తెలియజేశారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐ బన్సీలాల్, ఎస్ఐ, సిబ్బందితో కలిసి కాంట ఏరియా సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టి ఎలాంటి రశీదులు లేని రూ.4.20లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎక్కువ మొత్తంలో నగదు కలిగి ఉన్న సిరికొండ కనకయ్య నుంచి రూ.3లక్షలు, వడ్నాల నర్సయ్య నుంచి రూ.1.20లక్షలు స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. తదుపరి చర్యల నిమిత్తం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌కు అప్పజెప్పారు.

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండల్ పడియాల్‌తాండా వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా.. ఓ కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.7.5 లక్షలు, మాడ్గి చెక్‌పోస్ట్ వద్ద మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారులో రూ.3.లక్షలు మొత్తంగా రూ.10.5.లక్షలను పోలీసులు సీజ్ చేశారు. అలాగే న్యాల్కల్ మండలంలోని హుసెల్లి సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కర్నాటక నుంచి వస్తున్న ఆటోలో తరలిస్తున్న 60 బాటిళ్ల మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా గుండాల మండలకేంద్రంలో మంగళవారం రాత్రి, బుధవారం ఉదయం పోలీసులు చేపట్టిన తనిఖీల్లో నలుగురు వ్యక్తుల నుంచి రూ.2.16 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో కోటి రూపాయలకు పైగా విలువ కలిగిన పట్టు చీరలను రెండు లారీల ద్వారా తీసుకొచ్చి ఓ అపార్ట్‌మెంట్‌లో డంప్ చేస్తుండగా పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. లారీలను సీజ్ చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల నేపథ్యంలో మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వరంగల్ పట్టణంలోని పేరెన్నిక గల ఓ వస్త్ర దుకాణం నుంచి ఈ పట్టు చీరలను తీసుకొచ్చినట్టు తెలుస్తోంది.

ఆకలి జిల్లాలో అభివృద్ధి పరుగులు

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన భూమిక పోషించిన పాలమూరు కీర్తి చరిత్రలో శాశ్వతంగా ఉంటుందని తెలిపారు. గతంలో తాను, జయశంకర్ కలిసి నారన్నపేట వెళ్లి వస్తుండగా ఆ ప్రాంత బీడు భూములు, ప్రజల బతుకులు చూసి కంట్లో నీళ్లు వచ్చాయన్నారు. నడిగడ్డ ప్రాంతమైన గద్వాల, అలంపూర్ పరిస్థితులు అలాగే ఉండేవన్నారు. తలాపున నీళ్లు ఉన్నా గుక్కెడు తాగునీళ్లకు నోచుకోని దయనీయ స్థితి నుంచి.. ఇప్పుడు మిషన్ భగీరథ తెచ్చి ఇంటింటికి తాగునీరు అందించామని గుర్తు చేశారు. కిడ్నీలు ఫెయిల్ అయిన వారు హైదరాబాద్‌కు వెళ్లకుండా ఇక్కడే డయాలసిస్ వసతి కల్పించామన్నారు. ఎగువల జూరాల ఉన్న మాట వాస్తవమే కానీ అందులో కేవలం 9 టీఎంసీలకు మించి నీళ్లు నిలువ ఉండవన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు అవసరమైన 120 టీఎంసీల నీళ్లు అందాలంటే అది శ్రీశైలం ద్వారానే సాధ్యమని గుర్తు చేశారు. అందుకే ప్రతిపక్ష పార్టీలు ఎంత గగ్గోలు పెట్టినా నేనే డిజైన్ చేసి పాలమూరు-రంగారెడ్డిని రూపొందించానన్నారు. ఇక పాలమూరు అభివృద్ధిని అడ్డుకోవడం ఎవరి తరం కాదన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, పాలమూరు-రంగారెడ్డి, పోతన పథకాలను పూర్తి చేసుకోవడం ద్వారా బంగారు పంటలు పండుతాయన్నారు. అంతేకాదు, హైదారాబాద్‌కు సమీపంలో ఉన్న జడ్చర్లను ఐటీ హబ్, పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని స్పష్టంచేశారు. మరోసారి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బాప్కారి శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, శాంత కుమారి, రజిని, చెల్లా వెంకటరామిరెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సమైక్య పాలనలో అరిగోసలు పడ్డ తెలంగాణ.. నేడు స్వరాష్ట్ర పాలనలో దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా మారిందని చెప్పారు. ఆనాడు తెలంగాణలో కరెంట్, మంచినీరు లేదని, అడుగడుగునా వివక్షకు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రాలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అహంకారపూరితంగా.. తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వను ఏం చేసుకుంటారో చేసుకోవాలని అంటే.. కాంగ్రెస్ నాయకులు నోరెత్తలేదని గుర్తు చేశారు. నేడు స్వరాష్ట్రంలో తెలంగాణ అన్ని రంగాల్లో అగ్రగామిగా మారిందన్నారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్, ఎల్బీ నగర్, ఉప్పల్ ఓ మినీ భారతమనీ, ఇక్కడికి ఎంతో మంది పొట్ట చేత పట్టుకుని వస్తారన్నారు. హైదరాబాద్‌కు వచ్చే వారు ఎక్కువగా ఇక్కడే స్థిరపడుతున్నారని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక బడ్జెట్ చేర్పాటు చేస్తామని హామీనిచ్చారు. ఒక్క మేడ్చల్ నియోజకవర్గానికే 26వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న తెల్ల రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తామన్నారు. పింఛన్లను దశల వారీగా పెంచుతామన్నారు. మల్లారెడ్డి లాంటి సమర్థవంతమైన నేత మేడ్చల్‌కు కీలకమని, ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ ప్రజలను కాల్చి చంపిన నాయకులకు అధికారం ఇస్తారా అని ప్రశ్నించారు. కాగా, సీఎం సభకు ఆలస్యంగా చేరుకోవడంతో పాటు చీకటి పడుతుండటంతో చాలామంది వెనుదిరిగి వెళ్లిపోయారు. కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, కుర్మయ్య గారి నవీన్ కుమార్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, మేయర్లు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇటు గులాబీ.. అటు హస్తం..

(మొదటిపేజీ తరువాయి)

పని చేసే అవకాశాలున్నాయనే చర్చలు కొనసాగుతుండటం గమనార్హం. దీంతోపాటు ప్రతీ ఎన్నికల్లో మాదిరిగానే ఈసారి కూడా తన ఛరిష్మా పని చేస్తుందని కేసీఆర్ భావిస్తున్నారు. ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలైన ఆసరా పింఛన్లు, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు వగైరా కారును గట్టెక్కిస్తాయంటూ ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల్లో ఉన్న అనైక్యత కూడా తమను గట్టెక్కించటంలో కీలక పాత్ర పోషిస్తుందని అధికార పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఇక కర్నాటక ఫలితాలు, విజయభేరీ సభలతో జోరు మీదున్న కాంగ్రెస్... ఈసారి ప్రభుత్వం తనదేననే ధీమా వ్యక్తం చేస్తోంది. దానికి తోడు బీఆర్ఎస్ అభ్యర్థులపై క్షేత్రస్థాయిలో ఉన్న వ్యతిరేకత తమకు కలిసొస్తుందంటూ హస్తం నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో చేపట్టబోయే బస్సు యాత్రలు, సోనియా, రాహుల్ సభలు, ఇటీవల ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో కారుకు బ్రేకు లేస్తామంటూ వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో పార్టీకి 'రిక్త హస్త'మిచ్చి... వెన్నుపోటు పొడిచే నాయకులపై నిఘాను పెంచటం ద్వారా ఎవరూ 'చే'జారిపోకుండా ఉండేలా కాంగ్రెస్ జాగ్రత్తలు తీసుకుంటోంది. దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, ధరణి చిక్కులతోపాటు దళిత, బీసీ, మైనారిటీ బంధులోని లోపాలు, డబుల్ బెడ్ రూం ఇండ్ల పథకం కింద అర్హులైన వారందరికీ ఇండ్లు రాకపోవటం, ఉద్యోగ నోటిఫికేషన్లు రద్దు, వాటి వాయిదా తదితరాంశాల్లో బీఆర్ఎస్‌పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత తమకు ఓట్లు రాలుస్తుందనే ఆశ కాంగ్రెస్ శ్రేణుల్లో కనిపిస్తోంది.

ఇక మొన్నటిదాకా తెలంగాణలో మేమే అధికారంలోకి వస్తామని బీరాలు పలికిన బీజేపీ ఇప్పుడు చల్లబడింది. ఏది చేసైనా.. ఎలాగైనా 15 నుంచి 20 సీట్లు గెలిచేందుకు కమలం పార్టీ రకరకాల ప్రయత్నాలు చేస్తోంది. ఇదే విషయాన్ని ఆ పార్టీ అంతర్గత సమావేశాల్లో నేతలు చెబుతున్నట్టు సమాచారం. 'కచ్చితంగా 15 నుంచి 20 సీట్లలో గెలవటానికి తీవ్రంగా శ్రమించండి. అందుకు కావాల్సిన "సహాయ, సహకారాలను" అందజేస్తాం. అలా గెలవగలిగితే బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా...ఆ ప్రభుత్వాన్ని ఉల్టా ఫల్టా చేయొచ్చు. తద్వారా అధికార మార్పిడి చేయొచ్చు. ఈ విషయాన్ని గమనించి, సీరియస్‌గా పని చేయండి...' అంటూ ఇటు అభ్యర్థులకు, అటు కార్యకర్తలకు బీజేపీ ఢిల్లీ పెద్దలు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో బలం లేని జనరల్ నియోజకవర్గాల్లో కాకుండా కొంతలో కొంత కలిసొచ్చే ఎస్సీ, ఎస్టీ స్థానాలపై గురి పెట్టాలంటూ వారు సూచించినట్టు సమాచారం. అయితే దేశం మొత్తం మీద బీజేపీ ఎలాంటి జిమ్మిక్కులు చేసినా సరిపోతుంది గానీ... తెలంగాణలో మాత్రం దాని పప్పులుడకబోవంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇలా ఈ మూడు పార్టీలు గెలుపు కోసం కిందా మీదా పడుతున్న తరుణంలో... ఫలితం ఎలా ఉంటుందో తెలియాలంటే డిసెంబరు మూడు వరకూ ఆగాల్సిందే.

దొరల తెలంగాణ మనకొద్దు...

(మొదటిపేజీ తరువాయి)

నడుచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చిందని, దాని ప్రకారమే 2014లో ఆ హామీని నిలబెట్టుకున్నామని, తమకు నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ ఇచ్చి ప్రజల కలను నిజం చేశామని తెలిపారు. కానీ ప్రత్యేక తెలంగాణలో సామాజిక న్యాయం జరగడంలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వ మంత్రివర్గంలో కేవలం ముగ్గురు బీసీ మంత్రులు మాత్రమే ఉండటం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని అభివర్ణించారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యాడని విమర్శించారు. మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఎంతమందికి వచ్చాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇంటికో ఉద్యోగం అంటూ ఇచ్చిన హామీని నెరవేర్చలేదని విమర్శించారు. కర్నాటక, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్, రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని, ధరణి పోర్టల్‌లో నిరుపేదల భూములను లాక్కున్నారని అయినా ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఏ ఒక్క కేసు కూడా కేంద్ర ప్రభుత్వం నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలు కలిసే స్నేహపూర్వకంగా పనిచేస్తున్నాయని అన్నారు. తెలంగాణలో బీసీల రిజర్వేషన్‌ను 27శాతం నుంచి 23 శాతానికి తగ్గించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. దేశంలోని ప్రజలందరి ఆకాంక్ష కోసమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని, ఇందుకోసం బీజేపీపై యుద్ధం చేస్తున్నామని స్పష్టంచేశారు. దీనికి అందరి సహకారం అవసరమని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను వివరిం చారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం పేరుతో ప్రతి నెల రూ.2500 అందిస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా పేరుతో ప్రతి ఎకరాకు రూ.15000, రైతు కూలీలకు రూ.12వేలు అందిస్తామన్నారు. ఇందిరమ్మ పథకం పేరుతో రూ.5లక్షలు, నిరుపేదలకు రూ.4000 పెన్షన్, యువకులకు, నిరుద్యోగులకు రూ.5లక్షల ఆర్థిక సాయం, ఆడపిల్లలకు ఎలక్ట్రికల్ స్కూటర్ అందజేస్తామని, మేడారానికి జాతీయ హోదా కల్పిస్తామంటూ హామీల వర్షం కురిపించారు. బీఆర్ఎస్ మోడీ రిమోట్‌తో పనిచేస్తుందని ఆరోపించారు. గిరిజనులు ఆదివాసీల కలలను నెరవేర్చేందుకు ఇందిరా గాంధీ కృషి చేశారని తెలిపారు. కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటీ పథకాలను మొదటి రోజే అక్కడి క్యాబినెట్ అమలు చేసిందని, తెలంగాణలో సైతం అదే జరుగుతుందని వివరించారు. ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా సీతక్కను, భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర సత్యనారాయణరావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సభానంతరం ఆదే బస్సులో భూపాలపల్లికి పయనమయ్యారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నాయకులు మధుయాష్కి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జగ్గారెడ్డి, బలరాం నాయక్, పోడెం వీరయ్య, కొండా సురేఖ, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన ప్రవళిక కుటుంబసభ్యులు

- అండగా ఉంటామని మంత్రి భరోసా

నవతెలంగాణబ్యూరో- హైదరాబాద్

ఇటీవల హైదరాబాద్‌లో ఆత్మ హత్యకు పాల్పడ్డ వరంగల్ జిల్లా బిక్కాజీ పల్లికి చెందిన యువతి మర్రి ప్రవళిక కుటుంబసభ్యులు మంత్రి కేటీఆర్‌ను బుధవారం కలిశారు. ఆమె తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపిన కేటీఆర్ వారికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రవళిక తల్లిదండ్రులు మంత్రి కేటీఆర్ తో తమ ఆవేదన పంచుకున్నారు. తమ బిడ్డ మరణానికి శివరామ్ అనే వ్యక్తి కారణమనీ, అతన్ని కఠినంగా శిక్షించాలని ఆమె కుటుంబసభ్యులు మంత్రిని కోరారు. కుటుంబ సభ్యుల ను ఓదార్చి వారికి భరోసా ఇచ్చిన కేటీఆర్, ప్రవళిక మరణం చాలా దురదృష్టకరమన్నారు. ఈ బాధాకర సమయంలో ధైర్యంగా ఉండాలని వారిని కోరారు. ఈ సంఘటనకు సంబంధించిన డీజీపీతో మాట్లాడిన ఆయన, విచారణ మరింత వేగంగా పూర్తి చేయాలని కోరారు. ప్రవళిక మరణానికి కారణ మైన వ్యక్తికి తప్పకుండా తగిన శిక్ష పడేలా చూస్తామని ఆమె కుటుంబ సభ్యులకు తెలిపారు.

ఏం హామీలను నెరవేర్చాలో ప్రజలకు చెప్పాలి : జి.కిషన్‌రెడ్డి

- బీజేపీలో చేరిన పాలకుర్తి జెడ్పీటీసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఏం నెరవేర్చారో చెప్పి ఓట్లు అడగాలని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మెన్ ఈటల రాజేందర్, ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి సమక్షంలో పాలకుర్తి జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ ఎన్నికల్లో కేవలం డబ్బులనే నమ్ముకుని కేసీఆర్‌కు ముందుకెళ్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిపై బీఆర్ఎస్ నాయకులు ఎక్కడా మాట్లాడం లేదన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ, రుణమాఫీ, దళిత బంధు, గిరిజన బంధు, దళితులకు మూడెకరాల వంటి హామీలను నెరవేర్చకుండా అబద్దాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మహిళా పొదుపు సంఘాలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వడం లేదన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడం లేదనీ, ఆరోగ్యశ్రీ అటకెక్కించారనీ, విద్యావైద్యరంగాలకు బడ్జెట్‌లో కోతపెట్టారని చెప్పారు. బీఆర్ఎస్ అన్ని రంగాల్లోనూ వైఫల్యం చెందిందని విమర్శించారు. తమ నిర్లక్ష్యం, అసమర్థతతో ఉద్యోగాలు భర్తీ చేయకుండా, పేపర్ లీకేజీలకు కారణమై యువత, నిరుద్యోగులను వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కేసీఆర్ అని ఆరోపించారు. తెలంగాణ విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న రాహుల్‌గాంధీ ఏం మొహం పెట్టుకుని రాష్ట్రానికి వస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర మొత్తం అవినీతిమయమేమని విమర్శించారు. గ్యారెంటీల పేరుతో కర్నాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఏ హామీని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నదన్నారు.

తునికాకు బోనస్ పంపిణీలో
అవినీతిపై విచారణ జరపాలి

- పీసీసీఎఫ్ డోబ్రియాల్‌కు న్యూడెమోక్రసీ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో తునికాకు బోనస్ పంపిణీలో జరిగిన అవినీతి, అవకతవకలపై విచారణ జరపాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్ డిమాండ్ చేశాయి. ఈ మేరకు ఫారెస్ట్ ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ (పీసీసీఎఫ్) రాకేశ్ మోహన్ డోబ్రియాల్‌ను బుధవారం హైదరాబాద్‌లో ఆ పార్టీ, ఆ సంఘం రాష్ట్రస్థాయి ప్రతినిధి బృందం నాయకులు సాధినేని వెంకటేశ్వరరావు, మామిడాల బిక్షపతి, గౌని ఐలయ్య, జె సీతారామయ్య, మోకాళ్ల మురళీకృష్ణ, జి అనురాధ, బోనగిరి మధు కలిసి వినతిపత్రం సమర్పించారు. మహబూబాబాద్ జిల్లా గంగారం రేంజ్ పరిధిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రంజిత్‌రెడ్డి, ఆదినారాయణ రూ.మూడు లక్షల చొప్పున బోనస్ డబ్బులను వారి అనుచరుల పేర ఖాతాలో వేసి కాజేశారని విమర్శించారు. దీనిపై ప్రజలు గొడవ చేస్తే వారి నుంచి డబ్బులు తిరిగి రాబడతామని చెప్తున్నారని తెలిపారు. జంగాలపల్లి గ్రామానికి వచ్చే బోనస్ రూ.ఆరు లక్షలను ఫారెస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ పూల్‌సింగ్ అతని బంధువుల పేరుతో ఖాతాలో వేయించుకుని కాజేశారని పేర్కొన్నారు. గూడూరు మండలంలో భూపతిపేటలో బీఆర్ఎస్ నాయకులు శోభన్‌రెడ్డి ఖాతాలో బోనస్ డబ్బులు రూ.లక్ష పడ్డాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా బోనస్ పంపిణీలో ఇదే తంతు నడిచిందని విమర్శించారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో తునికాకు సేకరణతో సంబంధం లేని 50 మంది అకౌంట్లలో భారీగా బోనస్ డబ్బులు పడ్డాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తునికాకు బోనస్ పంపిణీలో అంతులేని అవినీతి జరిగిందని పేర్కొన్నారు. దీనిపై సమగ్రంగా విచారణ జరిపి డబ్బులు కాజేసిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తునికాకు సేకరించిన కులీలకు రావా ల్సిన బోనస్ మొత్తాన్ని వెంటనే వారికి అందించాలని సూచించారు. దీనిపై విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకుంటామనీ, వాస్తవ లబ్దిదారులకు న్యాయం జరిగేలా చూస్తామంటూ సీసీఎఫ్ హామీ ఇచ్చారని తెలిపారు.

పోటీ చేసే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం : పిట్టా రామిరెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

వచ్చే ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసే చేయాలనుకునే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు వైఎస్ఆర్‌టీపీ అధికార ప్రతినిధి పిట్టా రామిరెడ్డి చెప్పారు. ఈ ప్రక్రియ నాలుగు రోజులతోపాటు కొనసాగుతున్నదని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుంచి 377 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఒక్కో నియోజకవర్గం నుంచి దాదాపు 5 నుంచి 10 అప్లికేషన్స్ వస్తున్నాయని చెప్పారు. కాంగ్రెస్‌లో సీటు దక్కని నేతలు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. త్వరలోనే తమ పార్టీ అభ్యర్థులను జాబితా విడుదల చేస్తామన్నారు.

భయంకరమైన దాడి





(మొదటిపేజీ తరువాయి)

ఈ దాడిని నిరసించింది. ఈ దాడి పట్ల రెడ్‌క్రాస్ అంతర్జాతీయ కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఐరాస భద్రతా మండలిని వెంటనే సమావేశపరచాలని యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, రష్యా కోరాయి.

పరస్పర ఆరోపణలు

కాగా దాడికి మీరంటే మీరే కారణమంటూ ఇజ్రాయిల్, హమాస్ పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. ఇజ్రాయిల్ క్షిపణి దాడి చేసిందని హమాస్ అంటుంటే హమాస్ ప్రయోగించిన క్షిపణి గురితప్పి ఆస్పత్రిపై పడిందని ఇజ్రాయిల్ తెలిపింది. ఇది ఇజ్రాయిల్ పనేనని హమాస్ నేతృత్వంలోని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆరోపించింది. ఈ ఘటనను భయంకరమైన ఊచకోతగా అభివర్ణించింది. అయితే ఈ ఆరోపణలను ఇజ్రాయిల్ తోసిపుచ్చింది. హమాస్‌తో కలిసి పనిచేసే పాలస్తీనా

మిలిటెంట్ సంస్థ ఇస్లామిక్ జిహాద్ ఈ ఘాతుకానికి పాల్పడిందని ప్రత్యారోపణ చేసింది. అయితే బాంబు దాడి చేయడం ద్వారా ఇజ్రాయిల్ క్రూరమైన మారణకాండకు పాల్పడిందని ఇస్లామిక్ జిహాద్ మండిపడింది.

ఆందోళనలు...నిరసన ప్రదర్శనలు

గాజా ఆస్పత్రిపై దాడి తర్వాత పాలస్తీనాలో ఆందోళనలు మిన్నంటాయి. రమల్లాలో ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్ల పైకి వచ్చి దేశాధ్యక్షుడు మహమూద్ అబ్బాస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేసి రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు బలగాలు భాష్పవాయు గోళాలను ప్రయోగించాయి. ఇరాన్‌లోని బ్రిటన్, ఫ్రాన్స్ రాయబార కార్యాలయాల వద్ద కూడా వందలాది మంది నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.

ఈజిప్ట్ సదస్సు రద్దు

యుద్ధాన్ని నివారించేందుకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పశ్చిమాసియాకు బయలుదేరిన తరుణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. దాడి నేపథ్యంలో అమ్మాన్‌లో జరగాల్సిన ప్రాంతీయ సదస్సును ఈజిప్ట్ రద్దు చేసుకుంది. ఈ సదస్సులో జోర్డాన్ రాజు అబ్దుల్లా-2, పాలస్తీనా అధ్యక్షుడు మహమూద్ అబ్బాస్, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్-సిసీస్‌తో బైడెన్ సమావేశం కావాల్సి ఉంది. ఇజ్రాయిల్, హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధం పశ్చిమాసియాను ప్రమాదం అంచుకు నెట్టిందని జోర్డాన్ విదేశాంగ మంత్రి అయమన్ సఫాదీ చెప్పారు. యుద్ధానికి స్వస్తి చెప్పి, పాలస్తీనా మానవతను గౌరవించి, అవసరమైన సాయం అందించేందుకు అందరూ అంగీకరించినప్పుడే జోర్డాన్ సదస్సును నిర్వహిస్తుందని తెలిపారు. ఈజిప్ట్ సదస్సు రద్దయిన నేపథ్యంలో బైడెన్ కేవలం ఇజ్రాయిల్‌లో మాత్రమే పర్యటిస్తారని శ్వేతసౌధం తెలిపింది.

దాడి జరిపిందిశత్రువులే

- గాజా ఘటనపై బైడెన్
- నెతన్యాహూతో భేటీ
- అమెరికాకు ధన్యవాదాలు తెలిపిన ఇజ్రాయిల్ నేత



టెల్ అవీవ్: అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ బుధవారం ఇజ్రాయిల్ చేరుకుని ప్రధాని నెత న్యాహూతో సమావేశమయ్యారు. హమాస్ ఉగ్రవాదుల ఏరివేత పేరుతో గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమానికి బైడెన్ మద్దతు తెలుపుతున్న విషయం తెలిసిందే. టెల్ అవీవ్ విమానాశ్రయంలో బైడెన్‌కు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహూ స్వాగతం పలికారు. అనంతరం ఇరువురు నేతలు సమావేశమయ్యారు. దేశ రక్షణ కోసం ఇజ్రాయిల్ చేస్తున్న పోరాటానికి మద్దతు కొనసాగిస్తామని ఈ సందర్భంగా బైడెన్ చెప్పారు. 'గాజా ఆస్పత్రిపై దాడి జరిపింది మీరు కాదు. ప్రత్యర్థులు అయి ఉండవచ్చు' అని అన్నారు. అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు హమాస్‌ను ఉగ్రవాద సంస్థగా గుర్తించాయని తెలిపారు. ఈ సంస్థ 31 మంది అమెరికా పౌరులు సహా 1,300 మందిని హతమార్చిందని ఆరోపించారు. 'హమాస్ ఉగ్రవాదులు చిన్నారులు సహా అనేక మందిని బందీలుగా పట్టుకున్నారు. వేధింపులకు పాల్పడ్డారు. వీరి కంటే ఐసిస్ కొంత నయం' అని వ్యాఖ్యానించారు. పాలస్తీనా ప్రజలకు హమాస్ ప్రాతినిధ్యం వహించడం లేదని, పైగా వారిని ఇబ్బందులపాలు చేస్తోందని బైడెన్ అన్నారు. ఇజ్రాయిల్ పక్షాన నిలిచినందుకు బైడెన్‌కు నెతన్యాహూ ధన్యవాదాలు తెలిపారు. నాజీలను, ఐసిస్‌ను ఓడిం చేందుకు నాగరిక ప్రపంచం ఎలా ఏకమైందో ఇప్పుడు హమాస్‌ను ఓడించేందుకు కూడా అలాగే సంఘటితం కావాలని కోరారు. యుద్ధ సమయంలో ఇజ్రా యిల్‌లో పర్యటించిన మొట్టమొదటి నాయకుడు బైడెనేనని అంటూ ఇది తనను ఎంతగానో కదిలించిందని చెప్పారు. ఇజ్రాయిల్ పట్ల, ఆ దేశ ప్రజల పట్ల బైడెన్ వ్యక్తి గతంగా ఎంత చిత్తశుద్ధితో వ్యవహరి స్తున్నారో ఈ పర్యటన నిరూపించిం దని ప్రశంసించారు. అమెరికా సహ కారం అసాధారణమని వ్యాఖ్యానిం చారు. స్వీయ రక్షణ కోసం ఇజ్రాయిల్ కు అమెరికా అందజేస్తున్న సహాయా నికి ఆయన బైడెన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బైడెన్ పర్యటన దృష్ట్యా రాజధానిలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. అనేక రోడ్లను మూసివేసి, భద్రతా సిబ్బందిని పెద్ద ఎత్తున మోహరించారు.

తక్షణమే కాల్పుల విరమణ పాటించండి

అరబ్ దేశాల డిమాండ్

ఐక్యరాజ్యసమితి : గాజా ఆస్పత్రిపై జరిగిన బాంబు దాడిలో వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై 22 అరబ్ దేశాలు స్పందించాయి. గాజాలో వెంటనే కాల్పుల విరమణ పాటించాలని డిమాండ్ చేశాయి. ఈ ఊచకోత ఘటనపై అరబ్ దేశాలు ఆగ్రహంతో ఉన్నాయని ఐక్యరాజ్యసమితిలో పాలస్తీనా రాయబారి రియాద్ మన్సూర్ తెలిపారు. గాజా నుండి పాలస్తీనా ప్రజలను బలవంతంగా ఖాళీ చేయించే ప్రయత్నాలకు స్వస్తి చెప్పాలని, ప్రజలకు వెంటనే మానవతా సాయం అందించాలని అరబ్ దేశాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయని ఆయన చెప్పారు. ఊచకోత ఘటన నేపథ్యంలో ప్రజల ప్రాణాలు కాపాడడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అందుకే కాల్పుల విరమణ పాటించాలని కోరుతున్నామని అన్నారు. ఈ దాడికి ఇజ్రాయిలే కారణమని సిరియా, సౌదీ అరేబియా ఆరోపించాయి. ఇజ్రాయిల్ గాజా స్ట్రిప్‌లో యుద్ధ నేరాలకు, మారణహోమానికి పాల్పడుతోందని లిబియా విదేశాంగ శాఖ మండిపడింది. ఇరాక్ మూడు రోజుల పాటు సంతాప దినాలుగా ప్రకటించింది. లెబనాన్‌లో నిరసన ప్రదర్శనలు హోరెత్తాయి. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా ఆస్పత్రిపై బాంబు దాడి జరిపిందని, ఇది అంతర్జాతీయ మానవతావాద చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్-ఫతా అల్-సిసీ విమర్శించారు.

బీఆర్‌ఎస్‌కు భారీ షాక్..

హస్తం గూటికి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రా రెడ్డి

- కండువా కప్పి ఆహ్వానించిన రేవంత్‌రెడ్డి
- బయ్యారంలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధుల రాజీనామా..
- పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ - ఘట్‌కేసర్/బోడుప్పల్/బయ్యారం

జన బలంతో ముందుకు వస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అన్నారు. నోట్ల కట్టలతో వచ్చే వాళ్లకు బుద్ధి చెప్పాలన్నారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మెన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి.. బీఆర్‌ఎస్ పార్టీకీ రాజీనామా చేసి వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతాప సింగారంలోని మలిపెద్ది సుధీర్ రెడ్డి నివాసానికి వెళ్లిన రేవంత్ రెడ్డి.. సుధీర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,, సుధీర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎమ్మెల్యేగా మేడ్చల్ నియోజకవర్గాన్ని సుధీర్ ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే మేడ్చల్ ప్రాంతాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటానని హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తంచేశారు. టికెట్ రాని వారు తనను తిట్టినా కుటుంబ పెద్దగా వాళ్ల బాధను అర్థం చేసుకుంటున్నానని.. వారికి భవిష్యత్‌లో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. మలిపెద్ది సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను ఇష్టానుసారంగా కబ్జా చేసి ప్రజల సొమ్మును దోచుకున్న మంత్రి మల్లారెడ్డి నుంచి ఈ ప్రాంతాన్ని విముక్తి చేయడమే మనందరి ఏకైక లక్ష్యమని స్పష్టంచేశారు. మేడ్చల్ అసెంబ్లీ నుంచి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాగా, రేవంత్‌రెడ్డి వచ్చే ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సుధీర్‌రెడ్డి ఇంటి ముందు సందడి నెలకొంది. అయితే ఎన్నికల అధికారులు ఎంపీడీఓ అరుణ, ఇతర అధికారులు ర్యాలీలకు, సమావేశాలకు అనుమతి లేదని సుధీర్ రెడ్డిని ఇంట్లోకి వెళ్ళి ప్రశ్నించగా తన ఇంట్లోకి వచ్చి ఇలా అడగడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్, ఉప్పల్ నియోజక వర్గాల అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బయ్యారంలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధుల రాజీనామా..

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి భారీ షాక్ ఇస్తూ.. మండలానికి చెందిన 9 మంది సర్పంచులు, ఇద్దరు ఎంపీటీసీలు, ఆరుగురు ఉప సర్పంచులు, ఐదుగురు సొసైటీ డైరెక్టర్లు, పలువురు వార్డు మెంబర్లు, పార్టీ ముఖ్య నాయకులు బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మెన్, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మెన్ కోరం కనకయ్య.. వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ.. నియోజకవర్గ వ్యాప్తంగా ఓవైపున బీఆర్‌ఎస్ అసంతృప్తుల నిరసన జరుగుతున్నా.. ఎమ్మెల్యే దంపతులు తమ వైఖరి మార్చుకోకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం వల్ల పార్టీకి తీవ్రనష్టం జరుగుతుందన్నారు. మండలంలో ఎమ్మెల్యే దంపతులు పర్యటించి దళితబంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూమ్ లాంటి పథకాలు వారం, పది రోజుల్లో మంజూరు చేస్తామని మాయ మాటలు చెబుతున్నారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కోసం గిరిజన, ఆదివాసీ, దళితులతో పాటు సామాన్య ప్రజలను సైతం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పడిగాపులు కాసినా రాని పథకాలు ఎన్నికల కోడ్ అమలులో ఏ విధంగా మంజూరు చేస్తారో పాత్రికేయుల సమక్షంలో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్‌లో చేరనున్న రేవూరి

- పరకాల నుంచి బరిలోకి..
- ఇప్పటికే టికెట్ ఆశిస్తున్న కొండా మురళి, ఇనుగాల వెంకట్‌రెడ్డి
- రసకందాయలో వరంగల్ రాజకీయాలు







నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో సమీకరణాలు అనూహ్యంగా మారుతున్నాయి. సీనియర్ నేతలు పార్టీలు మారుతుండటం చర్చనీయాంశంగా మారింది. జనగామ నియోజకవర్గానికి చెందిన పీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్‌కు రాజీనామా చేసి సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన విషయం తెలిసిందే. తాజాగా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి భూపాలపల్లిలో నేడు (గురువారం) రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఇందుకు రంగం సిద్ధమైంది. కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికే 'రేవూరి'తో మంతనాలు జరిపి కాంగ్రెస్‌లో చేరేలా ఆయన్ను ఒప్పించి నర్సంపేటకు బదులుగా పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దించడానికి కసరత్తు చేశారు. ఇక 'రేవూరి' అభ్యర్థిత్వం ఖరారు లాంఛనమేనని ప్రచారం జరుగుతోంది. పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావుతోపాటు ఇనుగాల వెంకట్రాంరెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరి మధ్య రాజకీయ వైరుధ్యాలున్నాయి. ఈ క్రమంలో 'రేవూరి'ని కాంగ్రెస్‌లో చేర్చుకొని పరకాల బరిలోకి దించడంతో బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి చెక్‌పెట్టేలా రంగం సిద్ధం చేశారు. దాంతో ఉమ్మడి వరంగల్ రాజకీయాలు బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నడుమ రసకందాయంలో పడ్డాయి.

ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత రేవూరి ప్రకాశ్‌రెడ్డి గురువారం భూపాలపల్లిలో రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరనున్నారు. 'రేవూరి' గతంలో నర్సంపేట నియోజకవర్గం నుండి రెండుసార్లు టీడీపీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో తొలిసారి ఎంసీపీఐ నేత ఎం. ఓంకార్‌పై విజయం సాధించిన 'రేవూరి' టీడీపీలో కీలక నేతగా మారారు. జీవో 610 సబ్ కమిటీకి చైర్మెన్‌గానూ వ్యవహరించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రేవూరి టీడీపీలో పనిచేసిన వారే కాకుండా మాజీ మంత్రి తుమ్మల ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన నేపథ్యంలో 'రేవూరి'ని కాంగ్రెస్‌లో చేరేలా ఒప్పించారు. అంతేకాదు, ఏకంగా పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రేవూరి ప్రకాశ్‌రెడ్డిని రంగంలోకి దించనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు 'రేవూరి'కి పార్టీ హామీనిచ్చినట్టు సమాచారం. పరకాలలో కాంగ్రెస్ టికెట్ కోసం ఒకవైపు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పట్టుబడుతుండగా, మరోవైపు నియోజకవర్గ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న ఇనుగాల వెంకట్రాంరెడ్డి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కొండా మురళీ సతీమణి మాజీ మంత్రి కొండా సురేఖకు పార్టీ టికెట్ ఇవ్వనున్నారు. కాగా, పరకాల బీఆర్‌ఎస్ అభ్యర్థిని ఎదుర్కొనడానికి 'ఇనుగాల' సామర్థ్యం సరిపోదన్న భావనలో పార్టీలో చర్చ జరుగుతున్న క్రమంలో 'రేవూరి' కాంగ్రెస్‌లో చేరడంతో పరకాలలో అభ్యర్థి సమస్య పరిష్కారమైనట్టుగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. 'రేవూరి' స్వగ్రామం దుగ్గొండి మండలంలోని కేశవాపూర్. పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం సరిహద్దులోనే ఈ గ్రామం ఉంటుంది. ఆత్మకూరు మండలంలో పలు గ్రామాల్లో 'రేవూరి' బంధువర్గముంది. అంతేకాకుండా గతంలో టీడీపీలో పనిచేసిన నేతలతో 'రేవూరి'కి సన్నిహిత సంబంధాలున్నాయి. ఇది 'రేవూరి'కి లాభిస్తుందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

వాచాతి గ్రామ ప్రజల పోరాటానికి జేజేలు

- ఈనెల 21న రాష్ట్ర వ్యాప్తంగా సభలు
- ప్రజా సంఘాల పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'తమిళనాడులోని వాచాతి గ్రామ ప్రజలపై అఘాయిత్యాలకు పాల్పడిన గ్యాంగ్ రేప్ నేరస్తులపై అక్కడి వీర మహిళలు అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించారు. నేరస్తులైన పోలీసు, అటవీ, రెవెన్యూ అధికారులను మద్రాస్ హైకోర్టు శిక్షించింది.అత్యాచార బాధితులకు రూ.10 లక్షలపరిహారం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. బాధితులైన ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కూడా కోర్టు ఆదేశించింది. సంబంధిత కలెక్టర్, ఎస్పీ, జిల్లా అటవీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తీర్పునిచ్చింది. తమిళనాడు ప్రభుత్వం వీరిపై తక్షణం చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది' వారి పోరాటానికి ప్రజాసంఘాలు జేజేలు, అభినందనలు తెలిపాయి. ఇదే అంశంపై బుధవారం ఈమేరకు టి. సాగర్ (తెలంగాణ రైతు సంఘం), మల్లు లక్ష్మి (ఐద్వా), ఆర్.వెంకట్రాములు (తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం), ఆర్. శ్రీరాం నాయక్ (మైదాన ప్రాంత గిరిజన సంఘం), టి. స్కైలాబ్ బాబు (కేవీపీఎస్), పూసం సచిన్ (ఏజెన్సీ గిరిజన సంఘం) ఒక ప్రకటన విడుదల చేశారు. 1992 జూన్ 20న అటవీ, పోలీసు, రెవెన్యూ అధికారులు ఎర్రచందనం స్మగ్లర్లను వెతకటానికి వాచాతి గ్రామంలోకి ప్రవేశించారని గుర్తు చేశారు. గ్రామానికి ఎర్రచందనం స్మగ్లింగ్‌తో ఆ గ్రామానికి ఎలాంటి సంబంధం లేనప్పటికీ అధికారులు తప్పుడుగా వ్యవహరించారని తెలిపారు. గిరిజనులపై ఈ అధికారులు క్రూరంగా విరుచుకపడి ఇండ్లను, ఆహార పదార్థాలను, పశువులతోసహా బావులను సైతం ధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతటితో ఆగకుండా 18 మంది మహిళలపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. 1992 నుంచి 2011 వరకు ఏఐకేఎస్, తమిళనాడు ట్రైబల్ అసోసియేషన్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ(ఎం) నాయకత్వంలో సుదీర్ఘ పోరాటం జరిగిందని తెలిపారు. అందులో 269 మందిని దోషులుగా గుర్తించారనీ, వారిలో ఇటీవల 54 మంది మరణించారని తెలిపారు.

మిగతా 126 మంది అటవీ సిబ్బంది, 84 మంది పోలీసులు, ఐదుగురు రెవెన్యూ అధికారులు దోషులుగా ఉన్నారని గుర్తు చేశారు. దేశ న్యాయ చరిత్రలోనే ఇది ఒక మైలురాయిగా గుర్తింపు పొందిన తీర్పు అని పేర్కొన్నారు. తీర్పుపై దోషులు చేసుకున్న అప్పీల్లన్నింటినీ హైకోర్టు కొట్టివేసిందని తెలిపారు. ఈనేపథ్యంలో ఈనెల 21న వాచాతి విజయోత్సవ దినోత్సవాన్ని మన రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో జరపాలని ప్రజాసంఘాలు పిలుపునిచ్చాయి. అదే రోజు హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే) వద్ద జరగనున్న అభినందన సభకు ప్రజాసంఘాల హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సూపర్ స్పెషాలిటీ(డీఎం) మెడికల్ కోర్స్‌లో నిమ్స్ వైద్యునికి తొలి ర్యాంక్

- అభినందించిన డైరెక్టర్ బీరప్ప



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆలిండియా నీట్ ఎస్ఎస్-2023 ప్రవేశ పరీక్షల్లో నిమ్స్ యువ వైద్యులు సత్తా చాటారు. ఆలిండియా తొలి ర్యాంక్‌ని జనరల్ మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుబ్రమణియం సాధించారు. మరో 11 మంది వైద్యులు ప్రభంజనం సృష్టించారు. శరత్ చంద్ర గౌడ్ -15, అభిషేక్ -32 , నవీన్ కుమార్ -35, భాను-49, కీర్తి-58, అభిలాష్-356, ఖలీల్-559, సుగుణ-656, నందిత-796, జాకీర్-870, దినేష్-1199 ర్యాంకులు సాధించారు. ఆలిండియా ర్యాంక్‌తో పాటు మెరుగైన ఫలితాలు సాధించిన యువ వైద్యులను నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప ప్రత్యేకంగా అభినందించారు. యువ వైద్యులకు పరీక్షల సమయంలో ఒత్తిడి లేకుండా సౌకర్యాలను కూడా కల్పిస్తున్నట్టు చెప్పారు.కార్యక్రమంలో డీన్ లిజా రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, జనరల్ మెడిసిన్ హెచ్ఓడీ నవల్ చంద్ర, ప్రొఫెసర్ వైఎస్ఎన్ రాజు, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, డాక్టర్ శెట్టి, డాక్టర్ స్వరూప, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


72 మంది పిల్లల్ని రక్షించిన ఆర్పీఎఫ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) సెప్టెంబర్ నెలలో ఆపరేషన్ 'నాన్హే ఫారిస్తే' కార్యక్రమం ద్వారా 72 మంది పిల్లలను రక్షించిందని దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. అలాగే 8 మందిని అరెస్టు చేసి, రూ.1.94 కోట్ల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జప్తు చేయడం జరిగింది. రైల్వేరక్షణ దళం (ఆర్పీఎఫ్)కు రైల్వే ఆస్తుల పరిరక్షణ, ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న పలువురు దొంగల్ని కూడా అరెస్టు చేసినట్టు బుధవారంనాటి ప్రకటనలో తెలిపారు.

ఎంపీ అర్వింద్ హద్దుల్లో ఉండాలి

- ఎఫ్‌డీసీ చైర్మెన్ అనిల్ హెచ్చరిక



నవతెలంగాణ-హైదరాబాద్

నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌కుమార్ హద్దుల్లో ఉండాలని రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మెన్ అనిల్ కుర్మాచలం హెచ్చరించారు. ఇష్టానుసారం మాట్లాడటం సరికాదని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, వారి కుటుంబసభ్యులైన మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత పైన చేసిన వ్యక్తిగత విమర్శలను ఖండించారు. ఎంపీగా గెలిచి నాలుగు సంవత్సరాల నుంచి నిజామాబాద్ ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. కానీ రోజురోజుకి కేసీఆర్ కుటుంబంపై ఇష్టానుసారంగా మాట్లాడటం మంచిపద్ధతి కాదన్నారు. ఇటీవల ప్రజల కోసం తీసుకొచ్చిన భీమా పథకాన్ని విమర్శిస్తూ కెసిఆర్ కుటుంబ సభ్యులు చావాలని కోరుకోవడం దారుణమని వ్యాఖ్యానించారు. ఇది ఎంపీ అర్వింద్ మానసిక స్థితిని తెలియజేస్తున్నదన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే రానున్న రోజుల్లో ప్రజలు చెప్పులతో సమాధానం చెప్తారని హితవు పలికారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

హాజరు మినహాయింపు దరఖాస్తు గడువు నవంబర్ 18 : ఇంటర్ బోర్డు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో వచ్చే ఏడాది ఇంటర్ వార్షిక పరీక్షలకు ప్రయివేటుగా హాజరయ్యే విద్యార్థులకు హాజరు మినహాయింపు దరఖాస్తు గడువు వచ్చేనెల 18 ఉందని ఇంటర్ బోర్డు తెలిపింది. ఈ మేరకు బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హాజరు మినహాయింపు కోసం శుక్రవారం నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని తెలిపారు. ఆలస్య రుసుం రూ.200తో దరఖాస్తు గడువు వచ్చేనెల 30 వరకు ఉందని పేర్కొన్నారు. ఇంటర్ గ్రూప్ మార్పునకు సంబంధించి దరఖాస్తు చేసేందుకు అవకాశముందని తెలిపారు. ఆర్ట్స్/హ్యుమానిటీస్‌కు హాజరయ్యే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సైన్స్ గ్రూప్ నుంచి ఆర్ట్స్/హ్యుమానిటీస్‌కు మారొచ్చని వివరించారు. వారికి సెకండ్ లాంగ్వేజ్ అదనపు సబ్జెక్టుగా ఉంటుందని తెలిపారు. బైపీసీ గ్రూప్ చదివిన వారు మ్యాథమెటిక్స్ అదనపు సబ్జెక్టుకు హాజరు కావొచ్చని పేర్కొన్నారు. ఇతర వివరాలకు sbie.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ ఎన్నికల్లో జనసేన ఎంట్రీ...



పవన్ మద్దతు కోరిన బీజేపీ

- పోటీకి ఆసక్తి చూపుతున్న జనసైనికులు
- రెండు మూడు రోజుల్లో, పోటీ లేదా పొత్తు నిర్ణయం చెబుతామంటూ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ ఎన్నికల్లో జనసేన ఎంట్రీ ఇవ్వనుంది. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే పలు కార్యక్రమాలతో బిజీ, బిజీగా గడుపుతున్నారు. అంతర్గత సమావేశాలు నిర్వహించుకుని పార్టీ పరిస్థితిని అంచనా వేసుకుంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన మిత్రపక్షం బీజేపీకి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. కొత్త రాష్ట్రంలో రాజకీయ గందరగోళానికి తావివ్వరాదని పోటీ దూరంగా ఉంటున్నట్టు అప్పట్లో జనసేన తెలిపింది. అయితే వరసగా ఎన్నికలకు దూరంగా ఉంటూ వస్తే క్యాడర్ బలహీనపడే అవకాశముందనే విషయాన్ని పార్టీ తెలంగాణ విభాగం నేతలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో తాజాగా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆయన భేటీ అయ్యారు. ఎన్నికల్లో పోటీ చేస్తే ఎలా ఉంటుందనే దానిపై వారి నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఆయా నియోజకవర్గాల్లో పార్టీకున్న బలంపై చర్చించారు. పోటీకి జనసైనికులు ఉత్సాహం చూపిస్తుండటంతో వారి మాటకు విలువనిస్తాననీ, ఒకట్రెండు రోజుల్లో సరైన నిర్ణయం తీసుకుంటానని పవన్ వారికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, తెలంగాణ శాఖ ఇన్‌ఛార్జి నేమూరి శంకర్ గౌడ్, రాష్ట్ర నాయకులు రామ్ తాళ్లూరి, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, ప్రధాన కార్యదర్శి ఎం.దామోదర్ రెడ్డి, వివిధ నియోజక వర్గాల ఇన్‌ఛార్జిలు సమావేశంలో పాల్గొన్నారు.

రంగంలోకి బీజేపీ

జన సైనికుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తూ పోటీపై ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని పవన్ కళ్యాణ్ హామీ ఇవ్వడంతో రాష్ట్రంలో బీజేపీ అలర్ట్ అయింది. ఆయనతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డితో పాటు డాక్టర్ కె.లక్ష్మణ్ భేటీ అయ్యారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మాదిరిగానే పోటీకి దూరంగా ఉండి బీజేపీకి మద్దతివ్వాలని వారు కోరినట్టు సమాచారం. తెలంగాణలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు. దీనిపై పార్టీ నేతలతో చర్చించిన పవన్ ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్టు వెల్లడించారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

- ప్రవళిక మృతిని రాజకీయం చేశారు
- కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ - కరీంనగర్

అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్‌ఎస్‌కు ఓటేసి ఆశీర్వదించండని మంత్రి కేటీఆర్ కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మానగర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పాటుకు పునాది పడింది కరీంనగర్ గడ్డమీదనేనని అన్నారు. గంగులనే కాదు వినోద్‌ను గెలిపించాలని, మీ చుట్టాలకు చెప్పి మానకొండూరు, చొప్పదండిలో కూడా కారు గుర్తును గెలిపించాలని కోరారు. హిందూ ముస్లింల మధ్య కొట్లాటలు పెట్టే సన్నాసులు కరీంనగర్‌లో ఉన్నారని విమర్శించారు. 'గంగుల కమలాకర్ చేతిలో చావు దెబ్బ తిని దొంగ ఏడ్పుతో ఎంపీ అయ్యి పైసా పనైనా చేసిండా.. బడి తేలే, గుడి తేలే, గంగుల కమలాకర్ బడులతో పాటు గుడికూడా తెచ్చారు' అని తెలిపారు. కమలాకర్‌పై పోటీ చేసేందుకు అందరూ జంకుతున్నారన్నారు. కాంగ్రెస్ టికెట్ ఇస్తామంటే భయపడి పారితున్నారని, ఇప్పటికే ఒకరు హుస్నాబాద్ పారిపోయారని ఆరోపించారు. బీజేపీ వాళ్లు పోటీకి వెనకా ముందు ఆడుతున్నారని అన్నారు. మోడీ దేవుడని అంటున్న బండి సంజయ్ గ్యాస్ ధర ఎంత పెరిగిందో చెప్పాలన్నారు. రాహుల్ వస్తాడు.. ప్రియాంక వస్తుంది.. మోసపోకండి... కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్‌ని దీవించండని కోరారు. ప్రవళిక మృతిని రాజకీయానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. వారి కుటుంబం తన దగ్గరకు వచ్చిందని.. వారి అమ్మాయిని వేధించారని చెప్పారని తెలిపారు.

చుక్క గుర్తుకు ఓటేద్దాం

కార్మికవర్గ ఐక్యతతో మరిన్ని చారిత్రక విజయాలు సాధిద్దాం

- శాండ్విక్ గేట్ మీటింగ్‌లో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు
- నేడు కార్మిక సంఘం ఎన్నికలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

'చుక్క గుర్తుకు ఓటు వేద్దాం.. కార్మికవర్గ ఐక్యతతో మరిన్ని చారిత్రక విజయాలు సాధించుకుందాం' అని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయీస్ యూనియన్ (రి.నెం. ఏ-1001, సీఐటీయూ అనుబంధం) గేట్ మీటింగ్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు పాల్గొని మాట్లడారు. మంగళవారం జరిగిన హెచ్ఎంఎస్ యూనియన్ గేట్ మీటింగ్‌లో ఆ యూనియన్ నాయకులు సీఐటీయూ నాయకత్వం మీద చేసిన నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసత్య ఆరోపణలతో శాండ్విక్ కార్మికుల ఐక్యతను దెబ్బతీయాలని చూస్తే అత్యంత చైతన్యవంతులైన శాండ్విక్ కార్మిక సోదరులు వారికి సరైన గుణపాఠం చెపుతారని తెలిపారు. 39 ఏండ్లుగా కార్మికులను కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ఒకే తాటిపై నడిపిస్తూ, నాటి విడియా నుండి నేటి శాండ్విక్ వరకూ అనేక యాజమాన్యాలు మారినా కార్మిక ప్రయోజనాల కొరకు సీఐటీయూ రాజీలేని పోరాటం చేస్తున్నదన్నారు. ప్రారంభ వేతనం రూ.43,450, 20 ఏండ్ల సర్వీస్‌కి రూ. 92,813, హైయస్ట్ రూ.1,20,916 వేతనాలు కార్మికులు పొందుతున్నారని చెప్పారు. వీడీఏ 1960 సిరీస్‌లో ప్రతి పాయింట్‌కు రూ.4.25, గ్రాట్యుటీ ఏడాదికి 21 రోజులు, రూ.7 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ కుటుంబానికి 6 గురికి వర్తించేలా తల్లిదండ్రులు లేకపోతే అత్తమామలు చేర్చుకునే సౌకర్యం, 13 రోజులకు ఒక ఈ ఏల్ చొప్పున అదనంగా బోనస్ లీవ్స్, జీటీ ఎల్ఐ పాలసీ, ప్రమోషన్ పాలసీ.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సౌకర్యాలు సాధించిన ఘనత సీఐటీయూదేనని స్పష్టంచేశారు.

2024 జనవరి నుంచి 14 వ వేతన ఒప్పందానికి వెళ్లాల్సి ఉందని, మరిన్ని మెరుగైన వేతనాలు, సౌకర్యాల కోసం కార్మికుల ఐక్యతతో యాజమాన్యంపై ఒత్తిడి చేసి సాధిస్తామన్నారు. ఎవరు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా, కల్ల బొల్లి మాటలు చెప్పినా చైతన్యవంతులైన శాండ్విక్ కార్మిక వర్గం నేడు(గురువారం) జరిగే ఎన్నికల్లో సీఐటీయూ చుక్క గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ప్రత్యర్థులకు, యాజమాన్యానికి దిమ్మ తిరిగే జవాబు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, జిల్లా నాయకులు, శాండ్విక్ యూనియన్ నాయకులు, వివిధ పరిశ్రమల యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికల ఫిర్యాదులపై ప్రచారం కల్పించండి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఎన్నికల సందర్భంగా ఫిర్యాదులు ఎలా చేయాలి అనే అంశాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహనతో పాటు ప్రచారం కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సీ-విజిల్, ఎన్నికల ఫిర్యాదుల మానిటరింగ్ సెల్‌లో ప్రజలు, రాజకీయనాయకులు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. బుధవారంనాడాయన మహబూబ్‌నగర్ జిల్లా సమీకృత అధికారుల కార్యాలయ భవన సముదాయంలో ఉమ్మడి జిల్లా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సీ-విజిల్ యాప్‌పై గ్రామాల్లో పోస్టర్లు వేయాలని చెప్పారు. ఓటు వినియోగం, దాని ప్రధాన్యత వంటి అంశాలపై ప్రజలకు ఎక్కువ సమాచారం అందించాలనీ, దీనివల్ల ఓటింగ్ శాతం పెరగుతుందని వివరించారు. డబ్బు, మద్యం అరికట్టడానికి ఎఫ్ఎస్టీ తనిఖీలు ముమ్మరం చేయాలనీ, కొత్త ఓటర్ల నమోదు, గుర్తింపు కార్డులను వేగవంతం చేయాలన్నారు. తప్పనిసరిగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్‌రూంలు ఏర్పాటు చేయాలనీ, సువిధ యాప్ ద్వారా అన్నిరకాల అనుమతులు ఒకే చోట ఇవ్వాలనీ, శాంతిభద్రతల సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నామినేషన్లు, బ్యాలెట్ పేపర్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ జీ రవినాయక్ ఎన్నికల సంసిద్ధతపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

గద్వాల కలెక్టర్ వల్లూరి క్రాంతి, వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, నారాయణపేట కలెక్టర్ కోయ శ్రీహర్ష, నారాయణపేట ఎస్పీ యోగేష్‌వర్ధన్, వనపర్తి ఎస్పీ రక్షితతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా సమీపంలోని జయప్రకాష్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలోని ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించారు.

భారీగా నగదు, మద్యం స్వాధీనం

అక్టోబర్ 9 నుంచి 18వ తేదీ వరకు మొత్తం రూ.77 కోట్ల 87 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎన్నికల సంఘం తెలిపింది. అలాగే రూ.8.99 కోట్ల విలువైన 59,091 లీటర్ల మద్యం, 18,088 కిలోల నల్లబెల్లం స్వాధీనం చేసుకున్నారు. రూ.7.55 కోట్ల విలువైన గంజాయి, ఇతర మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకు న్నారు. రూ.62.73 కోట్ల విలువైన బంగారం, వెండి, వజ్రా లు స్వాధీనం చేసుకున్నారు. రూ.8.64 కోట్ల విలువైన ల్యాప్‌ట్యాప్‌లు, వాహనాలు, కుక్కర్లు, చీరలు, క్రీడాసామాగ్రి ని తనిఖీల సందర్భంగా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం స్వాధీనాల విలువ రూ.165.81 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

నేడు ఆర్టీసీ కార్మికుల నిరసన

- డిమాండ్ బ్యాడ్జీలు ధరించాలని జేఏసీ పిలుపు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ ఉద్యోగులపై అధికారుల వేధింపులు నిలుపుదల చేయాలని కోరుతూ గురువారం డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవ్వాలని టీఎస్‌ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. ఇటీవల బండ్లగూడ డిపోలో అధికారుల వేధింపులు భరించలేక మహిళా కండక్టర్ ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కార్మిక సంఘాలు ఆ డిపో ఎదుట పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాయి. ఆత్మహత్యలు వద్దనీ, ఆత్మస్థైర్యంతో పోరాడదామని జేఏసీ చైర్మెన్ కే రాజిరెడ్డి, కన్వీనర్ వీఎస్ రావు, కో కన్వీనర్ యాదయ్య పిలుపునిచ్చారు. ఉద్యోగుల అక్రమ బదిలీలు, సస్పెన్షన్లు ఆపాలని డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల అధికారులు, సూపర్‌వైజర్ల వైఖరి మారాలని చెప్పారు. యూనియన్లకు అతీతంగా టీఎస్‌ఆర్టీసీ ఉద్యోగులందరూ బ్యాడ్జీలు ధరించి, యాజమాన్యానికి, ప్రభుత్వానికి నిరసన తెలపాలని కోరారు.

బిజినెస్

విప్రోకు రూ.2,667 కోట్ల లాభాలు



- క్యూ2లో 5,015 మంది ఉద్యోగుల తగ్గుదల

బెంగళూరు : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో దిగ్గజ ఐటీ కంపెనీ విప్రో నికర లాభాలు స్వల్పంగా పెరిగి రూ.2,667 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.2,649 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ2లో కంపెనీ రెవెన్యూ 0.1 శాతం తగ్గి రూ.22,520 కోట్లుగా చోటు చేసుకుందని ఆ కంపెనీ బుధవారం బీఎస్‌ఈ ఫైలింగ్‌లో తెలిపింది. 'మార్కెట్‌లో సూక్ష్మ పరిస్థితులు క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రగతిని కనబర్చాము. గడిచిన త్రైమాసికంలో 100 మిలియన్ డాలర్ల పైగా విలువ కలిగిన 22 ఎకౌంట్లను పొందాం. 2020-21తో పోల్చితే ఇది రెట్టింపు. గడిచిన తొమ్మిది నెలల్లో 1.3 బిలియన్ డాలర్ల విలువ చేసే పెద్ద కాంట్రాక్టును పొందాము' అని విప్రో సీఈఓ తియెరి డెలపోర్ట్‌ పేర్కొన్నారు. గడిచిన జులై- సెప్టెంబర్ కాలంలో విప్రో ఉద్యోగుల్లో 5,015 మంది తగ్గారు. దీంతో వరుసగా నాలుగో త్రైమాసికంలో నికర ఉద్యోగుల్లో తగ్గుదల చోటు చేసుకున్నట్లయ్యింది. బెంగళూరు కేంద్రంగా పని చేస్తోన్న ఈ ఐటీ దిగ్గజంలో ప్రస్తుతం 2,44,707 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ప్రస్తుత అక్టోబర్ - డిసెంబర్ త్రైమాసకంలో ఐటి సర్వీసుల నుంచి 2,617 -2,672 మిలియన్ డాలర్ల వ్యాపారం జరగొచ్చని అంచనా వేసింది. బుధవారం బిఎస్‌ఇలో విప్రో షేర్ విలువ 0.94 శాతం తగ్గి రూ.407.40 వద్ద ముగిసింది.

రాణించిన ఇండుస్‌ఇండ్ బ్యాంక్

హైదరాబాద్ : ప్రయివేటు రంగంలోని ఇండుస్‌ఇండ్ బ్యాంక్ 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో 22 శాతం వృద్ధితో రూ.2,202 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,805.28 కోట్ల లాభాలు నమోదు చేసింది. గడిచిన క్యూ2లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 18 శాతం పెరిగి రూ.5,077 కోట్లకు చేరడం, ఇతర ఆదాయం 13.5 శాతం వృద్ధితో రూ.2,281.9 కోట్లుగా నమోదయ్యింది. ఈ రెండు అంశాలు బ్యాంక్ మెరుగైన ఫలితాలకు ప్రధాన మద్దతును అందించాయి. సెప్టెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.93 శాతంగా, నికర ఎన్‌పిఎలు 0.57 శాతంగా నమోదయ్యాయి.

బజాజ్ ఆటో రెవెన్యూ 6శాతం వృద్ధి

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ బజాజ్ ఆటో లిమిటెడ్ 2023 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 17.48 శాతం వృద్ధితో రూ.2,020కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,719 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.10,202.71 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన త్రైమాసికంలో 6.22 శాతం వృద్ధితో రూ.10838.24 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం రూ.11,206 కోట్లకు చేరింది. 2023 సెప్టెంబర్ 30 నాటికి కంపెనీ వద్ద రూ.17,326 కోట్ల మిగులు నిధులు ఉన్నట్టు తెలిపింది. గడిచిన త్రైమాసికంలో కంపెనీ ఎగుమతులు 8 శాతం పెరిగినట్టు వెల్లడించింది.

చక్కెర ఎగుమతులపై ఆంక్షలు పొడిగింపు

న్యూఢిల్లీ : చక్కెర ఎగుమతులపై విధించిన ఆంక్షలను పొడిగించినట్లు డైరెక్టరేట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) తెలిపింది. గతంలో విధించిన గడువు అక్టోబర్ 31తో ముగియనుంది. ఆ తర్వాత కూడా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. అదే విధంగా ఇప్పటికే ఉన్న నిల్వల సమాచారాన్ని అందించాలని వ్యాపారులను ఆదేశించింది. ప్రస్తుత పండగ సీజన్ నేపథ్యంలో దేశీయంగా తగినన్ని చక్కెర నిల్వలను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు డీజీఎఫ్‌టీ తెలిపింది.

2.40 లక్షల టెకీలపై వేటు

వాషింగ్టన్ : ప్రస్తుత ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 2,40,000 మంది టెకీలపై వేటు పడిందని లేఆఫ్స్.ఎఫ్‌వైఐ వెల్లడించింది. వీరిని 1,059 టెక్నాలజీ కంపెనీలు తొలగించాయని పేర్కొంది. గతేడాది 1024 కంపెనీలు మొత్తంగా 1,54,336 మందిని ఇంటికి పంపించాయని తెలిపింది. వచ్చే డిసెంబర్ ముగింపు కల్లా తమ ఉద్యోగుల్లో 2.5 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు క్వాల్‌కమ్ ఈ వారంలో ప్రకటించిన విషయం తెలిసిందే. సిస్కో సిస్టమ్స్, రోకు, మైక్రోసాఫ్ట్, పోకెమాన్ గో తదితర సంస్థలు ఉద్యోగులను తొలగించిన వాటిలో ఉన్నాయని తెలిపింది. గడిచిన రెండేండ్ల ప్రతి గంటకూ 23 మంది టెకీలు కొలువులు కోల్పోయరని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా 2120 టెక్ కంపెనీలు దాదాపు 4 లక్షల మంది టెకీలను సాగనంపాయని లేఆఫ్.ఎఫ్‌వైఐ డేటా తెలిపింది.

మారుతి 10 లక్షల ఆటోమెటిక్ యూనిట్ల అమ్మకాలు



న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకి దేశంలో 10 లక్షల యూనిట్ల ఆటోమెటిక్ వాహనాలను విక్రయించి.. నూతన మైలురాయిని చేరినట్లు వెల్లడించింది. ఇందులో ఆటోగేర్ షిఫ్ట్ (ఏజీఎస్), 4స్పీడ్ ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్, అడ్వాన్సుడ్ 6స్పీడ్ ఆటోమెటిక్ ట్రాన్స్‌మిషన్ (ఏటీ) తదితర 16 మోడళ్లు ఉన్నాయని పేర్కొంది. 2014లో తొలిసారి ఏజీఎస్ టెక్నాలజీని ప్రవేశపెట్టినట్టు తెలిపింది. ప్రస్తుతం ఎంఎస్ఐఎల్ 65 శాతం ఆటోమెటిక్ వాహనాలను విక్రయిస్తుందని పేర్కొంది. పరిశ్రమలోని ఈ విభాగంలో 27 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నట్టు వెల్లడించింది.

ఎల్‌జీ ప్రచార విజేత ఎంపిక

హైదరాబాద్ : ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ ఎల్‌జీ తన 'ఇండియా కా సెలబ్రేషన్' ప్రచారంలో ఎంపికైన విజేతను ప్రకటించింది. హైదరాబాద్‌కు చెందిన షేక్ సలవుద్దీన్ సెప్టెంబర్ 16న రిఫ్రిజిరేటర్‌ను కొనుగోలు చేసి ఎల్‌జీ డ్రీమ్ హోమ్ ప్యాకేజీ విజేతగా నిలిచారని ఎల్‌జీ ఇండియా ప్రతినిధులు కె శశి కిరణ్ రావు, జీవన్ కొమ్మినేని తెలిపారు. దీపావళి పండగ సందర్భంగా నవంబర్ 12 వరకు తమ ఉత్పత్తులను కొనుగోలు చేసి డ్రీమ్ హోమ్ ప్యాకేజీని గెలుచుకోవచ్చని పేర్కొన్నారు.

ధరాఘాతం...?

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ద్రవ్యోల్బణం ప్రభావం ఎంత?

న్యూఢిల్లీ : అధిక ధరల ధాటికి ప్రజానీకం విలవిలలాడటం సహజం. కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్న దుస్థితి ఇది. అయితే, అధిక ధరల అంశంపై ఎన్నికల వేళ ప్రజానీకం ఎలా స్పందిస్తారన్నదే ఆసక్తిదాయకం. ఈ ఏడాది మే నెలలో జరిగిన కర్నాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు అధిక ధరల అంశం కూడా కారణమన్న సంగతి తెలిసిందే. గ్యాస్ సిలిండర్ ధర ఆ రాష్ట్ర ఎన్నికల్లో తీవ్ర ప్రభావం చూపింది.


ఇదొక్కటే కాదు, దేశ చరిత్రలో ఇటువంటి ఉదాహరణలు చాలానే ఉన్నాయి. ఉల్లిపాయ ధరలు చుక్కలు దాటడంతో 1998 ఎన్నికల్లో అప్పటి బీజేపీ ప్రభుత్వం గద్దెదిగాల్సి వచ్చింది. తాజాగా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరుగుతుండటంతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న ద్రవ్యోల్బణం అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. అసలు ఏ రాష్ట్రంలో ఎంత ద్రవ్యోల్బణం ఉంది?

అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, మిజోరంలలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా ద్రవ్యోల్బణం ఉంది. కేంద్ర ప్రభుత్వ విధానాలతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విధానాలూ దీనికి కారణం. సెప్టెంబరు నెల గణాంకాల ప్రకారం చత్తీస్‌గఢ్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 1.98 శాతంగా నమోదైంది. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో ఇదే అత్యల్పం. మధ్యప్రదేశ్‌లో 3.67 శాతంగా తెలంగాణలో 5.97 శాతంగా, రాజస్థాన్‌లో 6.53 శాతంగా ద్రవ్యోల్బణం నమోదైంది. మిజోరం గణాంకాలు అందుబాటులో లేవు. ఇండియన్ కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ (సీపీఐ) ఆధారిత గణాంకాల ప్రకారం దేశ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం 5.02 శాతానికి తగ్గింది. ఇటీవల కాలంలో ఇలా ద్రవ్యోల్బణం తగ్గడం ఇది వరుసగా రెండవసారి. కొన్ని నెలల క్రితం వరకు చుక్కలు దాటి పరుగులు తీసిన ఆహార ధాన్యాల ధరలు కొద్ది మేరకు తగ్గుముఖం పట్టడం దీనికి ఒక కారణం. అయినా, ఎన్నికలు జరుగుతున్న తెలంగాణ, రాజస్థాన్‌లలో ద్రవ్యోల్బణం దేశవ్యాప్త సగటుకన్నా ఎక్కువగానే నమోదుకావడం గమనార్హం.

'ఆ' రెండు రాష్ట్రాల్లోనే అధికం...

తాజాగా ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లోనే అధిక ద్రవ్యోల్బణం నమోదైంది. రాజస్థాన్‌లో 6.53 శాతం, తెలంగాణలో 5.97 శాతంగా సెప్టెంబరు నెలలో ద్రవ్యోల్బణం ఉంది. ఈ రెండు రాష్ట్రాల ఆదాయంలో వ్యవసాయ ఉత్పత్తులే కీలకం కావడం గమనార్హం.

అయినప్పటికీ పప్పు ధాన్యాలను ఇతర రాష్ట్రాల నుండి అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రెండు రాష్ట్రాల్లోనూ నెలకొంది. దీనితో పాటు పెట్రో ఉత్పత్తులపై ఈ రెండు రాష్ట్రాలు అధిక పన్నులు వసూలు చేయడంతో రవాణా భారంగా మారింది. ఫలితంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది.



ఆధారం : కేంద్ర గణాంకాలు. కార్యాక్రమ అమలు మంత్రిత్వ శాఖ

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా

వినియోగ విధానాలను బట్టి ద్రవ్యోల్బణం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రకంగా నమోదవుతుంది. రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సరుకుల సరఫరా, డిమాండ్, మౌలిక సదుపాయాలు తదితర అంశాలు కూడా దీనిలో కీలకం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తక్కువ ధరకు సరుకులు సరఫరా చేసే రాష్ట్రాల్లోనూ ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదు అవుతుంది. ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధిక సబ్సిడీలను ఇస్తే ప్రజలకు ఆ మేరకు ఉపశమనం లభిస్తుంది.

అందువల్ల ఆ రాష్ట్రంలో ద్రవ్యోల్బణం తక్కువగానే నమోదవుతుంది. అధిక సబ్సిడీలు ఇచ్చే రాష్ట్రాల్లో తక్కువ ద్రవ్యోల్బణం తక్కువగా ఉండటానికి ఇదే కారణం. పెట్రోలియం ఉత్పత్తులపై అధిక పన్నులు విధించే రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉంటుంది. సరుకుల రవాణాతోపాటు, ప్రజా రవాణా వ్యవస్థ కూడా పెట్రో ధరలతో ముడిపడి ఉండటమే దీనికి కారణం.

ఎన్నికలపై ప్రభావం...?

కులం, మతం, అధికార పార్టీపై వ్యతిరేకత, నగదు పంపిణీ వంటి అంశాలు కూడా ఓటర్లను ప్రభావితం చేస్తున్నప్పటికీ అధిక ధరల ప్రభావం కూడా ఎన్నికల ఫలితాలపై గణనీయంగా ఉంటోంది. దీనిని దృష్టిలో ఉంచుకునే కర్నాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, మహిళలకు నెలవారి ఆర్థిక సాయం వంటి పథకాలను ప్రకటించింది. ఎన్నికల్లో ఆ పార్టీ సాధించిన విజయం వెనుక ఈ పథకాల ప్రభావం గణనీయంగా ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

దీనిని దృష్టిలో ఉంచుకునే తాజాగా జరుగుతున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లోనూ బరిలో ఉన్న పార్టీలు పోటాపోటీగా పథకాలను ప్రకటిస్తున్నాయి. ఓటర్లు ఎటువైపు మొగ్గుతారో వేచి చూడాల్సి ఉంది.

నవంబర్ 22లోగా అభిప్రాయం చెప్పాలి

- 15లోగా తెలంగాణకు కాపీ ఇవ్వాలి
- గెజిట్ నోటిఫికేషన్‌పై ఏపీ ప్రభుత్వానికి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆదేశం



న్యూఢిల్లీ : నవంబర్ 22లోగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌పై అభిప్రాయం చెప్పాలని, నవంబర్ 15లోగా తెలంగాణకు కాపీ అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ ఆదేశించింది. ఏపీ అభిప్రాయాలపై స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయడానికి తెలంగాణకు అనుమతించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ వివాదంపై జస్టిస్ బ్రిజేష్ కుమార్ (ఛైర్మెన్), జస్టిస్ రామ్ మోహన్ రెడ్డి, జస్టిస్ ఎస్ తలపాత్ర(సభ్యులు)లతో కూడిన కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ బుధవారం విచారణ ప్రారంభించింది. 2023 అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ చేసిన ప్రొసీడింగ్‌లను 2023 అక్టోబర్ 18 నుంచి 20కు రెండు వారాల పాటు వాయిదా వేయడానికి ఐఏ దాఖలు చేసింది. కానీ ట్రిబ్యునల్ మంజూరు చేసేందుకు నిరాకరించింది. కేంద్రం విడుదల చేసిన నోటిఫికేషన్ పై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాల్సి ఉందని, అందుకు అవకాశం ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం ట్రిబ్యునల్‌ను కోరింది. అయితే, ఏపీ అభ్యర్థనను తెలంగాణ ప్రభుత్వం తోసిపుచ్చింది. నీటి పంపకాలపై వెంటనే విచారణ చేపట్టాలని ట్రిబ్యునల్‌ను తెలంగాణ కోరింది. అయితే ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు విచారణను వాయిదా వేసింది.

రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలకు సంబంధించిన విషయంలో పూర్తిస్థాయి విచారణ జరిపి తగిన ఆదేశాలు ఇవ్వాలని అక్టోబర్ 6న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య ఉన్న కృష్ణా నదీ జలాల పంపకాలపై విచారణ అధికారాలను కేంద్రం నోటిఫై చేసింది.

ఆంధ్రప్రదేశ్ తరపు సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా వాదనలు వినిపిస్తూ 'గెజిట్ నోటిఫికేషన్ ప్రస్తుత రిఫరెన్స్ పరిధిని విస్తరింపజేసే ప్రస్తుత టీఓఆర్‌లను సవరించింది. ఇంకా, గోదావరి నీటి మళ్లింపు కొత్త టీఓఆర్‌లో చేర్చారు. దీన్ని గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ చేస్తుంది. కృష్ణా ట్రిబ్యునల్ కాదు. రెండో అపెక్స్ కౌన్సిల్ మినిట్స్‌పై ఏపీ ఆధారపడి ఉంది" అని పేర్కొన్నారు. గెజిట్ నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో ఆర్టికల్ 32 కింద ఏపీ రిట్ పిటిషన్ దాఖలు చేసిందని ఆయన తెలిపారు. కొత్త గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం తీర్పును కొనసాగించవద్దని అభ్యర్థించారు.

దీనికి సమాధానంగా తెలంగాణ తరపు సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ సెక్షన్-89 ప్రొసీడింగ్స్ ప్రకారం షెడ్యూల్ చేయబడిన తుది వాదనలను కొనసాగించడం సరికాదని వాదించారు. తాము చాలా కాలం పాటు వేచి ఉన్నామనీ, చాలా కష్టంతో తాము ఈ కొత్త గెజిట్‌ను పొందగలిగామని తెలిపారు. 811 టీఎంసీల పంపిణీలో జాప్యం, అడాక్ షేరింగ్ ఏర్పాట్లను కొనసాగించాలనే ఉద్దేశ్యంతో, ట్రిబ్యునల్‌కు సూచించిన గోదావరి టీఓఆర్‌పై ఏపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందని అన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న ట్రిబ్యునల్ నవంబర్ 22, 23 తేదీల్లో విచారణ చేపట్టనుంది. నవంబర్ 22లోగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ పై అభిప్రాయం చెప్పాలని, 15లోగా తెలంగాణాకు కాపీ అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏపీ అభిప్రాయాలపై స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయడానికి తెలంగాణకు అనుమతించింది.

పీఎంఓ అధికారినంటూ..

రూ.16 కోట్ల బకాయిలపై బడా ఆస్పత్రికి బెదిరింపులు

- రెండు నెలల క్రితమూ ఒక యూనివర్సిటీకి..
- వడోదర వ్యక్తిపై సీబీఐ కేసు నమోదు

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) అధికారిగా నటిస్తూ రూ. 16 కోట్ల బకాయిల విషయంలో ఒక వ్యక్తి ఆస్పత్రిని బెదిరించాడు. దీంతో సీబీఐ ఆయనపై కేసు నమోదు చేసింది. గుజరాత్‌లోని వడోదరలో ఈ ఘటన చోటు చేసుకున్నది.

అధికారులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. వడోదరకు చెందని మాయాంక్ తివారీ.. తాను ప్రభుత్వ సలహాదారు అని చెప్పుకొని తిరుగుతున్నాడు. ఇలా చెప్పుకొని ప్రజలను బెదిరించటం, వివాదాలను పరిష్కరించుకోవటానికి పీఎంఓ ట్యాగ్‌ను ఉపయోగించుకొని కోట్లాది రూపాయలు వివిధ మార్గాల ద్వారా వసూలు చేస్తున్నాడు. ఇండోర్ కేంద్రంగా పని చేసే ఇద్దరు వైద్యులతో రూ. 16.43 కోట్ల వివాదాన్ని సెటిల్ చేసుకో వాలని డాక్టర్ అగర్వాల్స్ మేనేజింగ్ డైరెక్టర్‌ను తివారి బెదిరించాడు. ఈ విషయం కోర్టు వరకు వెళ్లింది. పీఎంఓ ఉన్నతాధికారినంటూ బెదిరింపులకు దిగటం తివారీకి ఇది మొదటి సారేమీ కాదు. ఈ ఏడాది జూన్‌లోనే పీఎంఓ అధికారినంటూ వడోదరలోని ప్రయివేటు యూనివర్సిటీని బెదిరించిన ఘటన చోటు చేసుకోవటం గమనార్హం. అది జరిగి మూడు నెలలు గడవక ముందే తివారీ మరొకసారి ఇదే విధంగా వ్యవహరించి ఎట్టకేలకు దొరికిపోయాడు

కాశ్మీర్ జర్నలిస్టుకు అవార్డు రద్దు

పూణె ఇన్‌స్టిట్యూట్ నిర్వాకం

- హిందూత్వ రాజకీయ శక్తుల ఒత్తిళ్లతోనే అని ఆరోపణలు
- తప్పుబట్టిన సామాజికవేత్తలు

న్యూఢిల్లీ : పూణేలోని మహారాష్ట్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరల్డ్ పీస్ యూనివర్శిటీ (ఎంఐటీ-డబ్ల్యూపీయూ) నిర్వహిస్తున్న జర్నలిజం స్కూల్ ఏర్పాటు చేసిన మీడియా అవార్డుకు ఎంపికైన కాశ్మీరీ జర్నలిస్టు సఫీనా నబీకి అవార్డు రద్దయింది. ఉన్నట్టుండి అవార్డు రద్దు అయిందన్న విషయం తెలియటంతో ఆమె షాక్‌కు గురైంది. అయితే, హిందూత్వ రాజకీయ శక్తుల ఒత్తిళ్ల కారణంగానే ఆమెకు అవార్డు నిరాకరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇన్‌స్టిట్యూట్ ప్రాంగణంలో బుధవారం జరిగిన అవార్డు ప్రదానోత్సవం కార్యక్రమంలో సఫీనా అవార్డు అందుకోవాల్సి ఉన్నది. ఇందుకు ఆమె అన్ని ఏర్పాట్లను చేసుకున్నది. అయితే, ఈనెల 16న అవార్డును రద్దు చేస్తున్నట్టు ఆమెకు ఫోన్ కాల్ వచ్చింది. కాగా, ఈ ఘటనపై ఇన్‌స్టిట్యూట్ అధికారులు నోరు మెదపకపోవటం గమనార్హం.

నబీకి చెందిన 'ది హాఫ్ విడోస్ ఆఫ్ కాశ్మీర్' విజేతగా ఎంపిక చేయబడింది. ఇది కాశ్మీర్‌లోని 'సగం వితంతువుల' దీర్ఘకాల దుస్థితిని బయటపెట్టింది. వారు తమ భర్తలు అదృశ్యమైన దశాబ్దాల తర్వాత వారి ఆస్తి హక్కులను నోచుకోలేకపోయారు. ఈ రిపోర్టింగ్‌కు పులిట్జర్ సెంటర్ ఆన్ క్రైసిస్ రిపోర్టింగ్ సహాయం అందించింది.

అయితే, ఇన్‌స్టిట్యూట్‌లోని ముగ్గురు సభ్యులు, నలుగురు బయటి సభ్యులతో కూడిన ఏడుగురు సభ్యుల జ్యూరీ డజన్ల కొద్దీ ఎంట్రీల నుంచి ఆమె కథను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. అక్టోబర్ 11న ఎంఐటీ-డబ్ల్యూపీయూ ధీరాజ్ సింగ్‌లోని మీడియా కమ్యూనికేషన్ విభాగం డైరెక్టర్ నుంచి ఫోన్ కాల్‌తో పాటు అతని నుంచి ఇమెయిల్ ద్వారా ఆమె అవార్డును గెలుచుకున్నట్టు నబీకి సమాచారం అందింది.

అవార్డు ప్రదానోత్సవానికి వెళ్లేందుకు ఇన్‌స్టిట్యూట్ ఏర్పాట్లు చేసిందనీ, అక్టోబర్ 17న తాను పూణే వెళ్లాల్సి ఉన్నదని నబీ చెప్పారు. అయితే, అక్టోబర్ 16 మధ్యాహ్నం తనకు గుర్తు తెలియని ఫ్యాకల్టీ మెంబర్ నుంచి కాల్ వచ్చిందనీ, తన అవార్డు రద్దు చేయబడిందని చెప్పినట్టు ఆమె తెలిపారు. వాస్తవాలను బయటి ప్రపంచానికి చూపెట్టిన నబీ నివేదిక విషయంలో హిందూత్వ శక్తులు కుట్రలు పన్నాయనీ, అందుకే అవార్డును అర్థాంతరంగా రద్దయ్యేలా చేశాయని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్సిటీ తీరును తప్పుబడుతున్నారు.

కాంగ్రెస్‌పైనే బీజేపీ ఆశలు

రెండోవిడత అభ్యర్థుల ప్రకటనపై ఎదురుచూపులు!

- టిక్కెట్లు రాని అసంతృప్త నేతలకు గాలం వేసేందుకు యత్నం
- అందుకే తొలి జాబితా విడుదలతో జాప్యం
- నేడు బీజేపీ ఎన్నికల కమిటీ మీటింగ్
- రాష్ట్ర సీనియర్ నేతలంతా ఢిల్లీలో పాగా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీపై బీజేపీ కొండంత ఆశ పెట్టుకున్నది. హస్తం పార్టీ రెండో విడత అభ్యర్థుల జాబితా ఎప్పుడెప్పుడు ప్రకటిస్తారా? టిక్కెట్లు రాని అసంతృప్త నేతలు తమ గాలానికి చిక్కకపోతరా? అని గంపెడాశ పెట్టుకున్నది. అందుకే తొలిజాబితా ఇంకా విడుదల చేయడం లేదనీ, స్కీనింగ్, ఎన్నికల కమిటీల మీటింగ్‌లతో జాప్యం చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ముఖ్యనేతలతో అయినా తొలి జాబితా విడుదల చేయాలని తీవ్ర ఒత్తిడి వస్తున్నా ఆ పార్టీ నాయకత్వం తర్జనభర్జనలు పడుతున్నది. ఇంటా, బయటా పోరు తీవ్రం అవుతుండటంతో ఆ పార్టీ ముఖ్య నేతలు తలెత్తుకోలేని పరిస్థితి. గురువారం ఢిల్లీలో ఎన్నికల కమిటీ మీటింగ్ కానున్నది. దీంతో ఆశావాహులతో పాటు సీనియర్ నేతలంతా ఢిల్లీలో మకాం వేసి తొలి జాబితా విడుదల చేయాలని అధిష్టానంపై మరింత ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నిస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఒకటెండ్రు స్థానాలకు మినహా అభ్యర్థులందర్నీ ప్రకటించి ఎన్నికల ప్రచారంలోకి దిగింది. కాంగ్రెస్ పార్టీ 55 మందితో తొలిజాబితా విడుదల చేసింది. ఇలా ఆ రెండు పార్టీలు దూకుడును ప్రదర్శిస్తుంటే బీజేపీ మాత్రం కుక్కిన పేను వలె గమ్మున ఉంటున్నది. మీటింగ్‌లు, వ్యూహాల పేరుతో కాలయాపన చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ రెండో జాబితా విడుదలైన తర్వాత అసంతృప్త నేతలు తమవైపు వస్తారనే ఆశతో బీజేపీ ఎదురు చూస్తున్నది. తమ పార్టీకి 25 స్థానాల్లో బలమైన అభ్యర్థులున్నారనీ, అందులో కనీసం పది మంది అయినా గెలుస్తారని బీజేపీ నేతలు చెబుతున్నారు. అయితే, వారితోనైనా తొలిజాబితా విడుదల చేస్తారా? అంటే అదీ జరగడం లేదు. కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఇతర ముఖ్య నేతలందరూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని ఆ పార్టీ జాతీయ నాయకత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే. కానీ, ప్రస్తుతమున్న పరిస్థితుల్లో పోటీచేసి ఓడిపోయామనే పేరు తెచ్చుకోవడం కంటే గమ్ముగా ఉండటమే మంచిదనే ఉద్దేశంతో ఎంపీలు, కొందరు ముఖ్య నేతలు ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ సెకండ్ జాబితా విడుదల తర్వాతనే తమ అభ్యర్థుల జాబితాను రిలీజ్ చేస్తే బెటర్ అనే ఆలోచనలో రాష్ట్ర నాయకత్వం ఉన్నట్టు తెలుస్తోంది. అసంతృప్తులను నయానో భయానో తమ పార్టీలో చేర్చుకోవాలని ప్లాన్ చేస్తోంది.

నేడు ఎన్నికల కమిటీ భేటీ

బీజేపీ చెప్పుకుంటున్న ముఖ్యమైన నేతలతో కూడుకున్న తొలి జాబితాపై జాతీయ నాయకత్వం కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగానే ఆ పార్టీ ఎన్నికల కమిటీ గురువారం ఢిల్లీలో భేటీ కానున్నది. దీంతో కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్, రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ సునీల్ బన్సల్, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఈటల రాజేందర్ ఢిల్లీలో మకాం వేశారు. మూడు విడతల్లో తమ అభ్యర్థుల జాబితాను విడుదల చేయాలని ఒక నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. పార్టీలోని 35 మంది ముఖ్యనేతలతో తొలిజాబితా విడుదల చేయాలని భావించినా అది పట్టాలెక్కలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నుంచి చేరికలు ఉంటాయనే ఆశతో ఆ జాబితాను 25 మంది అభ్యర్థుల లోపునకే కుదించినట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ జాబితాను గురువారం ప్రకటించే అవకాశముందని తెలుస్తున్నది. ఈ జాబితా కూర్పుపైనా ఆ పార్టీలోనే ఇంకా స్పష్టత రాలేదన్న చర్చ కూడా నడుస్తున్నది.

శ్రీజ డెయిరీ సంస్థకు అంతర్జాతీయ అవార్డు

హైదరాబాద్ : చికాగోలో జరుగుతున్న ప్రపంచ పాడిపరిశ్రమ సదస్సులో మహిళా డెయిరీ సంస్థ శ్రీజ అంతర్జాతీయ అవార్డు దక్కినట్టు ఆ సంస్థ తెలిపింది. పాడి పరిశ్రమ రంగంలో మహిళా సాధికారతలో ఆవిష్కరణకు గానూ అవార్డును అందుకున్నట్లు పేర్కొంది. దాదాపు 1.20 లక్షల మంది మహిళా పాడి రైతుల తరపున ఈ అవార్డును స్వీకరించినట్లు శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జయతీర్థా చారి పేర్కొన్నారు. ఈ సంస్థ తిరుపతి కేంద్రంగా పని చేస్తోంది. దేశంలోని మహిళా పాడి రైతులకు, సంస్థకు ఈ గౌరవం లభించడం గర్వించదగ్గ విషయమని శ్రీజ ఛైర్‌పర్సన్ కె శ్రీదేవి పేర్కొన్నారు. తమ సంస్థ ఏపి, తెలంగాణ, తమిళనాడులోని 11 జిల్లాల్లో విస్తరించి ఉందన్నారు.

ముంచుకొస్తున్న జల సంక్షోభం

రక్షిత నీటి లభ్యత తగ్గడమే కారణమన్న డబ్ల్యూడబ్ల్యూఎఫ్

న్యూఢిల్లీ : ప్రపంచంలో కోట్లాది మందికి రక్షిత మంచినీరు అందుబాటులో ఉండడం లేదు. సరైన పారిశుధ్య సౌకర్యాలు కూడా కొరవడ్డాయి. ఈ ప్రభావం ఆహార భద్రత, ప్రజల జీవనాధారాలపై పడుతోంది. ఇటీవలి కాలంలో ప్రపంచంలో సంభవించిన విపత్తులలో మూడో వంతు విపత్తులకు నీరే కారణమని 'వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్' (డబ్ల్యూడబ్ల్యూఎఫ్) సంస్థ డైరెక్టర్ జనరల్ కిర్‌స్టెన్ తెలిపారు. 'అధిక ధరకు చౌక నీరు' పేరిట ఈ సంస్థ ప్రచురించిన ఓ నివేదికలో ఆయన తన అభిప్రాయాలు తెలియజేశారు. మానవ కార్యకలాపాల కారణంగా ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు సవాళ్లు ఎదురవుతున్నాయని ఆ నివేదికలో కిర్‌స్టెన్ తెలియజేశారు. 1970 నుండి ప్రపంచం తన సాగు భూమిలో 70 శాతాన్ని కోల్పోయిందని, రక్షిత నీటిలో జీవించే వన్యప్రాణుల సంఖ్య 83% తగ్గిపోయిందని ఆయన వివరించారు.

ఇది ప్రజలపై కూడా ప్రభావం చూపుతోందని, నీటి కొరత అధికమైందని, ఫలితంగా ఆహార భద్రతకు ముప్పు ఏర్పడిందని తెలిపారు. నదులు, సరస్సులు, ఇతర రక్షిత నీటి వ్యవస్థలు తీవ్రమైన కరువును ఎదుర్కొం టున్నాయని, ఓ వైపు జనాభా పెరుగుతుంటే మరోవైపు వారి ఆహార వనరు అయిన మత్స్య సంపద తరిగిపోతోందని వివరించారు. నీరు కుళాయి నుండి రాదని, అది ప్రకృతి నుండి లభిస్తుందని అందరూ తెలుసుకోవాలని సూచించారు. జల వనరుల కారణంగా ఒనగూడే ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాలను నివేదిక విశ్లేషించింది. ప్రపంచంలోని మూడింట రెండు వంతుల నదుల్లో నీటి పారుదల తగ్గుతూ వస్తోందని కిర్‌స్టెన్ ఆందోళన వ్యక్తం చేశారు.

పెన్షన్ సూచికలో పడిపోతున్న భారత్ స్థానం

న్యూఢిల్లీ : ప్రపంచ పెన్షన్ సూచికలో భారత్ స్థానం పడిపోతోంది. 2022 సూచికలో మన దేశం 41వ స్థానంలో (మొత్తం దేశాలు 44) ఉండగా ఈ సంవత్సరం 45వ స్థానానికి (మొత్తం దేశాలు 47) పడిపోయింది. అమెరికాకు చెందిన కన్సల్టెన్సీ కంపెనీ మెర్సర్, మరో సంస్థ సీఎఫ్ఏ ఇన్‌స్టిట్యూట్ ఈ సూచికలను విడుదల చేశాయి. పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు వచ్చే ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ స్థానాలను నిర్ణయించారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు లభించే ప్రయోజనాలు వారికి ఏ మేరకు సరిపోతాయి, భవిష్యత్తులో వారి జీవితం ఎలా ఉంటుంది, పెన్షన్ వ్యవస్థపై వారిలో ఉన్న నమ్మకం వంటి విషయాలను గమనంలోకి తీసుకున్నారు. పెన్షన్ ర్యాంకుల్లో నెదర్లాండ్ ప్రథమ స్థానంలో నిలవగా ఐస్‌లాండ్, డెన్మార్క్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అయితే ఈ సూచికలు వాస్తవాన్ని ప్రతిబింబించడం లేదని, అవి అన్ని అంశాలనూ పరిగణనలోకి తీసుకోలేదని కేంద్రం పార్లమెంటుకు తెలిపింది.

మీడియా కమిటీ చైర్మెన్ రాజుకు సన్మానం



నవతెలంగాణ - చైతన్యపురి

సరూర్ నగర్ మండలం ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్ శ్రీకాకొల్ల రాజు గుప్తను బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏ బాధ్యతలు తీసుకున్నా పని పట్ల అంకిత భావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం పాత్రికేయ మిత్రులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, ఆర్కే పురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, కంచర్ల శేఖర్, వల్లూరి రమేష్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బీఫామ్ అందుకున్న దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫా మ్ అందుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజక వర్గంలో అన్ని పార్టీల కంటే ముందే ఎన్నికల ప్రచారం మొదలుపెట్టినట్లు తెలిపారు. ప్రతి పక్షాలు ఇంత వరకూ అభ్యర్థులను ప్రకటించలేదన్నారు. ఆత్మీయ సమ్మేళనాల పేరుతో అన్ని వర్గాల ప్రజలను కలుస్తున్నట్లు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారు



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. జల్‌పల్లి మున్సిపాలిటీ, జల్‌పల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 40 రజక కుటుంబ సభ్యులు బుధవారం సీనియర్ నాయకులు సూరెడ్డి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి మాజీ సర్పంచ్ ప్రస్తుత మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల సూరెడ్డి కృష్ణారెడ్డి, జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజాల జనార్ధన్, సీనియర్ నాయకులు సయిద్ పటేల్, పోలమోని నాగేష్ ముదిరాజ్, జంగయ్య, సోషల్ మీడియా నాయకులు సయ్యద్ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

'విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం'



నవతెలంగాణ - సంతోష్ నగర్

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రాఘవేందర్ శర్మ చైర్మన్ డాక్టర్ పార్థసారథిలు అన్నారు. హైదరాబాద్ జిల్లా యాకుత్ నియోజకవర్గం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని సక్సెస్ డిగ్రీ కళాశాలలో బుధవారం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ సమాజం, దేశ పురోగతి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ విద్యతోనే సాధ్యమని వివరించారు. నేటి సమాజ అభివృద్ధిలో విద్యార్థినుల పాత్ర ప్రత్యేకమని అన్నారు. ఆవిష్కరణ దిశగా బోధన పద్ధతులు ప్రవేశపెట్టడం ప్రశంసనీయమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సవాళ్లను ఎదుర్కొంటూ మరింత ముందుకెళ్లాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన వారికి అభినందనలు తెలిపారు. సక్సెస్ విద్యార్థులకు డిగ్రీ పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేశారు. తర్వాత మెమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్న రావిరాలలో ఆరోగ్య శిబిరం



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

మండలంలోని చిన్న రావిరాల గ్రామంలో ఆశ్రయం సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ సురకంటి వనజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ శిబిరంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని బీపీ, షుగరు, కంటి పరీక్షలతో పాటు తదితర ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో దోహదం చేస్తాయన్నారు. సమతుల్యమైన ఆహారంతో పాటు అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దంతూరి అనిత మహేందర్ గౌడ్, ఉప సర్పంచ్ కొలను శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు కడవేరు బాలరత్నం, డాక్టర్స్ వాసవి జయంతి, మనోజ్ఞ, జేమ్స్ అజిత్ , మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్లాట్ ఫామ్ 65 రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవం



నవతెలంగాణ - చైతన్యపురి

చైతన్యపురిలోని ప్లాట్ ఫామ్ 65 రెస్టారెంట్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ సద్గుస్ పాతా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావులు మాట్లాడుతూ భారతదేశంలోని అతిపెద్ద టాయ్ ట్రైన్ నేపథ్య రెస్టారెంట్ ప్లాట్ ఫామ్ 65 చైతన్యపురి బ్రాంచ్ రెండోవ వార్షికోత్సవాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెస్టారెంట్‌ను విశ్వసిస్తూ వచ్చిన పోషకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, అంకిత భావంతో పనిచేసిన ఉద్యోగులను ప్రశంసించినట్లు తెలిపారు. ప్రత్యేక ప్రయోజనాలు కలిగిన ప్రీమియం మెంబర్ షిప్ కార్డును కస్టమర్లకు అందజేసినట్లు వెల్లడించారు. ఇంకా విధేయ కస్టమర్లకు 200 సభ్యత్వ కార్డులు పంపిణీ చేశామన్నారు. ప్లాట్ ఫాం 65 మెంబర్‌షిప్ కార్డు జీవితకాలం చెల్లుబాటు అయ్యే వారికి ప్రతిసారి బిల్లుపై 15 శాతం తగ్గింపు ఉంటుందన్నారు. ఉద్యోగుల గణనీయమైన సహకారాన్ని గుర్తించి.. ప్లాట్ ఫామ్ 65 వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, కార్పొరేట్ జనరల్ మేనేజర్ శ్రీకాంత్, ఎగ్జిక్యూటివ్ చీఫ్ సురేష్ సమక్షంలో వారికి బహుమతులను అందజేశారు.

శాసనమండలి వైస్ చైర్మెన్‌కు శుభాకాంక్షలు



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

తెలంగాణ రాష్ట్ర శాసన మండలి వైస్ చైర్మన్, ప్రభుత్వ విప్ బండ ప్రకాష్‌ను అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, గౌరెల్లి గ్రామ సర్పంచ్ తుడుం మల్లేష్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

మాదిగల యుద్ధభేరిని విజయవంతం చేద్దాం



- అధ్యక్షుడు పంతం ఉపేందర్

నవతెలంగాణ - చైతన్యపురి

ఇందిరాపార్క్ వద్ద నవంబర్ 5న జరగనున్న మాదిగల యుద్ధభేరి సభను విజయవంతం చేద్దాం అని ఎల్బీ నగర్ అధ్యక్షుడు పంతం ఉపేందర్ అన్నారు. ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శీను ఆదేశాల మేరకు ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం చైతన్యపురి డివిజన్ నుండి ఎల్బీ నగర్ చౌరస్తాలోని మహనీయుల విగ్రహాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోపే ఏబీసీడీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కానీ ఇప్పటివరకు కూడా దానిని అమలు చేయలేదని విమర్శించారు. మాదిగ జాతిని కేవలం ఓటు బ్యాంకుగా మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. జాతీయ ప్రధాన కార్యదర్శి జీడి నరసింహ, జాతీయ మహిళా అధ్య క్షురాలు రుక్కమ్మ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సుగు ణమ్మ, ఏసోబు, జయన్న, ఎల్లయ్య, లక్ష్మయ్య, జగదీష్, నాగరాజు, సైదులు, మల్సూర్, శ్రీను, రామకృష్ణ పాల్గొన్నారు.

చిన్నారులు ఆటలాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి

డాక్టర్. రోషన్ కుమార్ జైస్వాల్, కన్సల్టెంట్ పీడియాట్రిక్ ఆర్థోపెడిక్ సర్జన్ అండ్ కాంప్లెక్స్ ట్రామా సర్జన్ స్పెషలిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్



నవతెలంగాణ - సిటీబ్యూరో

చిన్న పిల్లల్లో వచ్చే ఆర్థో సమస్యల గురించి ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 19వ తేదీన వరల్డ్ పీడియాట్రిక్ బోన్ అండ్ జాయింట్ డేను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పిల్లల్లో కండరాల పరిస్థితులు వాటి నుంచి ఎదురయ్యే ప్రభావాల గురించి అవగాహన కల్పిస్తారు. ముందస్తుగా సమస్యలను గుర్తించడం, చికిత్స చేయడం, పిల్లల్లో ఎముక, కీళ్ల ఆరోగ్యం ప్రాముఖ్యతను నొక్కి చెప్పడం లక్ష్యంగా పెట్టుకుంది. సాధారణంగా మస్క్యులో స్కెలెటల్ డిజార్డర్స్ అని పిలవబడే ఎముక,కీళ్ల ఇన్ఫెక్షన్లు నరాలు, కండరాలు, ఎముకలు, కీళ్ళు, స్నాయువులను ప్రభావితం చేస్తాయి. ఈ ఏడాది కిడ్స్ జాయింట్ వెల్ బీయింగ్ అనే థీమ్‌తో ముందుకెళ్తున్నారు.

మస్క్యులోస్కెలెటల్ డిజార్డర్స్ కొన్ని ఉదాహరణలు ఇలా..

రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎముక పగుళ్లు, గ్రోత్ ప్లేట్ గాయాలు, టెండినిటిస్ హిప్ అభివృద్ధి డైస్ప్లాసియా, కండరాల బలహీనత, బోలు ఎముకల వ్యాధి.. ఈ రుగ్మతలన్నీ పనితీరు, చలనశీలతను ప్రభావితం చేస్తాయి. పిల్లల్లో మస్క్యులోస్కెలెటల్ డిజార్డర్స్ అత్యంత సాధారణ కారణాల్లో కొన్ని రోడ్డు ప్రమాదాలు, క్రీడా ప్రదేశాల్లో ఆటలాడుతున్నప్పుడు తగిలిన గాయాలు, స్థూలకాయం, వెన్నుపూస భంగిమలో మార్పులు, విటమిన్ డీ లోపం కండరాల కణజాల రుగ్మతలకు ఇతర దోహదపడే కారకాలు. డ్యూయల్ ఎనర్జీ ఎక్స్-రే అబ్సార్ప్షియోమెట్రీ లేదా డీఎక్స్ఏ కోసం మీ బిడ్డను తీసుకెళ్లండి. ఈ పరీక్ష వారి ఎముకల సాంద్రతను కొలుస్తుంది. దీన్ని తెలుసుకోవడం వల్ల బిడ్డ ఎముక పగుళ్లకు గురయ్యే ప్రమాదం ఉందో లేదో తెలుసుకోవడానికి సహాయం చేస్తుంది.

వివిధ పీడియాట్రిక్ రుగ్మతలపై అవగాహన వస్తుంది. పిల్లలు టీవీ, మొబైల్‌కు పరిమితమైనందున వారు చలనం లేని జీవితాన్ని గడుపుతున్నారు. శారీరక చురుకుదనం లేకపోవడం క్రమంగా ఎముకల వ్యాధులకు కారణమవుతుంది. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, మెట్లు ఎక్కడం వంటివి వారి ఎము కలు బలోపేతం కావడానికి ఉపయోగపడుతాయి. ఆటలు వారి మనోవికాసానికి కూడా అవసరం. ఆయా వ్యాయామాలు బోన్ సెల్స్ ఎదుగుదలకు తోడ్పడుతాయి. మీ పిల్లలు ఎముక సంబం ధిత సమస్యల నుంచి బాధపడుతుంటే ఎక్కువ రోజులు ఎదురు చూడకుండా వైద్యుడిని సంప్రదించడం మేలు. నివారణ, ముంద స్తు చికిత్స వారు ఎదుగుతున్నప్పుడు కండరాల కణజాల సమస్యలను ప్రభావితం చేసే అవకాశాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

పిల్లలకు ఎముకలు, కీళ్ల ఆరోగ్యానికి చిట్కాలు..

కాల్షియం, విటమిన్ డి, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు పుష్కలంగా లభించే పుష్కలంగా సమతులమైన, పోషకమైన ఆహారాన్ని వారిని తినేలా చూడండి. పాలు, ముదురు ఆకుకూరలు, కొవ్వు చేపలు, సూర్యరశ్మి పుష్కలంగా ఆహార వనరులకు ఉదాహరణలు. అధిక బరువు, ఊబకాయం సమస్యలను నివారించడానికి, తగ్గించడానికి వారు క్రమం తప్పకుండా వ్యాయామంలో పాల్గొనేలా చూడాలి.

ఎముకలు ఆరోగ్యంగా, బలంగా ఉండటానికి ఏరోబిక్ వ్యాయామాలు, కొన్ని బరువు మోసే వ్యాయామాలు ముఖ్యమైనవి. అధిక బరువుతో అభివృద్ధి చెందుతున్న పిల్లలకు వెంటనే చికిత్స చేయకపోతే చిన్న గాయాలు చాలా దారుణంగా మారతాయి. పిల్లవాడు ఆరోగ్యంగా తింటున్నాడని, తగినంత కాల్షియం, విటమిన్ డిని పొందాడని, క్రీడలు ఆడుతున్నప్పుడు రక్షితంగా ఉండేలా చూడండి. ఈ అంశాలు మస్క్యులోస్కెలెటల్ డిజార్డర్‌లను నివారించడంలో సహాయపడతాయి.

హోం మంత్రిని కలసిన సామ సుందర్‌రెడ్డి



నవతెలంగాణ - సంతోష్ నగర్

తెలంగాణ రాష్ట్ర హోం మంత్రి మహమ్మద్ అలీని బుధవారం ఇంచార్జి సామ సుందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సామ సుం దర్‌రెడ్డి హోం మంత్రిని శాలువాతో ఘన ంగా సత్కరించి.. బతుకమ్మ వేడుకలకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ బంగారు తెలంగాణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అని అన్నారు. ఏ రాష్ట్రంలోని లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకమైన పథకాలను చేపడుతున్నారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ స్వప్న సుందర్ రెడ్డి, పార్టీ శ్రేణులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు దసరా లక్కీడ్రా ఆఫర్



నవతెలంగాణ - హయత్‌నగర్

ఆర్టీసీ ప్రయాణికులకు దసరా పండుగ సందర్భంగా లక్కీ డ్రా నిర్వహించి.. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని హయత్ నగర్ 1, 2 డిపో మేనేజర్లు విజయ్, శ్రీనివాసరావులు తెలిపారు. ఈ మేరకు బుధవారం లక్కీ డ్రా బాక్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల18 నుండి 30వ తేదీ వరకు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించిన ప్రయాణికులకు ప్రతి రీజియన్‌కు ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలకు మొత్తం 110 మందికి ఒక్కొక్కరికి రూ. 9900ల చొప్పున 11 లక్షల నగదు బహుమతులను సంస్థ అందించనున్నట్లు వివరించారు. కావున ప్రయాణికులందరూ టికెట్ వెనుక పేరు, మొబైల్ నెంబర్ రాసి లక్కీ డ్రా బాక్స్‌లో టికెట్స్ వేయాలని సూచించారు.

మున్సిపల్ కార్మికుల సేవలు ఎనలేనివి



- కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్

నవతెలంగాణ - తుర్కయంజాల్

మున్సిపల్ కార్మికుల సేవలు ఎనలేనివని కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ కొనియాడారు. దసరా పండుగను పురస్కరించుకొని మున్సిపల్ సిబ్బందికి బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తమ సొంత ఖర్చుతో మున్సిపల్ సిబ్బందికి బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జవాన్ పంది మురళి, వాటర్ మెన్ బాలయ్య, యాదగిరి, ఎలక్ట్రిషన్ ముత్యాలు, టోనీ, మున్సిపల్ కార్మికులు పంది మంజుల, గడ్డం జయమ్మ, సత్యమ్మ, పోచయ్య, నరేష్, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఘనంగా లక్ష తులసి పుష్పార్చన



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు 4వ రోజు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితుల పర్యవేక్షణలో బుధవారం ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్యాలు, సుప్రభాత సేవ, తిరువారాధన, సహస్ర నామార్చన, స్వర్ణ పుష్పార్చన ఉత్సవమూర్తులకు అభిషేకం, కుబేర హోమం, లక్ష తులసి పుష్పార్చన, హనుమంత్ వాహనంపై తిరువీధి ఉత్సవం, శ్రీవారి కల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం, సాయంత్రం తిరువీధి ఉత్సవం, యాగశాల నందు మూల మంత్ర హోమములు, రాత్రి 9:30 గంటలకు పవళింపు సేవ తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను వేద పండితుల నేతృత్వంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కే. లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి పి.సత్యనారాయణ, కో-చైర్మన్ కేఎల్ గణపతి, వైస్ చైర్మన్లు జగదీష్ కుమార్, పాపారావు, కే .సత్తయ్య, కోశాధికారి కే. శ్రీధర్, సంయుక్త కార్యదర్శి పి. శ్యామల, సహాయ కోశాధికారి కే. రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్ కుమార్ గౌడ్, వెంకటేశ్వరరావు, రమేష్ బాబు, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గాడ్గే రజక సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ - నాగోల్

గాడ్గే రజక సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ కమ్యూనిటీ హాల్లో బుధవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బీఎన్‌రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెదవురే బ్రహ్మయ్య, రాములు, వెంకటయ్య, నగేష్, రేణుక, గీత, ప్రేమలత పాల్గొన్నారు.

యాదవ సంఘానికి అండగా ఉంటా..



- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - నాగోల్

యాదవ సంఘం సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నాగోలు డివిజన్‌లో బుధవారం జరిగిన నాగోల్ యాదవ సంఘం ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. పాడి పరిశ్రమ అభివృద్ధిలో భాగంగా అర్హులైన యాదవ సోదరులందరికీ పాడి పశవులను అందించి..పాడి పరిశ్రమ అభివృద్ధికి తోడ్పడతానని భరోసా ఇచ్చారు. పశువుల కోసం ఆసుపత్రిని కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందరికీ అందేలా చూస్తానని అన్నారు. ప్రతి యాదవ సోదరులు మనస్ఫూర్తిగా బీఆర్ఎస్‌ను బలపరుస్తూ.. కారు గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మల్లేష్, కర్మన్ఘాట్ హనుమ దేవాలయం మాజీ చైర్మన్ ఈశ్వరమ్మ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, కిరణ్ యాదవ్, యాదవ సంఘం ప్రతినిధులు సతీష్ యాదవ్, కిరణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మందకృష్ణ మాదిగ పోరాటం అనితర సాధ్యమైనది



నవతెలంగాణ - చైతన్యపురి/ ఎల్బీనగర్

ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటం అనితర సాధ్యమైనదని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు. మందకృష్ణ మాదిగ తలపెట్టిన విశ్వరూప మహాసభ పాదయాత్రలో భాగంగా అలంపూర్ నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేస్తూ మహేశ్వరం నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా బుధవారం స్వాగతం పలికి..శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ వర్గీకరణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్నారని కొనియాడారు. స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లెంకి ధన్ రాజ్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బాకీ జాను, ఇమ్రాన్ అలీ, కనుముల సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం మహేశ్వరం నియోజక వర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ గ్రామంలో ఉన్న శివాలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ ఎర్ర జైహింద్, కొలను కృష్ణ రెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, ఇక్కే కొండల్, నర్సింహా చారి, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే మంచిరెడ్డి



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హామీ ఇచ్చారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని జన చైతన్య కాలనీ 21వ వార్డులో 10 రోజుల నుంచి నీరు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ విషయాన్ని బుధవారం స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు కొత్త కురుమ కార్తీక్, కొంతం యాదిరెడ్డి, జొన్నాడ వెంకట్ రెడ్డి, బొక్క బాల్ రెడ్డి, ఎర్రగుంట వెంకటేశ్వర్ రెడ్డి, సాయి కుశాల్, రాగి పని చందు తదితరులు ఉన్నారు.

లలితా దేవిని దర్శించుకున్న మంత్రి సబితమ్మ



నవతెలంగాణ - బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడ గ్రామంలోని దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా లలితాదేవి అవతారంలో ఉన్న అమ్మవారిని బుధవారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు సంరెడ్డి స్వప్న వెంకట్ రెడ్డి, బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి పాల్గొన్నారు.

'తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే'



నవతెలంగాణ - ముషీరాబాద్

మళ్లీ మన రాష్ట్రంలో ఎగిరేది గులాబీ జెండానే, కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోత 'న్నారని భారత్ జాగతి ముషీరాబాద్ కన్వీనర్ పరకాల మనోజ్ కుమార్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరు ఎన్ని మత కుల రాజకీయాలు చేసినా మళ్లీ మన తెలంగాణలో గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు అన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ యువ నాయకులు ముఠా జై సింహ ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందుతారని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాలను నిస్వార్థంగా వారు ఏ పార్టీకి చెందిన వారైనా వారికి అందించే నాయకుడు మన ముఠా గోపాల్ అని కొనియాడారు.

స్మార్ట్ ఫోన్‌ను విడుదల చేసిన ఐటెల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

స్మార్ట్ ఫోన్ మార్కెట్‌లో గణనీయమైన 50 శాతం వాటాను 15కే కంటే తక్కువ ధర గల విభాగం కలిగి ఉందని, ఐటెల్ ఎస్23 ప్లస్ విడుదలతో తాము ఒక సాహసోపేతమైన ప్రయాణాన్ని ప్రారంభించినట్లు ఐటెల్ ఇండియా సీఈవో అరిజీత్ తలపాత్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విప్లవాత్మక ఫీచర్‌లతో వినియోగ విధానాలలో గణనీయమైన మార్పును ప్రతిబింబిస్తుందన్నారు.అత్యాధునిక ఫీచర్లు, స్టైలిష్, సౌందర్యం, సాంకేతికతతో సంపూర్ణమైన ఆవిష్కరణలను చేపట్టిందన్నారు. ఐటెల్ దేశంలో రెండవ అతిపెద్ద సేవా నెట్‌వర్క్‌ను కలిగి ఉందని, కస్టమర్ల విశ్వసనీయ మద్దతును పొందేలా చేస్తుందన్నారు.ధర, లభ్యత స్మార్ట్ ఫోన్ బ్యాంక్ ఆఫర్‌లతో రూ.12,999 ధరతో లభిస్తుందని, ఎలిమెంటల్ బ్లూ, లేక్ సియాన్ అనే రెండు అద్భుతమైన రంగులలో లభిస్తుందని, ఐటెల్ ఎస్23 ప్లస్ ఆన్‌లైన్ విక్రయం అమెజాన్ ఇండియాలో ప్రత్యేకంగా జరుగుతుందని ఆయన తెలిపారు

'మేడ్చల్' ప్రజలు చాలా చైతన్యవంతులు

- కుల మతాలకతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగుతోంది
- ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు
- గుండ్లపోచంపల్లిలో ప్రజా ఆశీర్వాద సభ



నవతెలంగాణ - మేడ్చల్

సాగు,తాగునీరు రంగంలో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. 20 ఏండ్ల కిందట తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు ఆనాటి నాయకులు నవ్వులాటగా చూశారని అన్నారు. బుధవారం మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారి 44 పక్కన మంత్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ పోరాట సమయంలో ఆనాటి కాంగ్రెస్ నాయకులు ఉద్యమానికి కలిసి రాకపోగా అనేక అవహేళనలు,అవమానాలు చేశారని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు.ప్రజలను చైతన్యవంతులను చేస్తూ గొప్పగా 15 సంవత్సరాలు ఉద్యమాన్ని చేశామని తెలిపారు. ఉద్యమ సమయంలో రాష్ట్రంలో సక్రమమైన కరెంటు,సాగు, తాగు నీరు లేవని ప్రజలు బ్రతకడానికి సైతం ముంబయి లాంటి మహానగరాలకు పాలమూరు జిల్లా ప్రజలు వలస వెళ్లారని చెప్పారు..భూదాన్ పోచంపల్లి గ్రామంలో ఏడుగురు చేనేత కార్మికులు ఒకేరోజు ఆత్మహత్యా చేసుకున్నా నాటి ముఖ్యమంత్రిని జోలేపట్టి అడిగిన వారికి ఆర్థిక సహాయం చేయకుండా దుర్మార్గమైన పాలన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా నాడు గుర్తించబడ్డారన్నారు.

మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని వెల్లడించారు. ఇదిలా ఉండగా సీఎం కేసీఆర్ సభ స్థలానికి చేరుకోగానే ప్రాంగణానికి చివరగా ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున వెళ్లిపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా సీఎం సమావేశానికి ప్రయివేటు స్కూల్ బస్సులలో బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తరలించడం పట్ల ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, కుర్మయ్య గారి నవీన్ కుమార్, ఎమ్మెల్యే కెపీ వివేకానంద గౌడ్,మేయర్లు,బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి మహేందర్ రెడ్డి, మల్కాజ్ గిరి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ అభ్యర్థి బండారి రాజిరెడ్డి, మేయర్లు, మున్సిపల్ చైర్మన్లు,జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందా రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.



యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



- ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహా సభలను విజయవంతం చేయాలి
- ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి, మహా సభల ఆహ్వాన సంఘ చైర్మెన్ కృష్ణ ప్రసాద్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

నిర్మాణం, పోరాటంతో పాలకుల యువజన వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఏఐవైఎఫ్ హైదరా బాద్ జిల్లా మాజీ కార్యదర్శి, మహా సభల ఆహ్వాన సంఘ చైర్మెన్ కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహా సభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29, 30వ తేదీలలో హిమాయత్ నగర్ లోని తెరాపంత్ భవన్ లో జరగనున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర 2వ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రం, దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న దుర్మార్గపు నేతలలో కేసీఆర్, నరేంద్ర మోడీ ప్రథములని విమర్శించారు. జీడీపీ వద్ధి రేటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నష్ట పరిచారని, దేశ వనరులను అంబానీ, ఆదానీలకు ధారాదత్తం చేసి కుటిల నీచ రాజకీయాలకు తెరలేపారనిధ్వజమెత్తారు. ఈ తరుణంలోనే రాష్ట్ర, దేశ సమగ్రత, అభివద్ధిని ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఏఐవైఎఫ్ నిరంతరం పోరాటాలు సల్పిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ నేర్లకంటి శ్రీకాంత్, కనుకుంట్ల శంకర్, యుగంధర్, నేతలు సత్య ప్రసాద్, మొగిలి లక్ష్మణ్, నానబాల రామకష్ణ, నాగుల్ మీరా, ఉపేందర్, మాజీద్, తెలంగాణ శ్రామిక మహిళా ఫోరం కన్వీనర్ పి.ప్రేమ్ పావని తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అధిష్టానం మా అభిప్రాయాన్ని తీసుకోవాలి



- బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు, ఉద్యమకారుల విజ్ఞప్తి

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

బీఆర్ఎస్ పార్టీ గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కేటాయింపులో తమ అభిప్రాయాన్ని పార్టీ అధిష్టానం తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేమ్ సింగ్ రాథోడ్, సంతోష్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు మమతా సంతోష్ గుప్తా, పరమేశ్వరి సింగ్, రామ్ చందర్ రాజు ముదిరాజ్, ఆల పురుషోత్తంలు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆదర్శనగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టిక్కెట్ ను అధిష్టానం ఆలస్యం చేయడంతో నాయకుల్లో కార్యకర్తల్లో అయోమయం నెలకొందన్నారు. ఈ విషయంపై సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ దృష్టి సారించాలన్నారు. అధిష్టానం ఎమ్మెల్యే టిక్కెట్ ప్రకటించక ముందే ఎవరికి వారే టిక్కెట్ వచ్చిందని కొంతమంది నాయకులు సామాజిక మాధ్యమాల్లో చెప్పుకోవడంతో కార్యకర్తలలో గందరగోళం పరిస్థితి నెలకొందన్నారు. సీఎం కేసీఆర్ జోక్యం చేసుకొని పరిష్కరం చూపాలని కోరారు. గోషామహల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజాసింగ్ తొమ్మిదేండ్లుగా ఎలాంటి అభివృద్ధి చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని చెప్పారు. దీంతో గోషామహల్ నియోజకవర్గంలోని ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం త్వరగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించాలని కోరారు. ప్రజల ఆదరణ ఉన్న వారినే ప్రకటించాలన్నారు. అభ్యర్థిని ప్రకటించే ముందు సీనియర్ నాయకులు, ఉద్యమకారుల అభిప్రాయాన్ని పార్టీ అధిష్టానం తీసుకోవాలని సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను కోరారు. ఈ ఎన్నికల్లో గోషామహల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాంతి దేవి, బేజిని శ్రీనివాస్ , సురేష్ ముదిరాజ్, రమేష్ గుప్తా ,నాగరాజు గుప్తా, సతీష్ గౌడ్, జగదీష్ పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సమిష్టిగా కృషి చేయాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కార్యకర్తల సమిష్టిగా కషి చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. రాంనగర్ రిసాల గడ్డలో, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిరిగిరి శ్యామ్ నివాసంలో రాంనగర్ మాజీ కార్పొరేటర్ వీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చారు. సమావేశానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, వి శ్రీనివా సరెడ్డి హాజరై మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తను ఉద్యమ నాయకుని కలుపుకొని పనిచేస్తామన్నారు. అభివద్ధి సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు తొలి మెట్టన్నారు. కార్యకర్తల మధ్య ఎటువంటి భేదాభిప్రాయాలు లేవని, ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. తన హయాంలోనే ముషీరాబాద్ అభివృద్ధి పథంలో ముందుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ రావులపాటి మోజస్, కార్యదర్శి దామోదర్ రెడ్డి, రేషం మల్లేష్, నేత శీను, సిరిగిరి కిరణ్, జావిద్ ఖాన్, కల్వ గోపి, సుధాకర్ గుప్తా, కొండమడుగు మధు, బిక్షపతి యాదవ్, శంకర్ ముదిరాజ్, బాలరాజ్, లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్, వహీద్ అలి, తదితర నాయకులు పాల్గొన్నారు

శ్రీ విరాట్ విశ్వకర్మ ఫెడరేషన్ అంబర్‌పేట కార్పెంటర్ వింగ్ అధ్యక్షులుగా బలరాములు



నవతెలంగాణ-అంబర్‌పేట

ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ అండ్ యూత్ ఫెడరేషన్ అంబర్‌పేట కార్పెంటర్ వింగ్ అధ్యక్షులుగా పటేల్ నగర్‌కు చెందిన తాటోజి బలరాములు చారి నియమితులైనారు. బుధవారం ఫెడరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ఇన్‌చార్జ్ మాదారము శ్రీనివాస్ చారి (శ్రీశైలము చారి), రాష్ట్ర కార్యదర్శి సేనా లక్ష్మణ చారి, జాతీయ కార్యదర్శి జగదీశాన్ ఆచారి, లక్ష్మణ చారి హైదరాబాద్ సహకారదర్శి బీ లక్ష్మణ్ చారి, సింగోజు నరేందర్ అంబర్‌పేట్ ప్రధాన కార్యదర్శి, డి ఎల్లయ్య చారి, అంబర్‌పేట డివిజన్ ఉపాధ్యక్షులు జాతీయ వ్యవస్థాపకులు అర్నాజి జైన్ కుమార్ చారి, సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాటోజి బలరాం చారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు విశ్వకర్మల ఐక్యత కోసం, విశ్వకర్మ కార్పెంటర్ సోదరుల హక్కుల కోసం, కార్పెంటర్ వృత్తి చేస్తున్న వారందరికీ గవర్నమెంట్ నుంచి వస్తున్న ప్రయోజనాలను, లోన్లు, వృత్తి చేస్తున్న వారికి పెన్షన్లు తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు.



అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఖగోళ శాస్త్రం, స్పేస్ సైన్స్ టెక్నాలజీ రంగంలో ప్లానెటరీ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక కార్యదర్శి, డైరెక్టర్‌గా ఎన్.రఘునందన్ కుమార్‌ను రెండు దశాబ్దాలుగా గుర్తించడం జరిగిందని తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షులు అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ్ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అబ్దుల్ కలాం 92వ జయంతి వేడుకలలో భాగంగా ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డును ఎన్.రఘునందన్ కుమార్‌కు అందజేసినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ మహమ్మద్ అక్తర్ అలీ, జాయింట్ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కలిసి శాలువాతో సత్కరించి, జ్ఞాపికతో పాటు అవార్డును రఘునందన్ కుమార్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త జక్కుల విజ్ఞత, కో-ఆర్డినేటర్లు ఎం.కామరాజు, కాశమోని శ్యామ్ రావు ముదిరాజ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో బీసీలకు అన్యాయం

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇటీవల బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, బీసీలకు సంబంధించిన ఏ అంశాన్ని చేర్చకపోవడం బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు చట్టసభలు, రిజర్వేషన్లు, బీసీల సమగ్ర కుటుంబ సర్వే, బీసీ రిజర్వేషన్ల పెంపు అనే విషయాలను మ్యానిఫెస్టోలో చేర్చకపోవడం అన్యాయమన్నారు. ఈ మ్యానిఫెస్టోలో కేవలం ఓటర్లను ఆకర్షించే రాయితీలు, సబ్సిడీల వరకే పరిమితం చేసి, మెజార్టీ ప్రజలకు సంబంధించిన ఆకాంక్షలు, విధానాలు లేకపోవడం దురదృష్టకరమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఊదర గొట్టి బీసీలకు తామే ఎక్కువ సీట్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, తాను ప్రకటించిన 55 స్థానాలలో బీసీలకు కేవలం 12 స్థానాలు కేటాయించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అలాగే ఈ 12 స్థానాల్లో కాంగ్రెస్‌కు కనీస బలం లేని ఓడిపోయే స్థానాలైన పాతబస్తీలో నాలుగు సీట్లను కేటాయించి, బీసీలను అవమానించిందన్నారు. రాహుల్ గాంధీ బీసీ కులగణన చేపడతామని, బీసీ మహిళ బిల్లు, బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని, బీసీలకు సానుకూలంగా మాట్లాడుతుంటే, ఇంకొక వైపు ఇక్కడి కాంగ్రెస్ నేతలు అధిష్టానాన్ని తప్పుదోవ పట్టించి, గెలుపు గుర్రాల పేరుతో రెడ్డి, వెలమలకే, బీఆర్ఎస్ పార్టీ లాగానే ఎక్కువ స్థానాలు కేటాయించి సామాజిక న్యాయాన్ని తుంగలోకి తొక్కారని మండిపడ్డారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూదాని సదానందం, రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ఈడిగ శ్రీనివాస్ గౌడ్, బూడిద మల్లికార్జున్ యాదవ్, గూడూరు భాస్కర్ మేరు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవిగా మహంకాళి అమ్మవారు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రుల్లో నాలుగో రోజు అన్నపూర్ణా దేవిగా మహంకాళి అమ్మవారిని అలంకరించారు. నవరాత్రులలో హెూమాలలో గణపతి హెూమం , నవగ్రహ హెూమం , రుద్ర హెూమం , శ్రీసూక్త ,మన్యుసూక్త, దుర్గాసూక్త హెూమాలు, చండి నావర్ణమూల మంత్రం , మంటప దేవాత హెూమాలు , ప్రతీరోజు అవతారము విశిష్టత తెలుపుతూ హెూమాలు చేస్తారు, ఈ హెూమాలు తాత భట్ల కిరణ్ కుమార శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వై శంకర్ గౌడ్ ,చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మెన్ గడ్డం లక్ష్మణ్ గౌడ్ , ఛీఫ్ అడ్వైజర్ దుర్గా ప్రసాద్ రెడ్డి , పి గిరిధర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ రంగంపల్లి రాజు , జనరల్ సెక్రెటరీ బింది మల్లికార్జున్ గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్, సెక్రటరీ చెంగలి సుధాకర్, అర్గనైజింగ్ సెక్రటరీ దొమకొండ కిశోరె, వాలంటీర్లు కోటం అనిల్ కుమార్ ,పి వెంకటేశ్ గౌడ ,డి మహెష్ గౌడ్ ,దేవుని లక్ష్మణ్ణ ,జలందర్ , మహేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ కుంట మైసమ్మ ఆలయంలో దేవి శరన్న రాత్రి ఉత్సవాలకు రావాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బాగ్ అంబర్‌పేట కార్పొరేటర్ బి పద్మ వెంకట్ రెడ్డిలకు ఆహ్వానపత్రికను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కోట్ల శివకుమార్, కోట్ల కిరణ్, సుబ్రహ్మణ్యం శర్మ, గౌరీ శంకర్, జయశంకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-అంబర్‌పేట

'31న విశ్వజన కళామండలి 45వ వార్షికోత్సవం'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

విశ్వజన కళామండలి 45వ వార్షికోత్సవం గద్దరన్న నివాళిగా 45 పాటల బహుజన స్వరార్చన కార్యక్రమాన్ని ఈ నెల 31వ తేదీన రవీంద్రభారతిలో నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటి తెలిపింది. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ అంబేద్కర్ వాది, సీనియర్ జర్నలిస్టు జె.బి.రాజు, టివైఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు టి.రాజు, కళామండలి వ్యవస్థాపకులు మాస్టర్ జీ, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.విరాహత్ అలీ తదితరులు కలిసి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మనిషి మనిషిగా బతికే వాతావరణం కల్పించిన అంబేద్కర్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. బహుజనులకు రాజ్యాధికారం అనే అంశంపై ప్రజా గాయకుడు గద్దర్ ఎంతో కషి చేశారని గుర్తు చేశారు.రాష్ట్రంలో మెజార్టీగా ఉన్న బడుగు బలహీన వర్గాలపై గద్దర్ ఎన్నో పాటలు రచించి ఆడి, పాడారన్నారు.అంబేద్కర్, పెరియార్, పూలే, గద్దర్ తదితర ప్రముఖులకు నివాళిగా 45 పాటలను అంకితం చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు.31వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రవీంద్రభారతిలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విశిష్ట అతిథులుగా మాజీ చీఫ్ సెక్రటరీ కాకి మాధవరావు, రిటైర్డు హైకోర్టు జడ్జి జస్టిస్ వి.ఈశ్వరయ్య, కొలకలూరి ఇనాక్, బుర్రా గోవర్ధన్, చిక్కా రామదాను, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ ఇంద్రవెల్లి రమేష్, డప్పు కళాకారుడు అందె భాస్కర్, తెలంగాణ రాష్ట్ర జేఏసీ చైర్మన్ కోలా జనార్దన్, నత్యకారుడు అమత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఏక్త పార్టీ తొలి జాబితా విడుదల



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

వచ్చే శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ప్రజా ఏక్తా పార్టీ 15 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ ప్రకటించారు. బుధవారం గౌలిగూడలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన అభ్యర్థుల వివరాలు వెల్లడించారు. జంటనగరాలతో పాటు తెలంగాణలోని పలు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం 'ప్రెషర్ కుక్కర్' గుర్తు కేటాయించిందని తెలియజేశారు. గోషామహల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నట్టు బోనాల శ్రీనివాస్ వెల్లడించారు. వివిధ నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. నరేశ్ దుప్పట్ల(దుబ్బాక), బి.దిలీప్(మెదక్), ఎస్.రవీంద్రనాథ్(ముషీరాబాద్), వి.నర్సింగ్రావు(కార్వాన్), బోనాల శ్రీనివాస్ (గోషామహల్), నరేశ్ గౌడ్(లాల్ బహదూర్ నగర్), ముఖేశ్ మేరు (భువనగిరి), పద్మజా గడ్డం (కుత్బుల్లాపూర్), ధర్మేంద్ర తివారి(ఉప్పల్), రమేశ్(నల్గొండ) వెంకటయ్య (నాగర్ కర్నూల్), సర్దార్ గురుదయాల్ సింగ్(సనత్ నగర్), ఓంప్రకాశ్ శర్మ(రాజేంద్రనగర్), బి.దీపిక (చాంద్రాయణగుట్ట), ఇప్పతి ఆంజనేయులు(మహబూబ్ నగర్), తదితరులు పోటీ చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా కామన్ సింబల్ కేటాయించిన ఎన్నికల కమిషన్‌కు ఆయన కతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో పార్టీ నేతలు ఎంకే నరేందర్, నరేశ్, దామోదర్ శర్మ,దేవ్,రాజు,తదితరులు పాల్గొన్నారు



ఘనంగా శ్రీ శరన్నవరాత్రి వేడుకలు లంగర్ హౌస్ డివిజన్‌లోని పెన్షన్ పురాలో బీజేఆర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి రాజేశ్వరరావు ఆధ్వర్యం లో శ్రీ శరనవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నవతెలంగాణ-సిటీబ్యూరో

ముషీరాబాద్ బీజేపీ సీటు ప్రఫుల్ రామ్ రెడ్డికి కేటాయించాలి

- తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన జేఏసీ కో కన్వీనర్ పాతదొడ్డి తులజా రెడ్డి



నవతెలంగాణ - ముషీరాబాద్

ముషీరాబాద్ బీజేపీ టికెట్ రాష్ట్ర ఉద్యమకారుడు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డికి కేటాయించాలని తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన జేఏసీ కో కన్వీనర్ పాతదొడ్డి తులజా రెడ్డి డిమాండ్ చేశారు. చిక్కడపల్లిలోని కార్యాలయంలో ప్రఫుల్ రామ్ రెడ్డికి మద్దతుగా బుధవారం ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాతదొడ్డి తులజా రెడ్డి హాజరై మాట్లాడుతూ. స్వరాష్ట్ర సాధనకై ఉద్యమకారులు రెండు దశాబ్దాలుగా ఉద్యమించారన్నారు. వంటావార్పు సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్, వివిధ రకాల సమ్మెలతో నీళ్ల నిధులు నియామకాలను కొల్లగొడుతున్న ఆంధ్ర పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించి అధికార పార్టీలను కదిలించారన్నారు. అటువంటి ఉద్యమ నాయకులకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు 10 శాతం ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ఉద్యమ సమయం నుంచి అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజలకు సేవ చేస్తున్న తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డికి బీజేపీ ముషీరాబాద్ టికెట్ కేటాయించాలని కోరారు. బీజేపీ కార్పొరేటర్ల గెలుపులో కీలక పాత్ర వహించారని అటువంటి ఉద్యమ నాయకుని విస్మరించరాదని బీజేపీ ఉద్యమ నాయకులకు సముచిత స్థానం కల్పిస్తుందని నిరూపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు తుమ్మల ప్రఫుల్ రామ్ రెడ్డి, తెలంగాణ అమరుల ఆశయ సాధన జేఏసీ వైస్ చైర్మెన్ రాంబాబు, తెలంగాణ బీసీ వికాస సమితి రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు, ఎస్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 129 సూరారం డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన 50 మంది బుధవారం ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ నివాసం వద్ద వారి కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి, శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి బి.ఆర్.ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీను, నాయుడు, దుర్గ ప్రసాద్, పెద్ది రాజు, తేజ, వెంకట్ రావు, చోటు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తనిఖీలో పట్టుబడ్డ నగదు రూ. 4,50,000



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో బుధవారం నేరేడ్‌మెట్ పోలీసుల వాహనాలను తనిఖీలు ముమ్మరం చేశారు. నేరేడ్‌మెట్ సీఐ శివ కుమార్ ఆధ్వర్యంలో సైనిక్ పురి చౌరస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా, ఓ కారులో నాలుగు లక్షల 50 వేలు(4,50,000) లభించింది. దీనికి సంబంధించి సరైన ధ్రువ పత్రాలు చూపకపోవడంతో అట్టి నగదును సీజ్ చేసినట్లు సీఐ తెలిపారు. వాహనాల తనిఖీల్లో ఎస్సై, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల అలసత్వంకు ఖరీదు ప్రజల ప్రాణం



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

గాజులరామరం డివిజన్ సర్వే నెంబర్ 342,329 లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయకుండా అధికారుల అలసత్వం వహించడం వల్ల అమాయక ప్రజలు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని కొన్ని సందర్భాల్లో ప్రాణాలు సైతం పోగొట్టుకుంటున్నారని కుత్బుల్లాపూర్ మండల సీపీఐ కార్యదర్శి ఈ. ఉమా మహేష్ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. ఈ మేరకు జగద్గిరిగుట్టలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కబ్జాదారులు ప్రజలకు మీస్థలానికి ఏమికాదు అధికారులు కూల్చివెయ్యారని మాయమాటలు చెప్పి పేద ప్రజల దగ్గర నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. కబ్జాదారులు ఇండ్లను కట్టుతుంటే రెవెన్యూ అధికారులు పునాదులు కూల్చివేసి కబ్జాదారులను కటకటాల్లోకి వేసి ఉంటే తాజాగా జరిగిన సంఘటనలో జంగపురి లాంటి నిరుపేద చనిపోయే వాడు కాదని విమర్శించారు. ఒక వ్యక్తి మరణించాడు కాబట్టి తెలిసిందని కానీ తెలియకుండా అనేక అరాచకాలు జరుగుతున్నాయని అక్కడి ప్రజలు బహిరంగంగా చెప్పలేక పోతున్నార న్నారు. ఇలాగే కొనసాగితే గాజులరామా రం అరాచకాలకు అడ్డాగా మారి శాంతి భద్రతల సమస్యలకు నిలయంగా మారుతుందేమో అని భయాన్ని వ్యక్తపరుస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అలసత్వం వీడి ముందుగా కబ్జాదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని మోసపోయిన బాధితులకు పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారుల పై యాదిరెడ్డి బండ వాసులు దాడి చెయ్యడం హేయనియ మని నిందితులను పోలీసులు కఠినంగా శిక్షించాలని ఎవ్వరి ఒత్తిడికి తలొగ్గకుండా పనిచెయ్యాల ని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

గాంధీనీ భారీ మెజార్టీతో గెలిపించాలి



- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తన కార్యాలయంలో, డివిజన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, డివిజన్ కమిటీ, అనుబంధ కమిటీ సభ్యులతో సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. మన ఆల్విన్ కాలనీ డివిజన్ మహిళలు బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటారని అన్నారు. ఇకముందు కూడా ఇలాగే పనిచేసి మన శేరిలింగంపల్లి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గాంధీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సమ్మారెడ్డి, మహిళా నాయకురాళ్లు, పార్టీ కార్యకర్తలు, అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాయల్ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్‌లోని రాయల్ డిగ్రీ కళాశాలలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయయ వస్త్రాలు ధరించి ఆటపాటలతో కళాశాల ప్రాంగణంలో సందడి చేశారు. బతుకమ్మ పండుగ పురస్కరించుకొని తెలంగాణ సంప్రదాయాలు ప్రతిబింబించేలా పల్లెదనం ఉట్టిపడేలా వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ నీవు బతుకుతూ మమ్మల్ని బతికించమని ప్రకృతి నుంచి సేకరించిన వాటిని తిరిగి నీటిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ ప్రకృతి మనకు జీవనాధారం అని ప్రకృతి మనకు మేలు చేకూరుస్తాయని అందుకే ఈ బతుకమ్మను సాంప్రదాయంగా జరుపుకుంటామన్నారు. అనంతరం అందమైన బతుకమ్మలను తయారుచేసిన విద్యార్థినిలకు ప్రోత్సాహకంగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు జి.రమేష్ బాబు, ఎస్.వెంకట్ రెడ్డి, సి.హెచ్.గోవిందరెడ్డి, కె.రామకృ ష్ణ, జయశంకర్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ మేనక పాటిల్, అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తాం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్స్ కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కమిటీ సభ్యులతో, రోబోయే సర్వోత్రిక ఎన్నికల సందర్భంగా బూత్ స్థాయి కమిటీ నిర్వహణ గురించి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నేషనల్ జాయింట్ సెక్రటరీ చరిత కొనకల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ యాదవ్ మాట్లాడుతు రాబోయే ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ హామీలను రేపటి నుంచి ప్రజలోకి తీసుకువెళతామని తెలిపారు. డివిజన్‌లో డోర్ టూ డోర్ కాంపెయిన్ మొదలుపెడతాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్స్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గంలో గత ఐదేండ్ల కాలంలో ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు చేసిన అభివృద్ధి పనులు చూసి ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి హనుమంత రావును భారీ మెజారిటీతో గెలిపించాలని మైనంపల్లి వాణి హనుమంతరావు కోరారు. బుధవారం ఆమె మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌తో కలిసి బుధవారం డివిజన్ పరిధిలోని తుర్కపల్లి, బంధం బావి, ఏ ఆర్ కే హెూమ్స్, రైల్వే ఎంప్లాయిస్ కాలనీలలో గడప గడపకు తిరుగి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతూ ప్రజలను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ..ఈ ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, నిమ్మ అశోక్ రెడ్డి, కృష్ణ గౌడ్, శ్రీశైలం యాదవ్, శంకర్, శశికళ పాల్గొన్నారు.

'లగ్జరీ బ్రాండ్ రెస్టీ ఫర్నీచర్' ప్రారంభం



- లగ్జరీ ఫర్నీచర్‌కి కేరాఫ్‌గా హైదరాబాద్

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే లగ్జరీ ఫర్నీచర్ స్టోర్‌లలో ఒకటైన బెస్పోక్ లగ్జరీ ఫర్నీచర్ బ్రాండ్ ఇప్పుడు గచ్చిబౌలిలో అందుబాటులోకి వచ్చింది. ఏఐజీ హాస్పిటల్ సమీపంలోని గచ్చిబౌలిలో విశాలమైన ఫర్నీచర్ స్టోర్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా హైడ్ స్టూడియో నిర్వహకులు ప్రమోద్ కేసాని, సరితా కేసాని మాట్లాడుతూ విలాసవంతమైన గహలంకరణ ఉత్పత్తులను నగరవాసులకు అందుబాటు లోకి తీసుకొచ్చేందుకు ఈ స్టోర్‌ని గచ్చిబౌలిలో ప్రారంభిస్తు న్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం వేగంగా అభివద్ధి చెందుతున్న నగరాల్లో ప్రముఖ స్థానంలో ఉందని, ఈ కారణంగానే ఇక్కడ ప్రజలకు అందుబాటులోకి రావాలని తాము స్టోర్‌ని ఏర్పాటు చేశామన్నారు. రెస్టీ ఎండీ జయచంద్ర మాట్లాడుతూ రెస్టీ ఫర్నీచర్ వారి మెటీరియల్ ప్రీమియం నాణ్యత, టైమ్‌లెస్ డిజైన్‌లు, వెరైటీ స్టైల్స్, అద్భుతమైన డిజైన్ చెకు చెదరని ఫర్నీచర్‌ను ఉత్పత్తి చేయడంలో బ్రాండ్ విషయంలో స్పష్టంగా కనిపిస్తుంది. సోఫాలు, డైనింగ్ సెట్స్, కాఫీ టేబుల్‌లు, ఫర్నీచర్ అలంకార ఉత్పత్తులను ఇక్కడ ప్రత్యేకంగా డిజైనర్ ఔత్సాహికులు ఆర్కిటెక్ట్లు గహ యజమానుల ఆకాంక్షల నెరవేరుస్తూ ఈ స్టోర్‌ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరి అభిరుచికి తగిన విధంగా ఇక్కడ ఉత్పత్తులు లభ్యమవుతాయని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సునీల్ దంతాలు తెలిపారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కొలన్ హన్మంత్ రెడ్డికి పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించడంతో.. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గంలోని వివిధ కాలనీలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హన్మంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలపడంతో పాటు తమ పూర్తి మద్దతు ఉంటుందని వాగ్దానాలు చేస్తున్నారు. అదే సమయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఇతర పార్టీల నేతలు సైతం కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి కొలన్ బరిలో నిలవడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా గెలుస్తుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు.. నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడే కొలన్ రెడ్డికే తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలుపుతుండటం కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్‌ను పెంచుతోంది.



రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని బుధవారం ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మెన్ నందికంటి శ్రీధర్ ప్రగతి భవన్‌లో కలిశారు.

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

శక్తి మహిళా మండలి ఆధ్వర్యంలో అన్నదానం



- ఏంబీసీ చైర్మెన్ నందికంటి

నవతెలంగాణ-మల్కాజిగిరి

దేవి నవరాత్రి వేడుకల సందర్భంగా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శక్తి మహిళా మండలి అధ్యక్షులు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కె.అనురాధ రెడ్డి, ఏంబీసీ చైర్మెన్ నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కవిత,బాలేశ్వరి, కవిత, బుచ్చమ్మ, రేఖ, కవిత పాల్గొన్నారు.



కూకట్‌పల్లి నియోజకవర్గం, 121 డివిజన్ పరిధిలో కోమనిగడ్డ సంగీత్ నగర్ లో, శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, ప్రత్యేక పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ సభ్యులు గొట్టిముక్కల వెంగళ్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మ కర్త కొమ్ము సతయ్య, కొమ్ము బాబు, మహిళా అధ్యక్షారాలు కృష్ణవేణి, గురుమూర్తి,బండారి ప్రవీణ్ గౌడ్, అనిల్, ఆలయ కమిటీ మెంబెర్స్ శివశంకర్ రావు, చందు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి



కూకట్‌పల్లి సీనియర్ రిపోర్టర్ సముద్రాల జగదీష్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య స్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే పాటుగా ,కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పాల్గొన్నారు.

నవతెలంగాణ-కూకట్‌పల్లి

సురభి రవీందర్ రావు పాదయాత్ర



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావుతో కలిసి మార్పు కోసం బీజేపీ అనే నినాదంతో పాదయాత్ర చేస్తూ, ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందిస్తూ, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను అక్కడి నుండే అధికారులకు ఫోన్ల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, నరసింహారెడ్డి, కుమార చారి, పీవీ సుబ్బారావు, ఆర్ కె చారి, నీలాంబర రావు, రమణ బాబు, రవీందర్, ఉదయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోలో ఉద్యోగాలు లేకపోవడమే దారుణం



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అధికార బీఆర్ఎస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, రైతు రుణమాఫీ లాంటి అంశాలను చర్చించకుండా కేవలం పెన్షన్లు, ఆర్థిక అంశాలను తీసుకువచ్చి ప్రజలను ప్రభుత్వాల పై డబ్బుల కోసం ఆదరపడేలా చెయ్యడం దుర్మార్గమని మరోసారి ప్రజలు మోసపోక తప్పదని కుత్బుల్లాపూర్ నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి ఈ.ఉమా మహేష్ విమర్శించారు. బుధవారం జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్‌లో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. బూర్జువా పార్టీలు ప్రజల కనీస అవసరాలైన విద్య, వైద్యం, ఉద్యోగం, వసతిల కల్పన గురించి మాట్లాడకుండా తాత్కాలికమైన అంశాలను ప్రజల పై రుద్దడం నీతి మాలిన పనన్నారు. నీతిగా ప్రజల వద్దకు వచ్చి డబ్బులు, మద్యం పంచకుండా పోటీ చేసే పరిస్థితి లేదని ఆయా పార్టీలకు ఉందా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేయడంలో పట్టభద్రుడని ప్రజలు మరోసారి మోసపోవద్దని గుర్తు చేశారు. ప్రజలు ముఖ్యంగా యువకులు రాజకీయ నాయకులు పంచే మద్యం, డబ్బులకు ప్రలోభాలకు గురికాకుండా, పోటీ చేసే అభ్యర్థి, పార్టీ, ప్రజల కొరకు ఇంత వరకు చేసిన పనులను చూసి ప్రజాస్వామ్యంలో విలువైన ఓటు వేయాలని కోరారు. రాజకీయాల సమయంలో కుల సంఘాల నాయకులు, బస్తీ లీడర్లు, కుల, మత సంఘాలు చేసే రాజకీయ ప్రచారాన్ని తిప్పికొట్టి, సీపీఐగా కూడా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర పార్టీ ఆదేశాలతో పోటీ చేయమంటే పోటీలో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు వెంకటేష్, కోశాధికారి సదానంద్, ఏఐటీయూసీ కార్యదర్శి వంగాల శ్రీనివాస్, అధ్యక్షుడు వి.హరినాథ్ రావు, జీహెచ్ఎంసీ నాయకులు చర్లపల్లి రాములు, శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి, ఎఐవైఎఫ్ కార్యదర్శి వెంకటేష్, సీపీఐ నాయకులు ప్రభాకర్, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేయాలి



- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పని చేయాలని బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వినాయక నగర్, సాయి నగర్‌కు సంభందించిన 11 కొండు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్‌పల్లి నియోజకవర్గంలో బూత్ కమిటీ సభ్యులు అందరూ నిబద్ధతతో పనిచేయాలని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బలపరిచి అలాగే భారీ మెజార్టీతో హ్యాట్రిక్ అభ్యర్థులైన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావునిని గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకుపై ఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమని అన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలన్నా రు. కూకట్ పల్లి నియోజకవర్గంలో గత పదేండ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బూట్ కమిటీ సభ్యులతో పాటు బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దర్శనం శాకయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ మండడి సుధాకర్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

కంఫర్ట్ ఎయిర్ ప్రొడక్ట్స్ అండ్ సర్వీసెస్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

దక్షిణ భారతదేశంలో అతిపెద్ద డైకిన్ షోరూమ్ శ్రీ కంఫర్ట్ ఎయిర్ ప్రొడక్ట్స్, సర్వీసెస్‌ను డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రయివేటు లిమిటెడ్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ కన్వల్జీత్ జావా సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో రెండు దశాబ్దాల నాటి అతిపెద్ద అధీకత డైకిన్ డీలర్, ఎయిర్ కండిషనింగ్ సొల్యూషన్ ప్రొవైడర్ శ్రీ కంఫర్ట్స్ అన్నారు. పన్నెండేండ్ల క్రితం శ్రీ కంఫర్ట్స్ మొదటి సొల్యూషన్ ప్లాజాను ప్రారంభించేందుకు తాను ఇక్కడికి వచ్చినప్పుడు, వారి టర్నోవర్ రూ.12 కోట్లు కాగా, ఆ తర్వాత పన్నెండేండ్లలో 10 రెట్లు పెరిగిందన్నారు. గత 14 ఏండ్లలో డైకిన్ ఇండియా 15 కంటే ఎక్కువ మంది పోటీదారులను అధిగమించి దేశంలో నంబర్ వన్ హెచగ వీఏసీ బ్రాండ్‌గా అవతరించిందన్నారు. తాము 150 దేశాల్లో పని చేస్తున్న గ్లోబల్ కంపెనీ అన్నారు. భారత దేశంలో గతేడాది బిలియన్ టర్నోవర్‌ని దాటామన్నారు.

ఇంటర్నేషనల్ కాంపిటీషన్‌లో ప్రతిభ సాధించాలి



- కొల్లా శంకర్ , తుమ్మల మోహన్ కుమార్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

ఈగల తిరుపతిరావు ఇంటర్నేషనల్ కాంపిటీషన్‌లో కూడా ప్రతిభ సాధించాలని కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, తుమ్మల మోహన్ కుమార్‌లు అన్నారు. బెంగళూరులో జరిగిన డబ్ల్యూపీసీ నేషనల్ 2023లో బంగారు పతకం సాధించిన సందర్భంగా కేపీహెచ్‌బీ కాలనీ 5 ఫేస్‌లో గల విష్ణు శ్రీ హెూటల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో జన సైనికు డు ఈగల తిరుపతిరావును ఆయన పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్లు కొల్లా శంకర్, తుమ్మల మోహన్ మాట్లాడుతూ ఇలాంటి యువకులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, జన సైనికుల సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. క్రీడా రంగంలో ప్రోత్సహిస్తున్న గురువులకు, తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పవర్ లిఫ్టింగ్‌లో ప్రతిభగల యువతి, యువకులను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించి తగు సదుపాయాలతో ఆర్థికంగా సహకరించి ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు 114 డివిజన్ ప్రెసిడెంట్ కలిగినిడి ప్రసాద్, కళ్యాణ్, నాని తెలగారెడ్డి, శివాజీ, సతీష్, రవి, జన సైనికులు పాల్గొన్నారు.

దేవాలయాలు సందర్శించిన మర్రి మమత రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

వెంకటాపురం డివిజన్ పరిధిలోని వెంకటాపురం వెంకట సాయి నగర్ కాలనీలోని శ్రీ దుర్గా కొర్ల పోచమ్మ దేవాలయాన్ని బుధవారం బీఆర్ఎస్ మల్కాజిగిరి ఇన్‌చార్జ్ మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మర్రి మమత దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోచమ్మ దేవాలయంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చనలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె, డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్‌తో కలిసి కార్యకర్తలను పరిచయం చేసుకున్నారు. రాబోయే ఎన్నికల్లో మల్కాజిగిరి నియోజకవర్గంలో బీఆర్ఎస్ ను గెలిపించాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, సంతోష్ , విజయ శేఖర్, ప్రభాకర్, మల్లేష్ పద్మిని, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

12
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | అక్టోబర్ 19, 2023 | www.navatelangana.com

ఓయూలో సుమన్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-ఓయు

ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మె ల్యే డా.బాల్క సుమన్ పుట్టినరోజు వేడుకలు బుధవారం బిఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఎదుట కేక్ కట్ చేసి గ్రూప్స్ ప్రిపేర్ అయ్యే విద్యా ర్థులకి పుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో బీఆర్‌ఎస్వీ ప్రధాన కార్యదర్శులు శిగావెంకటేష్‌గౌడ్, ఎర్రవండ్ల కృష్ణ, కొంపెల్లి నరేష్, శ్రీకాంత్ , జంగయ్య బీఆర్‌ఎస్వీ విద్యార్థి నాయకులూ మిద్దె సురేష్, షఫీ, సత్యం, రాము, తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుడి కుమారుడికి ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ-ఓయూ



దామరచర్ల మండలం, తాళ్లవీరప్ప గూ డెం గ్రామానికి చెందిన సతీష్‌కి ఉస్మా నియా యూని వర్సిటీ అర్థశాస్త్ర విభాగం లో డాక్టరేటును యూనివర్సిటీ పరీక్షలు విభాగం ప్రక టించింది. ప్రొ.బి. నారాయణ పర్యవే క్షణలో "తెలంగాణ రాష్ట్రం లో ఎంచుకున్న జిల్లాలలో (నిజామాబాద్ అండ్ వరంగల్)వరి పంట ఉత్పత్తి వ్యాకోచత్వం, తరహా అనుసరించి ప్రతి ఫలాలు" అనే అంశంపై పరిశోధన పూర్తిచేసి సమర్పించిన పరిశో ధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ పరీక్షలు విభాగం అధి కారులు ఆయనకు పిహెచ్డి పట్టాను ప్రదానం చేసినట్లు ఒక ప్రకటనలో చెప్పారు. సతీష్ జాతీయ అండ్ అం తర్జాతీయ స్థాయిలలో వివిధ పరిశోధన పత్రా లను సమర్పించారు. నల్లగొండ జిల్లా దామ రచర్ల మండలం తాళ్లవీరప్ప గూడెం గ్రామా నికి చెందిన సతీష్ రాయికింది తల్లిదండ్రులు రాయికింది హుస్సేన్ అండ్ సైదమ్మలు. తండ్రి కల్లుగీత వృత్తి చేస్తూ, కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తు న్నారు. సతీష్ రాయికింది డాక్టరేట్ సాధిం చడంతో ఆయనను కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, స్నేహితులు పరి శోధక విద్యార్థులు అభినందించారు.

ఉద్యమంలో కీలకపాత్ర పోషించింది మాలలే

● చెరుకు రాంచందర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఉద్యమంలో కీలక పాత్ర పోషి ంచిన మాలలను విస్మరిస్తే ఎన్నిక ల్లో తగిన బుద్ధి చెబుతామని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ అన్నారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భం గా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం 119 నియోజకవర్గంలో 100లో మాల లకు 20 శాతమే లభిస్తున్నాయని, ఇంత వివక్ష గతంలో ఎప్పుడూ చూడలేదని ఆవేదన వ్యక్తపరిచారు. గురు కులాల్లో 6 లక్షల్లో సుమారు 5లక్షలు వారే ఇలా అన్ని రకాల పథకాలకు రాజకీయ అవకాశాలు సైతం మాదిగ సామాజిక వర్గాల ప్రజలకు దక్కుతున్నాయనీ ఆరోపించారు. రిజర్వేషన్ సౌకర్యం లేనప్పుడు జనరల్ కోటలో అవకాశం ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలకు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీలకు 15 నుంచి 20 శాతానికి ప్రవేటు రంగంలో కూడా రిజర్వేషన్ అవకాశాలు ఇవ్వాలనీ కోరారు. 20వ తేదీన 32సంఘాలతో జరిగే మలాల మహా ధర్నా కార్యక్రమాన్ని వియవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ చైర్మెన్స్ నరసమయ్య బాలకిషన్, వెంకన్న, అనిల్, రాం ప్రసాద్, అంజయ్య, బాలకృష్ణ, రాములు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం



ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా : బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఓయు

ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగుడ డివిజన్‌లో బీఆర్ ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం ము మ్మరంగా సాగుతోంది. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానం టూ ప్రజల్లోకి వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ హబ్సిగుడా డివి జన్‌లో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలన్నారు. అనంతరం బస్తీ మహిళలు అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి కుంకుమతో విజయ తిలకం దిద్ది హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు, వృద్ధులకు, మహిళలకు, యువతి, యువకులకుకేసీఆర్‌ప్రవేశపెట్టే ప్రజా సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ పథకంలో భాగంగా విడతల వారీగా డివిజన్ కు సుమా రుగా 2717 ఇళ్ల పంపిణీ లబ్ధిదా రులకు ఇప్పటికే అందాయని గుర్తుచేశారు. బస్తీ దావాఖానలో ఉచిత మందులు, అంగన్వాడీ కేంద్రాలలో గర్భి ణులకు పౌష్టికాహారం, పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం, ఆసరా పింఛన్ ఇలా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు ఉన్నాయని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే మా అస్త్రాలుగా ముందుకు వెళ్తామన్నారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొ నసాగు తాయన్నారు. డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు బృందాలుగా తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఇంటిలోని వారినందరిని పలుకరిస్తూ బీఆర్ఎస్ కర పత్రాలను పంచుతూ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశా రు. స్థానిక యువకులు, బీఆర్ఎస్ డివిజన్ నాయ కులు, మహిళా నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలుస్తా

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలుస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బుధవారం ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మూడు రోజుల నుండి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఆయన బుధవారం రెండవ రోజు వెంగళరావునగర్ డివిజన్‌లో ఇంటింటికి తిరిగి సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన నూతన మేనిఫెస్టో కరపత్రాలను డివిజన్ కార్పొరేటర్ దేదీప్యరావుతో కలిసి పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. జవహర్‌నగర్ నుండి వీడియోగల్లీ, ప్రాంతాల్లో పాదయాత్ర చేస్తూ, ప్రచార రథంపై ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కలిసి బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనుల కరపత్రాలు, వెంగళ్రావునగర్ డివిజన్ ప్రజలకు అందజేసారు. ప్రచారానికి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రచారానికి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్‌కు పూర్తి మద్దతు తెలుపుతు ప్రచారాన్ని విజయవంతం చేసారు. డివిజన్ స్థాయి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు అంబటి రామకృష్ణ, చిన్న రమేష్, వేణు, సత్య, శ్యామ్‌రావు, డా.అఫ్తాబ్, బంటి యాదవ్, పవన్ ముధిరాజ్, పూజారి బాలరాజు, రాజు, ఆంజనేయులు యాదవ్, ఎన్ రాజు రజక,సురేష్,కట్టా లక్ష్మి,వెంకటమ్మ, విజయగౌడ్, శారద,లక్ష్మి,కృష్ణ వేణి పాల్గొన్నారు.

లాలాగూడలో పద్మారావు గౌడ్ పాదయాత్ర



ఘన స్వాగతం పలికిన స్థానికులు

నవతెలంగాణ-ఓయూ

గత తొమ్మిదేండ్ల కాలంలో తాము చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యకలాపాలు ప్రజల కళ్ళెదుటే ఉన్నాయని, తమ సునాయాస విజయానికి ఈ అంశాలు బాటలు వేస్తాయని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. తన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం అడ్డగుట్ట డివిజన్ పరిధిలో లాలాగుడా, శాంతీ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతల ఆధ్వర్యంలో నార్త్ లాలాగుడా మజిద్ ఏరియా నుంచి ప్రారంభించిన పాద యాత్రకు స్థానికుల నుంచి ఘన స్వాగతం లభించింది. మసీద్ ఏరియా, నార్త్ లాలాగూడ,లిల్లీ మోడల్ గల్లీ, శాంతీ నగర్, వాటర్ ట్యాంక్, , తదితర ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు వెంట రాగా పద్మారావు గౌడ్ పాద యాత్ర సాగింది. కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసురి సునీత, యువ నాయకులు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, కిరణ్ కుమార్, త్రినేత్ర గౌడ్, కంది నారాయణ, కరాటే రాజు తదితరులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తునే బలపరచాలని పద్మారావు విజ్ఞప్తి చేయగా, స్థానికులు సానుకూలంగా స్పందించి తమ మద్దతును ప్రకటించారు. పెద్ద సంఖ్యలో మైనారిటీ నేతలు పద్మారావు గౌడ్ ని కలిసి తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. పద్మారావు గౌడ్ మాట్లాడుతూ. కెసిఆర్ ముఖ్యమంత్రిగా హ్రాటిక్ సాధించడం ఖాయమని, తాము సికింద్రాబాద్ ఎంఎల్ఏగా హ్యాట్రిక్ పొందుతామని తెలిపారు. అడ్డగుట్టలో బౌద్ధనగర్‌లో వివిధ సమస్యలను పరిష్కరించామని, నిరంతరం తమతో పాటు తమ యంత్రాంగాన్ని ప్రజలకు అందుబాటులో నిలుపుతు న్నామని పేర్కొన్నారు.ప్రారంభించిన అన్ని అభివృద్ధి పనులను సాఫీగా కొనసాగించేందుకు తమకు అవకాశం కల్పించాలని కోరారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

● 15 నియోజకవర్గాల్లో 34వేల పోలింగ్ సిబ్బంది
● మాక్ పోలింగ్‌లో ఒకే పార్టీకి చెందిన ఇద్దరు ఏజెంట్లు వద్దు
● జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సమిష్టి కృషితో సాధ్యమని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. బుధవారం బంజారా హిల్స్‌లోని సేవాలాల్ బంజారా భవన్‌లో ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనీలకు, మాస్టర్ ట్రైనీలకు, స్పెషల్ ఆఫీసర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా ఎన్నికల అధికారి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ జిల్లా లోని 15 నియోజకవర్గాల్లో ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది సుమారు 34 వేల మందిని నియమించడం జరిగిందన్నారు. పోలింగ్‌కు ముందు రోజు పోలింగ్ రోజున పీఓ తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎన్నికల నియమావళి ప్రకారం అనుసరించాల్సిన అంశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. తప్పని సరిగా తీసుకొని పోవాల్సిన సంబంధిత మెటీరియల్ ను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ద్వారా తీసుకున్న వాటి పరిశీలన చేసుకునే పద్ధతులపై పలు అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ మహిళా అధికారులకు పోలింగ్ ముందు రోజు అక్కడ ఉం డకుండా ఇంటికి పోయే వెసు లుబాటు కల్పించినట్టయితే మరు సటి పోలింగ్ రోజు ఉదయం 5 గంటలకల్లా నేరుగా సంబంధిత పోలింగ్ స్టేషన్‌లో ఉండాలన్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. మాక్ పోలింగ్ కనీసం ఇద్దరు వేర్వేరు పార్టీలకు చెందిన ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు ఏజెంట్లు మాక్ పోలింగ్‌లో ఉండకూడదన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ రోజు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో మహిళా పోలింగ్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మని, మూడు నెలలు జైలు శిక్ష పడుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఈ.వీ.ఎంలను భద్రంగా రిటర్నింగ్ అధికారి కి సమర్పించాల న్నారు. పోలింగ్ రోజు ఈ.వీ.ఎం లలో బ్యాలెట్ యూనిట్ ద్వారా ఓటు వేసిన తర్వాత ఏడు సెకన్లలో వి.వి.ప్యాట్‌లో (ఓటరు వెరిఫికేషన్ పేపర్ అండ్ ఆడిట్ ట్రయల్) బీప్ సౌండ్ ద్వారా ఓటు నమోదు గుర్తించడం జరుగుతుందని తెలిపారు. ఓటరు బ్యాలెట్ యూనిట్ (బి.యు) ద్వారా ఓటు వేసినాక వి.వి.ప్యాట్‌లో పేపర్ జనరేట్ కాకపోతే వెంటనే ఆర్.ఓకు సమాచారం అందించాలన్నారు. ఓటింగ్ పూర్తయ్యిన తర్వాత ఓట్ల నమోదుపై ఈ వీ.ఎం ద్వారా పరిశీలన చేసుకోవాలన్నారు. పోలింగ్ సందర్భంగా చెక్ ఓటు, టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటుపై నియమ నిబంధనలు పాటించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఓటింగ్ ముగిసే సమయంలో క్యూలో నిలబడిన వాళ్లకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ డిప్యూటీ డీ.ఈ.ఓ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఆర్.ఓ.లు, పీ.ఓలు, సెక్టోరల్ ఆఫీసర్లు టీమ్ లాగా పని చేయాలని తెలిపారు. అందరూ సమన్వయంతో పని చేసి ఎన్నికలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శంకరయ్య, ఖైరతబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ దోత్రే, కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, జా యింట్ కమిషనర్‌వెంకట్ రెడ్డి, సునంద తదితరులు పాల్గొన్నారు.





బీజేపీ తెలంగాణ ఎలక్షన్ కమిటీ చైర్మన్ హుజురాబాద్ శాసనసభ్యులు ఈటెల రాజేందర్‌ను బుధవారం జూటూరు కీర్తిరెడ్డి మర్యాద పూర్వకంగా తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ విజయానికి సహకరించాలని, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీ విజయానికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులను ఈ సందర్భంగా వారికి వివరించారు.
నవతెలంగాణ - జూబ్లీహిల్స్

రాచకొండ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు





- సీపీ డీ.ఎస్ చౌహాన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణలో దసరా, బతుకమ్మ వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తారని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ అన్నారు. బుధవారం అంబర్‌పేట్‌లోని సీఏఆర్‌హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా పోలీసుల బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా రాచకొండ సీపీ చౌహాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో దసరా, బతుకమ్మ వేడుకలు ఎంతో ప్రతిష్టాత్మకమైనవని ముఖ్యంగా తెలంగాణలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తారన్నారు. మహిళా పోలీసులకు చక్కటి పని వాతావరణాన్ని కల్పించడం మాత్రమే కాక వారి సంక్షేమానికి కూడా అధిక ప్రాధాన్యతనిస్తున్నామని కమిషనర్ తెలిపారు. మహిళా పోలీసులు తమ సంప్రదాయాలను పండుగలను అహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకునేలా తమ వంతు సహకారం అందిస్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో ప్రతి సంవత్సరం ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుగుతాయని, ప్రజలకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు అన్ని ఏర్పాటు చేస్తామన్నారు. పండుగల నిర్వాహణకు ఎలాంటి అవాంతరాలు ఏర్పడకుండా అనసరమైన మేరకు భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఈ వేడుకలలో డీసీపీలు శ్రీబాల, ఇందిరా, మురళీధర్, అడిషనల్ డీసీపీలు శ్రీనివాస్ రెడ్డి, శ్యాంసుందర్, వెంకట్ రెడ్డి, అనోక్ జైన్, ఏసీపీలు, రిజర్వ్ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సి.హెచ్.భద్రా రెడ్డి, కష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అన్నదానం



నవతెలంగాణ-ఓయూ

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్ మండి డివిజన్‌లో అమ్మవారి పూజా కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవాని యూత్ అసోసి యేషన్ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. అనం తరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు.యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి సన్నద్ధం కావాలి

నవతెలంగాణ-ఓయూ



ఎస్సీ వర్గీకరణ సాధన కోసం జరిగే పోరాటానికి జాతి సన్నద్ధం కావాలని మల్లికార్జున్ పిలుపునిచ్చారు. యంఎస్పీ సికింద్రాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ డప్పుమల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం మోసగిస్తున్న పాలకు లతో తాడోపేడో తేల్చుకునేందుకు మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజల్ని మరో పోరాటానికి సన్నద్ధం చేసేందుకు మందకృష్ణ మాదిగ చేపట్టిన అలంపూర్ టు హైదరాబాద్ మాదిగల విశ్వరూప మహాపాదయాత్ర గ్రేటర్ హైదరాబాద్‌కు చేరుకుంటున్న సందర్భంగా బాలాపూర్ చౌరస్తా నుండి ఎల్బీనగర్ వరకు చేపట్టే మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ర్యాలీని విజయవంతం చేయాలని, సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రతి డివిజన్ బస్తీ నుంచి నాయకులు, కార్యకర్తలు మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని సికింద్రాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ డప్పు మల్లికార్జున్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో. ముషీరాబాద్ ఇన్‌ఛార్జి గజ్జల రాజశేఖర్ మాదిగ యంఎస్పీ బౌద్ధ నగర్ డివిజన్ అధ్యక్షులు తుమ్మల శివప్రసాద్ మాదిగ, అమ్ముగూడ దశరద్ మాదిగ, విక్కీ మాదిగ, చాగంటి యాదగిరి మాదిగ, కొప్పుల సాయి మాదిగ, రాజు మాదిగ, టింకు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మా సంపూర్ణ మద్దతు ఉంటుంది



-తెలంగాణ అరెకటిక సంఘం

నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్ర చరిత్రలో అరెకటికల సంక్షేమానికి పాటుపడిందే బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలంగాణ అరెకటిక ట్రస్ట్ చైర్మన్ గౌలికర్ నర్సింగ్ రావు అన్నారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ అరెకటిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఖిల భారతీయ కటిక సమాజ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ అత్తికరి మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిలభారత ఆరెకటిక సంఘం కోసం కోటి రూపాయలతో కోకాపేటలో ఎకరం విస్తీర్ణంలో ఆత్మ గౌరవ భవనం నిర్మించడం ద్వారా సీఎం కేసీఆర్ ఆరెకటిక సంఘానికి మంచి గుర్తింపుని ఇచ్చారని కొనియాడారు. అదేవిధంగా ఆరెకటిక సామాజిక వర్గానికి చట్టసభల్లో రాజకీయ ప్రాతినిధ్యానికి అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలిపారు. బీఆర్ఎస్ కోసం నిరంతరం శ్రమించిన సంతోష్ కుమార్ హింగోలేకర్ మా సమాజం తరఫున సరైన అభ్యర్థిగా ఎంచి తామందరం ఒక తాటిపైకి వచ్చి సంతోష్ కుమార్‌కు నాంపల్లి అసెంబ్లీ టికెట్ కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఒకవేళ టికెట్ లభించకుంటే ఏం చేస్తారు అన్న విలేకరుల ప్రశ్నకు జవాబుగా సంతోష్ కుమార్ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పని చేస్తానని తన విధేయతను ప్రకటించుకున్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ వైస్ చైర్మన్, బీఆఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి డబ్బీర్కార్ శ్రీనివాస్, సంఘం కన్వీనర్ అరుణ్ కుమార్ బుయ్యాకర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు మహేందర్ మల్లుమ్కర్, యువజన అధ్యక్షులు గోగికర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ విద్యార్థిని ఆత్మహత్య ఘటనపై ఆందోళన

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్స్ కోసం 10 ఏండ్లుగా వేచి చూసిన యువత, పేపర్ లీకేజీ, లోపభూయిష్టమైన పరీక్షల నిర్వహణతో పరీక్షల రద్దు, నోటిఫికేషన్ విడుదలలో ముం దస్తు ప్రణాళిక లేకపోవడంతో ఎన్నికల నేపథ్యంలో వాయి దా వంటి పలు అంశాలు నిరుద్యోగుల పాలిట శాపమై ఆత్మ స్థైర్యం కోల్పోయి విధిలేని స్థితిలో ఆత్మహత్యలకు పాల్ప డు తున్న ఘటనలు నిత్యం జరుగుతున్నాయని ఏబీవీపీ నాయ కుడు జీవన్ ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం నారాయ ణగూడలో ఇటీవల నిరుద్యోగ విద్యార్థిని ఆత్మహత్య ఘట నపై ఏబీవీపీ నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహిం చారు.దీంతో పోలీసులు పలువురు నేతలను అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.ఈ సందర్భంగా జీవన్ మాట్లాడుతూ ఇంతటి ఘోర ఘటనలు జరుగుతున్నా నిరు ద్యోగ అభ్యర్థి ఆత్మహత్యకు ఇతర కారణాలున్నాయని పోలీ సులు, ఆత్మహత్యకు పాల్పడిన అభ్యర్థి అసలు పోటీ పరీక్ష లకు సన్నద్ధమౌతున్న వారు కాదని ప్రభుత్వ పెద్దలు నిర్లజ్జ గా తప్పుడు ప్రకటనలతో జూగుప్సకరంగా వ్యవహరి స్తున్నా రే తప్ప గ్రూప్-1 సహా ఇతర పరీక్షల లీకేజీ ఉద ంతం, టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.విద్యార్థి ఉద్యమాలను పెడ చెవిన పెట్టి అదే కమిషన్ సభ్యులతో గ్రూప్-1 మళ్ళీ నిర్వహించిన కారణంగా హైకోర్ట్ రద్దు చేయడం, ఎన్నికల కోడ్ ఉన్నందున పలు పరీక్షలు వాయిదా వంటి ప్రభుత్వ తీవ్రమైన తప్పిదాల దరిమిలా జరుగుతున్న పరిణామాల పట్ల కనీస పశ్చాత్తాపం లేకుండా బాధ్యతారాహితంగా, అమానవీయంగా వ్యవహ రించడం సిగ్గుచేటు అన్నారు. నిజాలను మరుగున పెట్టి అహంకారంతో ప్రభుత్వ తప్పిదంతో విధి లేక ఆత్మహత్యకు పాల్పడ్డ వారినీ వదలకుండా వారి కుటుంబ సభ్యులను మరింత మానసిక క్షోభకు గురి చేస్తూ అక్రమ డబ్బుతో నీచ రాజకీయాలతో ముందుకు వెళుతున్న బీఆర్ ఎస్ పార్టీని భూస్థాపితం చేయడానికి తెలంగాణ ప్రజలు అందరూ కంకణం కట్టుకొని సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. విద్యార్థి లోకం, విద్యార్థి పరిషత్ ఈ రెండు నెలలు ఈ ప్రభుత్వం చేస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను, నిరుద్యోగ విద్యార్థుల జీవితాలను పదేళ్లుగా విద్యార్థుల జీవితాలను చావు బ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడే విధంగా విద్యార్థుల, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్ ప్రభుత్వం మనకు అవసరమా అని ఆయన ప్రశ్నించారు.

మరింత దూకుడు పెంచిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు

రూ.16,38,350 నగదు సీజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు మరింత దూకుడు పెంచాయి. బుధవారం ఒక్కరోజే రూ.16,38,350 నగదును సీజ్ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఇప్పటి వరకు రూ. 1,00,08,250 నగదును సీజ్ చేయగా, పోలీస్‌ల ఆధ్వర్యంలో రూ. 4,28,73,433 సీజ్ చేశారు. ఇప్పటివరకు 23,70,08,115 నగదును సీజ్ చేశారు. ఇప్పటి వరకు 176 నమోదు చేశారు. లా అండ్ ఆర్డర్ కింద లైసెన్స్ ఆయుధాలను బుధవారం ఒక్కరోజే 486 సేకరించగా ఇప్పటి వరకు 3,923 ఆయుధాలను సేకరించారు. సి.ఆర్.పి.సి 281 కేసులు నమోదయ్యాయి. 789 బైండోవర్ చేశారు. నక్కాస్ 64 నమోదు కాగా ఇప్పటి వరకు 447 నమోదయ్యాయి. 351 నాన్ బెయిలబుల్ వారంట్ కేసులు నమోదయ్యాయి. ఎం.సీ.సీ ఉల్లంఘన కింద పబ్లిక్ ప్రాపర్టీస్‌లో ఇప్పటివరకు 4,717 వాల్ రైటింగ్స్‌ను తొలిగించారు. 63,022 పోస్టర్లు, 19,764 బ్యానర్లను తొలగించారు. ప్రైవేట్ ప్రార్టీలలో వాల్ రైటింగ్‌లపై ప్రత్యేక దృష్టి సారించిన స్క్వాడ్ బృందాలు 1,062 వాల్ రైటింగ్‌లను తొలిగించారు. బుధవారం ఒక్కరోజే 346 పోస్టర్లను తొలగించగా ఇప్పటి వరకు 17,675 పోస్టర్లను తొలగించారు. 3,838 బ్యానర్లను తొలగించడం జరిగింది. అనుమతి లేకుండా సభలు, సమావేశాలపై కొరఢా ఝులిపిస్తున్న అధికారులు 7 సభలను గుర్తించారు. వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇక ఎక్సైజ్ శాఖ ద్వారా 1591 లీటర్ల లిక్కర్ ను సీజ్ చేయడం జరిగింది.

భారీగా నగదు పట్టివేత



నవతెలంగాణ-సుల్తాన్ బజార్/బంజారాహిల్స్

అబిడ్స్ పోలీసులు చేపట్టిన వాహన తనిఖీ లలో రూ. 5 లక్షల 19 వేల 700 నగదు పట్టుబడింది. అబిడ్స్ చిరగ్ గల్లీ లోని మొబైల్ షాప్ ఓనర్ ప్రశాంత్ మెహ్రా ఈ నగదును తీసుకెళ్తుండగా పోలీసులు గుర్తించారు.సీజ్ చేసిన నగదును రీటర్నింగ్ అధికారి ద్వారా జిల్లా గ్రీవియన్స్ సెల్ కు అప్పగించనున్నట్లు అబిడ్స్ ఇన్ స్పెక్టర్ నరసింహా రాజు తెలిపారు. ఎస్సై,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఇక ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టోలి చౌకి నుంచి షేక్‌పేట్ రహదారిలో వెళుతున్న ఓ ఆటోలో తనిఖీ నిర్వహించగా రూ. 3.10 లక్షల నగదు లభ్యమైంది. డ్రైవర్‌ను మహమ్మద్ రఫీక్‌గా,బడా బజార్ ఫస్ట్ నివాసిగా గుర్తించారు. మణికొండ వెళుతున్నానని చెప్పిన అతని వద్ద సరైన పత్రాలు లేకపోవడంతో నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు సమాచారం.



6 గ్యారెంటీలే వజ్రేష్ యాదవ్‌ను గెలిపిస్తాయి

- కాంగ్రెస్ తూంకుంట మున్సిపల్ ప్రచార కమిటీ అధ్యక్షుడు రాంచందర్

నవతెలంగాణ-శామీర్ పేట

టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ కు కాంగ్రెస్ తూంకుంట మున్సిపల్ ప్రచార కమిటీ అధ్యక్షుడు రాంచందర్ హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 6 గ్యారెంటీలను ప్రజలు నమ్ముతున్నారని ఆ ఆరు గ్యారెంటిలే తోటకూర వజ్రేష్ యాదవ్‌ను గెలిపిస్తాయన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన సాగుతోందని, మంత్రి మల్లారెడ్డి అసమర్థత, ఆయన మీద ఉన్న వ్యతిరేకత వజ్రేష్ యాదవ్ కు, కాంగ్రెస్ కు ప్రజలు పట్టం కట్టడానికి అనుకూల అంశాలు అన్నారు. వజ్రేష్ యాదవ్ నియోజకవర్గ ప్రజలకు సుపరిచితులు అని చెప్పారు.



అత్యంత నివాసయోగ్యమైన ప్రాంతం హైదరాబాద్

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- వాషింగ్టన్ డీసీలో యునైటెడ్ నేషన్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ ఈవెంట్‌లో పాల్గొన్న మేయర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానంతరం ప్రపంచంలోనే హైదరాబాద్ నగరం అత్యంత నివాస యోగ్యమైన ప్రాంతంగా రూపొందిందని ప్రపంచ దేశాలు హైదరాబాద్ నగరంలో ఐటీ సంస్థల ఏర్పాటుకు మొగ్గు చూపుతున్నాయని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బుధవారం వాషింగ్టన్ డీసీ లో జరిగిన యునైటెడ్ నేషన్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ ఈవెంట్‌లో హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రత్యేక వక్తగా పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

ఈ సందర్భంగా మేయర్ హైదరాబాద్ లో "తెలంగాణకు హరిత హారం" విశేషమైన విజయగాథను వివరించారు. హైదరాబాద్ నగరంలో రోడ్ల వెంట సెంట్రల్ మీడియన్ లో విస్తృతంగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో, పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీ, ప్రభుత్వ కార్యాలయాల్లో పెద్ద ఎత్తున పచ్చదనం పెంపొందించడంతో పాటు ట్రీ పార్కులు, పంచతత్వ పార్కులు, మేజర్ పార్కుల అభివృద్ధి, కాలనీ పార్కులలో విరివిగా మొక్కలు నాటడం, ప్రతీ ఇంటికి ఉచితంగా మొక్కలు పంపిణీ చేయడం, ఫ్లైఓవర్ల కింద గార్డెన్ లను ఏర్పాటు చేయడం, ఫ్లైఓవర్ల పిల్లర్లకు వర్టికల్ గార్డెన్ లను ఏర్పాటు చేయడం తో హైదరాబాద్‌ను పచ్చని, పర్యావరణ అనుకూల నగరంగా మార్చడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఇతర ప్రాంతాలకు స్ఫూర్తిదాయకమైన నగరంగా మర్చడం జరిగిందని తెలిపారు.

ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో జీహెచ్ఎంసీ అడవుల పెంపకం డ్రైవ్‌లు, పట్టణ ప్రాంతాల్లో వర్టికల్ గార్డెనింగ్, పర్యావరణ అనుకూల వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులతో సహా అనేక ప్రగతిశీల చర్యలు అమలు చేశామని తెలిపారు. ఈ ప్రయత్నాలు నగరాల సౌందర్య ఆకర్షణను మెరుగుపరచడమే కాకుండా వాతావరణ మార్పుల ప్రతికూల ప్రభావాలను తగ్గించడంలో కూడా గణనీయంగా దోహదపడ్డాయని తెలిపారు. వాతావరణ మార్పు, పర్యావరణ క్షీణత యొక్క సవాళ్లను పరిష్కరించడంలో సామూహిక ప్రపంచ చర్య ప్రాముఖ్యతను ఈ సందర్భంగా మేయర్ వివరించారు. స్థిరమైన పట్టణ ప్రణాళిక, సమాజ, భవిష్యత్ తరాలకు పచ్చని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడంలో పౌరుల చురుకైన ప్రమేయం అవసరమని తెలిపారు.

అంతర్జాతీయ ప్రముఖులు, విధాన నిర్ణేతలు, పర్యావరణవేత్తలు, వివిధ రంగాలకు చెందిన నిపుణులతో కూడిన ప్రేక్షకులు, మేయర్ ప్రదర్శనను ఆశాకిరణంగా, సానుకూల మార్పును పెంపొందించడంలో నిశ్చయించుకున్న నాయకత్వ శక్తి నిదర్శనంగా నిలిచారు. ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ కార్యక్రమంలో మేయర్ చేసిన ముఖ్య ప్రసంగం హైదరాబాద్ అద్భుతమైన విజయాలను ప్రదర్శించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధికి నగరాల నిబద్ధతను కూడా నొక్కి చెప్పారు. ఆమె స్ఫూర్తిదాయకమైన మాటలు వినూత్న కార్యక్రమాలు ప్రపంచ వేదికపై చెరగని ముద్ర వేశాయి. పచ్చని, మరింత స్థిరమైన భవిష్యత్తును సృష్టించడంలో హైదరాబాద్ సాధించిన విజయాన్ని అనుకరించే విధంగా ప్రపంచవ్యాప్త సమాజాన్ని ప్రేరేపిస్తుంది.



రూ. కోటి విలువైన చీరలు స్వాధీనం





నవతెలంగాణ-దుండిగల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో కోటి రూపాయలకు పైగా విలువ కలిగిన చీరలను రెండు లారీల ద్వారా తీసుకొచ్చి ఓ అపార్ట్‌మెంట్‌లో డంప్ చేస్తుండగా పోలీసులు పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకెళ్తే.. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతి నగర్‌లో గల పంచవటి అపార్ట్‌మెంట్‌కు బుధవారం తెల్లవారుజామున 2 లారీలు చేరుకున్నాయి. అందులో కోటి రూపాయలకు పైగా విలువ కలిగిన పట్టు చీరలు ఉన్నాయి. వాటిని అపార్ట్‌మెంట్‌లోని గదులలో డంప్ చేస్తుండగా చుట్టూ ప్రక్కల ప్రజలు గమనించి బాచుపల్లి పోలీ సులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు.. లారీలను సీజ్ చేసి బాచుపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఎన్నికల నేప థ్యంలో మహిళా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు పట్టు చీరలు వరంగల్ పట్టణంలోని పేరెన్నిక గల ఓ వస్త్ర దుకాణం నుంచి ఓ పార్టీకి చెందిన నాయకుల సహాయంతో తీసుకువచ్చినట్టు ఆరోపణలు వెలువెత్తు తున్నాయి.

రూ. 2.50 లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-హాయత్ నగర్

ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీసులు చేపడుతున్న వాహనాల తనిఖీల్లో భాగంగా బుధవారం చింతల కుంటలో హస్తినాపురంకు చెందిన బాస్కర్ నుండి రూ. 2.50లక్షల రూపాయలను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎల్‌బీ నగర్ పోలీసులు తెలిపారు.



భర్త తాగుడు మానడం లేదని వివాహిత బలవన్మరణం

నవతెలంగాణ-జవహర్‌నగర్

మద్యానికి బానిసైన భర్తను తాగుడు మానుకోవాలని పలుమార్లు చెప్పిన అతనిలో మార్పు కనిపించకపోవడంతో విసుగు చెందిన భార్య బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... యాప్రాల్‌లోని శైలిగార్డెన్ ప్రాంతంలో బండారు సౌజన్య(36), భర్త వెంకటేశ్వర్లుతో కలిసి నివాసం ఉంటున్నది. ఇద్దరూ ప్రయివేటు ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగించేవారు. మద్యం తాగవద్దని భర్త వెంకటేశ్వర్లును సౌజన్య ఎన్నోసార్లు వారించినా వినకపోడంతో ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో భార్యసౌజన్య ఇంట్లోని ఫ్యాన్‌కు చున్నితో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఉదయం ఇంటికి వచ్చిన పనిమనిషి తలుపు తట్టగా తీయకపోవడంతో భర్తకు సమాచారం అందించింది. వాచ్‌మెన్ సాయంతో తలుపు తీసి చూడగా సౌజన్య ఆత్మహత్యకు పాల్పడినట్టు కనిపించింది. ఆమెను కిందకు దించి చూడగా అప్పటికే మృతి చెందింది. ఈ మేరకు కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

IN THE COURT OF HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE CUM XII METROPOLITAN MAGISTRATE, RANGA REDDY COURTAT RAJENDER NAGAR
O.S NO.529 OF 2022

Between:
Bijarapu Babaiah & others ...Plaintiff
And
MRO & All Concerned ....Defendant

PUBLIC NOTICE

The Public In General are hereby from that Bijarapu Babaiah and others filed suit for Declaration of legal heirs of deceased Late Bijarapu Keshavulu and Late Bijarapu Venkatesh On the file of 1st Additional Junior Civil Judge Cum XII Metropolitan Magistrate Civil Judge Rajendera Nagar Court, vide O.S No 529 of 2022, this Hon'ble court order or the paper Publication for Respondent NO. 2 I.e.,. All concerned on 06-11-2023 at 10: 30 Am and that any person or persons interested may appear either in person or through counsel on the above said date in the failure of attending the matter the court may pass further order or orders by setting ex-party

//Order of the Court//

Sd/- N. RANJITH KUMAR,
Advocate
2-48, Narkuda, Shamshabad, R.R Dist. Cell: +91 8247529716

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: KUKATPALLY
O.S. No. 1051 OF 2022

Between:
M/s. Deccan Mineral Grinding Mill .....Plaintiff
Vs.
Mangalarapu Vikruthan and others .....Defendants

To
1. Md. Fakhruddin Khan S/o Late Md. Lateefuddin Khan, R/O Flat No102/B, Express Apartments, Lakidikapool, Hyderabad. (Defendant No.10)
2. Baradhi Neelam Reddy, S/o. Late B. Vittal Reddy, R/o. Villa No.21, Surodaya Green space, Mallampet, Hyderabad-500043. (Defendant No.11)

Please take notice that the above named Plaintiff has filed the above suit bearing OS No.1051 of 2022 on the file of Senior Civil Judge, R.R District, At: Kukatpally, against you for perpetual injunction in respect of land admeasuring Ac.1.08 guntas in Sy.No.110 situated at Madeenaguda Village, Serilingampally Mandal, R.R. District. In the said suit Md. Fakhruddin Khan S/o Late Md. Lateefuddin Khan has been impleaded as Defendant no.10 and Baradhi Neelam Reddy, S/o. Late B. Vittal Reddy has brought on record as Defendant No.11 in the above suit. The Plaintiff has filed amended plaint and the Hon'ble court has ordered notices through publication. The suit is posted on 31.10.2023 for your appearance. Therefore, make it convenient to present yourself either in person or through authorized agent before the above mentioned court at 10-30 A.M on **31.10.2023**. Otherwise, the matter will be decided in exparte.

(BY ORDER OF THE COURT)
P. RAM REDDY
Advocate,
Counsel for the Plaintiff

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Habsiguda Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Sri Desham Nagesh, S/o. Late Desham Mallesh**, aged about 28 years, Occupation: Business, R/o. H.No.4-11, Maqtha Village, Chowdariguda Grampanchayat, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDULE OF PROPERTY:-

All that the Residential House bearing No.4-11/1/T, in Gramakantam, with a plinth area of 200 square feet, consisting of Ground Floor of ACC Roofing, admeasuring 120 square yards or equivalent to 100.32 square meters, Situated at Chowdariguda Village and Grampanchayath, Korremula Revenue Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District and bounded by:- **North**: Owner's Plot, **South**: 20" Wide Road, **East** Neighbor's Land, **West**: Neighbor's Land, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE,
HYDERABAD
Mobile No.9963874156

IN THE COURT OF THE HON'BLE III ADDL. DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL- MALKAJGIRI DISTRICT, AT MEDCHAL
O.S.NO 88 OF 2023

Between :
Smt. Kangara Vani & 2 Others. ...Plaintiffs
And
1. The Tahsildar, Kukatpally.
2. All concerned. ...Defendants
To
All concerned

NOTICE

Please take notice that the above named Plaintiffs filed above suit for declaration declaring them as a Legal Successors / Legal heirs of deceased Late Kangara Venkateswara Rao, S/o. K. Arjun Rao, Husband of Smt. Kangara Vani and for her suit schedule property i.e., House bearing No. 5-5-35/315/13A, part in survey No.478 admeasuring 305.0 sq. Yards or 254.98 sq. Meters situated at Sai Baba Colony, Kukatpally Village, Balanagar Mandal under GHMC Kukatpally Circle, Medchal-Malkajgiri District and bounded by North - 25 ft wide road, South - Neighbours Land, East- H. No. 5-5-35/315/13A part and West - 5-5-35/315/138 situated at Medchal-Malkajgiri District, At Kukatpally.

The said case stands posted on 03-11-2023 for objections if any from all concerned.

Therefore, make it to be convenient to present 10.30 AM on 03-11-2023 before the Hon'ble III[rd] Addl. District and Sessions Judge, Medchal-Malkajgiri District, At Kukatpally with your objections or claims if any. Failing which, the matter will be heard and decided in your absence as per the records available on record.

Hence this Notice.

// BY ORDER OF THE HON'BLE COURT //

M. SUDHAKAR
ADVOCATE
Off : Shop No.13, 1st Floor Vijaya Raghava Chambers Chandanagar, Hyderabad
Cell : 9391060038, 9848219969

IN THE COURT OF THE HON'BLE ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: IBRAHIMPATNAM
I.A.No.76 OF 2023
IN
I.A.No. 260 OF 2021
IN
O.S.No. 886 OF 2015

BETWEEN:
K.Srinivasa Rao S/o.K.Venkata Ramaiah
...Petitioner/ Petitioner/ Plaintiffs
AND
Smt.T.Vijaya Laxmi
.Respodent/Respondent/defendant
To
Smt.T.Vijaya Laxmi W/o. T.S. Devanand Aged about 50 years, Occ: Business, R/o. H.No.3-2-372/1, Sri Sai Plaza, 45 Hilo., Chappal Bazar, Kachiguda, Hyderabad.

NOTICE

Please take notice that the above named Petitioner have filed above Petition against you under order -IX Rule-4 R/w. Sec. 151 of C.P.C to restore the IA No 260 of 2021 in 0.S.No. 886 of 2015 to its original position by setting aside the dismissal for default order dt: 04.01.2023 and the matter is posted to 02.11.2023 for your appearance. Hence, you are hereby directed to appear before the Hon'ble Addl.Senior Civil Judge at Ibrahimpattiam, Ranga Reddy District on **02-11-2023 at 10.30 AM,** either in person or through at advocate duly instructed by you, with all relevant documents, failing which the tter will be decided on merits in ex-parte.

// **By Ord f the court** //
M. DEVENDER REDDY
Advocate
Counsel for the petitioner
Flat No.306, Raghavendra Heavens Road No. 1, Telephone Colony, Kothapet, Hyderabad - 500 102. Cell No. 9440036699,

---

NOTICE
IN THE COURT OF THE JUDGE: I ADDITIONAL FAMILY COURT : CITY CIVIL COURT : AT SECUNDERBAD
F.C.O.P. No. 586 OF 2022

Between:-
Smt. Pagala Swetha @ Sripathi Swetha ......Petitioner
And
S. Rupesh Kumar ......Respondents
To
S. Rupesh Kumar, S/o. Late. S. Narahari, aged about 45 years, Occ: Business, R/o. Premises No. 9-4-84/504, Flat No. 201, Sripathi's Srivari Nivas Apartments, Loins Town Colony, Hasmathpet, Old Bownepally, Secunderabad500009 .....Respondent

Please take notice that my Client Smt. Pagala Swetha @ Sripathi Swetha W/o. S. Rupesh Kumar has filed the above Original Petition against you under Section 13 1 (ia) & 13 1 (ib) of Hindu Marriage Act for grant of decree of Divorce dissolving the marriage solemnized between the Petitioner and you dated 07-11-2008 and the same is posted to 01-11-2023 for your appearance. Inspite of this notice if you fail to attend before the above mentioned Hon'ble Court on **01-11-2023 at 10.30 A.M** you will be set Exparty and the Hon'ble Court will be pleased to pass appropriate orders as per the material available on record as per law.

//BY ORDER OF THE COURT//
D. RAJA AMARESH
Advocate
Mulgi No. 14, Maheshwari Chambers, Somajiguda, Hyderabad
Cell: 9346921735

LOST & FOUND PUBLIC NOTICE

General Public are hereby inform that my client namely A. Susheela, W/o: Late A. Durgaiah, aged about 64 years, R/o. H.No.8-3-231/21/2B, Sri Krishna Nagar, YousufGuda, Hyderabad, T.S., That, On 13-07-2023 while I was travelling from city civil court to my resident my resident i.e., H.No.8-3-231/21/2B, Sri Krishna Nagar, Yousuf guda, Hyderabad, when my client reached home wherein my client found that my client carry Bag which was carried by my client was carried is missing. That my client carry Bag contains the Original Documents i.e., (1). Notarized Property Documents Serial No. 26074 dated 26-11-1979 on Rs.10-NJS, (2). Municipal Corporation of Hyderabad Assessment of H.No.8-3-231/21/2B (3). Six payments Receipts of Our Home Weaker Sections Cooperative House construction Society Limited are carried in the carry Bag. That my client made best effort to trace out the above said originals documents but it is vain. Therefore the above mentioned originals documents was lost by my client and any body found Same kindly contact to **MohdBarkat Ali Advocate on 9866696887**.

MOHD BARKAT ALI
ADVOCATE
R/o. H.No.13-5-854/1
HYDER GUDA, Hyderabad, T.S.
Cell: 9866696887

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.2841 of 2021

Between:-
Union Bank of India, [A Govt. of India undertaking]
[formerly] Andra Bank
rep.by Manager, Credit Card Division
Head Ofice, Koti, Sultan Bazar, Hyderabad. .....Plaintiff.
And
Mr. K.Kranthi Kumar,
Slo.Mr.K.Venkat Narayana,Aged about 36 years, Occ: Business
H.No. 1-5-72, New Maruthi Nagar, Road No. 12, D. Kothapet, Hyderabad
Or
Mr. K.Kranthi Kumar,
S/o. Mr. K.Venkat Narayana
Partner, Sri Sai Internet,
L.V.Towers, Shop No. 9,
Chaitanya Puri, Near Babu Complex, Hyderabad-500060. .....Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 2841 Of 2021 on the file of Hon'ble II Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 2,00,412.80to your credit card no. 4373-7820-1715-1006. You are therefore directed to appear in person or through Advocate on **31.10.23 at 10.30a.m.** to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli, Hyderabad.
Cell: 98496-66587

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No.4053 of 2021

Between:-
Canara Bank, Ameerpet Branch, Hyderabad .....Plaintiff
And
Smt Gangaraboina Padma .....Defendant
To
Smt. Gangaraboina Padma W/o late G. Chander Rao, aged about 41 years, Occ: Business, Represented by its Sole Proprietor M/s Padma Concrete Mixture Proprietary, Dhana Laxmi Center, R/o LIG-111, Road No.2, Near K.P.H.B.Colony, Kukatpally, Hyderabad. R.R. Dist., PH NO: 7032096683.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.16,35,597/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **06th November, 2023, at 10.30 am**. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No : 2/P, Road No.4. SRL Colony Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No.418 of 2022

Between:-
Union Bank of India, [A Govt. of India undertaking]
[formerly] Andra Bank
rep.by Manager, Credit Card Division
Head Ofice, Koti, Sultan Bazar, Hyderabad. .....Plaintiff.
And
Dr.M.Nagappa,S/o Late Nagamma, Aged about 75 years Occ : Doctor, No.65/B, Trimal Kuteer, HUDA Heights, M.L.A.Colony
Banjara Hills, Hyderabad. .....Defendant

Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 418 of 2022 on the file of Hon'ble II Junior Civil Judge, City Civil Court. Hyderabad against you for recovery of due amount of Rs. 2,69,148,85 to your credit card no, 4373-7810-1405-7000. You are therefore directed to appear in person or through Advocate on **31.10.23 at 10.30 a.m.** to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.

[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli, Hyderabad.
Cell: 98496-66587

IN THE COURT OF THE HON'BLE II JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S. No. 4950 of 2023

Between:
1. Vendra Shyamla Devi W/o.Late Vendra Venkat Naga Madhusudhan, age 51 Yes, Occ: House wife R/o. H.No. 8-2-6/6/A, G.N.S. Projects, Flat No.301, Near Spring Fields school, Shaikpet Mandal, Hyderabad.
2. V.Bhanu Pavan Kumar S/o Late Vendra Venkat Naga Madhusudhan, age 30 Years, Occ: Pvt.employee, R/o H.No.8-2-6/6/A G.N.S.projects, Plat No.301, Near Spring Fields School, Shaikpet mandal Hyderabad.
3. V.Vennela D/o Late Vendra Venkat Naga Madhusudhan, age 28 Yrs, Occ : Housewife, R/o H.No.8-2-6/6/A, G.N.S.Projects, Plat No.301, Near Spring Fields school, Shaikpet Mandal, Hyderabad. .....Plaintiffs
AND
1. The Tahsildar, (M.R.O), Shaikpet Mandal, Hyderabad Dist.
2. All Concerned .....Defendant
To
All Concerned,

NOTICE

My client filed above said suit for Declaration of Late Vendra Venkat Naga Madhusudhan seeking declaration of legal heirs. The Hon'ble Court has posted the above said matter on 6/11/2023 for your appearance, if any. Please appear at 10.30 a.m. before the above mentioned court on **6/11/2023** with any objections failing which the the above said matter will be decided in your absence and on merits.

// **BY ORDER OF THE COURT** //
T.M.VANI,
ADVOCATE,
7-2-1087/76/2, Sanathnagar, Hyderabad-500018.

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT & SESSIONS JUDGE: AT BHONGIR
A.S.No.41 OF 2022

Between:
Aeshaboina Srisailam ...Appellant
AND
Aeshaboina Balamma and others ...Respondents
To
D7.Ramshetty Ram Murthy S/o Late.R.Laxmaiah,Age: 52 years, Occ: Business, R/o #303,SV Nila yam, Green Hills colony, Road No.4,Kothapet, LB Nagar, Ranga Reddy.

NOTICE

That the above Appeal is filed by the Appellants against the Respo ndents for Declaration of Title, Perpetual Injunction in respect of suit schedule property and also to cancel the Regd.Agreement of Sale cum Irrevocable General Power of Attorney Doc.No.570/2020 dated 20.01.2020 of SRO Bhongir.. The above said appeal is coming for your appearance and the matter is posted on 31-10-2023. If you fail to appear on 31-10-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

S.SREEKANTH
G.HARIKRISHNA GOUD
G.SUMAN KEERTHI
Advocates,Bhongir.
Cell:9391099207,8309329633.

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S.No.4911 of 2021

Between:
Canara Bank, Ameerpet Branch, Hyderabad .....Plaintiff
And
M/s Tulasi Dhana Shop .....Defendant
To
M/s Tulasi Dhana Shop, Represented by its Sole Proprietor Sri Gugulothu Tulasi Naik W/o G. Kishan Naik, aged about 34 years, Occ: Business, R/0 H.No.18-1-43/3, Adarshnagar Colony, Peerzadiguda, Hyderabad-500092. PH NO: 6281345499.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs. 13,75,516/- together with Costs appear and future interest. You are hereby summoned to
appear before the Hon'ble Court in person on the **22nd November, 2023, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No : 2/P, Road No.4. SRL Colony Kothapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
O.S.No. 788 OF 2023

Between:
1. D. Vasumathy, W/o. Late D. Rama Krishna,
A/a. 41 years, Occ: Lecturer,
2. D. Prabhas Krishna Raja, S/o. Late D. Rama Krishna,
A/a. 17 years, Occ: Student,
3. D. Sri Sai Hasini, D/o. Late D. Rama Krishna,
A/a. 12 years, Occ: Student,
(Plaintiffs No. 2 & 3 are being minors represented by their Natural Guardian and Mother D. Vasumathy, who is the Plaintiff No.1 herein)
4. D. Prabhavathi, W/o. D. Raja Rao, A/a. 74 years, Occ: Housewife,
All are R/o. 30-265/11, Plot No. 142, Plot No. 101,Shiva Sai Enclave, Sainathapuram, A.S.Rao Nagar, ECIL, Near Sai Baba Temple, Medchal-Malkajgiri Dist. ...Plaintiffs
AND
1) The Tahsildar Kapra Mandal, Kapra, Medchal-Malkajgiri District.
2) All Concerned ....Defendants
To
All Concerned,

Whereas the plaintiffs herein above have filed the above Suit for Declaration of legal status to declare them as legal heirs of Late Dharmavaram Rama Krishna, who died on 23.07.2021, Anyone having any objection has to appear either in person or through pleader with defense if any on **08.11.2023 at 10:30 am** on the above said date before the Hon'ble court, failing which the suit will be heard and determined ex-parte and orders passed accordingly.

(BY ORDER OF THE HON'BLE COURT)
Y.V. RAMANA MURTHY,
Advocate,
Opp: Sub Registrar Office, Vajpayee Nagar, Neredmet X Road, Secunderabad.
Mob: 9849727030

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No.4058 of 2021

Between:
Canara Bank, Ameerpet Branch, Hyderabad .....Plaintiff
And
Mr.Mohammed Suleman .....Defendant
To
Mr. Mohammed Suleman S/o Mohammed Usman, aged about 39 years, Occ: Business, Represented by its Sole Proprietor M/s Suleman Enterprises, R/o LIG-114, Road No.2, K.P.H.B.Colony, Hyderabad. R. R. Dist., PH NO: 9704646026.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.11,43,403/- together with appear Costs and future interest. You are hereby summoned to before the Hon'ble Court in person on the **06th November, 2023, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No : 2/P, Road No.4. SRL Colony Kothapet, Hyderabad.

IN THE COURT OF HON'BLE Ist ADDL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, SANGAREDDY
O.S.NO. 61 OF 2022

BETWEEN:
Smt. KattamidiAnjamma(Late & Rep by herLhrs 2 to 6). ... Plaintiffs
AND
Sri. Voggu Nagabushanam & 5 Others. ......Defendants 1 to 6

NOTICE

To,
M. Shanthamma, W/o. M. Yadhaiah, Aged: Major, Occ: H/w, R/o. GujalaRamaram Village, Quthbullapur(M), Medchal-Malkajgiri (D). .... Defendant No.5

Whereas the Plaintiff has filed the above Suit for Partition and Separate Possession against the Defendants 1 to 6. Take notice that, the above Suit vide OS No. 61 of 2022 is posted to 06.11.2023 at 10:30 AM., for your appearance before the Hon'blel ADDL JUNIOR CIVIL JUDGE-CUM-I ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, SANGAREDDY. In default of your appearance on that day the matter will be heard Ex-parte and decided accordingly.

//BY ORDER OF THE COURT//
D. RAJASHEKAR,
Advocates,
Sangareddy,

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NALGONDA DISTRICT
FILE NO.A.A/C.F/NO.333/2022

BETWEEN:
M/S SURYAPETA CHIT FUND PVT LTD.SURYAPET BRANCH,REP BY ITS MANAGING DIRECTOR/ FORMEN POLA RADHAKRISHNA ..... DISPUTANT
AND
KAKKIRENI KAVITHA & OTHERS .....OPPONENTS

To,
1) Kakkireni Kavitha W/o Srinivas, Age: 45 yrs, H.No: 1-2-270/49,M. G. Road, Suryapet, Dist: Surya pet.
2)Kakkireni Srinivas S/o Venkate shwarlu,Age: 46 yrs., H.No: 1-2-270/49, K.K.Road,Near Madhu Gar ments, Suryapet, Dist: Suryapet.
3) Belde Ravinder S/o Rathnaiah, Age:58 yrs, Post & Vill: Nagaram, Ma: Valigonda,Dist: Yadadri Bhona giri. Disignation: Assistant Director Of Mines & Geologily, Vijayapal Colony. Hammabada, Dist: Waran gal.
4) Veeravelly Harinath S/o Sridhar, Age:53 yrs, H.No: 11-10-242, Road No: 2. Vijaya Puri Colony, Kotha pet, Saroor Nagar, Hydera bad. Dis ignation: Deputy Statistical Officer %cf, R&D Circle, Hyderabad.
5) Belde Ramesh babu S/o Rathnaiah,Age: 60 yrs, Flot No: 301, Block-V4, LB Disignation: Deputy Executive Engineer, Telan gana State Police. Shanukunthala Apartments, Nagar, Saroor Nagar, Hyderabad. House, Amerpet Police Lines, Hyderabad.
6) Gunda Swathi D/o Shankar, Age: 38yrs,H.No: 1-4-208/1, Near Vana ja Hospital, Suryapet Disigna tion: Teacher, ZPHS, Vill: Varadhamanu Kota, Ma: Nagaram, Dist: Suryapet.
7) Kakkireni Prasad S/o Venkatesh warlu, Age: 44 yrs, H.No:1-4-249/154/2, K.K.Road, Suryapet,Dist: Suryapet.

Whereas the Above named disputed filled the Dispute against all the opponents non payment of subscription U/S. 32 of Chit fund act 1982 you are hereby required to appear before the Deputy Registrar of Chits/ Arbitrator Nalgonda in person or by Pleader duly on 06-11- 2023 at 11.00 a.m. into showcause why the application should not be complied with that we may cause for to be done Also take notice that in default of your appearance is made on the above men- tioned date and time and no counter is filled the case will be dieposed on its merits as exparte.

// By order the Dy. Registar of Chits/ Arbitrator Nalgonda Town and Dist.//

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ చందర్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు తోటకూర చందర్ యాదవ్ బుధవారం రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

కేసీఆర్ చేతుల మీదుగా బీఫాం అందుకున్న లక్ష్మారెడ్డి



ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు. ఆయన వెంట ఉప్పల్ ఎన్నికల ఇన్‌చార్జి రావుల శ్రీధర్‌రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ఉన్నారు.
నవతెలంగాణ-ఉప్పల్

మల్లాపూర్‌లో బండారి గెలుపునకు ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపునకు మల్లాపూర్ డివిజన్ పరిధిలో గడప గడపకూ వెళ్లి బుధవారం ప్రచార కార్యక్రమన్ని నిర్వహించారు. శక్తిసాయి నగర్, మల్లికార్జున్ నగర్ కాలనీల్లో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రతీ ఇంటికి వెళ్లి బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

మార్వాడీల భజన కార్యక్రమానికి హాజరైన బండారి



నవతెలంగాణ-కాప్రా

హైదారాబాద్ మల్కారామ్ ఐమాత అమ్మవారి మందిరంలోని గౌశాలలో పూజ, భజన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్వాడీ సంఘం అధ్యక్షుడు కైలాష్ శర్మ, ప్రభుదాస్, మందిర కమిటీ సభ్యులు మర్వాడీ తలపాగ, పూలమాల, శాలువాతో సన్మానించారు. బండారి వెంట కార్పొరేటర్ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులతో పాటు మార్వాడీ సంఘం సెక్రటరీ డగ్లారాం, మంగ్లారాం, నారాయణ్ లాల్ పరిహార్, కాలురాం కాగ్, హుకమారాం, దయారాం, రాజుసిర్వీ, అనిల్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ అభ్యర్థి బండారి ప్రచారం



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. ఆశీర్వదించండి..అభివృద్ధి చేస్తానంటూ ప్రజల్లోకి వెళ్తున్న బండారి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. బుధవారం హబ్సిగూడ డివిజన్‌లో గడపగడపకు తిరుగుతూ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతులకు, వృద్ధులకు, మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. డివిజన్‌కు సుమారుగా 2717 ఇండ్లను లబ్దిదారులకు అందాయని గుర్తు చేశారు. బస్తీదవాఖానాలో ఉచిత మందులు, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులకు పౌష్టికాహారం, పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం, ఆసరా ఫించన్ అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్, న్యూట్రిషన్ కిట్ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక యువకులు, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయాలని ప్రభుదాస్ ప్రచారం



నవతెలంగాణ-కాప్రా

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ఉప్పల్‌లో బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కార్పొరేటర్ ప్రభుదాస్ అన్నారు. బుధవారం మీర్ పేట్ హెచ్ బీడివిజన్ పరిధిలోని రాజీవ్‌నగర్, నవోదయనగర్ కాలనీల్లో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గడప గడపకూ ప్రచారం చేశారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ.. ప్రజల స్పందన చూస్తుంటే బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జంపాల్‌రెడ్డి, రాజ్ కుమార్, అశోక్, జయపాల్, ఎల్లయ్య, నరహరి, నవీన్ గౌడ్, రమేష్, కుమార్, రామకృష్ణ, బాలనరసింహ, కుమార్, మహిళా నాయకులు భాగ్యమ్మ, పర్వీన్, కృష్ణవేణి, జ్యోతి, లక్ష్మి తదితరులున్నారు.

అటు సగం.. ఇటు సగం..!

- ఇద్దరు ఏడీలు హెడ్ ఆఫీసులో..
- ఒక ఏడీ కలెక్టరేట్‌లో..
- అస్తవ్యస్తంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ విభాగం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ వ్యవస్థ అస్తవస్తంగా ఉంది. జిల్లా పరిధిలోని ముగ్గురు ఏడీల్లో ఇద్దరు ఏడీలు హెడ్ ఆఫీసులో.. మరో ఏడీ జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. డిపార్టుమెంట్ ఒక్కటే అయినా.. అధికారులు అటు సగం.. ఇటు సగం ఉండటంతో ఉద్యోగులతో పాటు ఫార్మా కంపెనీలు, మెడికల్ షాపులు, మెడికల్ ఏజెన్సీల పర్యవేక్షణ కష్టతరంగా మారడంతో మెడికల్ మాఫియా రెచ్చిపోతుంది. దూర ప్రాంతాల్లో ఉండటం వల్ల మెడికల్ షాపులు, ఫార్మా కంపెనీల్లో ఏం జరుగుతుందో..? సమాచారం అందని పరిస్థితి ఉంది. దీనికితోడు సరిపడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు కూడా లేకపోవడంతో జిల్లా డ్రగ్ కంట్రోల్ వ్యవస్థ గాడితప్పింది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దాదాపు 2 వేలకుపైగా మెడికల్ షాపులు ఉన్నాయి. వీటితోపాటు మెడికల్ ఏజెన్సీలు, ఫార్మా కంపెనీలు కూడా చాలానే ఉన్నాయి. జీడిమెట్ల, బాలానగర్ లాంటి ఇండస్ట్రియల్ ఏరియాల్లో ఎక్కువగా ఫార్మా కంపెనీలు ఉన్నాయి. వీటిని నిత్యం డ్రగ్ కంట్రోల్ అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలి. ప్రభుత్వ నియమ నిబంధనలు సరిగా అమలు చేస్తున్నారా..? లేదా..? అని పరిశీలించాలి. మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టుల సమక్షంలోనే మందులు విక్రయిస్తున్నారా..? ఫార్మసిస్టులు తెల్లకోటు ధరిస్తున్నారా..? వైద్యుల చీటి లేకుండా హెచ్, హెచ్ 1 లాంటి ఔషధాలను విక్రయిస్తున్నారా..? మందుల విక్రయాన్ని పుస్తకంలో ఎంట్రీ చేస్తున్నారా..? అనే విషయాలను ఏడీలు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు నిత్యం పరిశీలిస్తూ ఉండాలి. కానీ ఈ మెడికల్ షాపులు, ఫార్మా కంపెనీలు ఓ చోట.. డ్రగ్ కంట్రోల్ అధికారులు మరో చోట ఉండటంతో నిఘా కొరవడింది. పైపైన తనిఖీలు



చేస్తున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయి.

విభజనలో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాకు ముగ్గురు ఏడీలను కేటాయించారు. వారి కింద ఏరియాను బట్టి ఇద్దరు, ముగ్గురు, నలుగురు చొప్పున డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ను కేటాయించారు. దాదాపు ఏడాది క్రితమే జిల్లాలో కొత్త కలెక్టరేట్‌లో అందుబాటులోకి వచ్చింది. అన్ని శాఖలకు కలెక్టరేట్‌లోకి తరలించారు. అందులో భాగంగా డ్రగ్ కంట్రోల్ విభాగాన్ని కూడా తరలించారు. కానీ ఒక్క ఏడీ, ముగ్గురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మాత్రమే కలెక్టరేట్‌లో ఉంటున్నారు. మిగతా ఇద్దరు ఏడీలు, దాదాపు మరో ఆరుగురు డీఐలు వెంగళ్‌రావు నగర్‌లోని హెడ్ ఆఫీసులోనే కొనసాగుతున్నారు. అటు కొందరు.. ఇటు కొందరు అధికారులు ఉండటంతో వారి మధ్య సమన్వయం సరిగా లేనట్టుగా సమాచారం.

ఇది మరీ విచిత్రం..

డ్రగ్ కంట్రోల్ విభాగం తీరు మరీ విచిత్రంగా ఉంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా డ్రగ్ కంట్రోల్ విభాగాన్ని మేడ్చల్ జోన్, శామీర్‌పేట జోన్, కుత్బుల్లాపూర్ జోన్‌గా విభజించారు. మేడ్చల్‌లో జోన్‌లోని మేడ్చల్, కూకట్‌పల్లి, ప్రశాంత్‌నగర్, బాచుపల్లి, గండిమైసమ్మ ఏరియాలను చూసే ఏడీ, డీఐలు కలెక్టరేట్‌లో ఉంటున్నారు. శామీర్‌పేట జోన్‌లోని శామీర్‌పేట, కీసర, మేడిపల్లి, ఘట్‌కేసర్, హబ్సిగూడ ప్రాంతాలను చూసే ఏడీ, డీఐలు వెంగర్‌రావునగర్‌లోని హెడ్ ఆఫీసులో ఉంటున్నారు. కుత్బుల్లాపూర్ జోన్‌లోని కుత్బుల్లాపూర్, కాప్రా, బాలానగర్, జీడిమెట్ల ఏరియాలను పర్యవేక్షించే ఏడీ, డీఐలు కూడా హెడ్ ఆఫీసులోనే ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. మిగతా జిల్లాలతో పోలిస్తే ఇక్కడ డ్రగ్ కంట్రోల్ విభాగం భిన్నంగా ఉంది. అధికారులందరూ కలెక్టరేట్ నుంచే విధులు నిర్వహించాల్సి ఉన్నా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అలా జరగడం లేదు. కలెక్టరేట్ చుట్టు పక్కల ఏరియా శామీర్‌పేట జోన్ చూసే అధికారులు దూరంగా ఉన్న హెడ్ ఆఫీసులో.. కలెక్టరేట్‌కు దూరంగా ఉన్న మేడ్చల్ జోన్ చూసే అధికారులు కలెక్టరేట్‌లో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఇదేంటని ఆరా తీయగా.. కలెక్టరేట్‌లో సరిపడా ప్లేస్ లేకపోవడంతో కొందరు హెడ్ ఆఫీసు నుంచి పని చేస్తున్నట్టు తెలిసింది.

కలెక్టరేట్‌లో ప్లేస్ లేకనా..? కలెక్షన్ తగ్గుతుందనా..?

పర్మినెంట్ డ్రగ్ కంట్రోల్ డైరెక్టర్ లేకపోవడంతో గతేడాది డిసెంబర్ వరకు ఏడీలు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు అడిందే ఆట.. పాడిందే పాటగా.. సాగింది. మెడికల్ షాపులు, ఫార్మా కంపెనీలు, మెడికల్ ఏజెన్సీల నుంచి నెల నెలా మామూళ్లు వసూలు చేస్తున్నట్టుగా అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. దీనిపై మీడియాలోనూ వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. కొంత మంది అధికారులు పదేండ్లకు పైగా ఒకే దగ్గర పాతుకుపోవడంతో అక్రమాలకు పాల్పడుతున్నారని పెద్ద ఎత్తు ఆరోపణలు రావడంతో గతేడాది డిసెంబర్‌లో ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఇలాంటి తరుణంలో హెడ్ ఆఫీసులో పని చేస్తున్న ఏడీలు, డీఐలు కలెక్టరేట్‌కు షిఫ్ట్ కావడానికి ఇష్ట పడటం లేదనే విమర్శలు ఉన్నాయి. కలెక్టరేట్‌కు వస్తే ఏదైనా తప్పు జరిగితే ఎంక్వైరీలు, విచారణలు, షోకాజ్ నోటీసులు ఇవ్వడంతోపాటు కలెక్టర్ పర్యవేక్షణ ఉంటుందనే భయంతోనే ఇక్కడి రావడానికి ఇష్టపడటం లేదనే ఆరోపణలు ఉన్నాయి. కలెక్టరేట్‌లో నిజంగానే సరిపడా ప్లేస్ లేదా..? లేక అధికారులకే తమ బాగోతాలు, ఇతరాత్ర.. వ్యవహారాలు బయటపడుతాయని కలెక్టరేట్‌కు మారడం లేదా..? అనే చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించిన జిల్లా డ్రగ్ కంట్రోల్ విభాగం మొత్తం ఒకే దగ్గర ఉండేలా చూడాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్
- రిసెప్షన్, స్ట్రాంగ్‌రూం, ఓట్ల కౌంటింగ్ కేంద్రం పరిశీలన



నవతెలంగాణ-కీసర

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో అన్ని రకాలుగా అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు, అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహించి అన్ని రకాలుగా ఎన్నికలకు సిద్ధమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. బుధవారం కీసరలోని బోగారం హెూలీమేరి ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్‌రూం, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, డీసీపీ జానకీ, ఐదు నియోజకవర్గాలకు చెందిన ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ ఐదు శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ గదులను స్వయంగా వెళ్లి అందులోని ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం ఆయా గదుల్లో అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి కళాశాలలో అవసరమైన చోట సీసీ కెమెరాలు, బారికేడ్లు, పార్కింగ్ వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. డిస్ట్రిబ్యూషన్ నుంచి మొదలు కొని ఓట్ల లెక్కింపు, స్ట్రాంగ్‌రూం, ఎన్నికలు ముగిసిన తర్వాత రిసెప్షన్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ఎన్నికల సమయంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈ విషయంలో ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారు. జిల్లాలో ఎన్నికల కేంద్రాలకు సంబంధించి ఏర్పాట్లు తదితర అంశాలపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చూడాల్సిందిగా తెలిపారు. దీనిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఎన్నికలకు సంబంధించి సిబ్బందిని పూర్తి స్థాయిలో ఎన్నికల విధుల్లో వినియోగించుకోవాలని, సిబ్బందికి ఏమాత్రం కొరత లేదని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి, అభిషేక్ అగస్త్య, డీసీపీ జానకీ, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

'టీఎస్ఎస్‌పీడీసీఎల్'లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యుత్ మహిళా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సంస్థ సీఎండీ జి.రఘుమా రెడ్డి, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ఎ.గోపాల్‌రావు పాల్గొని బతుకమ్మకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు టి.శ్రీనివాస్, కె.రాములు, మదన్ మోహన్ రావు, ఎస్.స్వామిరెడ్డి, జి.గోపాల్, మహిళా ఉద్యోగ సంఘం జనరల్ సెక్రెటరీ తులసి నాగరాణి, ప్రెసిడెంట్ జ్యోతిరాణి, మంగమ్మ, సత్యమ్మ, ఇతర అసోసియేషన్ నాయకులు రత్నాకర్ రావు, బీసీరెడ్డి, పాల్గొన్నారు.

గడల శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ స్వామి బుధవారం డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ గడల శ్రీనివాస్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన సివిల్ సర్జన్ హెూదాకు పదోన్నతి కల్పించినందున కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్ ఫొటో గ్యాలరీ









దసరా పండుగ అంటేనే సరదా సందడి నెలకొంటుంది. ఆ రోజు ఇల్లంతా బంధువులతో నిండి ఉంటుంది. ఇక వంటల గురించి చెప్పక్కర్లేదు. రకరకాల ఆహార పదార్థాలతో విందు కచ్చితం.. మరి ఆ రోజుకు కొంచెం వెరైటీగా డిషెస్ ప్లాన్ చేద్దామా ఈ సారి...

పసందైన వంటలతో...



మెంతి పులిహోర

కావాల్సిన పదార్థాలు : బియ్యం - అర కిలో, చింతపండుగుజ్జు - నాలుగు చెంచాలు, బెల్లం తురుము - చెంచా, వేయించిన పల్లీలు : అర కప్పు, ఉప్పు - రుచికి సరిపడా

పొడి కోసం : శెనగపప్పు - నాలుగు చెంచాలు, ఎండుమిర్చి - ఎనిమిది, మెంతులు - చెంచా, మిరియాలు - రెండు చెంచాలు

తాలింపు కోసం : ఆవాలు -రెండు చెంచాలు, ఎండుమిర్చి - ఎనిమిది, శెనగ పప్పు - రెండు చెంచాలు, పసుపు - రెండు చెంచాలు, ఇంగువ - చెంచా, కరివేపాకు - 12 రెబ్బలు, నువ్వుల నూనె - రెండు వందల మిల్లీ లీటర్లు

తయారు చేసే విధానం : అన్నం ఉడికించి వెడల్పాటి బేసిన్‌లో వేసి కాస్త నూనె వేసి కలపాలి. పొడి కోసం తీసుకున్నవన్నీ వేయించి, చల్లారాక పొడి చేయాలి. కడాయిలో నూనె వేసి, ఆవాలు, శెనగపప్పు, ఎండుమిర్చి వేసి వేగాక, పసుపు, ఉప్పు, కరివేపాకు, ఇంగువ, చింతపండు గుజ్జు వేసి కలపాలి. కొద్దిగా నీళ్ల పోసి, మిశ్రమం సగమయ్యే వరకూ మరిగించాలి. బెల్లం తురుము, పులిహోర పొడి వేసి చిక్కబడేవరకూ ఉంచి దించి చల్లారనివ్వాలి. ఈ మిశ్రమాన్ని అన్నంలో వేసి పల్లీలు కూడా వేసి కలపాలి. పులుపు చూసుకుని చాలనిపిస్తే మిగిలిన మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో పెట్టుకుంటే వారం రోజులు నిల్వ ఉంటుంది.

కోవా గోధుమరవ్వ కేసరి



కావాల్సిన పదార్థాలు : గోధుమరవ్వ - గ్లాసు, నెయ్యి - అరకప్పు, బెల్లం తరుగు - గ్లాసు, జీడిపప్పు - పది, యాలకులపొడి - అరచెంచా, కోవా - పావుకప్పు, పాలు - గ్లాసు.

తయారు చేసే విధానం : కడాయిలో సగం నెయ్యి వేసి వేడి చేసి గోధుమరవ్వను వేయించుకుని తీసుకుని పక్కకు పెట్టుకోవాలి. వేరే కడాయిలో బెల్లం తీసుకుని అది కరిగేలా నీళ్ల పోసి పొయ్యి మీద పెట్టాలి. బెల్లం కరిగి తీగ పాకం రానివ్వాలి. ఇంతలో మరో గిన్నెలో గోధుమరవ్వ, పాలు తీసుకుని పొయ్యి మీద పెట్టాలి. రవ్వ ఉడికి, పాలు ఇంకిపోయాక దాన్ని బెల్లంపాకంలో వేసి కలపాలి. తర్వాత మిగిలిన పదార్థాలన్నీ వేసి మధ్యమధ్య కలుపుతూ ఉంటే కేసరి దగ్గర పడుతుంది. అప్పుడే దింపేయాలి.



చిట్టి గారెలు

కావాల్సిన పదార్థాలు : మినపప్పు - కప్పు, బియ్యప్పిండి (బియ్యం నాలుగ్గంటలు నానబెట్టి కొద్దిగా ఆరనిచ్చి పిండి పట్టాలి) - మూడు కప్పులు, ఉప్పు - తగినంత, నూనె - వేయించడానికి సరిపడా

తయారు చేసే విధానం : మినపప్పు నాలుగైదు గంటలు నాననివ్వాలి. ముందుగా మినపప్పు మెత్తగా రుబ్బి.. అందులో బియ్యప్పిండి, ఉప్పు కలపాలి. ముద్దను చిన్న ఉండలుగా చేసి తడి బట్ట మీద వేసి చిన్నచిన్న బూరెల్లా వత్తాలి. ఇలాగే అన్నీ చేసుకుని కాగిన నూనెలో వేయించి తీస్తే చిట్టి గారెలు రెడీ.

మోరంగడ్డ వడలు

కావాల్సిన పదార్థాలు : మోరంగడ్డలు - రెండు, శెనగపిండి - అరకప్పు, బియ్యప్పిండి - రెండు చెంచాలు, అల్లం, పచ్చిమిర్చి ముద్ద - రెండు చెంచాలు, కొత్తిమీర తురుము - పావు కప్పు, కరివేపాకు - నాలుగు రెమ్మలు, ఉప్పు - తగినంత, నూనె - వేయించడానికి సరిపడా

తయారు చేసే విధానం : ముందుగా మోరంగడ్డలను ఉడికించి పొట్టు తీసేసి మెత్తగా చిదమాలి. దీన్ని ఓ గిన్నెలో వేసి అందులోనే అల్లం, పచ్చిమిర్చి ముద్ద, శెనగపిండి, బియ్యప్పిండి, కరివేపాకు తురుము, కొత్తిమీర తురుము, ఉప్పు, తగినన్ని నీళ్ల పోసి ముద్దలా చేయాలి. ఈ ముద్దను చిన్న చిన్న వడల్లా చేసి, కాగిన నూనెలో వేయించి తీస్తే మోరంగడ్డ వడలు రెడీ.





రవ్వ పాయసం

కావాల్సిన పదార్థాలు : చిక్కని పాలు - లీటరు, సన్న గోధుమ రవ్వ - వంద గ్రాములు, చక్కెర : రెండొందల గ్రాములు, జీడిపప్పు - చెంచా, యాలకుల పొడి: పావు చెంచా, మంచినీళ్ల - కప్పు, నెయ్యి - రెండు చెంచాలు, ఎండుద్రాక్ష - చెంచా

తయారు చేసే విధానం : కడాయిలో కొద్దిగా నెయ్యి వేసి జీడిపప్పు, ఎండు ద్రాక్ష వేసి వేయించి తీసి పక్కన పెట్టుకోవాలి. తర్వాత మిగిలిన నెయ్యి వేసి రవ్వను పచ్చివాసన పోయేవరకూ వేయించాలి. మందపాటి కడాయిలో సుమారు రెండొందల మిల్లీలీటర్ల నీళ్ల పోసి మరిగించాలి. వేయించిన రవ్వ వేసి ఉండలు కట్టకుండా ఉడికించాలి. పంచదార వేసి మరో రెండుమూడు నిమిషాలు ఉడికించి దించాలి. ఇప్పుడు విడిగా మరిగించిన పాలు పోసి, జీడిపప్పు, ఎండుద్రాక్ష వేసి కలిపితే రవ్వ పాయసం రెడీ.

ఆరోగ్యానికి ఇవి పాటిస్తే...



ఒత్తిడి అనేది ఒక రకమైన మానసిక సమస్య. ఇది ఎన్నో అనారోగ్యాలకు దారితీస్తుంది. అలాగే మనుషుల్ని రోజురోజుకూ కుంగదీస్తూ ఉంటుంది. ఇందుకు మానసిక వేత్తలు ఐదు టిప్స్ చెబుతున్నారు. వాటిని పాటిస్తే... ఒత్తిడిని చాలా వరకూ జయించవచ్చని అంటున్నారు.

వ్యాయామం

వ్యాయామం అనేది... ఒత్తిడిని జయించేందుకు మొదటి అస్త్రంగా చెప్పుకోవచ్చు. వాకింగ్, రన్నింగ్, మెట్లు ఎక్కడం, దిగడం, పిల్లలతో ఆటలు, సైక్లింగ్, పెంపుడు జంతువులతో ఆటలు, ఇలా శరీరాన్ని కదిలించే చిన్న చిన్న ఎక్సర్‌సైజ్‌లు కూడా ఒత్తిడిని జయించేలా చెయ్యగలవు. ఇలా చేసినప్పుడు బాడీలో ఎండోర్ఫిన్స్ రిలీజ్ అవుతుంది. ఇది పాజిటివ్ ఫీలింగ్స్‌ని పెంచుతుంది.

పోషకాహారం

మంచి ఆహారం కూడా టెన్షన్ తగ్గిస్తుంది. బలమైన ఆహారం మన మెదడును చురుగ్గా మార్చుతుంది. శరీరం మొత్తం యాక్టివ్ అవుతుంది. ఎనర్జీ లెవెల్స్ పెరుగుతాయి. అందువల్ల అన్ని రకాల విటమిన్లు, మినరల్స్, పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. బ్యాలెన్స్ డైట్ వల్ల టెన్షన్ తగ్గుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్ క్రమబద్ధీకరించుకుంటూ ఉంటే టెన్షన్ చాలావరకూ తగ్గుతుంది.

బ్రేక్...

వరుసగా పనులు చేస్తూ ఉన్నా... ఒకే విషయాన్ని పదే పదే ఆలోచిస్తుంటే టెన్షన్ పెరుగుతుంది. అందువల్ల దృష్టిని మరల్చుకోవాలి. పనిలో కాస్త బ్రేక్ తీసుకోవాలి. మిమ్మల్ని ఇబ్బంది పెట్టే వార్తల్ని మరీ ఎక్కువగా చూడవద్దు. పాజిటివ్ ఆలోచనలు పెంచుకోవాలి. పజిల్స్ ఆడాలి, బోర్డ్ గేమ్స్ ఆడాలి. సరదాగా ప్రకృతిలో తిరగాలి. ఏదైనా వేరే ప్రాజెక్టును చేపట్టి... సరదాగా దాన్ని పూర్తి చేస్తూ ఉండాలి. ఓ కొత్త పుస్తకం చదవాలి. ఇలా నచ్చినది కాసేపు చేయడం ద్వారా రెగ్యులర్ పని నుంచి బ్రేక్ తీసుకొని టెన్షన్ తగ్గించుకోవచ్చు.

ఫీలింగ్స్...

మనం మనుషులం. ఒంటరిగా బతకలేం. అందువల్ల వీలైనప్పుడల్లా అందరితో కనెక్ట్ అయ్యేందుకు ప్రయత్నించాలి. ఫ్రెండ్స్‌తో మాట్లాడాలి. అభిప్రాయాలు షేర్ చేసుకోవాలి. సమస్యల్ని చెప్పుకోవడం ద్వారా సాంత్వన లభిస్తుంది. ఒంటరిగా లేకుండా ప్రకృతిని గమనించాలి. పక్షులు, జంతువులను చూడాలి. స్వచ్ఛమైన గాలిని పీల్చాలి. ఒకే గదిలో చీకటిలో ఉండకూడదు. ఫ్రీ టైమ్ కొంత మిగుల్చుకొని కొలీగ్స్‌తో చాటింగ్ చెయ్యాలి. ఇలాంటి పనుల ద్వారా మానసికంగా బెటర్ ఫీల్ కలుగుతుంది.

సరిపడినంత నిద్ర

ఒత్తిడికి అనేక కారణాల్లో ఒకటి నిద్ర లేమి. చాలా మంది రోజుకు ఐదు గంటలు కూడా పడుకోరు. సైకాలజిస్టుల ప్రకారం... మనం రోజుకు కనీసం ఆరు నుండి ఎనిమిది గంటలు పడుకోవాలి. అలాగే... విశ్రాంతి కూడా తీసుకోవాలి. యంత్రాల్లో పనిచేయడం వల్ల ఆరోగ్యం చెడిపోతుంది. మంచి నిద్ర వల్ల శరీరంలో అన్ని అవయవాలూ తిరిగి ఎనర్జీ లెవెల్స్ పెంచుకుంటాయి. బ్రెయిన్ బాగా పనిచేసి పాజిటివ్ ఆలోచనలు పెరుగుతాయి. ఈ ఐదు సూత్రాలూ పాటించడం ద్వారా... ఒత్తిడిని చాలా వరకూ తగ్గించుకోవచ్చు.

దంతాల శుభ్రానికే కాదు...

టూత్‌పేస్ట్ వలన దంతాలు మాత్రం శుభ్రం చేసుకోవచ్చని చాలామందికి అనుకుంటున్నారు. వాస్తవానికి టూత్‌పేస్ట్‌తో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. దీనిని సరిగ్గా ఉపయోగించుకోవాలే గానీ టూత్‌పేస్ట్ చాలా పనులకు ఉపయోగపడుతుంది. మరి అవేంటో ఓసారి తెలుసుకుందాం..



- చాలామందికి ముఖంపై మొటిమలు విపరీతంగా ఉంటాయి. వాటిని తొలగించాలంటే.. టూత్‌పేస్ట్‌ను మొటిమలపై రాసుకోవాలి. రాత్రంతా అలానే ఉంచి ఉదయాన్నే గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా కొన్ని రోజుల పాటు చేస్తే మొటిమల సమస్య పోతుంది.
- స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌లను శుభ్రం చేసేందుకు టూత్‌పేస్ట్‌ను వాడొచ్చు. ఎలాగంటే.. కొద్దిగా టూత్‌పేస్ట్ తీసుకుని ఫోన్ స్క్రీన్‌పై రాయాలి. ఆపై మెత్తని వస్త్రంతో తుడవాలి. ఇలా చేస్తే ఫోన్ స్క్రీన్ మెరుస్తుంది. స్క్రాచ్‌లు ఉన్నా కనిపించవు.
- కాలిన గాయాలు, పురుగు కుట్టిన ప్రాంతాల్లో పేస్ట్‌ను రాసుకుంటే నొప్పి, మంట నుండి ఉపశమనం లభిస్తుంది.
- అద్దాలు మసకగా కనిపిస్తుంటే, టూత్‌పేస్ట్‌ను వాటిపై రాసి వస్త్రంతో శుభ్రం చేయండి.. ఫలితం ఉంటుంది.

\- వెండి, ఇత్తడి వస్తువులు పాతగా కనిపిస్తుంటే వాటిపై కొద్దిగా టూత్‌పేస్ట్‌ను రాసి వెంటనే నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే పాతవి కూడా కొత్తగా మెరుస్తాయి.

\- దుస్తులపై పడే మరకలను తొలగించాలంటే టూత్‌పేస్ట్‌ను ఆ మరకలపై కొద్ది కొద్దిగా రాయాలి. ఇలా చేయడం వల్ల మరకలు తొలగిపోతాయి.

బీజింగ్‌కు దూరంగా ఢిల్లీ

- బెల్ట్ అండ్ రోడ్ ఫోరమ్‌కు భారత్ గైర్హాజరు



న్యూఢిల్లీ: బెల్ట్ అండ్ రోడ్ ఫోరమ్‌కు భారత్ దూరంగా ఉన్నది. చైనాలోని బీజింగ్‌లో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఇప్పటికే పలు దేశాల అధ్యక్షులు ఇక్కడకు చేరుకున్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ సైతం బీజింగ్‌కు చేరుకున్నారు. అయితే, ఈ ఫోరమ్‌కు భారత్ మాత్రం దూరంగా ఉన్నది. గతంలో జరిగిన రెండు బీఆర్ఐ ఫోరమ్‌లను సైతం భారత్ దాటవేసింది. మరోవైపు చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో రష్యా అధ్యక్షుడు పుతిన్ ద్వైపాక్షిక చర్చలు జరుపుతున్నారు. "బీజింగ్‌లో చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌తో చర్చలు ఉన్నాయి. రష్యా-చైనీస్ సమగ్ర భాగస్వామ్యం, వ్యూహాత్మక పరస్పర చర్యలను మరింత అభివృద్ధి చేయడానికి సంబంధించిన సమస్యలను అధ్యక్షులు చర్చిస్తారు. అలాగే ప్రస్తుత ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై చర్చిస్తారు" అని సదరు దేశాల అధికారిక వర్గాలు వెల్లడించాయి.

మహిళా ఉద్యోగుల బతుకమ్మ



నవతెలంగాణ-హైదరాబాద్

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, మిషన్ భగీరథ శాఖకు చెందిన రాష్ట్ర కార్యాలయంలో మహిళా ఉద్యోగులు, ఇంజినీర్లు, సిబ్బంది బతుకమ్మ ఆడారు. బుధవారం హైదారాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో ఈ రెండు శాఖల ఉద్యోగులు ఆటపాటలతో సందడి చేశారు. కార్యాలయం ప్రధాన ద్వారా బతుకమ్మ ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ నాయకులు రజిత తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం అధ్యక్షురాలు గుండు సుధారాణి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు బుధవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. నలుమూలల నుంచి మహిళా సోదరీమణులు తెలంగాణ భవన్ కు చేరుకొని బతుకమ్మలను పేర్చి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్ మహిళా సోదరీమణులు తెలంగాణ భవన్ కు చేరుకుని మొదటగా బతుకమ్మ శుభాకాంక్షలు ఒకరినొకరు తెలియజేసుకున్నారు. ఈ వేడుకల్లో జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత రెడ్డి, కార్పొరేటర్లు సామల హేమ , సునీత, వనం సంగీత, మంజులా రెడ్డి, శాంతి శేఖర్, బీఆర్ఎస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 4 శాతం డీఏ

(మొదటిపేజీ తరువాయి)

లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం చేకూరనుంది" అని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ తెలిపారు.

రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్

రైల్వే ఉద్యోగులకు ఏటా ఇచ్చే ఉత్పాదకత ఆధారిత బోనస్ కు సైతం కేంద్ర క్యాబినెట్ ఈ సందర్భంగా ఆమోదం తెలిపింది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను 78 రోజులకు సమానమైన వేతనాన్ని బోనస్ చెల్లించనున్నారు. ఆర్పీఎఫ్ సిబ్బంది మినహా ట్రాక్ మెయింటెనర్లు, లోకో పైలెట్లు, ట్రెయిన్ మేనేజర్లు, స్టేషన్ మాస్టర్లు, సూపర్ వైజర్లు, టెక్నీషియన్లు.. ఇలా అర్హులైన 11,07,346 మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకోసం రూ.1968.87 కోట్లు వెచ్చించనున్నారు.

ఆరు పంటలకు ఎంఎస్పీ

గోధుమలు అధికంగా పండించే రాష్ట్రాల్లో త్వరలో ఎన్నికలు జరగనున్న వేళ మద్దతు ధరకు కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. 2024-25 రబీ మార్కెటింగ్ సీజన్‌కు గానూ క్వింటాల్ కు రూ.150 చొప్పున పెంచి రూ.2,275గా నిర్ణయించింది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ స్థాయిలో గోధుమలకు మద్దతు ధర ప్రకటించడం ఇదే తొలిసారి. కేంద్ర వ్యవసాయ వ్యయ, ధరల కమిషన్ (సీఏసీపీ) సిఫారసులకు అనుగుణంగా రబీ సీజన్‌కు సంబంధించి ఆరు పంటలకు కనీస మద్దతు ధర పెంచినట్టు అనురాగ్ ఠాకూర్ తెలిపారు. అలాగే బార్లీకి క్వింటాకు రూ.115 పెంచి రూ.1,850, శెనగకు క్వింటాకు రూ.105 పెంచి రూ.5,440, కందులకు క్వింటాకు రూ.425 పెంచి రూ.6,425, ఆవాలకు క్వింటాకు రూ.200 పెంచి రూ.5,650, సన్ ఫ్లవర్ క్వింటాకు రూ.150 పెంచి రూ.5,800గా కనీస మద్దతు ధరగా నిర్ణయించారు. అలాగే లఢక్ లో 13 గిగా వాట్స్ (జీడబ్ల్యూ) రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన గ్రీన్ ఎనర్జీ కారిడార్ (జీఈసీ) ఫేజ్-2కి కేంద్ర ఆర్థిక వ్యవహారాల మంత్రి వర్గ కమిటీ ఆమోదం తెలిపింది.

మరోసారి చర్చనీయాంశంగా కాగ్

- మహారాష్ట్ర అకౌంటెంట్ ఆదేశాలతో గందరగోళం

న్యూఢిల్లీ: ప్రభుత్వ విభాగాలు, మంత్రిత్వ శాఖలపై ఆర్థిక పర్యవేక్షణను నిర్వహించే దేశంలోని అత్యున్నత ఆడిట్ సంస్థ భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) మళ్లీ చర్చనీయాంశంగా మారింది. వార్షిక ఆడిట్ ప్లాన్ 2023-24లో తీసుకున్న పనితీరు ఆడిట్‌లు, స్టేట్ స్పెసిఫిక్ కంప్లైయెన్స్ ఆడిట్‌లు, థీమాటిక్ ఆడిట్‌లపై తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు సంబంధించిన అన్ని ఫీల్డ్ ఆడిట్ పనులను తక్షణమే ఆపాలని మహారాష్ట్ర అకౌంటెంట్ జనరల్ ఆదేశించింది. అయితే కాగ్ మాత్రం ఈ విషయంలో మరొక విధంగా స్పందించింది. తమ ప్రధాన కార్యాలయం నుంచి రాష్ట్రాలకు అటువంటి ఆదేశాలను జారీ చేయలేదన్నది. ఫీల్డ్ ఆడిట్ పనిని ఆపేస్తూ భారత కంప్ట్రోలర్, ఆడిటర్ జనరల్ కార్యాలయం నుంచి ఎటువంటి ఉత్తర్వు జారీ చేయబడలేదని పేర్కొన్నది. "వార్షిక ఆడిట్ ప్రణాళికలు ఫంక్షనల్ వర్టికల్స్, ఫీల్డ్ ఆఫీసుల ద్వారా తయారు చేయబడతాయి. తగిన పరిశీలన మరియు సమీక్ష తర్వాత, అమలు కోసం ఈ కార్యాలయం ద్వారా వీటిని ఆమోదించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఫీల్డ్ ఆడిట్ పార్టీలు యథావిధిగా అమలులో ఉన్నాయి "అని కాగ్ పేర్కొన్నది. అయితే, మహారాష్ట్ర కార్యాలయం నుంచి దీనిపై ఇంకా ఎలాంటి స్పందనా రాలేదు. మహారాష్ట్ర అకౌంటెంట్ జనరల్.. కాగ్ కింద పని చేస్తారు.

కాగా, కేంద్ర మంత్రిత్వ శాఖలలో ఆడిట్‌లను నిలిపివేసే ప్రతిపాదనను కాగ్ ఉపసంహరించుకున్నట్టు ఇటీవల వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. "కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) సంబంధిత ఆడిట్‌లను నిలిపివేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకుంది. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలకు ఆన్‌లైన్‌లో జరిగిన సీనియర్ అధికారుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు" అనే వార్తలు వచ్చాయి. దీంతో కాగ్ పని తీరు, స్వతంత్రతపై అనుమానాలు వెల్లడవుతున్నాయి.

గిరిజన లక్షణాల్లేవు..క్షత్రియ కులాన్ని స్వీకరించారు

- మెయితీలకు రెండు సార్లు ఎస్‌టి హోదా తిరస్కరణ
- వెల్లడిస్తున్న ప్రభుత్వ రికార్డులు



న్యూఢిల్లీ : ప్రస్తుతం మణిపూర్ హింసాకాండతో రగులుతోంది. దీనికి హింసాకాండకు ప్రధానకారణం మెయితీలకు ఎస్‌టి హోదా గురించి అన్న సంగతి తెలిసిందే. మెయితీలకు ఎస్‌టి హోదా సిఫార్సు చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా మే 3న జరిగిన ర్యాలీ తరువాత నుంచి మణిపూర్ మండుతోంది. అయితే మెయితీలకు ఎస్‌టి హోదా అనే వివాదం ఈనాటిది కాదు. గత 40 ఏళ్లలో రెండు సార్లు మెయితీలకు ఎస్‌టి హోదా ఇచ్చే ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని తిరస్కరించారు. 1982, 2001 సంవత్సరాల్లో ఈ విధంగా జరిగింది. ప్రభుత్వ రికార్డులే ఈ విషయాన్ని వెల్లడిస్తున్నాయి. మెయితీలకు గిరిజన లక్షణాలు లేవని, పైగా మెయితీలు హిందువుల్లో ఉన్నత కులంగా భావించే క్షత్రియ కులాన్ని స్వీకరించారనే కారణాలతో వీరికి ఎస్‌టి హోదాను తిరస్కరించారు.

ముందుగా 1982లో మెయితీలను ఎస్‌టిల్లో చేర్చాలని కేంద్ర హోం శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జిఐ) కార్యాలయం పరిశీలించింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం మెయితీలకు గిరిజన లక్షణాలు లేవని, మణిపూర్ లోయలో నివసించే గిరిజనేతర ప్రజల్ని సూచించడానికే మెయితీలు అనే పదాన్ని ఉపయోగిస్తారని ఆర్‌జిఐ కార్యాలయం స్పష్టం చేసింది. వీరికి ఎస్‌టి హోదాను తిరస్కరించింది.

దీని తరువాత 20 ఏళ్ల తరువాత అంటే 2001లో కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన ఎస్‌సి, ఎస్‌టి జాబితాను సవరిస్తున్న సందర్భంలో మెయితీలను ఎస్‌టిల్లో చేర్చే విషయంలో అప్పటి మణిపూర్ ప్రభుత్వం నుంచి సిఫార్సులు ఆహ్వానించింది. దీనికి మణిపూర్ గిరిజన అభివృద్ధి శాఖ సమాధానం ఇస్తూ 'మెయితీలకు ఎస్‌టి హోదాపై 1982లో ఆర్‌జిఐ అభిప్రాయంతో ఏకీభిస్తున్నట్టు' కేంద్రానికి తెలిపింది. మెయితీలను ఎస్‌టి జాబితాలో చేర్చాల్సిన అవసరం లేదని, పైగా వీరు హిందూ కులాల నిచ్చెనలో క్షత్రియ కుల హోదాన్ని స్వీకరించారని మణిపూర్ ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా, మెయితీలకు రెండు సార్లు ఎస్‌టి హోదాను తిరస్కరించిన విషయాన్ని ఇటీవల మణిపూర్ హైకోర్టు విచారణ సమయంలో కోర్టు ముందు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్పించలేదు. నిజం చెప్పాలంటే హైకోర్టు తీర్పు ఇచ్చిన తరువాత అంటే ఈ ఏడాది ఏప్రిల్ చివరిలో ఈ పత్రాలను అధికారులు వెలికితీశారు.

స్వేచ్ఛ అంతరిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

పరిస్థితులు దారుణంగా తయారయ్యాయని ఆయన విమర్శించారు. ఉపా కింద అరెస్టయిన విద్యార్థులు, పాత్రికేయులు బెయిల్ రాక సంవత్సరాల తరబడి జైళ్లలో మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రశ్నార్థకమైందని, పాత్రికేయులను భయపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. సెమినార్‌లో సీనియర్ పాత్రికేయులు కేజే జాకబ్, జి.రాధాకృష్ణన్, రాష్ట్ర మాజీ మంత్రి థామస్ ఐజాక్ తదితరులు ప్రసంగించారు.

జడ్జీల నియామకం, బదిలీలకు రాష్ట్రపతి ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ మెఘావాల్ ట్విట్టర్(ఎక్స్)లో ఈ విషయాన్ని వెల్లడించారు. ఇందులో తెలంగాణ హైకోర్టుకు చెందిన జస్టిస్ మున్నూరి లక్ష్మణ్ రాజస్థాన్ హైకోర్టుకు, జస్టిస్ జీ. అనుపమ చక్రవర్తి పాట్నా హైకోర్టుకు బదిలీ అయ్యారు. కర్నాటక హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ నరేంద్ర జీ ఆంధ్రప్రదేశ్ కు బదిలీ అయ్యారు. అలాగే ఏపీ హైకోర్టు నుంచి న్యాయమూర్తులు జస్టిస్ సీ మానవేంద్రనాథ్ రాయ్ గుజరాత్‌కు, అదనపు న్యాయమూర్తి జస్టిస్ దుప్పల వెంకట రమణ మధ్యప్రదేశ్ కు బదిలీ అయ్యారు. దీంతో పాటు హరీనాథ్ నూనెపల్లి(అడ్వకేట్), కిరణ్మయి కనపర్తి(అడ్వకేట్), సుమతి జగదం(అడ్వకేట్), న్యాపతి విజయ్ లు ఏపీ హైకోర్టులో అదనపు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.

నెతన్యాహు.. మోడీ.. ఇద్దరూ ఇద్దరే..

(మొదటిపేజీ తరువాయి)

చిత్రిస్తున్నారని, ఇది సరికాదని సీపీఐ(ఎం) బెంగాల్ రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం అన్నారు ఇజ్రాయెల్ ఆక్రమణకు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా యూదులతో సహా వివిధ విశ్వాసాలకు చెందిన ప్రజలు ర్యాలీ చేస్తున్నారు. స్వతంత్ర పాలస్తీనా డిమాండ్‌కు మద్దతిచ్చే హిందూ ప్రగతిశీల వాదులు ఇజ్రాయెల్ ప్రజల కంటే ఎక్కువగా ఉన్నారని అన్నారు. ఇజ్రాయిలీయుల్లో చాలా మంది బహుళత్వాన్ని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలస పాలన నుంచి భారత దేశ విముక్తి కోసం ఆనాడు కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు నిబద్ధతతో సాగించిన పోరాటాన్ని బిమన్ బసు గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నారు. అటువంటి దృఢ సంకల్పం ఇపుడు మళ్లీ అవసరమని ఆయన అన్నారు.

కదుపుతుంటే, అక్కడ నెతన్యాహు ప్రభుత్వం

ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని నిర్వీర్యం చేసేలా చట్టాన్ని తీసుకొచ్చిందని కరత్ పేర్కొన్నారు. నెతన్యాహు చర్యపై ఇజ్రాయిల్ ప్రజలు పెద్దయెత్తున వీధుల్లోకి వచ్చి నిరసన తెలియజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. పాలస్తీనాకు అండగా నిలబడితే.. ఉగ్రవాదానికి మద్దతిచ్చినట్టుగా మోడీ ప్రభుత్వం వాదించడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ విధానాన్ని వ్యతిరేకించినా, విమర్శించిన్నారు.

గాజాపై ఇజ్రాయెల్ దాడికి సీపీఐ(ఎంఎల్) ఆర్ఐ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గాజా నగరంలోని ఆస్పత్రిపై బాంబుదాడి చేసి కనీసం 500 మంది రోగులు, పౌరులను ఇజ్రాయెల్ చంపిన అమానుష ఘటనను సీపీఐ(ఎంఎల్) రెవల్యూషనరీ ఇనిషియేటివ్ (ఆర్ఐ) సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ సింఘా ఠాకూర్, రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇజ్రాయెల్ ప్రభుత్వ ముట్టడి వల్ల అక్కడ నీరు, విద్యుత్, ఆహారం, ఇంధనం లేదని తెలిపారు. దీంతో గాజాలో భారీ పౌర, ప్రాణనష్టం సంభవించిందని పేర్కొన్నారు. నెతాన్యాహు ప్రభుత్వ కార్యకలాపాలన్నీ అంతర్జాతీయ చట్టానికి, న్యాయానికి పూర్తి విరుద్ధమని విమర్శించారు. పాలస్తీనా ప్రజలు విపత్తులో ఉంటే అమెరికా అధ్యక్షుడు బైడెన్ సంఘీభావం ప్రకటించడానికి అక్కడికి వెళ్లారని తెలిపారు. ఆ దేశంపై ఇజ్రాయెల్ దాడికి మోడీ ప్రభుత్వం మద్దతు



తోటకూర వజ్రేష్ యాదవ్

జన్మదిన ప్రత్యేకం

(జంగయ్య యాదవ్)




మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఖాయమేనా..!

- మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్
- జన బలంతో గెలుస్తాననే ధీమా




నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) ప్రస్తుత మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలో సామాన్య యాదవ కుటుంబంలో తోటకూర ఎల్లయ్య ఎల్లమ్మ యాదవ్‌లకు జన్మించాడు. చిన్న నాటి నుంచే తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ వ్యవసాయ పనులలో సాయంగా ఉంటునే ప్రథమిక విద్యను పూర్తి చేశాడు. అనంతరం కుటుంబ అర్థిక పరిస్థితుల దృష్ట్య పాల వ్యాపారం చేస్తూ చిన్నగా రియల్ ఎస్టేట్ లోకి అడుగు పెట్టాడు.



వార్డ్ మెంబర్ గా ప్రస్థానం..

బోడుప్పల్ గ్రామ పంచాయతీకి వజ్రేష్ యాదవ్ బాబాయి తోటకూర సాలయ్య యాదవ్ సర్పంచ్ గా,ఎంపీటీసీ గా సేవలందించారు ఆయన స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చి వార్డ్ సభ్యుడిగా,ఉప సర్పంచ్ గా సేవలందించారు.2002 సంవత్సరంలో బోడుప్పల్ గ్రామ పంచాయతీ బీసీ మహిళ రిజర్వేషన్ కావడంతో వజ్రేష్ యాదవ్ సతీమణి లక్ష్మీ యాదవ్ సర్పంచ్ గా ఎన్నికై గ్రామాభివృద్ధికి సేవలందించారు.

2007 లో జరిగిన గ్రామపంచాయతి సర్పంచ్ ఎన్నికల్లో వజ్రేష్ యాదవ్ సర్పంచ్‌గా పోటి చేసి ఓటమి పాల య్యారు. 2009 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మేడ్చల్ నుంచి చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటి చేసి సుమారు 40 వేల ఓట్లు సాధించి నియోజ కవర్గంలో పెద్ద చర్చకు తెరదీశాడు.అనంతరం దేవేందర్ గౌడ్ సమక్షంలో టీడీపీలో చేరి 2014 ఎన్నికలలో మేడ్చల్ నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా పోటి చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.

యూత్ క్లబ్ ప్రెసిడెంట్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా..

- తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రస్థానం
- ప్రజా రాజ్యం నుంచి రాజకీయ ప్రవేశం
- అంచలంచెలుగా ఎదిగిన తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

యూత్ క్లబ్ ప్రెసిడెంట్ నుంచి రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టిన తోటకూర వజ్రేష్ యాదవ్ నేడు ఎమ్మెల్యేగా పోటీ చేసే స్థాయి ఎదిగారు. ప్రజా రాజ్యం, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ అంచఅంచెలుగా ఎదిగారు. చిన్ననాటి నుంచే సేవా కార్యక్రమాలను అలవాటుగా చేసుకున్న వజ్రేష్ యాదవ్ నేటికీ కొనసాగిస్తున్నారు. నేడు ఆయన జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం

బాల్యం, విద్య..

1965, అక్టోబర్ 19వ తేదీన తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్) తోటకూర ఎల్లయ్య, ఎల్లమ్మ దంపతులకు జన్మించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడిపల్లి మండలం బోడుప్పల్‌లో పెరిగారు. బోడుప్పల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి సెకండరీ స్కూల్ సర్టిఫికెట్ పొందడం ద్వారా తన విద్యను పూర్తి చేశారు.

రాజకీయ ప్రస్థానం..

తోటకూర వజ్రేష్ యాదవ్‌కు చిన్నప్పటి నుంచి సేవ చేయడం అలవాటు. చిన్నతనం నుంచే ప్రజాసేవలో పని చేయాలనే తపన ఉండేది. చదువును కొనసాగిస్తూనే ఎన్నో సేవా కార్యక్రమాలను కూడా నిర్వహించారు. తన చదువు



పూర్తయిన తర్వాత, 1988లో శివాజీ యూత్ క్లబ్ ప్రెసిడెంట్‌గా రాజకీయ నాయకుడిగా మారారు. ప్రజల తక్షణ శ్రేయస్సు, యూత్ క్లబ్ విస్తరణకు సహాయపడే కార్యక్రమాలపై దృష్టి పెట్టడం ద్వారా తన విశ్వసనీయత, సేవను కొనసాగించారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ ద్వారా క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వజ్రేష్ యాదవ్, పార్టీ కార్యకర్తగా ప్రతీ షెడ్యూల్ సమావేశానికి హాజరవుతూ రోజంతా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. 2009లో రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత టాలీవుడ్ నటుడు, రాజకీయవేత్త మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన సింబాలికల్ పార్టీ ప్రజారాజ్యం పార్టీలో చేరారు. పార్టీలోకి అడుగు పెట్టగానే మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేశారు. ఆ తర్వాత 2014లో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన రోజు నుంచి టీడీపీకి సేవ చేస్తూ వచ్చారు. పార్టీ నియమ, నిబంధనలను సక్రమంగా నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి తన వంతు కృషి చేశారు. 2014 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడ్చల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేశారు. అనంతరం వజ్రేష్ యాదవ్‌పై అపూర్వ నమ్మకంతో 2016లో టీడీపీ నుంచి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించారు. అప్పటి నుంచి పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిర్విరామంగా విధులు నిర్వర్తించారు. ఎనుముల రేవంత్‌రెడ్డి పని నుంచి ప్రేరణ పొందిన వజ్రేష్ యాదవ్ అతని అనుచరుడిగా మారిపోయారు. 2018లో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యుడిగా మారారు. చివరికి పార్టీ నాయకుడి స్థానానికి చేరుకున్నాడు. కాంగ్రెస్‌లో చాలా అంకితభావంతో ఉన్నారు. పార్టీ అన్ని ప్రయత్నాల్లో పాల్గొంటూ, పార్టీ ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ పట్ల సానుకూల ప్రజాభిప్రాయాన్ని పెంపొందించారు. ప్రజల కోసం అవిశ్రాంతంగా పని చేస్తూ, నిరంతరం వారి సంక్షేమాన్ని పరిగణలోకి తీసుకుంటూ, ప్రజల నుంచి అపారమైన ప్రశంసలను పొందుతూ, 2019లో ఓబీసీ వైస్ చైర్మెన్‌గా నియమితులయ్యారు. అతని నమ్మకాల పట్ల ఆయనకున్న అంకితభావం, నిజాయితీగా ఉండాలనే ఆయన సుముఖత, అతనికి 2022లో మేడ్చల్ నియోజకవర్గ సమన్వయకర్త పదవిని సంపాదించి పెట్టింది. చట్టాన్ని అనుసరిస్తూ తన కమ్యూనిటీకి సహాయం చేయడానికి అతను దాన్ని ఉపయోగించాడు.




రాజకీయాల్లో కుటుంబ భాగస్వామ్యం..

1992లో తోటకూర వజ్రేష్ యాదవ్ మేనమామ తోటకూర సాలయ్య యాదవ్ బోడుప్పల్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. భార్య తోటకూర లక్ష్మి 2002లో బోడుప్పల్ సర్పంచ్‌గా ఎన్నికై 2009 వరకు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు సేవలందించారు. వజ్రేష్ యాదవ్ కుమారుడు అజేయ్ యాదవ్ ప్రస్తుతం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్‌గా కొనసాగుతున్నారు.

బరిలోకి మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా..

ప్రస్తుతం వజ్రేష్ యాదవ్ టీపీసీసీ ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రెండు రోజుల క్రితం కాంగ్రెస్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల లిస్టులో స్థానం సంపాదించారు. కాంగ్రెస్ హై కమాండ్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించింది. ఇప్పటికే ప్రచారం ప్రారంభించిన వజ్రేష్ యాదవ్, అందరినీ కలుపుకుని ముందుకు సాగేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

- కాంగ్రెస్ కీసర మండల అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్



నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కీసర మండల అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అసమర్థ పరిపాలనను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజలకు సముచిత స్థానం కల్పిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ఆరు గ్యారెంటిల పథకాలను వెంటనే అమలు చేస్తుందని తెలిపారు. మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజక వర్గాన్ని దోచుకోవడం తప్ప అభివృద్ధి చేసింది ఏమి లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేస్తున్న తోటకూర వజ్రేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

వజ్రేష్ యాదవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

- యూత్ కాంగ్రెస్ ఘట్కేసర్ మండల అధ్యక్షుడు వినోద్ కుమార్



నవతెలంగాణ-ఘట్కేసర్

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్ి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు యూత్ కాంగ్రెస్ ఘట్కేసర్ మండల్ అధ్యక్షుడు కేశపావుల వినోద్ కుమార్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దాదాపు 30 ఏండ్ల రాజకీయ అనుభవంతో బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతియై ప్రజలకు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటూ వారి కష్టాన్ని తన కష్టముగా భుజాలపై వేసుకొని అండగా ఉంటూ ప్రజల హృదయాలను గెలుచుకున్న నేత తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. రాష్ట్రం అంతా బోడుప్పల్ మున్సిపాలిటీని చూస్తుందంటే అది కేవలం తోటకూర వజ్రెష్ యాదవ్ కృషి వల్లనే సాధ్యమైందని అన్నారు. వజ్రేష్ యాదవ్ నుండు నూరేండ్లు ఆయురారోగ్యా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.

వజ్రేష్ యాదవ్ ఘన విజయం సాధిస్తారు

- మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి




నవతెలంగాణ-శామీర్ పేట

ప్రజా సేవే పరమావధిగా గత కొంతకాలంగా నిత్యం ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలు తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అన్న అంటే తానున్నా అని పలికే నేత తోటకూర వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు అని మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తోటకూర వజ్రేష్ యాదవ్‌కు ఈ జన్మదినం చాలా ప్రత్యేకం అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు ప్రభుత్వ వ్యతిరేకత తీవ్రమవుతున్న సమయంలో ఎలక్షన్లు రావడం నవంబర్30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా తోటకూర వజ్రేష్ యాదవ్ బరిలోకి దిగడం, బలహీన వర్గాల నేత కావడం, పార్టీని నమ్ముకుని ఉండి కార్యకర్తలకు అందుబాటులో ఉండడమే గాక టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఉండడం ఆయనకు కలిసొచ్చే అంశం అన్నారు. అంతేగాక మేడ్చల్ నియోజక వర్గంలోని ప్రజాదరణ పొందిన నేతలు నక్క ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి , మేడ్చల్ జిల్లా పరిషత్తు చైర్మన్ మలి పెద్ది శరత్ చంద్రా రెడ్డి పార్టీలో చేరడం మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు అండదండలతో వజ్రేష్ యాదవ్ ఘన విజయం సాధించడం ఖాయంగా కనిపిస్తోందని అన్నారు.



తోటకూర వజ్రేష్ యాదవ్ ఫోటో గ్యాలరీ





తోటకూర వజ్రేష్ యాదవ్..

పూర్తి పేరు : తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్)
జననం : 19-10-1965
భార్య : తోటకూర లక్ష్మీ యాదవ్ (మాజీ సర్పంచ్ బోడుప్పల్)
తల్లిదండ్రులు: ఎల్లయ్య యాదవ్ ఎల్లమ్మ
నివాసం : బోడుప్పల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ప్రశాంత్ నగర్ కాలనీ
సంతానం : తోటకూర అజయ్ యాదవ్ (కార్పొరేటర్), శ్రావణ్ యాదవ్,డాక్టర్ సరిత యాదవ్.

నిర్వహించిన పదవులు: బోడుప్పల్ వార్డు నెంబర్ ఉప్ప సర్పంచ్ 2009లో పి.ఆర్ మేడ్చల్ అభివృద్ధిగా పోటీకి, 2014లో టిడిపి అభ్యర్థిగా మేడ్చల్ ఎమ్మెల్యేగా పోటీకి ద్వితీయ స్థానంలో నిలిచారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రదేశ్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు.



మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-కీసర

మేడ్చల్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయ మని కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఖచ్చితంగా గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ హఠావో....కాంగ్రెస్ పార్టీ బచావో అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతామన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.